11-08Pg1exHMNWJQEBPR:Layout 1 8/11/22 12:23 AM Page 1

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM శ్రీకాకుళం : fb.com/vaartha

PUBLISHED FROM SRIKAKULAM , VISAKHAPATNAM , VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM

11-8-2022 గురువారం సంపుటి : 28 సంచిక : 192, పేజీలు : 10+6 వెల : 6.50






బుధవారం న్యూఢిల్లీలో 'టైగర్ రేంజ్ కంట్రీస్'పై జరిగిన సమావేశంలో కేంద్ర పర్యావరణమంత్రి భూపేందర్ యాదవ్, తదితరులు

# ఒరిజినల్ కాదు..

≫ఆయన తెలిపారు. ఆ నెంబర్ యునైటెడ్ కింగ్డం వొడాఫోన్‌కు సంబంధించినదిగా ప్రాథమిక దర్యాప్తులో వెల్లడైందన్నారు. తదుపరి దర్యాప్తులో భాగంగా సోషియల్ మీడియాలో తొలిసారిగా వీడియో పోస్టు చేసిన సదరు నెంబరు ఇంటర్నేషనల్ నెంబర్‌కావడం వల్ల ఆ నెంబర్‌కు సంబంధించిన వ్యక్తి వివరాలు సేకరించే పనిలో దర్యాప్తు కొనసాగుతోందన్నారు. సోషియల్ మీడియాలో వైరల్ అవుతున్న వీడియో ఒరిజినల్ కాదని ఎస్పీ స్పష్టం చేశారు. ఓ వ్యక్తి రికార్డు చేసిన వీడియోను ఇంకొకరికి పంపించి ఆ వ్యక్తి తన మొబైల్‌లో చూస్తున్నప్పుడు మరో వ్యక్తి ఆయన మొబైల్‌ఫోన్‌లోని వీడియోను చిత్రీకరించి ఆ వీడియోను వైరల్ చేసినట్లు జిల్లా ఎస్పీ వివరించారు. ఈ వీడియో సోషియల్ మీడియాలో పలు సార్లు ఫార్వర్డ్ చేయడం, రీ పోస్టు చేయడం జరిగిందని ఆయన చెప్పారు. చాలా సార్లు ఈ వీడియోను ఫార్వర్డ్, రీ పోస్టు చేయడం వల్ల ఒరిజినల్ అనినిర్ధారించలేక పోతున్నట్లు జిల్లా ఎస్పీ వివరించారు.




బుధవారం న్యూఢిల్లీలో రాష్ట్రాల ఎన్నికలపై ప్రచురించిన ప్రత్యేక సంచికను విడుదల చేస్తున్న ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ తదితరులు

# హాస్టళ్లకు ప్రత్యేక నిధి

≫పరిశుభ్రత (శానిటేషన్), చక్కటి వాతావరణం, విద్యార్థులకు పుస్తకాలు, దుస్తులు ఉండాలన్నారు. బెల్టులు, దుప్పట్లు, అల్మరాలు, మంచాలు, ఇతర కనీస వసతులు కల్పించాలన్నారు. ముఖ్యంగా పిల్లలకు మంచి పౌష్టికాహారం అందించాలన్నారు. ఆహారంలో అన్నిరకాల పౌష్టికాహారం ఇవ్వాలి. ఆహారంలో అన్నిరకాల పోషకాలు ఉండాలి. జగనన్న విద్యాకానుకను హాస్టల్ విద్యార్థులకు కూడా అందజేయాలి. కాబట్టి హాస్టళ్లలో కూడా స్థితిగతులు పూర్తిగా మారాలి. వసతి గృహాల్లో ఉన్న పిల్లల అవసరతలపై పూర్తి అధ్యయనం, అవగాహన ఉండాలన్నారు. తల్లిదండ్రులు మనల్ని నమ్మి వారిని హాస్టళ్లకు పంపిస్తున్నార న్నారు. వారి బాధ్యత మనదేనన్నారు. అక్కడ మంచి వాతావరణం, మంచినీటి వసతి, టాయిలెట్స్, మంచి నివాస వసతి ఉండాలన్నారు. దీనిపై మనం ఏది చెప్పినా తప్పనిసరిగా అమలు చేయాలన్నారు. వీటన్నింటిపై పక్కాగా ప్రణాళిక రూపొందించి వీలైనంత త్వరగా ఆ ప్రక్రియ పూర్తి చేయాలి. ఆరోగ్య శ్రీ కార్యక్రమంలోకి క్యాన్సర్ వ్యాధిని తీసుకుని వచ్చి పరిమితి లేకుండా వైద్యసేవలు అందిస్తున్నామన్నారు. మూత్రపిండాల వ్యాధిగ్రస్తుల కోసం ప్రత్యేకాస్పత్రిని ఉత్తరాంధ్రలో తీసుకుని వచ్చామన్నారు. ప్రతి జిల్లా. పార్లమెంటు కేంద్రంలో వైద్యకళాశాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. గీత, నేత, మత్స్యకార్మికుల కోసం అండగా ప్రభుత్వం నిలిచిందన్నారు. వాహన మిత్ర తదితర పథకాలను అందుబాటులోకి తెచ్చామన్నారు. బలహీన వర్గాల కోసం చేదోడు కార్యక్రమాన్ని తీసుకుని వచ్చామన్నారు. ప్రజల మధ్యకు వెళ్ళి, వారి సమస్యలను నేరుగా గమనించినందు వలనే అన్ని వర్గాలకు న్యాయం చేసే దిశలో ప్రభుత్వం ద్వారా సంక్షేమ కార్యకలపాలు అమలులోకి వచ్చాయన్నారు. 60లక్షల మందికి ఇంటిదగ్గరే పెన్షన్‌లు అందించగలుగుతున్నా మన్నారు. పార్టీ కార్యకర్తలు ప్రజల్లోనే ఉండి గమనిస్తే వారి సమస్యలు అనేకంగా గుర్తించగలుగుతామన్నారు. వాటిని పరిష్కరించడానికి వీలు కుదురుతుందన్నారు. గ్రామ, వార్డు సచివాల యాల ద్వారా ప్రభుత్వం ఇంటిముంగిటే పాలనను తీసుకుని వచ్చిందన్నారు. రైతు భరోసా కేంద్రాలు ద్వారా రైతులకు అపార సేవలు, విలేజ్ క్లినిక్కుల ద్వారా గ్రామాల్లో వైద్యసేవలు అందుబాటులోకి వస్తున్నాయన్నారు. కార్యకర్తలు పార్టీ పథకాలను ప్రజల మధ్యకు తీసుకుని వెళ్లాలన్నారు. చారిత్రత్మకంగా ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో వివరించాలన్నారు. వీటిపై కొందరు సృష్టించే అపోహాలను ప్రజలనుంచి తొలిగించాల న్నారు. ప్రభుత్వం గ్రామీఝణ వాతావరణంలో ప్రశాంతత, సంఘటితను ఆశిస్తుందన్నారు. ప్రభుత్వం గుండెల నిండా జనం అజెండాగా పనిచేస్తుందన్నారు. మనం సంక్షేమంపై సంతకం చేస్తున్నామంటే ప్రతి కార్యక్రమం అమలులోకి తీసుకుని వస్తున్నామన్నారు. ప్రభుత్వం చేపడుతున్న ప్రతి సంక్షేమ పథకాన్ని ప్రజల దగ్గరకు తీసుకుని వెళ్లేందుకు క్షేత్రస్థాయి నుంచి అధికారులు సహకరించాలన్నారు. గ్రామ సచివాలయ వ్యవస్థ ప్రయోజనాలను ప్రజలు గుర్తించరన్నారు. ఆ దిశలో ఆ వ్యవస్థలో ప్రతి ఉద్యోగి పనిచేయాల న్నారు, పభుత్వం నిర్వహిస్తున్న ప్రతి సంక్షేమ కార్యక్రమాలపై అమలు, వాటి ఫలితాలు, లబ్ధి తదితరంశాలపై సీఎం జగన్ అధికారులనుంచి సమగ్రం సమాచారాన్ని తెలుసుకున్నారు. ఆయా విభాగాల వారిగా వారికి ప్రత్యేకంగా మార్గదర్శనం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఇప్పటి వరకు పరిపాలన కాలం ఎంతో సంతృప్తిని ఇచ్చింద న్నారు. ఏడాది తిరుగక ముందే దాదాపు నాలుగు లక్షల ఉద్యోగాలు కల్పించా మన్నారు. గ్రామ సచివాలయాల్లో 500ల వరకు కీలక సేవలు అందుతున్నా యన్నారు. ప్రజా సంక్షేమం కోసం అనేక సంచలనాత్మక కార్యక్రమా లను అమలులోకి తీసుకుని వచ్చామన్నారు. రాష్ట్రంలో ఎవ్వరికి అన్యాయం జరుగకూడదనే ఉద్దేశంతో సోషల్ ఆడిట్‌నే ఏర్పాటు చేసామన్నారు. ఏ సంక్షేమ పథకంమైనా ఆ పరిధిలోకి వచ్చే లబ్ధిదారుల జాబితాను గ్రామ సచివాలయాల్లో ప్రదర్శిస్తున్నామన్నారు. తద్వారా సామాజిక తనిఖీకి అవకాశం కల్పిస్తున్నామన్నారు. అర్హత ఉండి ఈ సంక్షేమపథకం ప్రయోజనం లభించలే దనే వారు లేకుండా ఈ ప్రక్రియ ద్వారా అవకాశం కల్పిస్తున్నామన్నారు. జిల్లా స్థాయిలో కలెక్టర్లు సంక్షేమ హాస్టళ్లలో చోటు చేసుకుంటున్న పరిణామాల ఫలితాలు, అవసరతలపై సమీక్షలు నిర్వహించాలన్నారు. మంత్రులు మేరుగ నాగార్జున. చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాల కృష్ణలు. సీఎస్ సమీర్ శర్మ, ఆర్థిక శాఖ ఎస్ సీఎస్ ఎస్ఎస్ రావత్, బీసీ సంక్షేమశాఖ ముఖ్యకార్యదర్శి బి.జయ లక్ష్మి, సాంఘిక సంక్షేమశాఖ కార్యదర్శి ఎంఎం నాయక్, మైనార్టీ సంక్షేమ శాఖ కార్యదర్శి ఇంతియాజ్, గిరిజన సంక్షేమశాఖ డైరెక్టర్ ఎం.జాహ్నవి తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

# నితీష్ ప్రమాణం

≫య్యారు. ప్రమాణస్వీకారంచేసిన తర్వాత నితీష్‌కుమార్ మీడియాతోమాట్లాడుతూ 2024 ఎన్నికల తర్వాత ముఖ్యమంత్రిగా కొనసాగనని ప్రకటించారు. ఏంజరుగుతుందన్నది చెప్పలేనుకానీ 2024లో మాత్రం తాను సిఎంగా కొనసాగనని కుమార్ చెప్పారు. దీన్నిబట్టిచూస్తే నితీష్‌కుమార్ జాతీయ రాజకీయాలల్తోకి వెళతారని తెలుస్తోంది. 2014లో ప్రధానిమోడీ ప్రధాని అయ్యారని, 2024లో ఆయన ప్రధాని అవుతారా లేదా అన్నది కాలమే నిర్ణయిస్తుందని అన్నారు. 2024లో తాను ప్రధాని అభ్యర్థిని కానేకాబోనని విపక్ష పార్టీలన్నీ ముందు ఐక్యంకావాలని కుమార్ చెప్పారు. నాటిప్రధాని వాజ్‌పాయి తమపట్ల అవ్యాజ్యమైన ప్రేమను చూపించారని తమకిచ్చిన గౌరవాన్ని ఎప్పుడూ విస్మరించలేమని ఆపరిస్థితి ఇపుడు పూర్తిగా మారిపోయిందనిఅ ఆన్నారు. బిజెపిచేసిన తప్పులేమిటని ప్రశ్నించినమీడియాతో నితీష్ మాట్లాడుతూ మీందరికీ ఏంజరిగిందో కూడా తెలుసునని, మీతో నెలన్నరరోజులుగా పరిస్థితిపై మాట్లాడలేదని మా పార్టీనాయకులు ఏంజరిగిందన్నది మీకు చెపుతారని ఆయన అన్నారు. 2020లో తాను ముఖ్యమంత్రి కావాలనికోరుకోలేదని, అన్నివైపులనుంచి ఒత్తిడి రావడంతోనే అంగీకరించానని చెప్పారు. 2015 అసెంబ్లీ ఎన్నికల్లో జెడియుకు 70స్థానాలు వచ్చాయని, 2020 అసెంబ్లీ ఎన్నికల్లో 43స్థానాలు మాత్రమే వచ్చాయని అన్నారు. మా పార్టీ నాయకులు, కార్యకర్తలు బిజెపితో తెగతెంపులుచేసుకోవాలని కోరారని వారి నిర్ణయంతోనే వెళ్లానని చెప్పారు. అంతకుముందు ప్రమాణస్వీకారంచేసే సమయంలో తేజస్వి యాదవ్ ముఖ్యమంత్రి నితీష్‌కుమార్ పాదాలను తాకి ఆయన ఆశీస్సులుకోరారు. గతంలో జరిగిన అన్ని అంశాలను క్షమించేసామని, 2017లో నితీష్ అనుసరించిన వైఖరిపై ఆమె స్పందిస్తూ చెప్పారు. ఇదిలా ఉంటే బిజెపని నాయకులుకేంద్ర కార్యాలయంలో బుధవారం ధర్నాకు దిగారు. నితీష్‌కుమార్ పార్టీకి నమ్మకద్రోహంచేసారని బిజెపి ఆయన్ను ఐదుసార్లు ముఖ్యమంత్రిచేసిందని, ఇపుడు ద్రోహంచేసారని పేర్కొంటూ నిరసన నినాదాలుచేసారు. బీహార్‌ప్రజలు రానున్నరోజుల్లో ఆయనకు గుణపాఠం చెపుతారని సీనియర్ బిజెపి నేత రాజ్యసభ ఎంపి సుశీల్‌కుమార్‌మోడీ అన్నారు. మోడీ ముఖ్యమంత్రి నితీష్‌కుమార్‌కు అత్యంత సన్నిహితునిగా మెలిగారు. ఎన్‌డిఎ కూటమిలో ఉన్నపుడు ఆయన డిప్యూటి సిఎంగా పనిచేసారు. ఇక కొత్తకేబినెట్‌లో డిప్యూటి సిఎంతోపాటు లల్లూప్రసాద్‌యాదవ్ పెద్దకుమారుడు తేజ్‌ప్రతాప్‌యాదవ్‌కూడా కేబినెట్‌లో ఉంటారు. మొత్తం 16 మంది మంత్రులతోకేబినెట్‌ను ఏర్పాటుచేస్తారని సమాచారం. ఇతర పార్టీ నాయకులు అలోక్‌మెహతా, లలిత్‌యాదవ్, అనితాదేవి, కుమార్ సర్వజిత్, భాయి బీరేంద్ర, సురేంద్రరామ్, వీణాసింగ్ వంటివారు కూడా మంత్రిపదవులు దక్కించుకోవచ్చని ప్రచారంజరుగుతోంది. జెడియునుంచి 13 మంది నాయకులు కేబినెట్‌లోప్రమాణంచేస్తారని అంచనా. విజయ్‌చౌదరి, అశోక్‌చౌదరి, బిజేంద్ర యాదవ్, సంజయ్‌ఝా, ఉపేంద్రకుష్వాహా, శ్రావణ్‌కుమార్; జమాఖాన్‌లే ఉంటారని అంచనా. ఇక మిత్రపక్షం కాంగ్రెస్‌నుంచి రాష్ట్రపార్టీ అధ్యక్షుడు మదన్‌మోహన్‌ఝా, అజీత్‌వర్మ, షకీల్ అహ్మద్‌ఖాన్, రాజేష్‌కుమార్‌రామ్‌లు మంత్రులుగా రావచ్చని అంచనా. హిందూస్థానీ అవామ్‌మోర్చానుంచి సంతోష్‌కుమార్ మాంఝి, మాజీ సిఎం జితన్‌రామ్ మాంజిలు కూడా మంత్రిపదవులు ఆశిస్తున్నవారిలో ఉన్నారు. ఇక సిపిఎం పార్టీ కూడా కొత్తప్రభుత్వాన్ని బయటినుంచి మద్దతివ్వాలనినిర్ణయించింది. సిపిఎం ప్రభుత్వంలో చేరబోదని, బయటినుంచి మద్దతిస్తుందని చెప్పారు.

## విజయవాడ పోక్సో కోర్టు సంచలన తీర్పు

**విజయవాడ.ఆగస్టు10,ప్రభాతవార్త ప్రతినిధి:** విజయవాడ పోక్సో కోర్టు సంచలనాత్మక తీర్పును వెలువరించింది. కొండపల్లి బాలుడిపై లైంగిక చర్యలకు పాల్పడిన తిరుపతిరావుకు మరణించే వరకు జీవిత ఖైదు శిక్ష విధిస్తూ న్యాయమూర్తి ఇచ్చారు. ఆరేళ్ళ బాలుడిపై తిరుపతిరావు అసహజ లైంగిక వేధింపులకు పాల్పడ్డాడు. బుధవారం విజయవాడ పోక్సో కోర్టులో విచారణ జరిగింది. ఈ కేసులో మొత్తం 23 మంది సాక్షులను పబ్లిక్ ప్రాసిక్యూటర్ జివి నారాయణరెడి విచారించారు. నిందితునికి చనిపోయే వరకు జీవిత ఖైదు విధిస్తూ కోర్టు తీర్పు చెప్పింది.

## గుడ్‌బై

≫పాలయ్యానని అన్నారు. తనను ఓడించిన వారే ప్రస్తుతం పార్టీలో చక్రం తిప్పుతున్నారని అన్నారు. భవిష్యత్తు ప్రణాళికను త్వరలోనే ప్రకటిస్తానని తెలిపారు. పార్టీలో కొందరు తనను టార్గెట్ చేస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని ప్రజల నుంచి తనను దూరంచేయాలనే కుట్రచేస్తున్నారని ఆరోపించారు. పార్టీలో క్రమశిక్షణ కలిగిన నాయకునిగా తాను 24గంటలు ప్రజలకోసం పార్టీకోసం పనిచేశానని చెప్పుకొచ్చారు. టిడిపిలో కొందరు నాయకులు తనను మానసికంగా హత్యచేశారని బిసి నేతనైన తనను అవమానాలకు గురిచేశారని పేర్కొంటూ కన్నీటిపర్యంతమ య్యారు. బడుగు బలహీన వర్గాలకు మేలు చేసే విషయంలో తానెప్పుడూ వెనకాడబోనని స్పష్టంచేశారు. తనకు జరుగుతున్న అవమానాలు అన్యాయంపై పలుసార్లు పార్టీ పెద్దల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేకపోవడంతోనే రాజీనామా బాట పట్టడం జరిగిందని వివరించారు.

## టెన్త్‌లో ఉత్తమ స్కూళ్లకు అవార్డులు

**విజయవాడ,ఆగస్టు10,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో టెన్త్ పబ్లిక్ పరీక్షల్లో 100శాతం ఉత్తీర్ణతతో పాటు అత్యధిక మార్కులు సాధించిన ప్రభుత్వ ఉన్నత పాఠశాలలకు బెస్ట్ స్కూల్ అవార్డులను ఏపీ విద్యాశాఖ అందజేయనున్నది. ఈ ఏడాది ఈ అవార్డులను 7 ప్రభుత్వ విద్యాసంస్థలను ఈ అవార్డుల కోసం ఎంపిక చేసారు. ఆగస్టు15వ తేదిన ఏర్పాటు చేసే కార్యక్రమంలో సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్వయంగా ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు ముఖ్యమంత్రి జగన్ అవార్డులను అందజేస్తారు. ప్రకాశం జిల్లా హనుమంతునిపాడు జెడ్పీ హైస్కూల్, శ్రీకాకుళం జిల్లా కింతలి జెడ్పీ హైస్కూల్, విజయనగరం జిల్లా తాటిపూడి ఏపీ బాలికల రెసిడెన్షియల్ హైస్కూల్, విజయనగరం జిల్లా భద్రగిరి గిరిజన సంక్షేమ బాలికల రెసిడెన్షియల్ స్కూల్‌చ విజయనగరం జిల్లా పెరుమాలి ఏపీ మోడల్ స్కూల్, ప్రకాశం జిల్లా రాయవరం బాలికల సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్, కర్నూలు డాక్టర్ ఏపీజె అబ్దుల్ కలామ్ మెమోరియల్ మున్సిపల్ కార్పోరేషన్ హైస్కూల్, శ్రీకాకుళం జిల్లా వంగర కెజీబీ విద్యాలయం బెస్ట్ స్కూళ్ళగా ఎంపికయ్యాయి. ప్రతి విద్యా సంవత్సరం టెన్త్ మంచి ఫలితాలను సాధించే ప్రభుత్వ పాఠశాలలు ఇదే తరహాలో అవార్డులు అందజేస్తారు. ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన ఫలితాలు సాధించేందుకు వీలుగా ప్రభుత్వం ఈ అవార్డులను ఇవ్వాలని నిర్ణయం తీసుకుంది.

## అపారం

≫కాబట్టి కేంద్ర ప్రభుత్వం స్పందించి పోలవరం ముంపు భాధితులకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజి ఇస్తే ఎవరి దారి వాళ్ల బ్రతుకుతామని, ఈ నరకం మాకొద్దు, పోలవరం ప్యాకేజినే ముందు అన్నట్టు వరద బాధితులు కేంద్ర బృందం ముందు తమ గోడు వెలిబుచ్చారు. అక్కడ నుండి కేంద్ర బృందం కొండ్రాజుపేట గ్రామానికి చేరుకోగా అక్కడ ఉన్న గ్రామస్తులు సైతం తమకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజి ఇప్పించాలని డిమాండ్ చేశారు. కేంద్ర బృందం పర్యటనకు వరద ముంపు ఆటంకంగా మారటంతో శబరికొత్తగూడెం, కొండ్రాజుపేట, చిన్న ఆర్యూరు, పెద్ద ఆర్యూరు గ్రామాలకే పరిమితం అయ్యింది. వి.ఆర్.పురం మండలం వడ్డిగూడెం, రాజుపేట, రేఖపల్లి, వి.ఆర్.పురం, కూనవరం పర్యటనకు దారి లేకపోవటంతో రద్దు అయ్యింది. వరదలతో జరిగిన నష్టాన్ని అంచనా వేయటానికి వరదముంపు ప్రాంతాల్లో పర్యటించిన కేంద్ర బృందంలో శ్రీరవినీష్‌కుమార్, శ్రీమురుగనాథం, శ్రీఅరవింద్‌కుమార్, వారి వెంట జిల్లా కలెక్టర సుమిత్, జేసి, ఒయస్‌డి, చింతూరు ఐటిడిఎ పివో వివిధ శాఖల అధికారులు ఉన్నారు.

## కృష్ణమ్మ

≫ క్కుల నీటి ప్రవాహం వచ్చి చేరుకుంది. కాగా శ్రీశైలం పూర్తి స్థాయి నీటిమట్టం 885 అడుగులు కాగా డ్యాం నీటినిల్వ సామర్థ్యం 215.807 టియంసి లుగా ఉంటుంది. ఈక్రమంలోనే శ్రీశైలం రిజర్వయర్ బుధవారం సాయంత్రం 6 గంటల సమయానికి నీటిమట్టం 884.40 అడుగులుగా ఉండగా నీటినిల్వసామర్థ్యం 211.9572 టియంసి లుగా నమోదు అయింది. అదే విధంగా వచ్చిచేరుతున్న వరద నీటి ప్రవాహంతో తెలంగాణా రాష్ట్రం ఎడమ గట్టు జలవిద్యుత్ కేంద్రాల్లో టి.ఎస్.జెన్-కో అదికారులు విధ్యుత్ ఉత్పత్తిని కోనసాగిస్తు ఉత్పత్తి అనంతరం దిగువకు 31,784 క్యూసెక్కుల నీరు విడుదల చేయడం జరుగుతుంది. అదే విధంగా శ్రీశైలం కుడిగట్టు జలవిద్యుత్ కేంద్రంలో ఉత్పత్తి చేస్తు 30,091క్యూసెక్కుల నీరు విడుదల చేయడం జరుగుతుంది. అదే విధంగా శ్రీశైలం డ్యాంకు ఇదే క్రమంలో వరద ప్రవాహం చేరుతుంటే జలశయం ఇంజనీర్లు క్రస్ట్‌గేట్ల ఎత్తున పెంచి నీటిని విడుదల చేసే అవకాశం ఉంది.

## తుంగభద్ర

≫శ్రీమఠం అధికారులు మహిళా భక్తులు దుస్తులు మార్చుకోవడానికి ఏర్పాటు చేసిన తాత్కాలిక షెడ్లు నీట మునిగాయి. భక్తులు ఎవరూ నదిలోకి వెళ్ల కుండా ఉండడానికి అధికారులు చర్యలు చేపట్టారు. శ్రీమఠం అధికారులు, పోలీసులు, రెవిన్యూ సిబ్బంది, సచివాలయ సిబ్బంది తదితర అధికారులు భక్తులు, ప్రజలు నదిలోకి వెళ్ళకుండా ఉండేందుకు బారీకేడ్లు ఏర్పాటు చేశారు. తుంగభద్ర నది సమీపంలో ఉన్న గంగమ్మ దేవాలయం చుట్టూ ఈ వరద నీరు ప్రవహిస్తోంది. తుంగభద్ర నదిలో ప్రమాదకరంగా ప్రవహిస్తున్న వరద నీటిని ఆర్‌డిఓ రామకృష్ణారెడ్డి పరిశీలించారు. నదీతీరంలో పగడ్బందీ చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ తుంగ భద్ర నదిలో నీరు ఉధృతంగా ప్రవహిస్తుండడంతో నదీతీర గ్రామాల ప్రజలను అధికారులు అప్రమత్తం చేశారు. ముఖ్యంగా కౌతాళం, కోసిగి, మంత్రాలయం, నందవరం మండలాల్లోని గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు ఆదేశాలు జారీ చేశారు. మేళిగనూరు, గుడికంబాల, అగసనూరు, సాతనూరు, టి.నారాయణపురం, కాచాపురం, రాంపురం, మాధవరం, చెట్నహాళ్ళి, మంత్రాలయం, నదీ కైరవాడి, నాగలదిన్నె తదితర గ్రామాల ప్రజలను నదీతీరంలోకి వెళ్ళకుండా చర్యలు తీసుకున్నారు. తుంగభద్ర నదీతీరంలోని ఆయా గ్రామాల్లో వరదల నీటి ఉధృతికి మోటర్లు నీట మునిగాయి. తద్వారా రైతులు, ఆయా గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రజలు ప్రభుత్వ అధికారులు తెలియజేసే సలహాలు పాటించాలని అధికారులు కోరారు. గ్రామాల్లో ఎటువంటి ఆస్థి, ప్రాణనష్టం జరుగకుండా చూడాలని ఆర్‌డిఓ అధికారులకు సూచించారు.

### వారం - వర్జ్యం

**11-8-2022 గురువారం**

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం, శ్రావణ మాసం, శుక్ల పక్షం, కార్తె ఆశ్లేష
చతుర్దశి ఉ.9-40
ఉత్తరాషాఢ ఉ.6-43; త.శ్రవణం తె.5-09
వర్జ్యం ఉ.10-27 ల 11-56
రా.కా.మ.1-30 ల 3-00 వ
యమగండం ఉ.6-00 ల 7-30 వ
దుర్ముహూర్తం ఉ.10-00 ల 10-48 వ
మ.2-48 ల 3-36 వ

### వార్తాఫలం

**మేషం:** శుభ కార్య చర్చలు ఫలిస్తాయి. అనుకోని బంధువుల రాక ఆనందదాయకం.

**వృషభం:** సేవా కార్యక్రమాల్లో పాల్గొంటారు. క్రయ-విక్రయాలు సామాన్యం.

**మిథునం:** అన్ని వ్యవహారాల్లో మీదే పై చేయిగా ఉంటుంది. ఉద్యోగం లభిస్తుంది.

**కర్కాటకం:** శారీరక, మానసిక అలసటకు లోనవుతారు. స్వగృహ కోరిక తీరుతుంది.

**సింహం:** ఉద్యోగులకు స్థాన చలనం. విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు.

**కన్య:** చోర భయం పొంచి వుంది, విలువైన పత్రాల విషయంలో జాగ్రత్త.

**తుల:** వ్యతిరేకతలు ఎదురైనా ముఖ్యమైన నిర్ణయాలు అమలు చేస్తారు. వాహన యోగం.

**వృశ్చికం:** ధార్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు. దూర ప్రాంత ప్రయాణ సూచన.

**ధనుస్సు:** దంపతుల మధ్య మనస్పర్థలు. సామాన్య ధన లాభం. ప్రయాణం వాయిదా.

**మకరం:** అనుకోని ధన లాభ సూచనలున్నాయి. వృద్ధుల ఆరోగ్యం మెరుగవుతుంది.

**కుంభం:** ఎదురు చూస్తున్న శుభ వార్తలు వింటారు. విలువైన వస్తువులు కొనుగోలు.

**మీనం:** శుభ కార్యాలకు హాజరవుతారు. కళాకారులకు ప్రోత్సాహం లభిస్తుంది.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

### SINGAM KUIL RED WEDNESDAY
DrawDate on:10/08/22

DAY - SINGAM SERIES Dr No:147
1st Prize Rs.100000/- 927681
2nd Prize Rs.7000/- 77932
3rd Prize Rs.3500/-
06254 10697 12829 29882 38640
49535 56309 59426 76379 91720
4th Prize Rs.200/-
0555 0988 2511 2702 3945 5031 7017
7445 7492 9391
5th Prize Rs.100/-
0374 1474 2057 2323 2402 5678 7675
8748 9053 9423
6th Prize Rs.50/-
0058 1333 3154 4818 6121 7487 9062
0092 1534 3206 4880 6202 7789 9080
0130 1556 3556 5019 6206 7867 9141
0203 1725 3582 5022 6401 7997 9164
0356 1964 3616 5124 6417 8001 9278
0370 2015 3802 5183 6427 8038 9299
0518 2138 3851 5240 6581 8312 9436
0566 2417 3913 5362 6655 8542 9534
0706 2489 4226 5425 6739 8543 9573
0713 2570 4242 5696 6775 8554 9974
0827 2639 4330 5714 6812 8668
0933 2827 4371 5893 6965 8683
1022 2955 4393 5909 7000 8716
1089 3044 4565 6083 7204 8921
1240 3111 4606 6120 7460 9058

DAY - KUIL SERIES Dr No:147
1st Prize Rs.100000/- 137592
2nd Prize Rs.7000/- 18233
3rd Prize Rs.3500/-
00935 04484 04567 20729 23893
36435 37930 41124 70020 76605
4th Prize Rs.200/-
0134 0331 0557 2059 3765 5818 8143
8832 9493 9562
5th Prize Rs.100/-
0488 2483 2618 3647 4451 5374 5811
6300 6615 9106
6th Prize Rs.50/-
0030 1234 3498 4490 5906 7234 8881
0106 1371 3579 4577 5937 7260 8895
0156 1423 3620 4599 5974 7264 9024
0451 1586 3817 4643 6093 7339 9145
0519 1730 3841 4813 6139 7556 9369
0601 1842 3977 4854 6182 7608 9503
0604 2113 4110 4871 6224 7664 9672
0708 2516 4145 5041 6230 7688 9731
0765 2636 4213 5078 6314 7696 9755
0775 2718 4300 5098 6561 8046 9927
0918 2912 4370 5298 6623 8192
0931 3007 4379 5325 6786 8358
1145 3107 4381 5518 6940 8604
1150 3258 4406 5538 6941 8641
1169 3340 4454 5846 7200 8827

### ROSA DEER PEARL WEDNESDAY
DrawDate on:10/08/22

DAY - ROSA SERIES Dr No:147
1st Prize Rs.100000/- 328932
2nd Prize Rs.7000/- 95200
3rd Prize Rs.3500/-
08759 17742 26374 29480 37641
40086 87438 92104 97225 98203
4th Prize Rs.200/-
0331 1072 1093 1252 2189 2292 2423
4751 5273 6465
5th Prize Rs.100/-
2649 4098 4227 4977 5197 5198 6961
7064 8139 8450
6th Prize Rs.50/-
0103 1690 2746 4473 5748 7715 8452
0135 1724 2781 4505 5756 7732 8706
0175 1800 2805 4567 5978 7848 8824
0290 1818 2900 4583 6224 7873 8878
0297 1941 3341 4670 6313 7899 9013
0386 1955 3441 4755 6371 7956 9014
0388 1957 3629 4772 6528 7995 9044
0531 2155 3839 4980 7158 8034 9220
0787 2171 3846 5100 7210 8087 9276
0941 2354 4032 5248 7334 8133 9443
1071 2374 4058 5429 7387 8368
1495 2396 4132 5528 7574 8379
1558 2406 4209 5542 7590 8383
1598 2438 4265 5723 7656 8394
1611 2692 4308 5746 7665 8443

DAY - DEER SERIES Dr No:147
1st Prize Rs.100000/- 216327
2nd Prize Rs.7000/- 86192
3rd Prize Rs.3500/-
01691 03414 04686 08262 15890
33174 35810 49034 72409 78575
4th Prize Rs.200/-
0047 0142 0909 2327 3216 3286 6800
6837 7706 8913
5th Prize Rs.100/-
0576 1050 2023 6482 6659 7943 8197
8221 8301 8674
6th Prize Rs.50/-
0120 1724 2864 4074 5952 7596 9113
0251 1958 2883 4190 6390 7620 9165
0618 1994 2891 4347 6446 7672 9195
0673 2003 3022 4434 6770 7776 9289
0790 2098 3108 4527 7029 7777 9435
0852 2115 3135 4874 7132 7900 9526
0875 2135 3151 4936 7154 7910 9576
0938 2311 3496 5075 7162 7979 9722
0945 2326 3558 5121 7182 8113 9738
1221 2403 3575 5215 7282 8160 9858
1275 2447 3616 5413 7312 8164
1302 2570 3713 5578 7346 8167
1351 2642 3972 5610 7389 8216
1512 2715 3977 5619 7395 8659
1530 2781 4047 5706 7467 9028

### THANGAM VAIRAM FORTUNE WEDNESDAY
DrawDate on:10/08/22

DAY - THANGAM SERIES Dr No:147
1st Prize Rs.100000/- 398476
2nd Prize Rs.7000/- 79784
3rd Prize Rs.3500/-
18922 25796 48588 53540 57240
68824 77042 78902 95273 99785
4th Prize Rs.200/-
0242 0613 0696 1821 4311 4432 6170
7636 9490 9722
5th Prize Rs.100/-
0756 0947 1713 2793 3174 3527 4470
5821 9325 9344
6th Prize Rs.50/-
0032 1844 3239 4438 5924 7966 9478
0304 1849 3347 4483 6160 7996 9573
0362 1886 3425 4512 6381 8081 9632
0414 1989 3452 4595 6484 8210 9757
0461 2009 3490 4643 6536 8251 9777
0722 2356 3568 4658 6709 8302 9789
0758 2401 3733 4873 6831 8323 9801
0886 2429 3848 4896 6882 8410 9803
0895 2590 3870 4975 7081 8440 9950
1379 2757 3896 5191 7154 8613 9966
1515 2798 4002 5205 7390 8742
1538 2916 4017 5277 7418 9006
1710 3032 4018 5382 7434 9055
1774 3041 4059 5420 7646 9335
1819 3180 4315 5549 7794 9466

DAY - VAIRAM SERIES Dr No:6
1st Prize Rs.50000/- 867549
2nd Prize Rs.7000/- 33764
3rd Prize Rs.3500/-
16739 43117 63137 66424 68131
82117 82311 86662 93964 94476
4th Prize Rs.200/-
0619 3465 6609 7431 7473 7978 8419
8449 8715 9179
5th Prize Rs.100/-
0292 0939 1538 2848 4379 5363 9225
9546 9602 9990
6th Prize Rs.50/-
0148 1269 2197 4673 7020 8146 9109
0270 1344 2412 5188 7022 8163 9152
0328 1418 2436 5348 7147 8217 9241
0334 1572 2485 5505 7149 8240 9483
0458 1618 2589 5739 7261 8294 9521
0552 1636 2922 5917 7269 8296 9588
0573 1676 2933 6010 7307 8405 9666
0640 1718 2978 6074 7377 8526 9753
0919 1734 2992 6098 7552 8551 9774
0948 1848 3262 6371 7580 8719 9974
0968 1849 3380 6410 7908 8910
0993 1872 3784 6527 7957 8968
1047 1879 4216 6542 7981 9055
1234 2013 4395 6574 8072 9071
1254 2031 4439 6590 8103 9087

### NALLANERAM MANI FORTUNE WEDNESDAY
DrawDate on:10/08/22

DAY - NALLANERAM SERIES Dr No:147
1st Prize Rs.50000/- 255133
2nd Prize Rs.7000/- 28681
3rd Prize Rs.3500/-
14272 26265 32041 39055 52357
52981 59609 63896 87704 93698
4th Prize Rs.200/-
1535 3574 3984 4158 4168 4361 5586
6941 7823 8078
5th Prize Rs.100/-
0232 3749 5224 5276 5296 5638 6783
7574 9097 9450
6th Prize Rs.50/-
0015 1625 3196 4520 6082 7702 9397
0122 1692 3356 4548 6097 7717 9411
0243 1787 3369 4816 6125 7774 9472
0332 1865 3469 4961 6174 7855 9544
0582 2140 3493 5040 6184 8381 9584
0653 2473 3680 5105 6248 8601 9702
0756 2570 3796 5205 6360 8767 9729
1022 2593 3915 5425 6470 8797 9734
1225 2622 4010 5644 6718 8806 9745
1233 2703 4051 5744 6931 8809 9799
1383 2732 4084 5746 6969 8831
1452 2790 4140 5932 6993 8984
1484 2810 4294 5934 7221 9079
1598 2952 4357 6036 7450 9360
1624 3046 4443 6040 7586 9393

DAY - MANI SERIES Dr No:6
1st Prize Rs.50000/- 395441
2nd Prize Rs.7000/- 13646
3rd Prize Rs.3500/-
24140 24327 25966 50237 55074
62772 67180 72844 77078 78640
4th Prize Rs.200/-
1367 1729 3887 4101 4631 5561 5574
6245 7639 8099
5th Prize Rs.100/-
0081 0289 0734 0984 3299 4444 5066
7050 7305 8235
6th Prize Rs.50/-
0006 1343 2643 3800 5361 7281 8575
0073 1463 2758 3829 5394 7365 8838
0095 1475 2826 3843 5901 7414 8970
0108 1593 3037 3859 5933 7459 9049
0204 1701 3133 3967 5972 7502 9191
0480 1702 3166 4294 6181 7513 9217
0532 1761 3252 4412 6231 7573 9489
0584 1817 3273 4451 6235 7794 9542
0731 1828 3275 4453 6317 7991 9905
0850 1851 3556 4785 6605 8375 9989
0886 2249 3579 4800 6622 8407
0917 2303 3596 4837 6726 8440
0927 2327 3677 5036 6744 8473
1053 2397 3712 5176 6815 8507
1182 2452 3796 5258 7153 8563

### KUMARAN VISHNU STAR WEDNESDAY
DrawDate on:10/08/22

DAY - KUMARAN SERIES Dr No:147
1st Prize Rs.50000/- 935778
2nd Prize Rs.7000/- 25326
3rd Prize Rs.3500/-
01306 11874 15953 16255 19203
22029 22302 57391 66993 79981
4th Prize Rs.200/-
1758 3245 3392 3751 4073 4963 6261
6475 7288 8702
5th Prize Rs.100/-
0321 0983 2946 3713 5043 8182 8488
9476 9575 9985
6th Prize Rs.50/-
0013 1549 2836 4164 5356 6846 9283
0018 1593 2937 4202 5457 6905 9314
0041 1630 3088 4225 5553 7050 9325
0092 1851 3419 4229 5562 7178 9349
0108 2223 3504 4392 5681 7315 9419
0345 2252 3552 4429 5832 7377 9486
0417 2321 3578 4566 5965 7464 9695
0430 2461 3624 4595 6073 7859 9752
0485 2463 3765 4752 6242 7868 9841
0656 2495 3779 4853 6382 8258 9999
0763 2533 3783 4944 6430 8261
1351 2536 3869 5109 6591 8464
1371 2538 3932 5172 6661 8791
1450 2678 4061 5260 6713 8902
1455 2819 4152 5309 6770 9107

DAY - VISHNU SERIES Dr No:147
1st Prize Rs.50000/- 382695
2nd Prize Rs.7000/- 72666
3rd Prize Rs.3500/-
14890 34183 39856 42568 59142
74403 85903 90110 95273 95537
4th Prize Rs.200/-
0869 1728 1969 3185 4803 6219 7286
8163 9071 9698
5th Prize Rs.100/-
0353 0447 1542 3046 3298 3967 4397
5334 7880 9405
6th Prize Rs.50/-
0053 1890 3462 5163 5894 7296 9425
0142 1998 3494 5332 5956 7326 9541
0276 2216 3498 5349 6332 7466 9575
0340 2266 3523 5354 6343 7612 9594
0415 2338 3539 5382 6352 7719 9643
0562 2491 3644 5427 6561 7780 9681
0738 2560 3875 5438 6677 8043 9683
1010 2595 4000 5472 6736 8173 9786
1133 2640 4132 5589 6750 8326 9897
1365 2765 4253 5643 6781 8385 9938
1463 2940 4338 5742 6910 8459
1541 3020 4413 5797 6925 8471
1556 3147 4532 5838 7065 8542
1673 3354 4666 5878 7089 8652
1812 3425 5146 5893 7268 8767

### SWARNALAXMI LION EMERALD WEDNESDAY
DrawDate on:10/08/22

SWARNALAXMI SERIES Dr No:147
1st Prize Rs.50000/- 169834
2nd Prize Rs.7000/- 47962
3rd Prize Rs.3500/-
14125 25313 36204 47443 58611
69540 71322 71932 82816 93705
4th Prize Rs.200/-
0521 1998 2561 2833 3816 4048 6409
8436 9200 9289
5th Prize Rs.100/-
0206 0324 3598 3716 5099 5434 7289
7298 8110 9853
6th Prize Rs.50/-
0078 1919 3410 4842 6425 7458 9669
0179 2250 3432 4951 6426 7481 9748
0317 2255 3452 5055 6448 8025 9772
0425 2268 3561 5102 6490 8197 9856
0523 2305 3815 5139 6538 8270 9867
0571 2353 3883 5295 6609 8294 9902
0719 2460 4082 5494 6675 8531 9906
0763 2593 4368 5504 6683 8803 9907
1165 2735 4445 5590 6773 8804 9931
1194 2800 4527 5755 6806 8959 9956
1568 3014 4542 6038 6921 9072
1665 3123 4658 6087 6939 9238
1668 3185 4690 6228 7020 9247
1704 3258 4727 6345 7090 9507
1898 3379 4793 6375 7152 9568

DAY - LION SERIES Dr No:6
1st Prize Rs.50000/- 479433
2nd Prize Rs.7000/- 68178
3rd Prize Rs.3500/-
13560 24514 24765 35455 46261
57130 68637 79842 81758 92238
4th Prize Rs.200/-
0486 0897 1699 2180 7150 7410 7662
9037 9369 9959
5th Prize Rs.100/-
1227 1611 2516 5392 6506 7515 7741
7810 8339 9457
6th Prize Rs.50/-
0016 1696 3326 4365 5885 7219 9219
0075 1709 3351 4366 5988 7921 9225
0153 2084 3422 4574 6054 7963 9252
0249 2103 3487 4577 6161 8007 9462
0351 2421 3489 4800 6270 8180 9497
0359 2686 3667 4803 6430 8185 9523
0457 2785 3683 4858 6475 8424 9709
0474 2794 3700 4949 6498 8494 9785
0560 2952 3884 4956 6511 8526 9844
0622 2969 3927 5065 6598 8616 9858
0858 3022 4043 5307 6641 8640
0876 3030 4059 5488 6660 8778
1130 3037 4166 5542 6702 8800
1560 3137 4177 5751 6709 8889
1594 3275 4225 5834 7167 9084

11-08Pg3exHMNWJQE:Layout 1 8/11/22 12:07 AM Page 1

సాహితీ
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం fb.com/vaartha
PUBLISHED FROM VISAKHAPATNAM, VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM, SRIKAKULAM
11-8-2022 గురువారం సంపుటి : 28 సంచిక : 192, పేజీలు : 10+6 వెల : 6.50

టెన్త్‌లో ఉత్తమ స్కూళ్లకు అవార్డులు
విజయవాడ పోక్సో కోర్టు సంచలన తీర్పు
2లో



## మళ్లీ సిఎంగా నితీష్ ప్రమాణం

### ముఖ్యమంత్రి పీఠంపై ఎనిమిదోసారి

### డిప్యూటీ సిఎంగా తేజస్వియాదవ్

**పాట్నా,ఆగస్టు 10:** జనతాదళ్ యు నేత నితీష్ కుమార్ బుధవారం ముఖ్యమంత్రిగా ఎనిమిదో సారి ప్రమాణస్వీకారంచేసారు. ఆర్జెడి అధినేత శాసనసభలో విపక్షనేత తేజస్వియాదవ్ ఇపుడు జెడియుకు మద్దతు పలకడంతో ఆయన కూడా డిప్యూటి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసారు. గవర్నర్ ఫఘుచౌహాన్ ఇద్దరిచేతా ప్రమాణస్వీకారంచేయించారు. అంతకుముందు 2015లో కూడా ఇద్దరూ ఇదేవిధంగా ప్రమాణ స్వీకారంచేసారు. అయితే 2017లో నితీష్ కుమార్ తెగతెంపులుచేసుకుని బిజెపితో చేతులుకలిపారు. మిగిలిన కేబినెట్ మంత్రులు తర్వాతప్రమాణం చేస్తారని ప్రకటించారు. ఒకటి రెండురోజుల్లోనే మంత్రుల ప్రమాణ స్వీకారంచేస్తారని, ఈనెల 12వ తేదీనుంచి పవిత్రమాసం ఖార్వాన్స్ ప్రారంభం అవుతున్నందున ఆకాలంలో మంత్రుల ప్రమాణం శాఖల కేటాయింపులుంటాయని ఆర్‌జెడినేత చెప్పారు. మహాకూటమిలోని ఏడుపార్టీల నాయకులు ప్రమాణస్వీకార కార్యక్రమంలో పాల్గొన్నారు. వీరితోపాటు తేజస్వి కుటుంబ సభ్యులు మొత్తం హాజర ≫2

## ఈసెట్ ఫలితాలు విడుదల

**విజయవాడ,ఆగస్టు10,ప్రభాతవార్తప్రతినిధి:** ఈసెట్-2022 ఫలితాలు విడుదలయ్యాయి. ఈ ఫలితాలను హైయర్ ఎడ్యుకేషన్ సొసైటీ కార్యాలయంలో రాష్ట్ర ఉన్నత విద్యామండలి చైర్మన్ హేమచంద్రారెడ్డి బుధవారం విడుదల చేసారు. జూలై22న ఆన్‌లైన్ విధానంలో నిర్వహించిన ఈ పరీక్షకు సుమారు 37వేల మంది విద్యార్థులు హాజరయ్యారు. జేఎన్టీయూ కాకినాడ ఆధ్వర్యంలో ఈ పరీక్షను నిర్వహించారు. ఈ సందర్భంగా హేమచంద్రారెడ్డి మాట్లాడుతూ ఫలితాల్లో మొత్తం 92.93శాతం మంది ఉత్తీర్ణులయ్యారని తెలిపారు. మొత్తం 14 విభాగాల్లో జరగాల్సివుంది. అయితే 11 విభాగాల్లో మాత్రమే నిర్వహించామన్నారు. కొన్ని కోర్సుల్లో ఉన్న సీట్ల కంటే దరఖాస్తులు తక్కువగా రావడంతో పరీక్ష నిర్వహించలేదని తెలిపారు.పాలిటెక్నిక్ డిప్లమో పూర్తిచేసిన విద్యార్థులు నేరుగా ఇంజినీరింగ్ కోర్సులో రెండవ సంవత్సరంలో చేరడానికి ఈసెట్ పరీక్షలు రాయవలసి ఉంది.



10 క్రస్ట్‌గేట్ల నుంచి విడుదలవుతున్న నీరు

## పొంగుతున్న కృష్ణమ్మ

### 10 క్రస్ట్ గేట్లనుంచి నీరు విడుదల

**శ్రీశైలంప్రాజెక్టు,ఆగస్టు10,ప్రభాతవార్త:** నల్లమల్ల నడుమ కృష్ణమ్మ పొంగిపొర్లుతూ బిరబిరసాగూతూ నాగార్జునుడి చెంతకు పరుగులిడుతుంది.ఈక్రమంలోనే శ్రీశైలం రిజర్వాయర్‌కు వరద ప్రవాహవేగం మరింతగా ఇన్‌ఫ్లో పుంజుకోవడంతో శ్రీశైలం జలశయం ఇంజనీర్లు అప్రమత్తంతో క్రస్ట్‌గేట్ల సంఖ్యను పెంచి 10 రెడియల్ క్రస్ట్‌గేట్లను ఒక్కొక్కటి 10 అడుగుల ఎత్తుమేరకు తెరచి స్పిల్‌వే గుండా 2,77,540 క్యూసెక్కుల నీటిని సాగర్ జలశయంకు తరలిస్తున్నారు.కాగా శ్రీశైలం డ్యాంకు అత్యధిక క్యూసెక్కుల నీరు వచ్చిచేరుతుండడంతో రిజర్వాయర్ నీటితో తొనికిసులాడుతుంది.అదే విధంగా జలశయం నుండి జాలువారుతున్న కృష్ణమ్మ అందాలను చూచేందుకు సందర్శకులు తాకిడి పెరిగింది.ఈక్రమంలోనే శ్రీశైలంకు ఎగువన ఉన్నా జూరాల గేట్లను తెరచి స్పిల్ వే ద్వారా 1,91,179 క్యూసెక్కుల నీరు, విద్యుత్ ఉత్పత్తి ద్వారా 29,964 క్యూసెక్కుల నీరు, సుంకేసుల నుండి 1,56,766 క్యూసెక్కుల నీరు, మొత్తం 3,77,909 క్యూసె ≫2



మంత్రాలయం వద్ద గంగమ్మ ఆలయాన్ని చుట్టేసిన వరదనీరు

## ఉత్తుంగ తుంగభద్ర

### మంత్రాలయంలో ఉధృతంగా వరద

### టిబి డ్యామ్ 33 గేట్లు ఎత్తివేత

**మంత్రాలయం,ఆగస్టు 10,ప్రభాతవార్త:** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి మఠానికి ఆనుకొని ప్రవహిస్తున్న తుంగభద్ర నది ఉధృతంగా ప్రవహిస్తోంది.కర్ణాటకలోని ఎగువ ప్రాంతాల్లో కురిసిన భారీ వర్షాలకు తుంగభద్ర డ్యాం పూర్తిస్థాయిలో నిండింది.తద్వారా టిబి డ్యాం అధికారులు 33 గేట్లను ఎత్తి నీటిని దిగువకు విడుదల చేశారు.ఇందులో 28 గేట్లు 4 అడుగల ఎత్తువరకు,5 గేట్లను 1 అడుగు ఎత్తువరకు ఎత్తి నీటిని దిగువకు విడుదల చేశారు.ప్రస్తుతం నదిలో సుమారు 1,80,000 క్యూసెక్కుల నీరు ప్రమాదకరంగా ప్రవహిస్తోంది.ముఖ్యంగా మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి మఠం సమీపంలో మెట్లకు ఆనుకొని నది నీరు ప్రవహిస్తోంది. నదిలో నీరు అధిక మొత్తంలో ప్రవహిస్తుండడంతో ≫2



## కొత్త సిజెఐ లలిత్

### రాష్ట్రపతి ఆమోదం

### 27న బాధ్యతల స్వీకారం

**న్యూఢిల్లీ, ఆగస్టు 10:** భారత 29వ ప్రధా న్యాయమూర్తిగా జస్టిస్ ఉదయ్ ఉమేష్ లలిత్ నియమితులయ్యారు. భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము బుధవారం ఆయన నియామకాన్ని ఆమోదిస్తూ నోటిఫికేషన్ వెలువరించారు. ఈనెల 27వ తేదీ ఆయన బాధ్యతలు స్వీకరిస్తారు. ప్రస్తుత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీరమణ ఈనెల 26వ తేదీ పదవివిరమణచేస్తున్నారు. రాజ్యాంగంలోని 124వ అధికరణం సెక్షన్‌రెండుప్రకారం తమనకున్న అధికారాలతో జస్టిస్ ఉదయ్ ఉమేష్‌లలిత్‌ను భారతప్రధాన న్యాయమూర్తిగా నియమించేందుకు రాష్ట్రపతి ఆమోదం తెలిపారని న్యాయమంత్రిత్వ శాఖ నోటిఫికేషన్ జారీచేసింది. కొత్త సిజెఐ ఈనెల 27వ తేదీ బాధ్యతలు స్వీకరించనున్నట్లు వెల్లడించింది. అయితే లలిత్‌కు కేవలం మూడునెలలకంటే తక్కువకాలమే పదవీకాలంఉంది. నవంబరు ఎనిమిదవ తేదీనాటికి ఆయన 65ఏళ్లవయసుకు వస్తారు. దీనితో ఆయన పదవీకాలం కూడా ముగుస్తుంది.

## టిడిపికి జి. చిరంజీవి గుడ్‌బై

**మంగళగిరి, ఆగస్టు 10, ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి గంజి చిరంజీవి తన పార్టీ పదవికి పార్టీ క్రియాశీలక సభ్యత్వానికి బుధవారం రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. మంగళగిరి ఐబిఎన్ ప్రెస్ క్లబ్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో గంజి చిరంజీవి తన రాజీనామా వ్యవహారాన్ని తెలిపారు.తెలుగుదేశం పార్టీలో తనకు సముచిత స్థానం లభించనందునే పార్టీకి పార్టీ పదవికీ రాజీనామా చేస్తున్నట్లు వివరించారు. ఓబిసి అభ్యర్థిగా తెలుగుదేశం పార్టీలో ఎటువంటి న్యాయం తనకు జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రస్తుతం పార్టీ తనను పక్కన పెట్టినందునే రాజీనామా నిర్ణయం తీసుకున్నట్లుగా ఆయన చెప్పారు. తెలుగుదేశం పార్టీ ఓబీసీగా తనకు ఎమ్మెల్యే అభ్యర్థిగా అవకాశం కల్పించిందని కేవలం 12 ఓట్లతోనే తాను ఓటమి ≫2

# సంక్షేమ హాస్టళ్లకు ప్రత్యేక నిధి

### జిల్లా కలెక్టర్లు, ప్రజా ప్రతినిధులు విధిగా సంక్షేమ హాస్టళ్లు సందర్శించాలి

### విద్యార్థుల ఆరోగ్య పరిస్థితులపై వైద్యాధికారులు తరచు పరీక్షలు నిర్వహించాలి

### బిసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సంక్షేమ హాస్టళ్లపై స్వయంగా పరిశీలన చేయించాలి


### హాస్టళ్ల డైట్,నిర్వాహణ చార్జీలు పెంచేందుకు ప్రతిపాదనలను రూపొందించాలి: సిఎం జగన్



**విజయవాడ,ఆగస్టు10,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్ల నిర్వాహణకు ప్రత్యేకంగా నిధి ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి వెల్లడించారు. రాష్ట్రంలోని అన్ని సంక్షేమ హాస్టళ్లలన్నింటితో పాటు గురుకుల ఆశ్రమ పాఠశాలలను ఏడాదిలోగా యుద్ధ ప్రతిపాదికన సకల సదుపాయాలతో తీర్చిదిద్దాలన్నారు.మన బడి.నాడు,నేడులో సంక్షేమ హాస్టళ్ల అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యతను ఇవ్వాలన్నారు.సంక్షేమ వసతి గృహాల నిర్వాహణ ఖర్చులు,డైట్ చార్జీలను పెంచనున్నట్లు తెలిపారు. ఇందుకు అనుగుణంగా ప్రతిపాదలను రూపొందించాలన్నారు.హాస్టల్ విద్యార్థుల ఆరోగ్య సమస్యలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ప్రతి హాస్టల్‌ను నిర్ధిష్ట సమయంలో వైద్యాధికారులు సందర్శించాలన్నారు.ఆరోగ్య కార్యకర్తలు, సమీప విలేజీ క్లినిక్, ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల సిబ్బంది తరచు హాస్టల్‌కు వెళ్లి విద్యార్ధుల ఆరోగ్యస్దితి గతులను తెలుసుకోవాలన్నారు. అవసరమైన వైద్యం అందించాలన్నారు. జిల్లా కలెక్టర్లు కచ్చితంగా ఎప్పటికప్పుడు హాస్టళ్లపై సమగ్ర సమాచారాన్ని తీసుకోవాలన్నారు. ఇందుకు సంబంధించి పూర్తి అవగాహన కోసం జిల్లా కలెక్టర్లు ఒక షేడ్యూల్డ్ నిర్ణయించుకుని హాస్టళ్లపై ఆకస్మిక దాడులు చేయాలన్నారు. అవసరాన్నిబట్టి హాస్టళ్లలో నిద్రచేయాలన్నారు. విద్యార్ధులతో కలిసి భోజనం చేయడం, వారి స్దితిగతులను తెలుసుకోవడం చేయాలన్నారు. మంత్రులు, శాసనసభ్యులు, స్ధానిక సంస్ధల ప్రతినిధులు విధిగా సంక్షేమ హాస్టళ్లు, గురుకుల పాఠశాలలపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి బుధవారం తన క్యాంప్ కార్యాలయంలో సమీక్షను నిర్వహించారు. సంక్షేమ హాస్టళ్లకు కొత్తరూపు, సమగ్ర కార్యచరణకు సిఎం జగన్ అధికారులకు కీలకాదేశాలు జారీ చేసారు.

సంక్షేమ హాస్టళ్లపై తాను స్వయంగా పరిశీలన చేయించానన్నారు.మనం చేయాల్సింది చాలా ఉందన్నారు. హాస్టళ్ల అభివృద్ది పనులను అధికారులు తమ సొంత పనులు అనుకుని చేయాలన్నారు. రాష్ట్రంలో సాంఘిక, గిరిజన, బిసి, మైనారిటీ సంక్షేమశాఖలకు సంబంధించి 4,472 హాస్టళ్లలో 4,84,862 మంది విద్యార్ధులున్నారని సమావేశంలో అధికారులు సిఎం జగన్ దృష్టికి తీసుకుని వచ్చారు. దాదాపు 4వేల హాస్టళ్లకు స్వంత భవనాలు ఉన్నాయని తెలిపారు. నాడు-నేడు 2వ దశ కార్యక్రమంలో ఈ హాస్టళ్ల రూపురేఖలు మార్చాలని సిఎం జగన్ ఆదేశించారు.సంక్షేమ వసతిగృహాల్లో అన్ని మౌలిక వసతులు కల్పించాలన్నారు.బిసిల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంటుందన్నారు. బిసీ వర్గాలకు సంక్షేమ ఫలాలు అందించేందు కోసమే ప్రత్యేక కార్పోరేషన్లు ఏర్పాటు చేసామన్నారు.సంక్షేమ హాస్టళ్ల కీలకంగాను, వివిధ అభివృద్ధి కార్యక్రమాల అభివృద్దిని గురించి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి సంబంధిత అధికారులతో ప్రత్యేకంగా మాట్లాడారు, నాడు-నేడు రెండో విడత కార్యక్రమాలను అమలుచేసి, సంక్షేమ హాస్టళ్లను అభివృద్ధి చేయాలనుకుంటుంది. ఇందుకు సంబంధించి ఎప్పటికప్పుడు పరిస్థితులను విద్యా, సాంఘిక సంక్షేమశాఖ అధికారులకు సీఎం జగన్ ఆదేశాలు జారీ,చేస్తున్నారు. ఆయా హాస్టల్స్ పరిస్దితుల గురించి అడిగి తెలుసుకున్నారు. మన కొడుకు లేదా కూతురు ఆ హాస్టల్‌లో ఉండి చదివితే, అక్కడ ఎలా ఉండాలని కోరుకుంటామో, ఆవిధంగా మన సంక్షేమ హాస్టళ్ళను మార్చాలని అధికారులను ఆదేశించారు.. అన్ని హాస్టళ్లలో నాణ్యమైన ఆహారం, ≫2

కొత్త భవనంలోనే ఇక
## పార్లమెంటు సమావేశాలు
5లో



## కరోనా సమాచారం

| |
|---|
| **ప్రపంచంలో** |
| మొత్తం బాధితులు 59.15 కోట్లు |
| మరణాలు-64.42 లక్షలు |
| **దేశంలో** |
| తాజా కేసులు - 16,047 |
| మరణాలు - 54 |
| **తెలంగాణలో** |
| తాజా కేసులు- 605 |
| మృతులు -0 |



ఆర్అండ్ఆర్ ఇప్పించాలని కేంద్ర బృందాన్ని కోరుతున్న శబరి కొత్తగూడెం గ్రామస్తులు

## వరద నష్టం అపారం

### ముంపు ప్రాంతాల్లో కేంద్ర బృందం పర్యటన

### కేంద్ర బృందానికి ఆర్ అండ్ ఆర్ సెగ

### గోదావరి-శబరి నదులకు పోటెత్తిన వరద

**చింతూరు ఆగస్టు 10 ప్రభాతవార్త:** గోదావరి-శబరి వరదముంపు ప్రాంతాల్లో కేంద్రం బృందం బుధవారం పర్యటించింది.వరదల వల్ల జరిగిన నష్టాన్ని అంచనా వేసి కేంద్ర ప్రభుత్వానికి నివేదిక అందించటం కోసం వరద ముంపు ప్రాంతాల్లో పర్యటించిన కేంద్ర బృందానికి ఆర్ అండ్ ఆర్ ఇప్పించి తమను ఎగువ ప్రాంతాలకు తరలించాలని ముంపు బాధితులు కేంద్ర బృందం ముందు వాపోయారు. వరదల వల్ల జరిగిన నష్టాన్ని అంచనావేయటానికి వచ్చిన ఈ బృందం సభ్యులకు వరద బాధితుల నుండి ఆర్ అండ్ ఆర్ సెగ తగిలింది. ఢిల్లీ నుంచి రాత్రి విశాఖపట్నం చేరుకోని, ఉదయం విశాఖపట్నం నుంచి చింతూరు చేరుకున్న బృందం సభ్యులు చింతూరు ఐటిడిఎలో జిల్లా కలెక్టర్(పాడేరు),ఇతర అధికారులతో సమావేశమై వారి షెడ్యూల్ ప్రకారం వరదముంపు ప్రాంతాల్లో పర్యటించాల్సి ఉండగా గోదావరి,శబరి నదులు ఉప్పొంగటంతో కేంద్ర బృందం పర్యటనను కుదించారు.ఎక్కడికి అక్కడ రోడ్లు నీటమునగటంతో అతి కష్టం మీద చింతూరు ఐటిడిఎ నుంచి బయలుదేరిన బృందం చింతూరు-ఒరిస్సాలను కలిపే యన్.హెచ్.323 కుయుగూరు వైపు వేళ్లే ప్రయత్నం చేయగా రోడ్డు మొత్తం శబరి బ్యాక్‌వాటర్‌తో నీటమునిగింది.అక్కడ వరద ముంపు ఏస్థాయికి చేరింది,లెవల్స్ గురించి జిల్లా కలెక్టర్‌ను నుండి కేంద్ర బృందం అడిగి తెలుసుకుంది.అక్కడ నుండి చట్టి చేరుకోని చట్టి -భద్రాచలం రోడ్డుపై వరదనీరు చేరి యన్.హెచ్.30 మునిగిపోయింది.దాంతో ప్రత్యామ్నాయ రహదారిపై అతికష్టం మీద సాయంత్రం 5గం॥లకు కేంద్ర బృందం కూనవరం మండలం శబరికొత్తగూడెం గ్రామానికి చేరుకుంది.

ఆ గ్రామములో 300 గృహాలు ఉంటె మొత్తం గృహాలన్ని వరద ధాటికి కుప్పకూలీన దృశ్యాలు కేంద్ర బృందానికి కొట్టవచ్చినట్టు కనిపించాయి.వరద బాధితులతో కేంద్రం బృందం, జిల్లా కలెక్టర్ ఇతర అధికారులు మాట్లాడుతుండగానే శబరినదిలోని వరద నీరు ఆ ప్రాంతాన్ని చుట్టుముట్టు తుండటం గమనార్హం. కేంద్రం బృందంతో మాట్లాడిన కూనవరం యంపిపి రంగమ్మ,మరో 8మంది సర్పంచ్‌లు, మాజీ యంపిపి పాయం వెంకయ్యలు తాము తీవ్రంగా నష్టపోయామని, ఇక ఇక్కడ ఉండే పరిస్థితి లేదని, వరదలతో ఎగువన ఉన్న అడవిలో గుడిసెలు వేసుకుంటె అటవిశాఖ నుంచి తమకు ఇబ్బం దులు ఎదురవుతున్నాయని, వ్యవసాయంకూడా చేయటానికి పరిస్థితి అనుకూలంగా లేదని,తాము తరలిపోవటమే మార్గంతప్ప వేరే దారి లేదని, ≫2

## ఆ వీడియో ఒరిజినల్ కాదు..

### మార్ఫింగ్ లేదా ఎడిటింగ్ జరిగి ఉండొచ్చు

### అనంతపురం ఎస్పీ పక్కీరప్ప వెల్లడి



మీడియాతో మాట్లాడుతున్న ఎస్పీ పక్కీరప్ప

**అనంతపురం, ఆగస్టు 10 ప్రభాతవార్త బ్యూరో:** హిందూపురం ఎంపి గోరంట్ల మాధవ్‌కు సంబంధించి సోషియల్ మీడియాలో చక్కర్లు కొడుతున్న ఆ వీడియో ఒరిజినల్‌ది కాదని, మార్ఫింగ్ లేదా ఎడిటింగ్ జరిగి ఉండవచ్చని అనంతపురం జిల్లా ఎస్పీ పక్కీరప్ప కాగినెల్లి అనుమానం వ్యక్తం చేశారు. తమకు లభించిన సమాచారం మేరకు సోషియల్ మీడియాలో వైరల్ అయిన ఆ వీడియో మొట్ట మొదటి సారిగా ఐటిడిపి అఫిషియల్ అనే వాట్సాప్ గ్రూపులో ఈ నెల 4వ తేది రాత్రి 2.07 నిమిషాలకు +447443703968 అనే నెంబర్ నుంచి తొలిసారిగా ఆ వీడియోను పోస్టు చేసినట్లు జిల్లా ఎస్పీ వెల్లడించారు. ఈ వీడియోకు సంబంధించి బాధితులు ఎవరూ ఎటువంటి ఫిర్యాదు చేయలేదన్నారు. బుధవారం జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన ఈ కేసుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. హిందూపురం ఎంపి గోరంట్ల మాధవ్ ప్రతిష్ట దెబ్బతీసే విధంగా మార్ఫింగ్ చేసి వీడియోలను సోషియల్ మీడియాలో వైరల్ చేసినట్లు ఎంపి అభిమాని అయిన కొనతానపల్లి వెంకటేశ్వరరావు అనంతపురం టూ టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఈ నెల 4వ తేదిన ఫిర్యాదు చేశాడని ఎస్పీ తెలిపారు. ఆ ఫిర్యాదు మేరకు 185/2022 సెక్షన్ 67ఎ, 66ఇ, ఆఫ్ ఐటి యాక్ట్ సెక్షన్ 292, 509 ఆఫ్ ఐపిసి కింద కేసు నమోదు చేశామన్నారు. ఇంత వరకు లభించిన సమాచారం మేరకు సోషల్ మీడియాలో వైరల్ అయిన వీడియో మొట్టమొదటి సారిగా ఐటిడిపి అఫియల్ అనే వాట్సాప్ గ్రూప్ నుంచి పోస్టు చేసినట్లు ఆయన చెప్పారు. ఈ వీడియో పోస్టుచేసిన కొన్ని క్షణాల ముందు ఐటిడిపి అఫిషియల్ అనే వాట్సాప్ గ్రూప్‌లో ముందు పేర్కొన్న నెంబర్‌కు యాడ్ చేసినట్లు ≫2

11-8Pg4 :Layout 1 8/11/22 11:51 PM Page 1



వార్త

మంచివాడు బానిసగా ఉన్నా స్వతంత్రుడే, చెడ్డవాడు రాజైనా బానిసే.

-సెయింట్ అగస్టిన్

# ర్యాగింగ్ భూతాన్ని నిరోధించలేమా?


ర్యాగింగ్‌ను నిరోధించడానికి చట్టాలు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని పాలకులు చేస్తున్న ప్రకటనలు కాగితాలకే పరిమితమైపోతున్నాయి. ప్రభుత్వం ఎంత తీవ్రస్థాయిలో హెచ్చరికలు జారీచేసినా ఈ జాఢ్యం ఆగకపోగా చాపకిందనీరులా విస్తరిస్తూనే ఉంది. అయితే ఈర్యాగింగ్ కార్యకలాపాలను సాధ్యమైనంతవరకు వెలుగుచూడకుండా అటు కొన్ని యాజమాన్యాలు, ఇటు కొందరు రాజకీయ నాయకులు కూడా అడ్డుకుంటున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీంతో ఈ విషసంస్కృతి విశ్వవిద్యాలయాలు, ప్రొఫెషనల్ కాలేజీలు దాటి ఇంటర్మీడియేట్ స్థాయిలోకి కూడా చేరుకుంటున్నది. కొత్తగా కాలేజీలో అడుగుపెట్టిన వారికి బెరుకు, భయం పోగొట్టేందుకు చేపట్టిన పరిచయ వినోద కార్యక్రమం కేవలం కొందరు విద్యార్థులకారణంగా ప్రాణాంతక వికృత క్రీడగా మారిపోయింది. ఎన్నో వ్యయ ప్రయాసాలకు ఓర్చి, సెకండరీ విద్యను పూర్తి చేసుకొని ఉజ్వల భవిష్యత్తును ఊహించుకుంటూ కాలేజీల్లో అడుగుపెట్టే విద్యార్థులకు ఎదురయ్యే అవమానాలు భరించలేక కొందరు తమలోతాము కుమిలిపోతుండగా, మరికొందరు అర్థాంతరంగా ప్రాణత్యాగాలు చేస్తున్న సంఘటనలుకూడా గతంలో ఎన్నోవెలుగు చూశాయి. పాశ్చాత్య సంస్కృతి, విషవలయంలో చిక్కుకొని ఆలోచనారహితంగా వీరు చేస్తున్న ఈ ర్యాంగింగ్‌ను సున్నితమనస్కులు తట్టుకోలేక పోతున్నారు. ఆ బాటలోనే గతంలో వరంగల్‌లో ఇద్దరు మెరిక్లాంటి విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకున్నారు. ఆ తర్వాత గాంధీ వైద్యకళాశాలలో కూడా ఒక విద్యార్థి బలవంతపు మరణానికి పాల్పడ్డాడు. మొత్తం మీద తెలుగు రాష్ట్రాల్లోనే కాదు దేశవ్యాప్తంగా ఈ ర్యాగింగ్ శృతిమించడంతో ఉన్నతస్థాయిలో చర్చలు జరిగాయి. దీనిని ఆపకపోతే మరిన్ని పసిప్రాణాలు బలయ్యే ప్రమాదం ఉందని సర్వత్రా ఆందోళన వ్యక్తమైంది. ఈ దశలో కేంద్రమానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వశాఖ కల్పించుకొని ర్యాగింగ్ నిరోధానికి చర్యలు చేపట్టాల్సిందిగా వివిధ రాష్ట్ర ప్రభుత్వాలను దేశంలోని విశ్వవిద్యాలయాలకు ప్రొఫెషనల్ విద్యాసంస్థలకు లేఖలు రాసింది. 1997లో ఆనాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సమగ్రమైన చట్టమే తీసుకువచ్చింది. 1975 మార్చి 18నరాష్ట్ర శాసనసభ ఆమోదించిన ర్యాగింగ్ చట్టం ప్రకారం వేధింపులకు గురిచేస్తే ఆరునెలల జైలుశిక్ష, జరిమానాలు, ర్యాగింగ్‌పేర కిడ్నాప్ చేసినా లేదా ఇతర అసహజ చర్యలకు పాల్పడినట్లు రుజువు అయితే ఐదేళ్ల జైలుతోపాటు, పదివేల రూపాయల జరిమానా విధించవచ్చు. మరణానికి కారకుడైనా లేదా ఆత్మహత్యకు ప్రేరేపించినా జీవితకాలం లేదా పదేళ్ల పాటు జైలు, పదివేల రూపాయల జరిమానా విధించవచ్చు. వీటన్నింటిని మించి ర్యాగింగ్‌చేసిన విద్యార్థులను ఆయా విద్యాసంస్థల నుంచి బయటకు పంపడమేకాక వారికి మరొకచోట అడ్మిషన్ ఇవ్వరాదని కూడా చట్టంలో పేర్కొన్నారు. చాలా రాష్ట్రాల్లో ఈ చట్టాన్ని అమలు చేస్తున్నారు. మంత్రులు, అధికారవర్గాలు, ముఖ్యమంత్రితోసహా అందరూ హెచ్చరికలు చేస్తున్నా ఈ రాక్షస క్రీడ కొనసాగుతూనే ఉన్నది. గతనెలలో హైదరాబాద్ రాజేంద్రనగర్‌లోని వ్యవసాయ విశ్వవిద్యాలయంలో ర్యాగింగ్ కలకలం సృష్టించింది. జూనియర్ విద్యార్థులపై ర్యాగింగ్ పేరుతో కొందరు సీనియర్లు అసభ్యంగా ప్రవర్తించారని ఆరోపణలు వచ్చాయి. బాధిత విద్యార్థి ఒకరు గత నెల 25న ఢిల్లీలోని యాంటిర్యాగింగ్ హెల్ప్‌లైన్‌కు ఫిర్యాదు చేశాడు. దీనిపై వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉన్నతాధికారులకు ఢిల్లీ నుంచి ఆదేశాలు రావడంతో ఆ మరుసటి రోజే ఒక కమిటీని నియమించారు. ఆ కమిటీ ర్యాగింగ్ జరిగిన విషయం వాస్తవమేనని ధృవీకరిస్తూ ర్యాగింగ్ రాక్షసక్రీడలో మొత్తం ఇరవైమంది పాల్గొన్నట్లు నిర్ధారిస్తూ నివేదిక ఇచ్చింది. కమిటీ నివేదిక ఆధారంగా ర్యాగింగ్‌కు పాల్పడిన వారిపై చర్యలకు శ్రీకారం చుట్టారు. ఇక నిజామాబాద్ జిల్లా ఆర్మూర్‌లో కూడా జూనియర్‌లను వేధిస్తున్న సంఘటన వెలుగు చూసింది. ఇది ప్రిన్సిపాల్ దృష్టికి రావడంతో సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఇలాంటి సంఘటనలు అటు ఆంధ్రప్రదేశ్‌లో కూడా తరచుగా చోటుచేసుకుంటున్నాయి. ఇక రకరకాల మనస్తత్వం గల మనుషులు ఉంటారు. కొందరు ఒంటరిగా ఉండేందుకు ఇష్టపడుతుంటారు. మరికొందరు నలుగురితో కలివిడిగా పోవాలనుకుంటారు. అంతేకాదు ఎలాంటి అవమాన విపత్కర పరిస్థితులు ఎదురైనా ఎదుర్కొంటారు. కానీ సున్నిత హృదయులు మాత్రం ఏ చిన్నసమస్య ఎదురైనా చిన్న అవమానం జరిగినా తల్లడిల్లిపోతారు. ఇవన్నీ ఆయా మనస్తత్వాలతోపాటు పెరిగిన వాతావరణాన్ని బట్టి ఉంటుంది. అందుకే ఒకరిని ర్యాగింగ్ చేశాం కదా అని మరొకరిపై ప్రయోగిస్తే స్వాభిమానంతో ఆత్మహత్యలు చేసుకోవడానికి కూడా వెనుకాడరు. ఇలాంటి సంఘటనలు ఎన్నో జరిగాయి. ఈ విషయం సీనియర్లు గ్రహించలేకపోతున్నారు. ర్యాగింగ్‌ను అరికట్టేందుకు ప్రభుత్వాలు చట్టాలు చేస్తుందే కానీ త్రికరణశుద్ధిగా అమలు చేసేందుకు కృషి జరగడం లేదు. దోషులను రుజువులతోపాటు కోర్టుముందు నిలబెట్టడంలో విఫలమవుతున్నారు. అన్నింటికంటే ముఖ్యంగా ర్యాగింగ్ చేసేటప్పుడు సాధారణంగా ప్రత్యక్ష సాక్షులు ఉండే అవకాశం లేదు. ఒకవేళ ఉన్నా వారు కోర్టుకువచ్చి సాక్ష్యాలు చెప్పడానికి ఇష్టపడరు. అందువల్ల న్యాయస్థానాల్లో రుజువు కాదనే ధైర్యంతోనే కొందరు ఇలా వ్యవహరిస్తున్నారు. సమగ్రంగా చర్చించి, చట్టాన్ని మరింత సవరించి, ఈ జాఢ్యం విద్యార్థుల జీవితాలను కబళించకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

దూరదృష్టి లేని వ్యక్తి ఉన్నతాశయాలు సాధించలేడు. గొప్పపనులు చేపట్టలేడు.



ఉడ్రోవిల్సన్

పొగిడేవారు లేనప్పుడు, కష్టాలు చుట్టుముట్టినప్పుడు మనల్ని మనం బాగా తెలుసుకోగలం.



శామ్యూల్ జాన్సన్

## ప్రజావాక్కు



### పాఠశాలల క్రమబద్ధీకరణ

ఇంటిపక్కనే పాఠశాల ఉండాలని తల్లిదండ్రులు కోరుకోకూడదని విద్యాశాఖ మంత్రి వ్యాఖ్యానించడం సమంజసంగా లేదు. పాఠశాలల క్రమబద్ధీకరణ పేరుతో ప్రస్తుతం చేపడుతున్న చర్యలపట్ల పేద,బలహీనవర్గాల్లో తీవ్రవ్యతిరేక ఎదురవుతోంది. ప్రాథమిక పాఠశాల దూరమైతే బలహీనవర్గాల పిల్లలు విద్యకు దూరమైపోతారు. అంటే తరగతుల విలీనం సామాజిక న్యాయానికి తీవ్ర విఘాతం కలిగించడమే అన్నది సామాజిక శాస్త్రవేత్తల అభిప్రాయం. దూరం పెరగడం మాత్రమే గాక ఆ పాఠశాలకు చేరాలంటే వాగులు, వంకలు, రైల్వే లెవెల్ క్రాసింగులుదాటాల్సి రావడమే లేక జాతీయ రాష్ట్ర రహదారిలో వెళ్లాల్సిన పరిస్థితి వుంటేనో వారిభద్రతకు ముప్పు కలుగుతుంది. పాఠశాలఅందుబాటులో ఉండిపిల్లలకు భద్రత ఉండాలి అన్నది విద్యాహక్కులో ప్రధానసూత్రం. ప్రస్తుత క్రమబద్ధీకరణ చర్యల వలన పాఠశాల దూరమవడంతోపాటు పిల్లల భద్రతకు పెను ముప్పు ఏర్పడుతోంది. కాబట్టి బడ్జెట్, రాబడి అనే అంశం తో సంబంధం లేకుండా పాఠశాలల కొనసాగింపు జరగాలి.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### పోలీసులకు కనువిప్పుకావాలి!

నంద్యాల పట్టణంలో రౌడీ షీటర్లు ఓ కానిస్టేబుల్‌ని వెంటపడి దారుణంగా హత్యచేయడం రాష్ట్రంలో అరాచక పరిస్థితికి అద్దంపడుతున్నది. పోలీసులకే రక్షణ లేకపోతే ఒక సామాన్యుల పరిస్థితి ఏమిటో ఊహించుకోలేం. రాజకీయనాయకుల అండతో అరాచక శక్తులు పేట్రేగిపోతున్నాయి. మహిళల పరిస్థితి మరీదారుణం అని చెప్పాలి. ఇంటి నుంచి బయటకు వెళితే క్షేమంగా తిరిగిరాగలమా అన్న భయంనెలకొంది. ఈ దుస్థితికి కారణం ఎవరు?ఇప్పటికైనా రాష్ట్ర పోలీసు శాఖ ఒత్తిళ్లకు లొంగకుండా చట్టబద్ధంగా పనిచేయాలి.

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

### అసత్య ఆరోపణలు తగవు!

పోలవరం ప్రాజెక్టు నిర్మాణంలో ఎటువంటి అవినీతి, అక్రమాలు చోటు చేసుకోలేదని కేంద్రమంత్రి బిశ్వేశ్వర్‌టుడు రాజ్యసభకు తెలియచేశారు.అయితే గత ఎన్నికల ముందు ప్రధాని మోడీ, ఇతర బిజెపి నేతలు అందుకు విరుద్ధంగా గత తెలుగుదేశం ప్రభుత్వంపై నిందలు వేశారు. మోడీ గారుఅయితే చంద్రబాబు పోలవరం ప్రాజెక్టును ఏటిఎం లా వాడుకుంటున్నారని అభాండాలు వేశారు. ప్రజలు ఇప్పటికైనా వాస్తవాలు తెలుసుకోవాలి.

-గరిమెళ్లరామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### పరిశుభ్రతతోనే వ్యాధులు దూరం

రాష్ట్రవ్యాప్తంగా వర్షాకాలం వచ్చిందంటే చాలు కొన్ని పాఠశాలల్లో మధ్యాహ్నభోజనం,వసతిగృహాల్లో అన్నం తిని విద్యార్థులు ఫుడ్‌పాయిజన్‌తో వాంతులు,విరేచనాలు, కడుపునొప్పితో బాధపడుతున్న సంఘటనలు అధికంగాఉన్నాయి. ఇటీవల కాలంలో ఈ సమస్య మరింత ఎక్కువగా ఉంది. విద్యార్థులు వరుసగా ఏదో ఒకచోట అస్వస్థతకు గురవుతున్నారు. వీటికి అనేక కారణాలు ఉన్నాయి. వంటశాలలు సరిగ్గా లేకపోవడం, తాగునీటి కొరత, శుద్ధిచేసిన జలాలు లేకపోవడం, వ్యక్తిగత పరిశుభ్రత పాటించకపోవడం, అపరిశుభ్ర వాతావరణంలో వంటలు చేయడం కూడా ఒకందుకు కారణం. ఆహారంలో బ్యాక్టీరియా లేదా వైరస్‌లు చేరడం వల్ల ఫుడ్‌పాయిజన్ అవుతుంది. ఒక్కోసారి నిర్లక్ష్యం చేస్తే విద్యార్థుల ప్రాణాలకు ముప్పు వాటిల్లే ప్రమాదం ఉంది. దీనిని అరికట్టాలంటే అధికారులు, ఉపాధ్యాయులు వంటచేసే సిబ్బంది అప్రమత్తమై తగు జాగ్రత్తలు తీసుకోవాలి.

-కామిడి సతీష్‌రెడ్డి, పరకాల, భూపాలపల్లిజిల్లా

### సజ్జల తీరు సరికాదు!

పార్లమెంట్ సభ్యుడు గోరంట్ల మాధవ్ అభ్యంతరకర వీడియోపై నిజాలు నిగ్గ తేల్చాలని రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ వాసిరెడ్డి పద్మ రాష్ట్రడిజిపికి లేఖ రాయగా, ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి అది సదరు పార్లమెంట్ సభ్యుని ప్రైవేట్ వ్యవహారమని, చర్యలు తీసుకోకపోతే కొంపలేం మున గవని భిన్నమైన వ్యాఖ్యలు చేస్తున్నారు. అది ప్రైవేట్ వ్యవహా రమైతే మహిళా కమిషన్ ఛైర్ పర్సన్ లేఖ ఎలా రాస్తారు? సజ్జల గారు ప్రభుత్వ సలహాదారు మాత్రమే! కానీ ఆయన తరుచు మీడియా ముందుకు వచ్చి ప్రతి విషయంలో వివాదా స్పద వ్యాఖ్యలు చేయడం చూస్తుంటే ఒక రాజ్యాంగేతర శక్తిగా ఆయనే ప్రభుత్వాన్ని నడుపుతున్నట్లుంది. రాష్ట్ర గవర్నర్ వెంట నే జోక్యం చేసుకుని పరిస్థితి చక్కదిద్దాలి.

-కంభంపాటి కోటేశ్వరరావు, విశాఖపట్నం

### పాడి రైతులను ఆదుకోవాలి

గ్రామాల్లో వీధికుక్కల బెడద ఎక్కువగా రోజురోజుకు పెరుగుతోంది. పాడి పశువులు, లేగ దూడలు కుక్కలు బారిన పడి మృత్యువాతపడుతున్నాయి. దీంతో పాడి పశువుల, గొర్రెల పెంపకదార్లు ఆర్థికంగా నష్టపోతున్నారు. దూడలు కుక్కల దాడిలో చనిపోవడంతో పశువుల పాలు సక్రమంగా ఇవ్వకపోవడం వలన పాల దిగుబడి తగ్గి రైతులు నష్టపోతున్నారు.ప్రభుత్వంస్పందించి పాడిరైతులను ఆదుకోవాలి.

-సాలీనా రామారావు, శ్రీకాకుళం జిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# యువశక్తి అభివృద్ధికి ఆలంబనగా నిలవాలి

*2030వ సంవత్సరాన్ని ప్రాతిపదికగా చేసు కుని, యువతకు తాము సాధించవలసిన నిర్దిష్ట లక్ష్యాలపై కర్తవ్యో పదేశం చేయాలి. యువభాగస్వామ్యం ప్రపంచ మనుగడకు ఆయువు పట్టు. యువతను విస్మరిస్తే భవిత ప్రశ్నార్థకం. ప్రతీ యేటా ప్రపంచవ్యాప్తంగా యువజన దినోత్సవాలు జరుగుతున్నా యి.ఎన్నో సందేశసారాంశాలు ప్రపంచ యువతకు అందించబడు తున్నాయి.అయినప్పటికీ యువతలో సరైన స్ఫూర్తిని రగిలించడంలో వైఫల్యం చెందుతున్నాం. యువతను జాగృతం చేయాలి.*



సుంకవల్లిసత్తిరాజు

ఎక్కడ యువత అన్ని రంగాల్లో నైపుణ్యత ప్రదర్శించి, తలెత్తుకుని జీవిస్తుందో అక్కడ అభివృద్ధి తాండవిస్తుంది. ఎక్కడ యువత బాధ్యతా రహితంగా ప్రవర్తిస్తూ, నిస్తేజమవుతుందో అక్కడ అభివృద్ధికి స్థానం ఉండదు. నేటి ప్రపంచంలో అనేక దురలవాట్లు యువశక్తిని క్షీణింపచేస్తున్నాయి. ప్రగతిని ప్రశ్నార్థకం చేస్తున్నాయి. ప్రస్తుత ప్రపంచం అనేక గడ్డు సమస్యలను ఎదుర్కొంటున్నది. చాలా మంది ప్రజలు విద్య,వైద్య ఆరోగ్య సదుపాయాల వంటి వాటికి దూరంగా ఉన్నారు. ఇదే సందర్భంలో ఉగ్రవాదం,యుద్ధోన్మాదం వంటి సమస్యలు ప్రపంచాన్ని పట్టిపీడిస్తున్నాయి. ప్రపంచ ప్రజలు ప్రస్తుతం ఎదుర్కొంటున్న విషమ సమస్యల నుండి బయటపడాలంటే యువత నిర్మాణాత్మక పాత్ర పోషించాలి. విద్య,ఉపాధి రంగాలు యువతకు చేరువ కావాలి.యువతలో నిద్రాణమైన సామర్థ్యాన్ని జాగృతం చేసి, అభివృద్ధిలో వారికి కీలక భాగస్వామ్యం కల్పించినప్పుడే ప్రపంచం పురోగామి పథంలో దూసుకుపోతుంది. సాంఘిక,ఆర్థిక, రాజకీయ రంగాల్లో అర్థవంతమైన యువజన భాగస్వామ్యం లేకపోతే ప్రపంచం ముందుకు సాగలేదు. స్వార్థంతో, అవినీతితో, యుద్ధోన్మాదంతో, హింసతో, అంటువ్యాధులతో అస్తవ్యస్తంగా తయారైన ప్రపంచాన్ని పునర్నిర్మించవలసిన తరుణం ఆసన్నమైంది. ప్రపంచ పునర్నిర్మాణం యువశక్తిపైనే ఆధారపడి ఉంది. ఏ దేశ అభివృద్ధి అయినా ఆ దేశంలోని యువత రూపంలో నిక్షిప్తమైన మానవ వనరులపైనే ఆధారపడి ఉంటుంది. యువశక్తి పురోభివృద్ధికి పునాది. యువజనమే నిజమైన ధనం,యువబలమే భవితకు వరం. యువగళమే ప్రపంచ సౌభాగ్యానికి సోపానం. యువతగళం, రచయితకలం సమాజానికి ఒక వరం. యువ గొంతు మూగబోతే చరిత్రకు అర్థంశూన్యం.యువత సక్రమపంథాలో పయనించినప్పుడే అభివృద్ధి సాధ్యపడుతుంది. ప్రగతికి, శాంతి, సుస్థిరతలకు పట్టుగొమ్మలు యువతీయువకులు. యువత ఆలోచనలు సమాజ నిర్మాణానికితోడ్పాటును అందించగలవు. యువశక్తి సక్రమంగా వినియోగపడకపోతే జరిగే అనర్థాలు వర్ణనాతీతం. అందుకే యువశక్తి నిర్మాణాత్మకంగా ఉపయోగపడాలి. యవ్వన దశ సజావుగా ఉండాలంటే బాల్యమే అందుకు ఆలంబన. మొక్కై వంగనిది మ్రానై వంగదు అన్నట్టుగా బాల్యదశలోనే సక్రమ పెంపకం అవసరం. యవ్వనం నిర్దిష్ట లక్ష్యాలతో ఆలోచనా భరితంగా ఉండాలే కాని ఆవేశపూరితంగా ఉండరాదు. యవ్వనదశలో వచ్చే మార్పులను గమనించి పరిపక్వతతో కూడిన ఆలోచనలు అలవరుచుకోవాలి. యుక్తవయసు అనేది మానసిక భావోద్వేగాల సమాహారం.ఉన్నతస్థితిలోకి తీసుకురావాలన్నా, అధఃపాతాళానికి గెంటాలన్నా ఈ వయసులో వచ్చే విభిన్నమైన ఆలోచనలే మూలకారణం. ఈ కీలకమైన దశలోనే సకారాత్మక దృక్పథంతో యువత ఆలోచనలు వికసించాలి. ఉన్నత లక్ష్యాల సాధనకు వినియోగించుకోవాలి. మానవ పరివర్తనాక్రమంలో అతిముఖ్యమైన యవ్వన దశను విస్మరించరాదు. నిర్లక్ష్యం చేయరాదు. మానవ జీవితంలో ఏదైనా సాధించాలన్నా 25-30 సంవత్సరాల ప్రాయం అత్యంత కీలకమైనది. సత్ప్రవర్తన వలనే సమాజ వికాసం సాధ్యం. యువదశలోనే మానసిక ప్రకోపాలను నియంత్రించుకుని, బాధ్యతాయుతంగా మెలగవలసిన అవశ్యకత యువతపైనే, తల్లితండ్రులపైన ఎంతైనా ఉంది. యుక్తవయసులో యుక్తాయుక్త విచక్షణాజ్ఞానం కోల్పోయి, తప్పుదారిపడితే సమాజం తగిన మూల్యం చెల్లించుకోవలసి ఉంటుంది. యువత మద్యం, మాదకద్రవ్యాలకు లోనుకావడం, విశృంఖల లైంగిక వాంఛలకోసం, విలాసాల కోసం అనైతికమైన పద్ధతుల్లోకి నెట్టబడడం, అసాంఘిక కార్యకలాపాలవైపు ప్రేరేపించబడడం వలన యువశక్తి నిర్వీర్యమై, విధ్వంస కార్యకలాపాలకు వెన్నుదన్నుగా మారుతున్నది. నిర్మాణాత్మకంగా ఉపయోగపడవలసిన యువత దురలవాట్లకులోనై, సమాజానికి భారంగా



మారడం దురదృష్టకరం. యువత తమ బాధ్యతను విస్మరించినప్పుడు, మానవ వనరులన్నీ నిరుపయోగమే కదా. వ్యసనాల్లో యువతరం తెలియాడితే ఏ దేశ గతిఅయినా, ప్రగతి అయినా అధోగతే. హద్దులు లేని ఆవేశాలతో, అవధులు లేని ఆనందాలతో అనైతికత్వం వైపు పరుగెడుతున్న యువత భవిత అడవి కాచిన వెన్నెల మాత్రమే కాగలదు. యువవాణి చరవాణి చెంత సాష్టాంగ పడితే చైతన్యం మూగవోయి,శూన్యాకాశంలో నిద్దురపోదా? యువ తేజం నిస్తేజమై విలపించదా? యువత గళం మద్యం గ్లాసుల శబ్దాల మధ్య చిందేస్తే, చైతన్యం క్షీణించిన సమాజం చేష్టలుడిగిన చోద్యం చూడక తప్పుతుందా? అవినీతి, అరాచకాల నడుమ అనునిత్యం సంఘర్షణ పడలేక యువత అరాచకాలవైపు పరుగెడితే ప్రగతిరథం ముందుకు కదులుతుందా? కాబట్టి యువత ఆలోచనలు సక్రమ దిశలోసాగాలి. పరిపక్వతతో యోచన చేయాలి. దూరదృష్టితో తమ లక్ష్యాలను నిర్దేశించుకుని ముందుకుసాగాలి. యువత సమస్యలను పరిష్కరించడం, ప్రపంచం ఎదుర్కొంటున్న సమస్యలపై యువతకు అవగాహన కలిగించి, ప్రపంచ నిర్మాణం వైపు యువతను కార్యోన్ముఖులను చేసి, పోరాడే బాధ్యతలను అప్పగించి, ప్రత్యక్ష భాగస్వామ్యం కల్పించడం, న్యాయ సంబంధమైన, సామాజిక, ఆర్థిక, రాజకీయ, సంబంధమైన అంశాల్లో అవగాహన కల్పించడంతోపాటు ప్రపంచాన్ని పురోగమనంవైపు పయనించే విధంగా మార్గనిర్దేశనం చేసి, ప్రగతికి బాటలు వేయడమే అంతర్జాతీయ యువదినోత్సవం ముఖ్యోద్దేశం.నేడుప్రపంచం అనేకమైన సమస్యలను ఎదుర్కొంటున్నది. నిరక్షరాస్యత, నిరుద్యోగం, పేదరికం,ఆర్థిక అసమానతలు, లింగవివక్షత వంటి సమస్యలతోపాటు ఉగ్రవాదం, మాదకద్రవ్యాల వినియోగం, అక్రమ రవాణా, హింస,శ్రమదోపిడీ, అత్యాచారాలు, అవినీతి, బాలకార్మిక వ్యవస్థ, లైంగిక హింస వంటివి మాత్రమే కాకుండా సామాన్య ప్రజలకు కావలసిన కూడు,గూడు, గుడ్డ, విద్య,వైద్యం, ఆరోగ్యం వంటి సమస్యలు కోకొల్లలుగా అగుపిస్తున్నాయి. పల్లెల్లో ఈనాటికీ పారిశుద్ధ్య సమస్యలు, తాగునీటి సమస్య వంటి ఎన్నో సమస్యలు తాండవిస్తున్నాయి. చాలా దేశాలు తీవ్రవాద సమస్యతో బెంబేలెత్తిపోతున్నాయి. సామ్రాజ్యవాద శక్తులు బలహీనదేశాలను కబళించడానికి ప్రయత్నిస్తున్నాయి. పొరుగుదేశాల అవసరాలను ఆసరాగా చేసుకుని, ఇతర దేశాల్లో ఉగ్రవాదానికి సహకరిస్తున్నాయి. అనునిత్యం ప్రజలు పేదరికంతో బతకలేక నానా అవస్థలు పడుతుంటే ఇదే అదనుగా భావించి కొన్ని దుష్టశక్తులు యువతలోని బలహీనతలను తమకు అనుకూలంగా మలచుకుని, వారిని వివిధ రకాల మాఫియా విషవలయాల్లోకి మళ్లించడానికి ప్రయత్నాలు చేస్తున్నాయి. యువశక్తి నిర్మాణానికి కాకుండా, విధ్వంసానికి వినియోగపడితే మానవ మనుగడే దుర్లభం.1999లో ఐక్యరాజ్యసమితి యువత కోసం ఒక తీర్మానాన్ని ఆమోదించింది. 2020 నుండి ప్రతీ సంవత్సరం ఆగస్టు 12వ తేదీని అంతర్జాతీయ యువదినోత్సవంగా జరుపుకుంటున్నాం. ప్రపంచం ఎదుర్కొంటున్న పెనుసవాళ్లను పరిష్కరించి, స్థానికంగా, జాతీయంగాను,అంతర్జాతీయంగాను, యువతను ప్రభావితం చేసి, చైతన్యం నింపి, వారి ప్రాధాన్యతను పెంచి, యువతను ఆయా సమస్యల పోరాటంలో ప్రత్యక్షంగా భాగస్వాములను చేయడానికి ఐ.రా.స నిర్ణయించింది. యువవాణిని, యువశక్తి అవశ్యకతను యువకుల రాజకీయ, ఆర్థిక, సామాజిక జీవనాన్ని, యువ ప్రాధాన్యతను గుర్తిస్తూ, యువజనదినోత్సవం జరుపుకోవడం పరిపాటి. ప్రపంచ వ్యాప్తంగా యువత సమస్యలను పరిష్కరించి, యువత ద్వారా నూతన ప్రపంచ నిర్మాణానికి కార్యాచరణ ప్రకటించి, గత రెండు దశాబ్దాలుగా ఐ.రా.స నేతృత్వంలో అంతర్జాతీయ యువదినోత్సవాలు జరుపుతున్నాయి. ఇప్పటివరకు నిర్వహించిన యువదినోత్సవాలు అనుకున్నంత సఫలం కాలేదు. 2030 నాటికి సాంఘిక న్యాయం, శాంతిస్థాపన, విద్యను యువతకు అందించడం వంటి లక్ష్యాలతో ఐ.రా.స ముందుకు సాగుతున్నది. ప్రస్తుతం ప్రపంచం అనేక విషమ సమస్యలను ఎదుర్కొంటున్నది. ప్రజలు సక్రమంగా జీవించడానికి కనీస వసతులు కరవైనాయి. విద్య,వైద్య, ఆరోగ్య రంగాలు సంకట స్థితిలో ఉన్నాయి. విద్యాధిక యువత కొలువులు లేక నిష్క్రియాపరత్వంలో కొట్టుమిట్టాడుతున్నది. అవినీతితో వ్యవస్థలన్నీ అస్తవ్యస్తంగా మారిపోయాయి. కాసుల మోతలేకపోతే కార్యాచరణ సాగని దైన్యస్థితి ఏర్పడింది. అన్ని వ్యవస్థలు స్వార్థంతో నిండిపోయాయి. 2030వ సంవత్సరాన్ని ప్రాతిపదికగా చేసుకుని, యువతకు తాము సాధించవలసిన నిర్దిష్ట లక్ష్యాలపై కర్తవ్యోపదేశం చేయాలి. యువభాగస్వామ్యం ప్రపంచ మనుగడకు ఆయువు పట్టు. యువతను విస్మరిస్తే భవిత ప్రశ్నార్థకం. ప్రతీ యేటా ప్రపంచవ్యాప్తంగా యువజన దినోత్సవాలు జరుగుతున్నాయి.ఎన్నో సందేశసారాంశాలు ప్రపంచ యువతకు అందించబడుతున్నాయి.అయినప్పటికీ యువతలో సరైన స్ఫూర్తిని రగిలించడంలో వైఫల్యం చెందుతున్నాం. యువతను జాగృతం చేయాలి. ●

# ప్రభుత్వ వైద్యంపై అవగాహన పెంచాలి

చిటుకుల మైసారెడ్డి

ఒకప్పుడు ప్రభుత్వ ఆస్పత్రుల అంటే భయం వేసేది. అక్కడ సౌకర్యాలు లేక డాక్టర్లు పట్టించుకోక సిబ్బంది దురుసు ప్రవర్తనతో ప్రజలు ఇబ్బందిపడేవారు. కాన్పు కోసం ఆస్పత్రికి వెళితే కనీస సౌకర్యాలు లేక గర్భిణులు ఎన్నో ఇబ్బందులు పడేవారు. ఎంతో మంది బాలింతలు, పుట్టిన పసిగుడ్డులు మరణించిన సంఘటనలు కోకొల్లలు. అన్నీ ఉన్నా అల్లుడి నోట్లో శని అనేవిధంగా ప్రైవేట్ ఆస్పత్రుల్లో సౌకర్యాలు ఉన్నా అక్కడికి వెళ్లాలంటే ఆస్తులు అమ్ముకోవాల్సి వచ్చేది. ప్రాణాలతో ఇంటికి తిరిగి వస్తామో లేమో అన్న అనుమానం ఉండేది. ముఖ్యమంత్రి కెసిఆర్ మార్గనిర్దేశంలో తెలంగాణ వైద్యరంగం దేశానికే ఆదర్శంగా నిలుస్తుంది. ప్రసవాల కోసం మహిళలు ప్రభుత్వ ఆస్పత్రులకే వచ్చేలా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత నాణ్యమైన వైద్యం అందిస్తుంది. ఉమ్మడి రాష్ట్రంలో ప్రభుత్వ ఆస్పత్రులకు పోవాలంటే భయం ఉండేది. నేను పోను బిడ్డో సర్కారు దవాఖానకు అనే సామెత. కానీ నేడు సర్కారీ దవాఖానాలోనే పురుడు పోసుకుంటా అని గర్భిణులు అంటున్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత వైద్యరంగంలో విప్లవాత్మక మార్పులు వచ్చాయి. పిహెచ్‌సి నుండి



మండల, జిల్లా ఆస్పత్రులతోపాటు రాష్ట్రస్థాయి వరకు అన్ని ప్రభుత్వ ఆస్పత్రుల్లో వైద్య విధానం పూర్తిస్థాయిలో అందుబాటులోకి వచ్చింది. ప్రతి ఆస్పత్రిలో అన్ని పరికరాలు, మందులు, పరీక్షలు చేసే ల్యాబొరేటరీలు ఏర్పాటు చేశారు. సాధ్యమైనంత వరకు నార్మల్ డెలివరీ అయ్యేవరకు గర్భిణులకు అన్నిరకాల వైద్య సేవలు అందిస్తున్నారు. కెసిఆర్ కిట్ వల్ల బాలింతల, పసిబిడ్డల మరణాలు తగ్గాయి. ఇంకా రెండేళ్లలో కరోనా మహమ్మారి అరికట్టడంలో తెలంగాణ ప్రభుత్వ వైద్య విధానం దేశానికి ఆదర్శంగా నిలుస్తుంది. కెసిఆర్ కిట్ల ద్వారా బ్యాంక్ ఖాతాలలోకి 1176 కోట్ల జమ. 10.49 లక్షల మంది కెసిఆర్ కిట్ అందుకున్నారు. పథకం ప్రారంభం నాటికి 5.55 లక్షల మంది గర్భిణీలు రిజిస్ట్రేషన్ చేసుకోగా 2020-21 నాటికి ఆ సంఖ్య 6.34లక్షలు. ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్పత్రుల్లో 2017-18లో 3.88 లక్షలు ప్రసవాలు జరగగా, 2020-21 నాటికి 5.20లక్షలు. ప్రభుత్వఆస్పత్రుల్లో పథకం ప్రారంభమైన ఏడాదికి 2.25లక్షల ప్రసవాలు కాగా,ఈ ఏడాది ఆసంఖ్య 2.77 లక్షలు. 1.23 లక్షల నుండి 1.49లక్షలకు పెరిగిన సాధారణ డెలివరీలు. ఐదేళ్లలో ప్రభుత్వఆస్పత్రుల్లో ప్రసవాల సంఖ్య23 లక్షల 773కాగా,ప్రైవేట్ ఆస్పత్రుల్లో ప్రసవాలసంఖ్య 12లక్షల 82వేల 662 ఉన్నాయి.ఆరోగ్య తెలంగాణ నిర్మాణంలో భాగంగా రాష్ట్రంలోని ప్రజలందరికీ నాణ్యమైన వైద్యాన్ని అందిస్తోంది. ●

# స్వాతంత్య్ర సంగ్రామంలో నినాదాల పాత్ర



రుద్రరాజు

మనం పరాయి పాలన నుండి బయటపడటానికిస్వాతంత్య్ర సమర యోధులు చేసిన సంగ్రామం మొత్తం జాతిని అంతా ఏకత్రాటిపైకి తీసుకువచ్చింది. దీనికి మన సమర యోధులు భారతీయులలో ఉత్తేజాన్ని నింపడానికి స్ఫూర్తిదాయకమైన ఎన్నో నినాదాలు తీసుకువచ్చారు. ఆ నినాదాలు భారతీయులలో స్వాతంత్రకాంక్ష రగిలించి దేశంలో కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు ప్రజలను స్పందింపచేయగలిగాయి. ఈ నినాదాలు వలస పాలకుల హృదయాల్లో భీతిని కలిగించి మాతృభూమిని పరాయి బానిసత్వం నుంచి విముక్తి చేశాయి. భారత స్వాతంత్య్ర అమృతోత్సవాలు జరుపుకుంటున్న వేళ ఉద్యమానికి స్ఫూర్తిని, ప్రేరణను అందించిన శక్తివంతమైన నినాదాలను గుర్తు చేసుకోవడం మన నైతిక కర్తవ్యంగా చెప్పవచ్చు. భారత్ నుంచి బ్రిటిష్ పాలనకు చరమగీతం పాడిన ఉద్యమ గర్జన 'క్విట్ ఇండియా' నినాదం భారతీయుల హృదయాల్లో బలంగా నాటుకుపోయిన నినాదం. ఈ నినాదం బ్రిటిష్ పాలకులను భయకంపితుల్ని చేసింది. ఒక్క మాటలో చెప్పాలంటే దేశ స్వాతంత్య్రోద్యమాన్నే ఈ నినాదం ఓ మలుపుతిప్పింది. మహాత్మాగాంధీ తన సహచరులతో ముంబైలో సమావేశమప్పుడు స్వాతంత్య్ర పోరాటానికి స్ఫూర్తికలిగించే మంచి నినాదాలను సూచించాల్సిందిగా ఉద్యమకారులను కోరారు. అప్పుడు వారు సూచించిన పలు నినాదాలలో క్విట్ ఇండియా నినాదం గాంధీని బాగా ఆకర్షించింది. ఈ నినాదాన్ని స్వాతంత్య్రోద్యమంలో ఎనిమిది సార్లు జైలుకెళ్లిన ఆ ఉద్యమం నాటికి ముంబై మేయర్‌గా పనిచేస్తున్న 39ఏళ్ల యూసుఫ్ మెహరల్లీ రూపొందించారు. యూసుఫ్ మెహర్ ఆలీ స్వాతంత్య్ర సమరయోధులు. సోషలిస్టు నాయకుడు. 1942లో బాంబే మేయర్‌గా ఎన్నికయ్యారు. నేషనల్ మిలీషియా,బాంబే యూత్ లీగ్, కాంగ్రెస్ సోషలిస్టు పార్టీ ఈ మూడు మెహర్ అలీ స్థాపించినవే. అలీ అనేక ఉద్యమాలను నడిపించారు. క్విట్ ఇండియా ఉద్యమంలోనే గాంధీ దేశప్రజలకు ఒక మంత్రాన్ని ఉపదేశిస్తున్నాని, దీన్ని తమ హృదయాల మీద ముద్రించుకోవాలని, ఆ మంత్రాన్నే శ్వాసించాలని అన్నారు. ఆ మంత్రమే డూ ఆర్ డై అంటే ఉద్యమ పోరులో పోరాడండి లేదా చావండి అనే పిలుపు. ఈ పోరాటంలో భారతీయులు స్వేచ్ఛావాయువులు పీలుస్తారని,లేదంటే అదిపొందే క్రమంలో ఆయువు కోల్పోతారని గాంధీ ఉద్వేగంగా ప్రసంగించారు. ఆ ప్రసంగం దేశం నలుమూలలో ప్రజలను జాగరూకం చేసింది. అప్పటి నుంచి క్విట్ ఇండియా, డూ ఆర్ డై రణన్నినాదంగా మారింది. సైమన్ గో బ్యాక్ నినాదం కూడా జనంలోకి చొచ్చుకుపోయింది. ఆనాటి బ్రిటిష్ ఇండియా ప్రభుత్వ పాలన మెరుగుపర్చేందుకు తీసుకోవాల్సిన చర్యలను సూచించడం కోసం బ్రిటిష్ పాలకులు సైమన్ కమిషన్‌ను ఏర్పాటు చేశారు.అందులో ఒక్క భారతీయుడికి కూడా స్థానం కల్పించలేదు. అందరూ బ్రిటిష్ అధికారులే ఉన్నారు. ఈ సందర్భంలో 1928లో సైమన్ కమిషన్ ముంబై రేవులో దిగినప్పుడు సైమన్ గో బ్యాక్ నినాదాలతో యూసుఫ్ మెహరల్లీ నాయకత్వాన కొంత మంది నిరసన ప్రదర్శన జరిపారు. ఈనినాదాన్ని కూడా మెహరల్లీ సూచించారు. మెహరల్లీ ఆకర్షణీయమైన నినాదాలను రూపొందించడానికే పరిమితం కాకుండా క్విట్ ఇండియా ఉద్యమంలో క్రియాశీలక పాత్ర నిర్వహించారు. దేశంలో విభిన్న ప్రాంతాల వారు మతాలు, వర్గాల వారు పలకరించుకోవడంలో సామాజిక నేపథ్యం మాత్రమే కనిపించేది. కానీ జాతీయ భావం వ్యక్తం అయ్యేదికాదు. అయితే స్వాతంత్య్ర సమరంలో ప్రజల మధ్య పలకరింపులలో మాతృభూమికి సంబంధించిన స్పర్శ ఉన్నప్పుడే జాతీయ భావం పెల్లుబుకుతుందని, దానికోసం పరితపిస్తూ జాతీయ భావం ఉట్టిపడేలా ఉండటానికి తీసుకువచ్చిన నినాదమే జైహింద్. భారతదేశానికి స్వాతంత్య్రాన్ని ఖరారు చేసిన ఆజాద్ హింద్ ఫౌజ్ వీరోచిత పోరాటంలో ఈ నినాదం జనించింది. మీరు నెత్తురు ఇస్తే, నేను స్వాతంత్య్రం అందిస్తానుఅంటూ రోమాంచిత ప్రకటన చేసిననేతాజీ సుభాష్‌చంద్రబోస్ ఈ నినాదానికి స్ఫూర్తి జైహింద్. ఇది ఒక మహోన్నత త్యాగంనుంచి జన్మించిన నినాదం. జైహింద్ నినాదానికి జన్మనిచ్చినది ఆజాద్ హింద్‌ఫౌజ్. అయితే ఈపదాన్ని ఎంపిక చేసిన వారు అబిడ్‌హాసన్ సేఫ్రానీ. భారతీయులని ఇప్పటికీ కదలిస్తున్న నినాదం జైహింద్.స్వతంత్ర భారతంలో ఈనినాదం ఇవ్వని రాజకీయపక్షం లేదు.పలకని నాయకుడు కూడా దాదాపు కనిపించడు. ఈ ఉపన్యాసం ముగింపులో అయినా వినిపించే మాట జైహింద్. స్వేచ్ఛా స్వాతంత్య్రాల కోసం వెల్లువై సాగిన జాతీయోద్యమంలో దేశభక్తిని చాటే నినాదం. 'వందేమాతరం'. బెంగాల్ విభజనకు వ్యతిరేకంగా సాగిన వందేమాతరం స్ఫూర్తిదావానలమై భారత ఉపఖండమంతా విస్తరించింది. 'వందేమాతర ఉద్యమం' చరిత్రకెక్కింది. భవిష్యత్ రాజకీయాలకు ఎందరో చరితార్థులను అందించింది వందేమాతరం. బంకించంద్ర ఛటర్జీ రచించిన సంస్కృత గీతం వందేమాతరం.అహింసాయుత భారతస్వాతంత్య్ర ఉద్యమంలో రణన్నినాదంగా ఉపయోగపడింది. స్వాతంత్య్రం వచ్చిన తరువాత ఈ గేయాన్ని జాతీయగేయంగా భారత ప్రభుత్వం స్వీకరించింది.బాలగంగాధర్ తిలక్ నినాదం కోట్లాదిమందిలో స్వాతంత్య్రేచ్ఛను రగిలించింది. ఈ నినాదం స్వాతంత్య్రం నా జన్మహక్కు అది సాధించి తీరుతాను అంటూ భారతీయులలో ఉద్యమ స్ఫూర్తిని రగిలించిన నినాదం ఇది. స్వేచ్ఛ కోసం ప్రపంచ మానవాళి చేపట్టిన ఈ ఉద్యమాలకు కూడా ఈ నినాదం తలమానికమైంది అని చెప్పడంలో అతిశయోక్తిలేదు. ఈ నినాదం దేశ ప్రజలను స్వేచ్ఛాస్వాతంత్య్రం కోసం పోరాడటానికి ప్రేరేపించడమే కాక, వేలాదిప్రజల హృదయాల్లో దేశంపై ప్రేమను ఉరకలెత్తించింది. భారతీయతే ఆత్మగా స్వరాజ్య ఉద్యమం జరగాలని ఆశించిన మదన్‌మోహన్ మాలవీయ నినాదం 'సత్యమేవ జయతే'.సత్యమేవ జయతే అంటే ఎప్పటికైనా సత్యమే జయిస్తుంది అనిఅర్థం. సత్యమేవ జయతే అనే ఈ ఉపనిషద్‌వాక్యాన్ని పండిట్ మదన్‌మోహన్ మాలవ్యా ప్రస్తావిస్తే,దాన్ని మనం జాతీయ నినాదంగా స్వీకరించాం. ఇది మన జాతీయ చిహ్నం మీద కూడా ఇదే ఉంటుంది. 2918లో భారత జాతీయ కాంగ్రెస్ సదస్సుకు అధ్యక్షత వహిస్తూ పండిట్ మదన్‌మోహన్ మాలవ్యా ఈ నినాదాన్ని నినదించారు. ప్రపంచ చరిత్రలోనే చెప్పుకోదగ్గ నినాదం 'ఇంక్విలాబ్ జిందాబాద్'. ఇది పలకగానే మనకు భగత్‌సింగ్ గుర్తుకువస్తారు. ఈ నినాదం స్వాతంత్య్ర సమరంలో స్ఫూర్తిదాయక నినాదంగా నిలిచింది. ఇంక్విలాబ్ జిందాబాద్ అంటే విప్లవం వర్ధిల్లాలి అని అర్థం. ఈ నినాదాన్ని ప్రముఖ ఉర్దూకవి, ప్రఖ్యాత స్వాతంత్య్ర సమర యోధుడు మౌలానా హస్రత్ మోహానీ రూపొందించారు. ఇది భగత్‌సింగ్ కు అమితంగా నచ్చింది. అత్యంత ప్రభావవంతమైన ఇంక్విలాబ్ జిందాబాద్ నినాదాన్ని షహీద్ భగత్‌సింగ్ విస్తృతంగా ప్రాచుర్యంలోకి తెచ్చారు. భారతీయ యువతలో దేశభక్తి భావనను, స్వాతంత్య్రేచ్ఛను జాగృతం చేసి సంగ్రామంలో పాల్గొనేవిధంగా ప్రేరేపించింది. ఇవేకాకుండా ఇంకా ఇలాంటి మరెన్నో నినాదాలు స్వాతంత్య్ర సంగ్రామంలో ప్రధానపాత్రే పోషించి మనకు సంపూర్ణ స్వరాజ్యాన్ని అందించాయి. ●

# అగ్నివీర్ మహిళా సైనికుల రిక్రూట్‌మెంట్



## మూడు రాష్ట్రాల అభ్యర్థులకు బెంగళూరులో నియామక ర్యాలీ

**బెంగళూరు, ఆగస్టు 10:** అగ్నివీర్ మహిళా అభ్యర్థుల నియామకాన్ని వచ్చే నవంబరు ఒకటినుంచి మూడువరకూ నిర్వహించనున్నారు. అగ్నివీర్ జనరల్ విభాగం సైనిక నియామకాలకోసం మహిళా అభ్యర్థులకు రిక్రూట్‌మెంట్‌డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు రక్షణశాఖ ప్రకటించింది. బెంగళూరు రిక్రూటింగ్ కార్యాలయం ఆధ్వర్యంలో మానెక్‌షా పెరేడ 'గ్రౌండ్‌లో కర్ణాటక, కేరళ, కేంద్రపాలితప్రాంతం లక్షద్వీప్, మాహేలకు సంబంధించిన మహిళా అభ్యర్థులకు ఈ ఎంపిక జరుగుతుంది. ఇందుకు అగ్నివీర్ జనరల్‌డ్యూటీ మహిళా ర్యాలీ ఈ పేరేడ్‌గ్రౌండ్‌లోనిర్వహిస్తున్నట్లు తెలిపారు. భారత సైన్యంలో ఇకపై మహిళా మిలిటరీపోలీస్‌లుంటారని బెంగళూరు కార్యాలయం అధికారులు తెలిపారు. వయసు, విద్యార్హత, ఇతర కేటగిరీల వివరాలను ప్రనత్యేకేటగిరీలల్లో నియామకాలకోసం హెడ్‌క్వార్టర్స్ రిక్రూటింగ్‌జోన్ బెంగళూరు ఆధ్వర్యంలో ఇప్పటికే ప్రకటించినట్లు తెలిపారు. ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్లు ఈనెల 10వ తేదీ నుంచి సెప్టెంబరు ఏడు వరకూ ఉంటాయని బెంగళూరు ఆర్‌ఒ తెలిపింది. జాయిన్ ఇండియన్ ఆర్మీ డాట్ ఎన్ఐసిడాట్‌ఇన్ వెబ్‌సైట్ లోనే అప్‌లోడ్ చేయాలని, విజయవంతంగా రిజిష్టరు అయిన అభ్యర్థులకు అడ్మిట్‌కార్డులు వారి రిజిస్టరు ఇమెయిల్ చిరునామాలకే వచ్చే అక్టోబరు 12నుంచి 31వ తేదీలోపు పంపించడం జరుగుతుందని తెలిపారు.

# కొత్త భవనంలోనే ఇక పార్లమెంటు శీతాకాల సమావేశాలు



**న్యూఢిల్లీ,ఆగస్టు 10:** పార్లమెంటు శీతాకాల సమావేశాలు కొత్త పార్లమెంటు భవనంలో నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చురుకుగా సాగుతున్నాయి. చేతితో అల్లిన మీర్జాపూర్‌కుషన్ కార్పెట్లు, మధ్యప్రదేశ్; రాజస్థాన్‌లనుంచి తెచ్చిన రంగురాళ్లను కొత్తభవనంలో వినియోగిస్తున్నారు. మహారాష్ట్రనుంచి రప్పించిన టేకు ఫర్నిచర్‌ను ఇంటీరియర్ డిజైన్లకు వినియోగిస్తున్నట్లు నిర్మాణ ఏజెన్సీ లుప్రకటించాయి. మహారాష్ట్రనుంచి ఫర్నిచర్ ఇప్పటికే చేరుకున్నది. ఫ్లోరింగ్, ఇంటీరియర్ పనులు పూర్తికావస్తున్నట్లు వెల్ల డించారు. గత వారంలోనే ప్రభుత్వం లోక్‌సభలో 70శాతం పనులు ప్రగతిపథంలో ఉన్నాయని, ఈ కొత్త ప్రాజెక్టు 2022 నవంబరునాటికి పూర్తవుతుందన్న లక్ష్యం సాధిస్తుందని తెలిపింది. జాతీయ స్థాయి ప్రాధాన్యతకలిగిన ప్రాజెక్టు కావడంతో ఇకపై గడువు పెంచే ప్రసక్తేలేదని ప్రభుత్వం వెల్లడించింది. పార్లమెంటు శీతాకాల సమావేశాలు కొత్త పార్లమెంటు భవనంలోనే నిర్వహించేందుకు పూర్తిస్థాయి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పార్లమెంటు భవనంలోని కొన్ని విభాగాలు వచ్చే నవంబరు 26నుంచి ప్రారంభం అవుతాయని, ఆరోజు రాజ్యాంగ దినోత్సవం కావడంతో పవిత్రదినాన ప్రారంభించనున్నట్లు అధికారులు తెలిపారు. అయితే ఈ ముహూర్తం ఖరారుకావాల్సి ఉందని తెలిపారు. సెంట్రల్ విస్టా అభివృద్ధిప్రాజెక్టుకింద ప్రధానిమోడీ ప్రతిష్టాత్మకప్రాజెక్టును అనుకున్న వ్యవధిలోపు పూర్తిచేస్తామని చెపుతున్నారు. 2020 డిసెంబరులోనే ప్రధాన మంత్రి నరేంద్రమోడీ ఈ భవనానికి ఝుశంకుస్థాపన చేసారు. గతనెలలో ఆయన భవనంపై కప్పుపై జాతీయ చిహ్నాన్ని ఆవిష్కరించారు. టాటా ప్రాజెక్టు లిమిటెడ్ కొత్త పార్లమెంటుభవనాన్ని నిర్మిస్తోంది. కొత్తభవనంలో గొప్ప రాజ్యాంగ హాలు ఉంటుంది. భారతప్రజాస్వామ్య వారసత్వం తెలియజెప్పేవిధంగా ఈ విభాగం ఏర్పాటవుతోంది. ఎంపిలకు లాంజ్, లైబ్రరీ, లెక్కకు మించిన కమిటీలకు గదులు, భోజన శాలలు, విశాలమైన పార్కింగ్‌ప్రాంతం ఏర్పాటయ్యాయి. కామన్ సెంట్రల్‌సెక్రటేరియట్‌తోపాటు మూడు కిలోమీటర్ల రాజ్‌పథ్‌నుంచి రాష్ట్రపతిభవన్‌వరకూ ఆపై ఇండియా గేట్‌వరకూ పునరుద్ధరిస్తున్నారు. అలాగే ప్రధానమంత్రి, కొత్త ఉపాధ్యక్షుడికి నివాస, ఆఫీసు భవనాలు కూడా కొత్తవి పూర్తి అవుతున్నాయి. ఈ ప్రాజెక్టుపరిధిలో ప్రభుత్వం కొత్తప్రధాని ఆఫీసు అంటే పిఎంకు సంబంధించిన సెక్రటేరియట్‌కూడా ఉంటుంది.

ఇండియా హౌస్, జాతీయభద్రతా మండలి సచివాలయం కూడా విశాలంగా ఏర్పాటవుతున్నాయి.

# ఒక్కరోజులోనే 5.05 లక్షల కొత్తకేసులు

## ప్రపంచంలో 59.15 కోట్లకు పెరిగిన వైరస్ కేసులు - 75,885 మందికి చేరుకున్న మరణాలు

**జెనీవా, ఆగస్టు 10:** ప్రపంచదేశాల్లో కరోనా కల్లోలం సృష్టిస్తోంది. రోజురోజుకూ మొత్తం కేసులు పెరుగుతున్నాయి. కొత్తకేసులపరంగా గడచిన 24 గంటల్లో 5,05,489 కేసులు నమోదయ్యాయి. ప్రతి పదిలక్షల జనాభాలో 75,885 మందికికరోనాసోకుతుంటే వారిలో 826.5 మంది చనిపోతున్నారు. ప్రపంచంలో బుధవారం నాటికి మొత్తం 59.15 కోట్లమందికి కరోనాసోకి వారిలో 64.42 లక్షలమంది చనిపోయారు. మరో 44,129 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 56.34 కోట్లకుపైగా నమోదుకాగా మరో 21.16 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 21.78 కోట్లకుపైగా కరోనాసోకి వారిలో 18.86 లక్షలమంది చనిపోయారు. 9504 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 20.94 కోట్లకుపైగా ఉంటే మరో 64.77 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 11.17 కోట్లమందికిపైగా కరోనాసోకి 15.09 లక్షలమంది చనిపోయారు. మరో 9900 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 10.48 కోట్లకుపైగా ఉంటే మరో 54.05 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 17.48 కోట్లమందికిపైగా కరోనాసోకి 14.53 లక్షలమంది చనిపోయారు. మరో 13,013 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 16.56 కోట్లకుపైగ ఆనమోదుకాగా మరో 77.44 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.27 కోట్లకుపైగా కరోనాబాధితులుంటే వారిలో 13.19 లక్షలమంది చనిపోయారు. మరో 10,575 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.04 కోట్లకుపైగా నమోదుకాగా మరో 10.52 లక్షలమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లో కొనసాగుతున్నారు. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.25 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 2.57 లక్షలమంది చనిపోయారు. రికవరీలు 1.17కోట్లకుపైగా నమోదుకాగా మరో 5,73,219 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. ఇక 19 ద్వీపకల్పదేశాలపరంగాచూస్తే మొత్తం 1.17 కోట్లకుపైగా కేసులునమోదయ్యాయి. 17,751 మంది చనిపోయారు. రికవరీలు 1.13 కోట్లకుపైగా నమోదుకాగా మరో 3,46,798 మంది ఇప్పటికీ మృత్యువుతోపోరాడుతున్నారు.

# పంజాబ్ మాజీ మంత్రి మజీతియాకు బెయిల్



**ఛండీఘర్,ఆగస్టు 10:** పంజాబ్ శిరోమణి అకాలిదళ్ నేత బిక్రమ్‌సింగ్ మజీతియాకు పంజాబ్ హర్యానా హైకోర్టు బెయిల్ మంజూరుచేసింది. మాదకద్రవ్యాల కేసులో మజీతియాను పోలీసులు అరెస్టుచేసిన సంగతి తెలిసిందే. హైకోర్టు డివిజన్‌బెంచ్ న్యాయమూర్తులు ఎంఎస్ రామచంద్రరావు, సురేశ్వర్ ఠాకూర్‌లు మజీతియా బెయిల్ అభ్యర్థనపై బుధవారం తీర్పును వెల్లడించినట్లు మజీతియా కౌన్సెల్ అర్షదీప్‌సింగ్ ఖ్లేర్ తెలిపారు. మజీతియా ఫిబ్రవరి 20వ తేదీ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల తర్వాత కోర్టులో లొంగిపోయారు. ప్రస్తుతం ఆయన పాటియాల జైలులో ఉంటున్నారు. డివిజన్ బెంచ్ తన ఉత్తర్వులను గత జులై 29వ తేదీ రిజర్వులో ఉంచింది. మజీతియా గత మే23వ తేదీ హైకోర్టును ఆశ్రయించారు. తనపై నమోదుచేసిన కేసులో తనకు బెయిల్‌మంజూరుచేయాలని అభ్యర్థించారు. ఎన్‌డిపిఎస్ చట్టాన్ని మజీతియాపై పోలీసులు ప్రయోగించారు. గత ఏడాది డిసెంబరు 20వ తేదీనే గత కాంగ్రెస్‌ప్రభుత్వంలో ఆయనపై కేసునమోదయింది. శిరోమణి అకాళిదళ్ చీఫ్ సుఖ్‌బీర్‌సింగ్ బాదల్ బావమరిది కాగా కేంద్రమాజీ మంత్రి హర్‌సిమ్రత్‌కౌర్‌కు సోదరుడు. తనను కావాలిన టార్గెట్‌చేసేందుకే తనను ఈకేసులో ఇరికించారని మజీతియా తన వాదనలు వినిపించారు. గతంలో కాంగ్రెస్‌ప్రభుత్వం తన అధికార దుర్వినియోగానికి పాల్పడి రాజకీయ ప్రత్యర్థులపైప్రతీకారానికి పాల్పడి ఈకేసులునమోదుచేసిందని వెల్లడించారు. తనపై నమోదుచేసిన కేసు కేవలం రాజకీయ కక్షకు సంబంధించిన కేసేనని ఆయన తెలిపారు. ఫిబ్రవరిలోమోహాలి కోర్టు మజీతియా బెయిల్ అభ్యర్థనను తిరస్కరించింది. ఆతార్వత 24వ తేదీ ఆయన కోర్టులో లొంగిపోయారు. మేనెలలో సుప్రీంకోర్టు తలుపుతట్టిన మజీతియాను హైకోర్టుకువెళ్లాలనిసూచించింది. అంతకుముందు సర్వోన్నత న్యాయస్థానం పంజాబ్‌పోలీసులను మాజీ పంజాబ్‌మంత్రిని ఫిబ్రవరి 23వరకూ అరెస్టుచేయవద్దనిదీనివల్లఆయన పంజాబ్ ఎన్నికల్లో పాల్గొనే అవకాశం ఉంటుందని ఆదేశాలు జారీచేసింది.

# మందుపాతరలు పేల్చడంతో 15 మంది సైనికులు మృతి

## ఇస్లామిస్ట్ మిలిటెంట్లకు కేంద్రంగా మారిన బుర్కినాఫాసో

**బుర్కినాఫాసో, ఆగస్టు 10:** ఉత్తర బుర్కినా ఫాసోలో రెండు శక్తివంతమైన పేలుళ్ల జరగడంతో 15 మంది సైనికులు చనిపోయారు. గ్రామీణ ప్రాంతంలోని బామ్‌ప్రాదేశిక ప్రాంతంలో పౌరులు, సైనికులను సహజంగానే ఇస్లామిస్ట్ ఉగ్రవాదులు టార్గెట్‌చేసి హత్యలకు పాల్పడుతున్నారు. రహదారి వెంబడి అమర్చిన మందుపాతరలపైనుంచి రవాణా వాహనం వెల్లడంతో సైనికులు కొందరుచనిపోగా వారిని రక్షించేందుకువెళ్లినవారు కూడా మందుపాతరకు బలయినట్లు తేలింది. దేశంలోని కేంద్ర ఉత్తర ప్రాంతంలో ఈ సంఘటన గ్రామీణ బామ్ ప్రావిన్స్ రోడ్డులో చోటుచేసుకుంది. అల్‌ఖైదా, ఇస్లామిక్‌స్టేట్‌కు సంబంధించిన ఉగ్రవాదులే ఈ ఘాతుకానికి పాల్పడి ఉంటారని ఈ ఒసస్థలు ఈప్రాంతంలో 2015నుంచి చురుకుగా పనిచేస్తున్నట్లు ఆర్మీ ఒక ప్రకటన విడుదల చేసింది. రక్షణ చర్యలు చేపుడుతున్న క్రమంలోనే రెండో మందుపాతర రిమోట్‌సాయంతో పేల్చడంతో ఎక్కువ మంది మరణించారని ఒక ప్రనకటనలో తెలిపింది. కుట్రదారులు ఎవరన్న అంశంపై దర్యాప్తుసాగుతోంది. ఇప్పటివరకూ ఈ సంఘటనలకు బాధ్యులం మేమేననిఎవ్వరూ ముందుకురాలేదు. అంతకు24 గంటలకు ముందే గుర్తుతెలియని మిలిటెంట్లు ఉత్తర ప్రాంతంలోని గ్రామంపై దాడిచేసి ఐదుగురు పౌరులను, మరో ఐదుగురు వలంటీర్ మిలీషియా మెన్‌ను చంపివేసారు. అంతకు వారంరోజుల ముందు ఇస్లామిస్ట్ మిలిటెంట్లు నలు గురు సైనికులను, మరో తొమ్మిది మంది మిలీషియా సభ్యులను దాడిచేసి హత్యచేసారు. బుర్కినాఫాసో అధ్యక్షుడిని గద్దెదించేందుకు ఈ ఉద్రిక్త తలకు పాల్పడుతున్నారని ఆర్మీ అధికారులు ఆగ్రహం వ్యక్తం చేసారు. అయితే హింస తీవ్ర స్థాయికి చేరిందని ఖచ్చితంగా చర్యలుంటాయని వారు తెలిపారు. బుర్కినా ఫాసోలో వెల్లువెత్తుతున్న ఈ నిరసనలు, హింసకారణంగా ఇప్పటివరకూ 1.85 మిలి యన్లమంది నిరాశ్రయు లయ్యారు. పశ్చిమ ఆఫ్రికా సాహెల్ ప్రాంతంలో వేలాది మందిని మిలిటెంట్లు పొట్టన పెట్టుకున్నారు.

# జమ్మూకాశ్మీర్‌లో భారీ ఎన్‌కౌంటర్

## ఉగ్రవాదులు నక్కిన ప్రాంతాన్ని చుట్టుముట్టిన బలగాలు

**శ్రీనగర్, ఆగస్టు 10:** జమ్ముకశ్మీర్‌లోని బుద్గామ్ జిల్లాలో బుధవారం తెల్లవారుజామున భారీ ఎన్‌కౌంటర్ చోటు చేసుకుంది. భద్రతా బలగాలకు ఉగ్రవాదులకు మధ్య ఎదురుకాల్పులు జరిగాయి. ఉగ్రవాదులు నక్కిన ప్రాంతాన్ని చుట్టుముట్టిన బలగాలు కాల్పులు జరిపారు. వెంటనే అప్రమత్తమైన ఉగ్రమూకలు ఎదురు కాల్పులకు తెలబడ్డారు. ఈ కాల్పుల్లో ఉగ్రవాద సంస్థ ఎల్ఇటి (టిఆర్ఎఫ్)కి చెందిన ముగ్గురు ఉగ్రవాదులు, ఉగ్రవాది లతీఫ్ రాథర్‌తో పాటు కొనసాగుతున్న ఎన్‌కౌంటర్‌లో చిక్కుకున్నట్లు పోలీసులు వెల్లడించారు.

రాహుల్ భట్, అమ్రీన్ భట్‌తో పాటు పలువురు పౌరుల హత్యల్లో ఉగ్రవాది లతీఫ్ ప్రమేయం ఉందని కశ్మీర్ ఎడిజిపి విజయ్ కుమార్ మీడియా ప్రతినిధులకు వెల్లడించారు.

# తైవాన్‌పై ఇక బలప్రయోగమే! స్పష్టం చేసిన చైనా



**న్యూఢిల్లీ, ఆగస్టు 10:** తైవాన్‌లో వేర్పాటు వాదాన్ని అసలు సహించమని బుధవారం చైనా పునరుద్ఘాటించింది. అవసరమయితే ఈ ద్వీపాన్ని స్వాధీనం చేసుకోవడానికి బలప్రయోగం చేయడానికి కూడా వెనుకాడబోమని స్పష్టం చేసింది. నాన్సీ పెలోసి పర్యటన అనంతరం తైవాన్ చుట్టుపక్కల భారీ ఎత్తున చైనా యుద్ధ విన్యాసాలు ప్రారంభించిన తర్వాత ఈ ప్రకటన వెలువడింది. చైనాకు చెందిన తైవాన్ అఫైర్స్ ఆఫీస్ ఈ మేరకు శ్వేతపత్రాన్ని విడుదల చేసింది. ఆర్థిక తాయిలాలు, సైనిక బలం సాయంతో తైవాన్‌ను ఏ విధంగా వశం చేసుకుంటామో దీనిలో స్పష్టంగా పేర్కొన్నారు. ప్రశాంతంగా విలీనం కావడానికి అవసరమైన అవకాశాలను కల్పిస్తాం. అదే సమయంలో ఏ విధమైన వేర్పాటు వాదానికి చోటు లేదు. బలప్రయోగ అవకాశాలను తోసిపుచ్చడంలేదు. విలీనానికి అవసరమైన ఏ చర్య తీసుకోవడానికైనా ఆప్షన్‌ను సిద్ధంగా పెట్టుకొన్నాం. వేర్పాటువాదులు, బాహ్య శక్తులు లక్ష్మణరేఖను దాటడమే మేము కఠి చర్యలు తీసుకొనేలా పురిగొల్పుతాయి అని ఈ శ్వేత పత్రంలో పేర్కొన్నారు. చైనా చివరిసారిగా 2000 సంవత్సరంలో శ్వేత పత్రాన్ని విడుదల చేసింది. దాదాపు 22 యేళ్ల తర్వాత భారీ సైనిక విన్యాసాల మధ్య మరోసారి ఈ పత్రాన్ని విడుదల చేయడం గమనార్హం. 1990 తర్వాత తైవాన్‌లో నియంతృత్వం పోయి ప్రజాస్వామ్యం వచ్చింది. ఆ తర్వాత ప్రపంచస్థాయిలో గుర్తింపు వచ్చింది. 2016లో త్సాయి యింగ్ వెన్ అధికారంలోకి వచ్చాక చైనాతో సంబంధాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి.

# భారత్ పర్యాటకులపై నేపాల్ నిషేధం

**ఖాట్మాండూ, ఆగస్టు 10:** భారత్‌లో కరోనా కేసులు మళ్లీ విజృంభిస్తుండడంతో పొరుగుదేశం నేపాల్ అప్రమత్తమైంది. భారత్ నుంచి వచ్చే పర్యాటకులు తమ దేశంలోకి ప్రవేశించకుండా నేపాల్ నిషేధం విధించింది. ఇటీవల ఝులాఘాట్ సరిహద్దు ప్రాంతం మీదుగా భారత్ నుంచి బైతడి జిల్లాకు వచ్చిన నలుగురు భారతీయ పర్యాటకులకు కొవిడ్ పాజిటివ్‌గా నిర్ధారణ అయిందని అధికారులు తెలిపారు. వారిని వెంటనే తిరిగి వెళ్లిపోవాల్సిందిగా ఆదేశించామన్నారు. భారత్ నుంచి తిరిగి వచ్చే నేపాలీయుల కారణంగా కొవిడ్ కేసులు పెరుగుతున్నందున పర్యాటకులపై నిషేధం విధించామన్నారు. ఒక్కరోజే నేపాల్‌లో వెయ్యికిపైగా కేసులు నమోదయ్యాయి.

మరోవైపు టిబెట్‌లో కేసులు పెరుగుతుండడంతో బౌద్ధ నేతల సంప్రదాయ గృహమైన పోటాలా సౌధాన్ని మంగళవారం నుంచి మూసివేస్తున్నట్లు చైనా ప్రకటించింది.

# పంద్రాగస్టున సిక్కుల జెండా ఎగురవేయాలంటూ పంజాబ్‌లో చిచ్చురేపిన శిరోమణి ఎంపి



**ఛండీగఢ్, ఆగస్టు 10:** 75వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న 'హర్ ఘర్ తిరంగా'ను బహిష్కరించాలని శిరోమణి అకాలీదళ్ ఎంపీ సిమ్రన్ జిత్ సింగ్ మాన్ పంజాబ్ ప్రజలకు పిలుపునిచ్చారు. అంతేకాకుండా పంద్రాగస్టున జాతీయ జెండాకు బదులు సిక్కులకు చెందిన 'కేసరి' జెండాలను ఎగురవేయాలని ఆయన చేసిన వ్యాఖ్యలు పంజాబ్‌లో తీవ్ర దుమారం రేపాయి. మరో అడుగుముందుకేసి భారత దళాలను 'శత్రువు' శక్తులుగా పేర్కొన్నారు. ఖలిస్తాన్ ఉగ్రవాది అయిన జర్నైల్ సింగ్ భింద్రన్‌వాలే ఆ శత్రు శక్తులతో పోరాడుతూ వీరమరణం పొందాడని వ్యాఖ్యా నించారు. మరో వేర్పాటువాద నాయకుడు గురు పత్వంత్ సింగ్ పన్నూన్ ఓ వీడియోలో పంజాబ్ ప్రజలు త్రివర్ణ పతాకాన్ని కాల్చేసి, ఖలిస్తానీ జెండాలను ఎగుర వేసేలా ప్రేరేపించారు. బిజెపితో పాటు పంజాబ్‌ల్లో అధికారి ఆప్ పార్టీ మాన్, పన్నూన్ వ్యాఖ్యలను ఖండించాయి. 'హర్ ఘర్ తిరంగా' బహిష్కరించాలనడం శిరోమని అకాలీదళ్ నిజ స్వభావాన్ని బయట పెడుతుందని ఆప్ అధికార ప్రతినిధి మల్వీందర్ సింగ్ కాంగ్ అన్నారు. స్వాతంత్ర్యం కోసం వేలాది పంజాబీలు తమ ప్రాణాలను త్యాగం చేశారు. కాబట్టి మాన్కు ఎవ్వరూ ప్రాముఖ్యత ఇవ్వకూడదు. జాతీయ జెండా పట్ల మాకు ఎల్ల ప్పుడూ గౌరవం ఉంది అని మల్విం దర్ అన్నారు. పంజాబ్ బిజెపి నాయ కుడు వినీత్ జోషి గురు పత్వంత్‌సింగ్ పన్నూన్నై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజ లు ఖలిస్తాన్‌ను తిస్కరించారని, కష్టపడి సంపా దించిన శాంతి విలువను అర్థం చేసుకున్నారన్నారు.

# ఎంపిల వినతి మేరకే పార్లమెంట్ సమావేశాలు వాయిదా: మంత్రి ప్రహ్లాద్ జోషి

**న్యూఢిల్లీ, ఆగస్టు 10:** పార్లమెంట్ వర్షాకాల సమావేశాలను ఎంపీల వినతి మేరకు షెడ్యూల్‌కు రెండు రోజులు ముందుగానే నిరవధికంగా వాయిదా వేసినట్లు పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి చెప్పారు. పార్లమెంట్ సమావేశాలను షెడ్యూల్ ప్రకారం ఆగస్టు 12 కంటే ముందుగానే ముగించడం తీవ్ర అసంతృప్తికి గురిచేసిందని, సభను నడిపే ఉద్దేశం ప్రభుత్వానికి ఏమాత్రం లేదని కాంగ్రెస్ పార్టీ చేసిన వ్యాఖ్యలపై ఆయన ట్విట్టర్ వేదికగా స్పందించారు. సభలో చర్చ జరగాలంటూ బయటకు చెప్పు కుంటూ అంతరాయం కలిగించడం, వాకౌట్ చేయడం ప్రతిపక్షాల ఎజెండాగా మారిందని విమర్శించారు. "ప్రతిపక్షాలు చెబు తున్నట్లుగా వర్షాకాల సమావేశాలను షెడ్యూల్ కంటే 4 రోజులు కాదు, 2 రోజులు ముందుగా వాయిదా వేశాం. ప్రతిపక్ష సభ్యులు సహా పలువురు ఎంపీలు చేసిన విజ్ఞప్తి మేరకే ఈ నిర్ణయం తీసుకున్నాం" అని పేర్కొన్నారు. దర్యాప్తు సంస్థలను ప్రభుత్వం దుర్వినియోగం చేస్తోందంటూ సభలో కాంగ్రెస్ చేపట్టిన నిరసనలపై ఆయన స్పందిస్తూ, అవినీతి ఆరోపణలకు సంబంధించి ఒక కుటుంబం వ్యక్తిగత సమస్యలపై పార్లమెంట్ సమయాన్ని వృథా చేశారు. ప్రజాప్రయోజనాల కంటే ఒక కుటుంబాన్ని రక్షించడానికే ఎక్కువ ఆసక్తి చూపారు' అని ఎత్తిపొడిచారు. నేషనల్ హెరాల్డ్ కేసులో కాంగ్రెస్ చీఫ్ సోనియా గాంధీ, రాహుల్‌ని ఇడి పలుమార్లు ప్రశ్నించిన విషయం విదితమే.

# నుపుర్‌శర్మ ఎఫ్ఐఆర్‌లన్నీ ఢిల్లీ పోలీసులకు బదలాయింపు

## అన్ని ఎఫ్ఐఆర్‌లపై సుప్రీంకోర్టు ఆదేశాలు

**న్యూఢిల్లీ, ఆగస్టు 10:** ఒక టివి కార్యక్రమంలో మహ్మద్ ప్రవక్తపై అనుచిత వ్యాఖ్యలు చేసిన బిజెపి అధికార ప్రతినిధి నుపుర్ శర్మపై దేశవ్యాప్తంగానే కాక, ప్రపంచవ్యాప్తంగా, ముఖ్యంగా ముస్లిం దేశాల నుంచి తీవ్ర వ్యతిరేకత ఎదురైంది. ఒకరకంగా హింసకు కూడా దారితీసింది. దీంతో భారత్‌లోని వివిధ రాష్ట్రాల్లో నుపుర్‌పై పోలీసులు ఇతర ఫిర్యాదులతో పాటు ఎఫ్ఐఆర్‌లు నమోదు చేశారు. నుపుర్‌శర్మపై నెలకొన్న వ్యతిరేకతకు స్పందించిన బిజెపి ఆమెను వెంటనే పార్టీ నుంచి సస్పెండ్ చేసింది. నుపుర్‌పై వివిధ ప్రాంతాలల్లో నమోదైన అన్ని రకాల అభియోగాలను ఒక్కచోట చేర్చాలని సుప్రీంకోర్టు ఢిల్లీ పోలీసులను ఆదేశించింది. విచారణ పూర్తయ్యేవరకు శర్మకు రక్షణ కల్పించాలని జస్టిస్ సూర్యకాంత్, జెబి పార్దివాలాలతో కూడి బెంచ్ ఢిల్లీ పోలీసులకు స్పష్టం చేసింది. ఢిల్లీ పోలీసులకు విచారణకు అనుకూలంగా ఉండేటట్లు ఆమెపై నమోదైన, నమోదు కానున్న మరే ఇతర ఫిర్యాదులు కూడా ఢిల్లీ పోలీసుల విచారణలో ఉండేలా ఉన్నత న్యాయస్థానం అనుమతించింది. తనపై నమోదైన ఎఫ్ఐఆర్‌లను సుప్రీంకోర్టుకు చేర్చాలని శర్మ కూడా గతంలో కోరారు. ఎఫ్ఐఆర్‌లు ఢిల్లీ పోలీస్ శాఖలోని వ్యూహాత్మక ఆపరేషన్ విభాగం ఆధ్వర్యంలో ఉంటాయని ఉన్నత న్యాయస్థానం పేర్కొంది. ఒక టివి ఇంటర్వ్యూలో ప్రొఫెట్‌పై వర్మ చేసిన వ్యాఖ్యలను భారత్‌లోనే కాక గల్ఫ్ దేశాల్లోనూ తీవ్రంగా ఖండించారు. పెద్ద ఎత్తున హింసాత్మక ఘటనలు కూడా చోటుచేసుకున్నాయి.

# లాలూజీ.. మీ ఇంట్లోకి పాము మళ్లీ వచ్చింది!

## నితీశ్‌తో పొత్తు నేపథ్యంలో బిజెపి కౌంటర్

**పాట్నా, ఆగస్టు 10:** అనేక రాజకీయ నాటకీయ పరిణామాల తర్వాత బీహార్‌లో కొత్త ప్రభుత్వం ఏర్పాటవుతోంది. బిజెపితో బంధాన్ని తెంచుకున్న జెడియు నేత నితీశ్ కుమార్ కొద్ది సేపట్లోనే ఆర్జేడీతో పొత్తుపెట్టుకుని పాత సంబంధాలను పునరుద్ధరించుకున్నారు. అయితే నితీశ్ తీరుపై బిజెపి నేతలు తీవ్రంగా మండిపడుతున్నారు. తాజాగా కేంద్రమంత్రి గిరిరాత్ సింగ్ ట్విట్టర్ వేదికగా, లాలూ ప్రసాద్ యాదవ్‌ను ఉద్దేశిస్తూ కొత్త పొత్తుపై వ్యంగ్యాస్త్రాలు గుప్పించారు. ఐదేళ్ల క్రితం లాలూ చేసిన ఓ ట్వీట్‌ను ఉటంకిస్తూ 'మీ ఇంట్లోకి పాము చొరబడింది' అని రాసుకొచ్చారు. అయితే దీని వెనుక ఉద్దేశమేంటంటే 2017లో ఆర్జేడీతో తెగదెంపులు చేసుకున్న నితీశ్ కుమార్, బిజెపితో చేతులు కలిపి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన విషయం విదితమే. ఆ తర్వాత నితీశ్‌ను ఉద్దేశిస్తూ లాలూ అప్పుడు ఓ ట్వీట్ చేశారు. 'నితీశ్ ఓ పాము లాంటి వ్యక్తి. పాటు ఎలాగైతే కుబుసం విడుస్తుందో.. నితీశ్‌కు కూడా ప్రతి రెండేళ్లకోసారి కొత్త చర్మం వస్తుంది. ఇందులో ఏమైనా సందేహాలున్నాయా? అని అప్పట్లో జెడీయు నేతపై విరుచుకుపడ్డారు. ఈ ట్వీట్‌ను ప్రస్తావిస్తూ కేంద్రమంత్రి గిరిరాజ్ విమర్శలు చేశారు. ఆ పాటు ఇప్పుడు మీ ఇంట్లోకి మళ్లీ వచ్చింది అంటూ చురకలంటించారు. 2015 బీహార్ అసెంబ్లీ ఎన్నికల సమయంలో జెడియు, ఆర్జేడీ, కాంగ్రెస్ కలిసి మహా కూటమిగా ఏర్పడి ఎన్నికల్లో విజయం సాధించాయి. అప్పుడు నితీశ్ సిఎం అవ్వగా, ఆర్జేడీ నేత తేజస్వీ యాదవ్ డిప్యూటీ సిఎంగా ఉన్నారు. అయితే రెండేళ్లకే వీరి బంధానికి ముగింపు పలుకుతూ నితీశ్ కూటమి నుంచి తప్పుకొన్నారు. ఆ తర్వాత బిజెపితో జతకట్టుకుని ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారు. 2020 ఎన్నికల్లో ఎన్డీయే కూటమి విజయం సాధించడంతో మళ్లీ నితీశ్ సిఎం అయ్యారు. అయితే కూటమి ప్రభుత్వానికి తానే సారథ్యం వహిస్తున్నప్పటికీ, బిజెపి పార్టీ తన మాటను చెల్లుబాటు కానివ్వట్లేదని గతకొంతకాలంగా నితీశ్ అసంతృప్తిగా ఉన్నారు. తన రాజకీయ మనుగడకు బిజెపి నుంచి ముప్పు ఉందని భావించి, వెంటనే తన రాజకీయ చతురతను ఉపయోగించారు. బిజెపితో బంధాన్ని తెంచుకుని, మళ్లీ ఆర్జేడీతో చేతులు కలిపారు. కొత్త పొత్తు చర్చల సందర్భంగా నితీశ్, తేజస్వీతో మాట్లాడుతూ, గతమంతా మర్చిపోదామని, కొత్త అధ్యయాన్ని ప్రారంభిద్దామని చెప్పినట్లు ఆర్జేడీ వర్గాలు తెలిపాయి.



# ఒక్కరోజులో కరోనా కేసులు 16,047, మృతులు 54

## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,41,90,697

**హైదరాబాద్, ఆగస్టు 10, ప్రభాతవార్త:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 16,047 కేసులు నమోదయ్యాయి. 54 మంది మరణించారు.ఇప్పటివరకు దేశంలో కరోనా బారి న పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,41,90,697కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,35,35,610 మంది కోలుకోగా 1,28,261 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,26,826కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
రోడ్లు మరియు భవనముల శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ ప్రకటన
నిట్ నెం.27 నుండి 30/TO/DB/EE/R&B/TKL/2022-23, తేది: 01.08.2022
టెక్కలి (R&B) డివిజన్ వారి నియంత్రణలో గల టెక్కలి డివిజన్ కార్యాలయానికి ఒకటి మరియు టెక్కలి, సోంపేట మరియు నరసన్నపేట సబ్ డివిజన్‌లకు మూడు చొప్పున అద్దెకు వాహనాలను సమకూర్చుకొనుట, నాలుగు పనులకు టెండర్లు. మొత్తం: రూ.9.80 లక్షలు. వివరములను https://www.apeprocurement.gov.in పై చూడవచ్చును.
సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, (R&B) డివిజను, టెక్కలి.
DIPR.No.5515/CL/Advt/1/1/2022-23, తేది: 10.08.2022

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
పంచాయతీరాజ్ శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ నోటీసు
నెం.14/2022-23, తేది: 03.08.2022
పని పేరు: సంతకవిటి మండలములో గల గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ ఫస్ట్ ఫ్లోర్‌లో అదనపు గది ఏర్పాటు. అంచనా విలువ: రూ.10.00 లక్షలు. టెండర్ షెడ్యూల్ లభించు తేది: 11.08.2022 ఉ.11.00 గం. నుండి 01.09.2022 మ.2.00 గం. వరకు. ఇతర వివరాలను https://tender.apeprocurement.gov.in లో పొందగలరు. ఫోన్ నెం.9393414222.
సం/- కార్యనిర్వాహక ఇంజనీరు, పంచాయతీరాజ్, పి.ఆర్.ఐ. విభాగము, విజయనగరం.
DIPR.No.5516/CL/Advt/1/1/2022-23, తేది: 10.08.2022

11-08Pg6exHMNWJQE:Layout 1 8/11/22 12:37 AM Page 1



# పోలవరం జాతీయ ప్రాజెక్టును కేంద్రమే చేపట్టాలి - ఆదివాసీ మహాసభ డిమాండ్



**జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త:** రాష్ట్రంలో మొత్తం 373 గ్రామాలకు ఆర్ అండ్ ఆర్ పూర్తయ్యేంత వరకు పోలవరం ప్రాజెక్టు నిర్మాణాన్ని నిలిపివేయాలని ఆదివాసీ మహాసభ డిమాండ్ చేసింది. ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెంలో బుధవారం ఆదివాసీ మహాసభ రాష్ట్ర నాయకులు విలేఖర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 41.15 కాంటూరులో 85 గ్రామాలు ముంపునకు గురవుతాయని, వారికి మాత్రమే మొదటి దశలో నష్టపరిహారం, ఆర్ అండ్ ఆర్ చెల్లిస్తామని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఇటీవల చింతూరులో ప్రకటించారని గుర్తు చేశారు. కేంద్రం నిధులు ఇవ్వకపోతే రెండవ దశ సాధ్యం కాదని సీఎం ప్రకటించారన్నారు. ఈ విధంగా సీఎం ప్రకటించడంతో ఐదు లక్షలకు పైగా ఉన్న నిర్వాసితులు భయాందోళనలకు గురవుతున్నారని తెలిపారు. వీరిలో మూడు లక్షల మంది ఎస్టీలు, 60వేల మంది ఎస్సీలు ఉన్నారన్నారు. ప్రభుత్వం మిగిలిన ఆంధ్రాలో 286 గ్రామాలు, తెలంగాణాలో రెండు గ్రామాలకు ఆర్ అండ్ ఆర్ కల్పించేంత వరకు ప్రాజెక్టు పనులు ఆపకపోతే ముంపు గ్రామాలన్నింటికి తీవ్ర నష్టం జరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ఏడాది జులైలో వచ్చిన వరదల వల్ల ముంపు గ్రామాలు ఏ విధంగా తీవ్ర నష్టానికి గురయ్యాయో తెలిసిందన్నారు. ఈ పోలవరం జాతీయ ప్రాజెక్టును కేంద్రమే చేపట్టాలని ఆదివాసీ మహాసభ విజ్ఞప్తి చేస్తోందన్నారు. పెరిగిన ధరలననుగుణంగా ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ పెంచాలని, గిరిజనులకు పీసా చట్టం ప్రకారం అదనపు ప్యాకేజీ చెల్లించాలని మహాసభ డిమాండ్ చేస్తోందన్నారు. కాగా, నివేదిక పోలవరం ప్రాజెక్టు విషమైన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య అవగాహన ఒప్పందం లేదని తప్పుపట్టిందని గుర్తు చేశారు. వెంటనే ఒప్పందం చేసుకోవాలని సిఫార్స్ చేసిందన్నారు. ముంపు గ్రామాలన్నింటికీ నష్టపరిహారం, ఆర్ అండ్ ఆర్ చెల్లించేంత వరకు ప్రాజెక్టులో నీటిని నిల్వ చేసి నిర్మాణాలు చేపట్టరాదని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు 2007లో ఇచ్చిన ఆదేశాలను ప్రభుత్వం పాటించాలని డిమాండ్ చేశారు. ఆదివాసీల మనుగడకు కీటకమైన 10వేల ఎకరాల ఉమ్మడి వనరులు జలమయమవుతున్నాయనానరు. వీరికి ప్రత్యామ్నాయం చూపించి గిరిజనులను ఆదుకోవాలని కోరారు. కొత్త భూసేకరణ చట్టం ప్రకారం సబ్ రిజిస్ట్రార్ విలువకు మూడు రెట్లు అదనంగా భూపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఆర్‌వోఎస్ఆర్‌వీఎస్ఎన్ భూములకు వెంటనే పరిహారం చెల్లించాలన్నారు.

ఎస్సీ, ఎస్టీ కమిషన్ సిఫార్స్‌ల ప్రకారం సాగుకు యోగ్యమైన భూములనే భూమికి భూమిగా కేటాయించాలని కోరారు. డి.ఫారం పట్టా భూములకు కూడా భూసేకరణ చట్ట ప్రకారమే నోటిఫికేషన్ జారీ చేసి సేకరించాలనానరు. ఇళ్ళకు, చెట్లకు పరిహారం చట్టప్రకారమే నిర్ణయించి చెల్లించాలన్నారు. నిర్వాసితుల గృహ నిర్మాణాలను ప్రభుత్వ ఉత్తర్వులు ప్రకారమే నిధులు కేటాయించాలన్నారు. మొత్తం 12 డిమాండ్లను ప్రభుత్వం అమలుపర్చాలని వారు కోరారు. ఈ సమావేశంలో ఆదివాసీ మహాసభ చైర్మన్ జార్జి మిల్లర్, వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఎండి నాగభూషణంపై చర్యలు తీసుకుంటాం - జెఎన్‌టియు విసి రంగ జనార్ధన్

**అనంతపురం సిటీ, ఆగస్టు 10 ప్రభాతవార్త:** ప్రభుత్వ నిబంధనలకు విరుద్దంగా వ్యవహరిస్తున్న జెఎన్‌టియు సూపరింటెండెంట్ ఎండి



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న జెఎన్‌టియు విసి రంగ జనార్ధన్

నాగభూషణంపై చర్యలు తీసుకుంటామని జెఎన్‌టియు విసి రంగ జనార్ధన్ పేర్కొన్నారు. జెఎన్‌టియు సమావేశ మందిరంలో విసి రంగ జనార్ధన్ రిజిస్ట్రార్ శశిధర్‌తో కలిసి బుధవారం విలేకర్ల సమావేశం నిర్వహించారు. జెఎన్‌టియు సూపరింటెండెంట్ నాగభూషణం తనను కలికిరి కళాశాలకు నిబంధనలకు విరుద్దంగా బదిలీ చేశారని, రాజకీయంగా ఒక కులం నేతలు కక్షగట్టి తనను బదిలీ చేశారని చేసిన ఆరోపణలు మీడియాలో ప్రముఖంగా ప్రచారం చేశారు. ఈ నేపథ్యంలో విసి రంగ జనార్ధన్ నాగభూషణం చేసిన వ్యాఖ్యలపై బుధవారం విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విసి రంగ జాన్ధన్ మాట్లాడుతూ.. ఒక కులంపైన, నాయకులపైన ప్రభుత్వ నిబంధనలు అతిక్రమించి బహిరంగంగా వ్యాఖ్యలు చేయడం, మీడియాలో ప్రచారం కావడం జరిగిందన్నారు. గతంలో సైతం అనేక పర్యాయాలు ప్రభుత్వ నిబంధనలకు విరుద్దంగా వ్యవహరించడంతో అనేక మార్లు సంజాయిషీ నోటీసులు కూడా ఇవ్వడం జరిగిందన్నారు. అయితే అతనిలో మార్పు రాకపోగా పదేపదే జెఎన్‌టియు ప్రతిష్ట దిగజార్చడంతోపాటు ప్రభుత్వ నిబంధనలు అతిక్రమిస్తున్నారన్నారు. ప్రతి ఉద్యోగి సమస్యలు ఏదైనా ఉంటే అధికారుల దృష్టికి తీసుకురావాలి తప్పా సంస్థ ప్రతిష్టకు భంగం కలిగే విధంగా వ్యవహరిస్తే ఉపేక్షించే ప్రసక్తి లేదన్నారు. జెఎన్‌టియులో పారదర్శకంగా పరిపాలన కొనసాగుతోందన్నారు. ఉద్యోగుల సంక్షేమం కోసం పలు నిర్ణయాలను కూడా తీసుకోవడం జరిగిందన్నారు. బదిలీల ప్రక్రియ సైతం పారదర్శకత పాటించాలన్న లక్ష్యంతో ప్రత్యేకంగా కమిటీని ఏర్పాటు చేసి పలు ప్రభుత్వ సంస్థలలో బదిలీల ప్రక్రియపై అధ్యయనం చేసి ఉద్యోగులకు అనుకూలంగా నిబంధనలను బదిలీల ప్రక్రియ కోసం కొత్తగా రూపొందించడం జరిగిందన్నారు. అయినప్పటికీ నిబంధనలు అతిక్రమించి వ్యవహరిస్తున్న నాగభూషణంపై చర్యలు తీసుకుంటామని విసి రంగ జనార్ధన్ పేర్కొన్నారు.

# భక్తుల కోసం నిర్మించిన సత్రాలపై నిర్లక్ష్యం శివసదన్ అపరిశుభ్రతకు నిలయం - చైర్మన్ పరిశీలనలో వెల్లడి

**శ్రీకాళహస్తి,ఆగస్టు 10 ప్రభాతవార్త:** ఎంతో దూరం నుంచి దేశ విదేశాల నుంచి భక్తి భావంతో వచ్చే నిరుపేద యాత్రికులు,భక్తులు బస సదుపాయాల్లేకుండా తల్లడిల్లుతుంటే వారి కోసం కోట్లు వెచ్చించి నిర్మించి సత్రాలపై ఎందుకింత నిర్లక్ష్యధోరణితో వ్యవహరిస్తున్నారని ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు శివమెత్తారు. బుధవారం ఆయన ఆలయానికి సమీపంలోని శివసదన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసారు. ఇక్కడ వాతావరణం, పరిస్థితి, కోట్ల రూపాయలు వెచ్చించిన భక్తులు వసతి మూత పడటాన్ని గుర్తించి అధికారుల నిర్లక్ష్యంపై శివమెత్తారు. భక్తుల కోసం నిర్మించిన సదుపాయాల్ని వారికి వినియోగించక కొన్ని ఏమో ఓ శాఖకు మరి ఒకటేమో ఇంకొందరికి ధారాదత్తం చేయటం తగదని ఇంజనీరింగ్ విభాగానికి స్పష్టం చేసారు. శివసదన్‌ను ఆకస్మిక తనిఖీ: శ్రీకాళహస్తీశ్వరాలయం భక్తుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన అతిథి గృహాలు భక్తులకు ఉపయోగపడటం లేదు. దూర ప్రాంతా నుంచి వచ్చే భక్తుల రోడ్ల మీద ప్లాట్‌ఫారాలపై కునుకు తీస్తుంటే వారి కోసం నిర్మించిన భవనాలు కొన్నిశాఖలకు కొందరు పలుకుబడి కల్గిన వారికి సోపానాలుగా మారాయి.ఈ నేపథ్యంలో బుధవారం ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు, సభ్యులు శివసదన్‌ను పరిశీలించారు. భరద్వాజ తీర్థం వెళ్ళు దారిలో నిర్మించిన శివసదన్ టూరిస్టు బస్టాండుకు వచ్చేయాత్రికుల సౌకర్యార్థం నిర్మించినట్లు గుర్తించారు. అయితే ఈ భవనాలను కొంత కాలం విద్యాసేవలో నిర్వహించారని కోవిడ్ కాలంలో రెండు సంవత్సరాల పాటు కోవిడ్ సెంటర్‌గా వాడుకున్నారని అధికారులు వివరించారు. సోమవారం చైర్మెన్ పరిశీలనలో గదులు అపరిశుభ్రంగా ఉండటం,రూములు నిరుపయోగంగా ఉండటం గుర్తించారు. ఇక్కడ పరిస్థితి ముక్కుమూసుకునేటట్లు ఉండటంతో స్పందించిన చైర్మెన్ వెంటనే ఇక్కడ పని చేస్తున్న శానిటరీ ఇన్స్‌పెక్టర్‌ను పిలిచి వెంటనే శుభ్రపరచాలని ఆదేశించారు. అలాగే ఇంజనీరింగ్ విభాగంతో మాట్లాడుతూ ఇక్కడ విద్యుత్ సరఫరా పనులను చేపట్టాలని,మరుగుదొడ్లను బాగు చేయాలని, కుళాయిలను బాగు చేయాలని నీటి సదుపాయాలు కల్పించాలని ఆదేశిస్తూ నెలరోజుల్లో శివసదన్‌ను సిద్ధం చేసి భక్తులకు అందించాలని చైర్మెన్ ఇంజనీరింగ్ విభాగాన్ని దేశించారు.

దీనిని కళ్యాణ మండపంగా మార్చుటకు ప్రణాళిక సిద్ధం చేయాలన్నారు.

వివాహాల సందర్భంగా కళ్యాణాలకు లేని సమయంలో భక్తులకు డార్మెంటరీలుగా ఉపయోగపడే విధంగా తీర్చి దిద్దాలని ఇంజనీరింగ్ విభాగానికి ఆదేశించారు.

ఆయనతో పాటు ధర్మకర్తల మండలి సభ్యులు పసల సుమతి,రమాప్రభ,బుల్లెట్ శ్యాం,శానిటరీ ఇన్స్‌పెక్టర్ కృష్ణ,ఎఇఇ శివకిషోర్, శోభారాణి, వర్క్ ఇన్స్‌పెక్టర్ ప్రతాప్‌లు పాల్గొన్నారు.

# ముద్దలాపురం సెకండరీ ప్రాసెసింగ్ యూనిట్ ప్రారం భం - 6వేల మంది రైతులకు లబ్ది చేకూర్చనున్న ప్రాసెసింగ్ యూనిట్ వర్చువల్‌గా ప్రారంభించిన మంత్రి కాకాణి




ప్రాసెసింగ్ యూనిట్‌ను ప్రారంభిస్తున్న దృశ్యాలు

**అనంతపురం, ఆగస్టు 10 ప్రభాతవార్త బ్యూరో** మహిళా రైతులే డైరెక్టర్లుగా వ్యవహరించే ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ అయిన ముద్దలాపురం సెకండరీ ప్రాసెసింగ్ యూనిట్‌ను రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాని గోవర్ధన్‌రెడ్డి వర్చువల్ విధానం ద్వారా ప్రారంభించారు. అనంతపురం జిల్లా కూడేరు మండలం ముద్దలాపురంలో ఏర్పాటు చేసిన సెకండరీ ప్రాసెసింగ్ యూనిట్‌ని బుధవారం మంత్రి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మంత్రి కాకాని గోవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ.. వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. నేడు ప్రారంభించిన సెకండరీ ప్రాసెసింగ్ యూనిట్ జిల్లాలో ఫుడ్ ప్రాసెసింగ్ ఇండస్ట్రీకి ఊతం అందించనుందన్నారు. జిల్లాలోని యువతకు , ముఖ్యంగా మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించడంతోపాటు రైతుల పంటలకు విలువ జోడించే సంస్థగా సెకండరీ ప్రాసెసింగ్ యూనిట్ పనిచేయనుందన్నారు. ఈ సందర్భంగా ప్రాసెసింగ్ యూనిట్‌ను నెలకొల్పేందుకు సహకారాలు అందించిన వాల్‌మార్ట్ ఫౌండేషన్, ఇక్రిశాట్, యాక్సియన్ ప్రటెర్నా ఎకాలజీ సెంటర్లకు మంత్రి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి మాట్లాడుతూ.. ప్రాసెసింగ్ యూనిట్ సన్నకారు రైతులను వ్యాపార వేత్తలుగా మార్చి వారి ఉత్పత్తులకు మంచి ధర అందించనుందన్నారు. వాల్ మార్ట్ ఫౌండేషన్, ఇక్రిశాట్ సంస్థల సహకారంతో నిర్మించిన సెకండరీ ప్రాసెసింగ్ యూనిట్ ద్వారా 6వేలమందిరైతులకు లబ్ది చేకూరనుందన్నారు. సెకండరీ ప్రాసెసింగ్ యూనిట్‌ను మహిళల నేతృత్వంలో నడిచే రైతు నేస్తం ఫుడ్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ సంస్థ నిర్వహిస్తుంది. వేరుశనగ, చిరు ధాన్యాలతో పలు రెడీ టు ఈట్, రెడిటు కుక్ ఉత్పత్తులను ప్రాసెసింగ్ యూనిట్‌లో తయారు చేయనున్నారు. ఈ ఉత్పత్తులకు ఫ్లిప్‌కార్ట్ సంస్థ మార్కెటింగ్ అవకాశాలు కల్పిస్తుంది. 8 మండలాలకు చెందిన 9 ఎఫ్‌పిఓ (ఫార్మర్స్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్లు) సంస్థ నిర్వహణలో భాగం కానున్నాయి. ఈకార్యక్రమంలో వాల్‌మార్ట్ ఫౌండేషన్ వైస్ ప్రెసిడెంట్, సీఓఓ జూలీగెర్కి, ఫ్లిప్‌కార్ట్ చీఫ్ కార్పోరేట్ ఎఫైర్స్ రజ్నీశ్‌కుమార్, ఇక్రిశాట్ డైరెక్టర్ జనరల్ జాక్వెలిన్ హ్యూస్, యాక్సెస్ ప్రటెర్నా ఎకాలజీ సెంటర్ డైరెక్టర్ వైవి.మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సామాన్యభక్తులు రెట్టింపవుతున్న వేళ! -ప్రత్యేక దర్శనాల భక్తులపై స్వల్పఆంక్షలు


**ప్రభాతవార్త ప్రతినిధి - తిరుమల:** ఆపదమొక్కులవాడు....అనాధరక్షకుడు ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామిని"ఎంతసేపు చూసినా తనివితీరదన్నట్లు సామాన్యభక్తులు మళ్ళీమళ్ళీ ఆ దివ్యమంగళరూపాన్ని దర్శించుకోవాలని ఉవ్విళ్ళూరుతుంటారు. దేశం నలుమూలల నుంచి భక్తులు తమ ఇష్టదైవం దర్శనానికి ఎన్నో వ్యయప్రయాసలకోర్చి....కష్టాలు పడుతూ మొక్కులు తీర్చుకునేందుకు తిరుమలకు చేరుకుంటే గంటలుగంటలు క్యూలైన్లలో ,కంపార్టుమెంట్లలో వేచివున్నా ఆనందనిలయంలోనికి చేరుకోగానే తమ బాధనంతా మరచిపోయి క్షణకాలం పాటు దేవదేవుని దర్శనం చేసుకుని భక్తితో తన్మయులవుతుంటారు. అంతటి పవిత్రమైన, మహిమాన్వితగలిగిన శ్రీవేంకటేశ్వరుని దర్శనం అవకాశం కలిగితే మళ్ళీమళ్ళీ దర్శనం చేఉకోవడానికి సామాన్యభక్తులు ఆసక్తిచూపుతుంటారు. అలాంటిది ఇప్పుడు ఏకంగా రెండేళ్ళ తరువాత తిరుమలకు సాధారణ సర్వదర్శనంలో భక్తులను అనుమతిస్తుండటంతో రోజుకు 90వేలమంది వరకు భక్తులు వడ్డీకాసుల వెంకన్న దర్శనానికి తరలివస్తున్నారు. తరలివస్తున్న భక్తులతో తిరుమల రద్దీగా మారింది. తాజాగా మళ్ళీ ఏడుకొండలు భక్తులతో కిటకిటలాడుతోంది. గత శని,ఆదివారాలు వారాంతపురోజుల్లో రద్దీ అంతంతమాత్రంగానే కనిపించినా సోమవారం నుంచి మళ్ళీ భక్తులు భారీగా పెరిగారు. అనూహ్యంగా పెరిగిన రద్దీతో సర్వదర్శనానికి 15గంటలు సమయం పడుతోంది. తాజాగా బుధవారం ఉదయానికి వైకుంతంలో 18కంపార్టుమెంట్లలో భక్తులు ఉండి 12గంటలు సర్వదర్శనానికి కేటాయించారు. ఈ రద్దీ సాయంత్రానికి కొంత పెరిగింది. వేసవిసెలవుల రద్దీ తరువాత మళ్ళీ ఇప్పుడు భక్తులు పెద్దసంఖ్యలో తిరుమలకు చేరుకోంటుండటంతో



ఆగస్టు 11వతేదీ నుంచి 16వతేదీ వరకు తిరుమలకు భక్తులు పెరిగే అవకాశం వుందని టిటిడి వర్గాల అంచనా. ఈ అంచనాతో సర్వదర్శనానికి గంటలతరబడి కంపార్టుమెంట్లలో, క్యూలైన్లలో దర్శనానికి వేచివుండాల్సిన అవసరం ఉందని ముందుగానే టిటిడి ప్రకటించింది.ఈ నేపథ్యంలో దేశంలోని భక్తులు తమ తిరుమలయాత్రను పథకంతో రూపొందించుకుని రావాలని విజ్ఞప్తి చేసింది. అంతేగాక సామాన్యభక్తుల రద్దీ పెరుగుతున్న వేళ వృద్ధులు, దివ్యాంగులు, చంటిపిల్లల తల్లిదండ్రులు తమ దర్శనాలను మార్పుచేసుకోవాలని కోరింది. తిరుమలకు వచ్చి రద్దీతో ఇబ్బంది పడకుండా ఉండాలని సూచించింది. రానున్న సెప్టెంబర్‌లో 27వతేదీ నుంచి సాలకట్ల బ్రహ్మోత్సవాలు మొదలుకానుండటం, తమిళభక్తులకు అత్యంత పవిత్రమైన పెరటాసిమాసం రానుండటంతో ఆ రోజుల్లోనూ అక్టోబర్ 19వరకు ఈ ప్రత్యేక దర్శనాలను వాయిదా వేసుకోవాలని సూచించింది. తిరుమలకు వస్తున్న భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని టిటిడి అధికారులు కూడా ఎప్పటికప్పుడు మార్పులు చేసుకుని భక్తులకు సాఫీ దర్శనం చేయించేందుకు చర్యలు తీసుకుంటోంది. ఆగస్టులో గత పదిరోజులు తిరుమలకు చేరుకుని వెంకన్నను దర్శించుకున్న భక్తుల సంఖ్యను గమనిస్తే ఆగస్టు 1న 71,450మంది భక్తులు, 2న 72,067 మంది, 3న 69,628 మంది భక్తులు, 4న 62,351మంది, 5వతేదీ 65,939మంది, 6న 79,525మంది, 7వతేఈద 81,903మంది, 8న 74,830మంది, 9వతేదీ 77,277మంది భక్తులకు మహా లఘులోనే దర్శనం చేయించారు. కాగా బుధ వారం సాయంత్రం వరకు 49వేలమంది భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. ఈనెలలో ,రానున్న సెప్టెంబర్‌లో సామాన్యభక్తుల రద్దీ పెరిగే అవకాశం ఉన్నందున ప్రత్యేక దర్శనాల భక్తులు తమ తిరుమల యాత్ర మార్పుచేసుకోవాలని, అంతేగాక సర్వదర్శన టైమ్‌స్లాట్ టోకెన్లు పునరుదద్ధరించారు.

# కైలాష్ సత్యార్ధికి గీతం ఫౌండేషన్ అవార్డు

**రుషికొండ, ఆగస్టు 10, ప్రభాతవార్త:** గీతం 42వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా నోబుల్ శాంతి బహుమతి గ్రహీత (2014) బాలకార్మిక వ్యవస్థ



నిర్మూలనకు పాటుపడుతున్న సామాజిక కార్యకర్త కైలాష్ సత్యార్ధికి గీతం ఫౌండేషన్ అవార్డును అందజేయనున్నట్లు గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ దయానంద సిద్దపట్టం వెల్లడించారు. అవార్డు గ్రహీతకు జ్ఞాపికతో పాటు రూ. 10లక్షల రూపాయల నగదు బహుమతి ని గీతం అధ్యక్షుడు ఎమ్.శ్రీభరత్ చేతుల మీదుగా ఆగస్టు 13వ తేదీన జరిగే గీతం వ్యవస్థాపక దినోత్సవ వేడుకలలో అందజేస్తామన్నారు. కైలాస్ సత్యార్ధి బచ్‌పన్ బచావో ఆందోళన కార్యక్రమం ద్వారా లక్ష మంది బాల కార్మికులను వెట్టి చాకిరి నుంచి విముక్తి కల్పించారు. బాలల పై లైంగిక దాడులను అరికట్టేందుకు ప్రత్యేక చట్టాలను చేయాని డిమాండ్ చేస్తూ దేశంలో 35రోజుల పాటు భారత్ యాత్ర నిర్వహించారు. అలాగే బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు గాను 103 ప్రపంచ దేశాలలో 80వేల కిలోమీటర్ల మేర గ్లోబల్ మార్చ్ నిర్వహించారు. ప్రపంచంలో బాల కార్మికుల విముక్తి కోసం జరిగిన అతి పెద్ద ఉద్యమాలకు కైలాస్ సత్యార్ధి నేతృత్వం వహించారు. కైలాష్ సత్యార్ధి చిల్డ్రన్ ్స ఫౌండేషన్ ద్వారా బాలల హక్కులపై నిరంతరం పోరాడుతున్నందకు గాను ప్రతిష్టాత్మక నోబుల్ శాంతి బహుమతి ని 2014లో అందుకున్నారు.

# జెఇఇ మెయియిన్‌లో నారాయణ ఆల్‌టైమ్ రికార్డు

**హైదరాబాద్, ఆగస్టు 10, ప్రభాతవార్త:** జాయింట్ ఎంట్రన్స్ ఎగ్జామినేషన (జెఇఇ) మెయిన్- 2022 ఫలితాల్లో నారాయణ విద్యార్థులు ఆల్‌టైమ్ రికార్డు సాధించారు. అన్ని కేటగిరీల్లో 1, 3, 3, 4, 4, 5, 8, 8, 8, 8, 9, 10 వంటి 10లోపు 12 ఆలిండియా ర్యాంకులతో పాటు 100 లోపు 97 ర్యాంకులతో నారాయణ విద్యార్థులు రికార్డు సృష్టించారు. ఆలిండియా ఓపెన్ కేటగిరిఓ 4, 8, 10 వంటి 10లోపు 3 అత్యుత్తమ ర్యాంకులతో పాటు 100 లోపు 19 ర్యాంకులతో ప్రభంజనం సృష్టించారని నారాయణ



విద్యా సంస్థ డైరక్టర్లు డాక్టర్ పి సింధూర నారాయణ, పి శరణి నారాయణ తెలిపారు. ధీరజ్ కే ఆలిండియా ఓపెన్ కేటగిరిఓ 4వ ర్యాంక్ అనికేత్ ఛటోపాధ్యాయ8వ ర్యాంక్ బి హరిన్ సాత్విక్ 10వ ర్యాంక్‌ను దక్కించుకున్నారు. ఆలిండియా ఓపెన్ కేటగిరిలో 4వ ర్యాంక్ సాధించిన ధీరజ్ నారాయణ జూనియర్ కాలేజీలో మాత్రమే కాకుండా 10వ తరగతి కూడా నారాయణ ఒలింపియాడ్ ప్రోగ్రామ్‌లో చదవడం గమనార్హం. అలాగే అన్ని కేటగిరిట్ల 100 లోపు 97 ర్యాంకులు, 1000 లోపు 571 ర్యాంకులతో రికార్డులు నెలకొల్పినట్టు తెలిపారు. ఇప్పటి వరకు అందిన సమాచారం ప్రకారం జేఇఇ అడ్వాన్స్‌డ్‌కి అర్హత సాధించిన విద్యార్థులు 16000 లకుపైగా ఉన్నట్టు తెలిపారు. మొత్తం 2 దశల్లో జరిగిన జేఇఇ మెయిన్ పరీక్షల్లో అత్యధిక సంఖ్యలో నారాయణ విద్యార్థులు విజయభేరి మోగించారు. జాతీయస్థాయిలో నిర్వహించబడే జేఇఇ మెయియిన్ పరీక్ష కొరకు నారాయణ అందిస్తున్న అనితరసాధ్యమైన శిక్షణ, రీసెర్చ్ ఓరియంటెడ్ ప్రోగ్రామ్‌లు, పటిష్ట ప్రణాళిక, స్టడీ మెటీరియల్ మరియు నిబద్ధతతో కూడిన వారాంతపు పరీక్షల వల్లనే ఈ ఘనత సాధ్యమైందన్నారు. ఇంతటి ఘనవిజయం సాధించిన విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు అధ్యాపక బృందానికి అభినందనలు తెలిపారు. ప్రతిష్టాత్మక ఐఐటీల్లో ప్రవేశం కొరకు నిర్వహించే జేఇఇ అడ్వాన్స్‌డ్ కొరకు కేవలం నారాయణ విద్యా సంస్థలకు చెందిన అత్యధిక శాతం విద్యార్థులు జేఇఇ మెయిన్ నఉుండి క్వాలిఫై కావటం గర్వంగా ఉందని వారు తెలిపారు.

# ఎంపి గోరంట్ల మాధవ్ ఇంటి వద్ద సంబరాలు

**అనంతపురం, ఆగస్టు 10 ప్రభాతవార్తబ్యూరో** ఇటీవల హిందూపురం ఎంపి గోరంట్ల మాధవ్‌పై సోషియల్ మీడియాలో హల్‌ఛల్ చేసిన వీడియో ఒరిజినల్ కాదు జిల్లా ఎస్పీ పక్కీరప్ప కాగినెల్లి ప్రకటించడంతో ఎంపి గోరంట్ల మాధవ్



బాణాసంచాలు కాలుస్తున్న వైసీపీ నేతలు

అభిమానులు, వైసిపి పార్టీ శ్రేణులలో పెద్ద ఎత్తున గోరంట్ల మాధవ్ ఇంటి వద్దకు చేరుకుని బాణా సంచాలను కాల్చి పెద్ద ఎత్తున సంబరాలు చేసుకున్నారు. అదే విధంగా బాణాసంచాలు కాల్చారు. ఈ సందర్భంగా వైసీపీ నాయకులు మాట్లాడుతూ.. మేము మొదటి నుంచి చెబుతున్న విధంగానే ఇది ఫేక్ వీడియోగా నిర్ధారణ అయిందని ఇప్పటికైనా మాధవ్‌పై విమర్శలు చేసిన వారు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

# నేడు పున్నమి గరుడసేవ

**తిరుమల,ఆగస్టు 10ప్రభాతవార్తప్రతినిధి:** శ్రావణమాసంలో పవిత్రమైన పౌర్ణమి వేళ(నేడు) తిరుమలలో గరుడసేవ జరగనుంది. శ్రావణపౌర్ణమికి అత్యంత ప్రాధాన్యత ఉంది. సాధారణంగానే ప్రతి నెలా పౌర్ణమి ఘడియలో తిరుమలలో శ్రీమలయప్పస్వామివారు



గరుడునిపై అధిరోహించి ఊరేగుతారు. గురువారం సాయంత్రం పౌర్ణమివెలుగుల్లో స్వామివారు రాత్రి 7గంటలకు గరుడవాహనంపై మాఢవీధుల్లో ఊరేగి భక్తులకు దర్శనమివ్వనున్నారు.

# పోలవరంలో నక్లీస్‌బండ్ ను పరిశీలించిన కేంద్ర బృందం తో పాటు జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్

**పోలవరం ప్రభాతవార్త:** గోదివరి వరదలకు ముంపు గురైన ప్రాంతాను కేంద్ర బృందమైన మినిస్ట్రీయల్ సెంట్రల్ టీమ్ సభ్యులు హైద్రాబాద్ కేంద్ర



వ్యవసయం,సహకార రైతు సంక్షేమ శాఖ జ్యూట్ విభాగం డైరెక్టర్ కె మనోహర్ కేద్ర జలసంఘం,జలశక్తి మంత్రిత్వ శాఖ ప్రాంతీయ డైరెక్టర్ పి దేవేందర్,ఢిల్లీ కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ కార్యదర్శి అరవింద్ బుధవారం పోలవరం చేరుకున్నారు.కేంద్ర బృందానికి జిల్లా కలెక్టర్ ప్రసనన్న వెంకటేష్ పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు.పోలవరం సీడబ్ల్యూసి కార్యలయం గోదావరి నది తీరాన నక్లీస్ బండ్ వరదకు దెబ్బ తిన్న ప్రాంతాన్ని బృందానికి కలెక్టర్ చూపించారు.అనంతరం సమాచార శాఖ అధికారులు వదర ముంపు ప్రాంతాలను, వాటి వివరాలు ఏర్పాటు చేసిన ఫోటోఎగ్జిబిషన్ ద్వారా బృందానికి క్లుప్తంగా కలెక్టర్ బృందానికి వివరించారు.ఎడ్లగూడెం వద్ద గోదావరి వరదకు నక్లీస్ బండ్ దెబ్బతిన్న ప్రాంతాని పరిశీలించారు.ఎస్ ఇ కె శ్రీనివాసరావు,ఆర్డీవో ఝూనీ ్స రాణి,డీఎస్పి లతాకుమారి,తహసీల్దార్ బి సుమతి,ఎంపిడీవో శ్రీనివాస్,సిఐ విజయబాబు,ఎంపిపి సుంకరవెంకటరెడ్డి

# కాంగ్రెస్ అభివృద్ధిని యువతకు తెలియజెప్పాలి - ఏలూరు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు గురునాధరావు

**జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త:** దేశానికి స్వాతంత్ర్యం తీసుకొచ్చింది కాంగ్రెస్ పార్టీ అని, దేశంలో కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధిని యువతకు తెలియజెప్పాల్సిన అవసరం వచ్చిందని కాంగ్రెస్ పార్టీ ఏలూరు జిల్లా అధ్యక్షుడు జెట్టి గురునాధరావు అన్నారు. ఏఐసీసీ, పీసీసీ పిలుపు మేరకు బుధవారం ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెం మున్సిపాల్టీలోని ఇందిరానగర్ కాలనీ నుంచి గురవాయిగూడెం, చక్రదేవరపల్లి జంక్షన్, పుట్లగట్లగూడెం, దేవులపల్లి వరకు స్వాతంత్ర్యోద్యమ స్ఫూర్తితో గౌరవ యాత్ర నిర్వహించారు. తొలుత భారత మాజీ ప్రధాని ఇందిరాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జెట్టి గురునాధరావు మాట్లాడుతూ భావితరాలకు కావలసిన జాతీయ సంపదను కాంగ్రెస్ పార్టీ సమకూరిస్తే నేడు కేంద్ర ప్రభుత్వం జాతి సంపదను ప్రైవేటుపరం చేస్తుందని విమర్శించారు. బ్రిటరీష్ పాలన మాదిరిగా బానిస బతుకులు త్వరలో రానున్నాయన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్లకు కట్టబెట్టి ప్రజలకు అప్పులు, వడ్డీలు చూపిస్తున్నారన్నారు. దేశ ప్రజలు మేల్కొకపోతే దేశానికి శ్రీలంక పరిస్థితి రావచ్చన్న ఆందోళనను వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో ఏలూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ రాజనాల రామ్మోహన్‌రావు, చింతలపూడి నియోజకవర్గ నాయకులు మద్దాల ప్రసాద్, ముప్పిడి



శ్రీనివాస్, గౌతు సత్యేంద్ర, షేక్ హీరా హాకీం, కృష్ణంరాజు, వెంకటరత్నం, ఉప్పే రాజ్‌కుమార్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నులకాని నాగబాబు, మద్దిపట్ల శ్రీను, మద్దిపాటి శ్రీను, జాలా సీతారామయ్య, రొక్కం ఆదినారాయణ, ప్రగళ్ళపాటి కాశి, వీరవల్లి సోమేశ్వరరావు, మొగిలినీడి శ్యామ్, ఆటో మూర్తి తదిరతులు పాల్గొన్నారు.

# తిరుమల బాలాజీనగర్ అభివృద్ధికి శ్రీకారం

**తిరుమల,ఆగస్టు 10ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండలపై స్థానికులు నివాసముంటున్న బాలాజీనగర్ ప్రాంతాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేసేందుకు తిరుమల తిరుపతి దేవస్థానం శ్రీకారం చుట్టింది. ఇక్కడ నివాసముంటున్న స్థానికులకు అన్ని సౌకర్యాలు కల్పించేందుకు వీలుగా అవసరమైన కార్యాచరణ సిద్ధంచేసి టిటిడి ఇఓ ఏవి ధర్మారెడ్డి ఆచరణలోకి తీసుకు వస్తున్నారు. ఇప్పటికే ఇఓగా ధర్మారెడ్డి బాధ్యతలు చేపట్టిన తరువాత గత వారం స్వయంగా ఈ ప్రాంతంలో శ్రమదానం చేపట్టారు. స్థానికులు, టిటిడి అధికారులతో కలసి బాలాజీనగర్‌లో మురికికాలువల



శుభ్రం, ముళ్లకంపలు, చెత్తాచెదారం తొలగించడం వంటివి చేపట్టారు. ఇంకా పేరుకుపోయిన ఇంటి నిర్మాణ వ్యర్థాలను తొలగించేలా చూశారు. తాజాగా బుధవారం ఉదయం ఇఓ ధర్మారెడ్డి బాలాజీనగర్‌ను సందర్శించారు. స్థానికులతో మమేకమై వారికి సౌకర్యాలు, సమస్యలు పై దృష్టి పెట్టారు. అంతేగాక వాహనాల పార్కింగ్‌కు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు.



# జగన్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన 'ముత్తంశెట్టి'

విశాఖపట్నం, ఆగస్టు 10, ప్రభాతవార్త

ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని బుధవారం తాడేపల్లిలోని ఆయన క్యాపు కార్యాలయంలో మాజీ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు, ఆయన తనయుడు శివనందేష్, అల్లుడు శ్రావణ్‌కుమార్‌లు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జగన్మోహన్‌రెడ్డికి శాలువ కప్పి, ముత్తంశెట్టి తనయుడు శివనందేష్ పుష్పగుచ్ఛాన్ని అందజేశారు. అనంతరం భీమిలి నియోజకవర్గంలో పలు సమస్యలను సీఎం దృష్టికి తీసుకొనివెళ్లారు.

## ప్రతిపక్షాల ఆందోళన నడుమ

# 16 అంశాలు చిటికెలో ఆమోదం

### 'గ్రేటర్' వైఎస్సార్‌సీపీ సభ్యులు చప్పట్లు చరిచేశారు... ఆమోదం పొందించేశారు...

### ప్రోటోకాల్‌పై రగడ... -టిడ్కో డీడీలు ఎప్పుడిస్తారంటూ ఎమ్మెల్యే వెలగపూడి నిలదీత

### పోడియం వద్ద ప్రతిపక్ష టీడీపీ, జనసేన, సీపీఎం, సీపీఐ, బీజేపీ సభ్యుల బైఠాయింపు, ఆందోళన







(ప్రభాతవార్త-విశాఖపట్నం)

16 అంశాలతో మూడు అజెండాలు.... ఓ పక్క ప్రతిపక్ష టీడీపీ, జనసేన, బీజేపీ, సీపీఎం, సీపీఐ సభ్యుల పోడియం వద్దకు దూసుకొచ్చి ఆందోళన నడుమ... మరోపక్క వైఎస్సార్‌సీపీ సభ్యులు చప్పట్లు కొడుతూ ఆమోదింపు చేసిన సంఘటన బుధవారం జరిగిన జీవీఎంసీ పాలకవర్గం సమావేశంలో చోటుచేసుకుంది. మేయర్ గొలగాని హరి వెంకటకుమారి అధ్యక్షతన జరిగిన ఈ పాలకవర్గం సమావేశంలో ఆరు అంశాల ప్రతిపాదనలతో పాటు అనుబంధ అంశాలుగా మరో ఆరు అంశాలు, టేబుల్ అజెండాగా మరో నాలుగు అంశాలను ఆమోదిస్తూ అధికార వైఎస్సార్‌సీపీ సభ్యులు చప్పట్లు చరిచేశారు. అంశాల ఆమోదం మాత్రం ఐదు నిమిషాల్లోనే పూర్తయిపోయింది. ముందుగా అజెండాలోని అంశాలను ప్రారంభిస్తున్నట్టు మేయర్ గొలగాని హరి వెంకటకుమారి ప్రకటించారు. దీంతో ప్రతిపక్ష సభ్యులు జీరో అవర్ కావాలంటూ పట్టుబట్టారు. సమస్యలపై చర్చించిన అనంతరం అజెండాలోని అంశాలను ప్రస్తావించాలంటూ ప్రతిపక్షాలు చెప్పడంతో... టిడ్కో గృహాలకు చెల్లించిన డీడీలు అంశంతో పాటు ప్రోటోకాల్‌ను పాటించడం లేదంటూ ప్రతిపక్ష సభ్యులు సభ దృష్టికి తీసుకొనివచ్చారు. ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనల సమయంలో అధికారులు, అధికార పార్టీ నేతలు ప్రోటోకాల్‌ను పాటించడం లేని సంఘటనలు ఇటీవల అధికంగా చోటుచేసున్నాయని, అయినప్పటికీ జీవీఎంసీ యంత్రాంగానికి పట్టడం లేదంటూ ప్రతిపక్ష సభ్యులు ఆందోళనకు దిగాయి. అయితే... మొత్తానికి సభ మొత్తం జీరో అవర్, ప్రోటోకాల్, టిడ్కో ఇళ్ళు తదితర అంశాలపైనే కొనసాగింది. ఎయిడెడ్ పాఠశాలలు జీవీఎంసీలో విలీనం, ఆస్థి పన్ను ఆధారంగా చెత్త పన్ను వసూలు, ఉపాధ్యాయులకు పదోన్నతులు, భీమిలిలో వుడాకు కేటాయించిన 50 ఎకరాల్ని చదును చేయడం, ప్లాస్టిక్ నిషేధం అమలుకు చర్యలు, ఘన వ్యర్థాల సేకరణకు విధించిన యూజర్ ఛార్జీలను తగ్గింపు తదితర 16 అంశాలకు ఆమోదం లభించినట్లయింది.

### టిడ్కో గృహాల కోసం ఇచ్చిన డీడీలు ఎప్పుడిస్తారు?

మూడేళ్ళు గడుస్తున్నా... టిడ్కో గృహాల నిమిత్త చెల్లించిన డీడీ సోమ్ములను వెనక్కి ఎందుకు ఇవ్వడంలేదని తూర్పు నియోజకవర్గం ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు పాలవకర్గం సమావేశంలో ప్రభుత్వాన్ని నిలదీశారు. దాదాపు రూ.80 కోట్లను డీడీల రూపంలో జీవీఎంసీ సేకరించిందన్నారు. 43,844 మంది గృహాల కోసం ఈ సోమ్మును చెల్లించగా, అందులో 23 వేల మేర మాత్రమే అర్హులని ఈ ప్రభుత్వం తేల్చిందన్నారు. అనర్హులుగా వున్న వారి డీడీల సోమ్ములను ఎందుకు వెనక్కి ఇవ్వడంలేదన్నారు. ఈ డీడీలను బ్యాంకుకు పంపకుండా... జీవీఎంసీలోనే ఉండిపోయాయని వెలగపూడి సభ ముందుంచారు. ఎప్పుడిస్తారో సమయం చెప్పాలంటూ నిలదీశారు. టిడ్కో గృహాలపైనేప్రత్యేక సమావేశం పెట్టి... ఆ డీడీల సంగతి తేల్చాలని డిమాండ్ చేశారు. ఇదే సమయంలో వైఎస్సార్‌సీపీ ఫ్లోర్ లీడర్ బానాల శ్రీనివాసరావు మొత్తం టిడ్కో గృహాల అంశంపై కౌంటర్ అటాక్ చేశారు. టీడీపీ హయాంలో ఎన్నో ఘోరాలు జరిగాయని చెప్పుకొచ్చారు. మూడు వేల మందికే గృహాలుంటే... 1.5 లక్షల మంది నుంచి డీడీల రూపంలో తీసుకున్నారని, అప్పటి యూసీడీ పీడీ శ్రీనివాస చౌదరి లబ్దిదారులకు డీడీల పేరిట ఆశచూపించి టీడీపీకి ఓట్లు వేయించుకున్నారన్నారు. తక్కువ గృహాలుండగా... అంతమంది చేత ఎందుకు డీడీలు కట్టించుకున్నారో.. అప్పటి ప్రభుత్వం హయాంలో ఎమ్మెల్యేగా వున్న వెలగపూడి రామకృష్ణబాబు సమాధానం చెప్పాలన్నారు. పాపమంతా టీడీపీ ప్రభుత్వం చేసి, ఇప్పుడు తప్పులు లేకుండా, అర్హులైన లబ్దిదారులందరికీ సీఎం జగనన్న గృహాలందిస్తున్నారన్నారు. రూపాయి ఖర్చు లేకుండా స్థలాలిస్తున్నారని పేర్కొన్నారు. అయినా... ప్రతిపక్ష సభ్యులు టిడ్కో గృహాలకు సంబంధించిన అంశంపై సమాధాన చెప్పాలని మిగతా11లో

# మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్‌ను కలిసిన విజయసాయిరెడ్డి






విశాఖపట్నం, ఆగస్టు 10, ప్రభాతవార్త

ఇటీవల రాష్ట్రపతిగా పదవీ విరమణ చేసిన రామ్‌నాథ్ కోవింద్‌ను వైఎస్సార్‌సీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాజ్యసభ సభ్యులు బుధవారం ఢిల్లీలో మర్యాదపూర్వకంగా కలిశారు. అలాగే న్యూఢిల్లీలోని గాంధీ స్మృతి స్టాల్‌ని సంర్శించి మహాత్ముడికి నివాళులర్పించారు. ఈ సమాచారాన్ని విజయసాయిరెడ్డి ట్వీట్టర్‌లో పోస్టు చేశారు.

# నాలుగు నెలలు బిడ్డను చంపి తల్లి ఆత్మహత్య

## దు:ఖసాగరంలో కుటుంబ సభ్యులు



పాడేరు, ఆగస్టు 10, ప్రభాతవార్త:

మతి స్థిమితం లేని తల్లి నాలుగు నెలలు బిడ్డను దారుణంగా హతమార్చి తాను ఉరిపోసుకొని ఆత్మహాత్యకు పాల్పడిన సంఘటన అల్లూరి జిల్లా హుకుంపేటమండలం తడిగిరి గ్రామంలో చోటుచేసుకుంది. అభం శుభం తెలియని నాలుగు నెలలు బిడ్డను చంపటానికి తల్లికి చేతులు ఎలా వచ్చాయోనంటు మహిళలు ఆవేధన వ్యక్తం చేస్తున్నారు. ఈ సంఘటన అల్లూరి జిల్లా మన్యంలో సంచలంగా మారింది. ఈ సంఘటనకు సంబందించిన వివరాలను హుకుంపేట పోలీస్ సబ్‌ఇన్‌స్పెక్టర్ పాపినాయుడు అందించిన వివరాలు ఈవిధంగా ఉన్నాయి. హుకుంపేట మండలం తడిగిరి గ్రామానికి చెందిన అరిసెల రాధిక(28) మతిస్థిమితం బాగోలేదు. మంగళవారం ఇంట్లో భర్త వాసుదేవ్, తల్లిదండ్రులు, తమ్ముడు ఎవరూ లేని సమయంలో అరిసెల రాధిక ఇంట్లో ఉన్న నాలుగు నెలలు పసికందును పాప చంపి ఇంట్లో తల్లి రాధిక చీరకొంగుతో ఉరివేసుకొని





ఆత్మహ్యాకు పాల్పడింది. మృతురాలు రాధిక భర్త వాసుదేవ్ తనబిడ్డను చంపి భార్య ఆత్మహాత్యకు పాల్పడినట్టు హుకుంపేట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసారు. దీంతో హుకుంపేట ఎస్ఐ పాపినాయుడు హుటాహుటిన తడిగిరి గ్రామానికి చేరుకొని ఇంట్లో చనిపోయి ఉన్న నాలుగు నెలలు పాప, తల్లి రాధిక మృతదేశాలను పరిశీలించారు. అలాగే భార్య, భర్తల కుటుంబాలను కూడా ఎస్ఐ విచారించగా మతిస్థిమితంబాగోలేదని స ్పష్టం చేయడంతో ఎస్ఐ పాపినాయుడు ఈసంఘటనపై అనుమాన స్పధంగా కేసునమోదుచేసి మృతదేహాలను అల్లూరి జిల్లా పాడేరు జిల్లా ఆస్పత్రికి పోస్టు మార్టం నిమితం తరలించి పోస్టు మార్టం అనంతరం బంధువులకు మృతదేహాలను అప్పగించారు. బ్డిను ప్రశవించిన నెలలోనే బిడ్డను విడిచిపెట్టి తల్లి వెళ్లిపోయిందని బందువులు పేరో ్కన్నారు. ఈ సంఘటనపైమహిళలు మాట్లాడుతూ అభం శుభం తెలియని బిడ్డను చంపడంపై అసంతృప్తి వ్యక్తం చేసారు. నాలుగునెలలు చిన్నారి, తల్లి ఆత్మహాత్యపైతడిగిరి గ్రామంలో విషాధచాయలు అలుముకున్నాయి.

# కైలాష్ సత్యార్ధికి గీతం ఫౌండేషన్ అవార్డు



రుషికొండ, ఆగస్టు 10, ప్రభాతవార్త

గీతం 42వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా నోబుల్ శాంతి బహుమతి గ్రహీత (2014) బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు పాటుపడుతున్న సామాజిక కార్యకర్త కైలాష్ సత్యార్ధికి గీతం ఫౌండేషన్ అవార్డును అందజేయనున్నట్లు గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ దయానంద సిద్ధపట్టం వెల్లడించారు. అవార్డు గ్రహీతకు జ్ఞాపికతో పాటు రూ. 10లక్షల రూపాయల నగదు బహుమతి ని గీతం అధ్యక్షుడు ఎమ్.శ్రీభరత్ చేతుల మీదుగా ఆగస్టు 13వ తేదీన జరిగే గీతం వ్యవస్థాపక దినోత్సవ వేడుకలలో అందజేస్తామన్నారు. కైలాస్ సత్యార్ధి బచ్‌పన్ బచావో ఆందోళన కార్యక్రమం ద్వారా లక్ష మంది బాల కార్మికులను వెట్టి చాకిరి నుంచి విముక్తి కల్పించారు. బాలల పై లైంగిక దాడులను అరికట్టేందుకు ప్రత్యేక చట్టాలను చేయాని డిమాండ్ చేస్తూ దేశంలో 35రోజుల పాటు భారత్ యాత్ర నిర్వహించారు. అలాగే బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు గాను 103 ప్రపంచ దేశాలలో 80వేల కిలోమీటర్ల మేర గ్లోబల్ మార్చ్ నిర్వహించారు. మిగతా11లో

# జీవీఎంసీ కౌన్సిల్ హాల్ ఆధునీకరణ

## శిలాఫలకంను ఆవిష్కరించిన మేయర్, కమిషనర్



విశాఖపట్నం, ఆగస్టు 10, ప్రభాతవార్త

ఆధునీకరించిన జీవీఎంసీ కౌన్సిల్ సమావేశమందిరం, పాత సమావేశపు మందిరంను బుధవారం నగర మేయర్ గొలగాని హరి వెంకటకుమారి, జీవీఎంసీ కమిషనర్ డాక్టర్ లక్ష్మీశ కలిసి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారిరువురు మాట్లాడుతూ, కౌన్సిల్ సమావేశపు మందిరంలోని మెట్లు ఏర్పాటు చేయడంతో పాటు, సభ్యులు వివిధ అంశాల్ని ప్రస్తావించే సమయంలో ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టామన్నారు. అందుకోసం జీవీఎంసీ సాధారణ నిధుల నుంచి సొమ్ము వెచ్చించామని, అవసరమైన చోట విద్యుదీకరణ, శీతలీకరణకు సంబధించి కూడా కొన్ని పనులు చేపట్టామని తెలిపారు. ఈ కార్యక్రమానికి జీవీఎంసీ ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.





అగ్నివీర్ ఆర్మీ రిక్రూట్‌మెంట్ ర్యాలీని విజయవంతం చేయాలి : కలెక్టర్ వార్త 11లో

# ఎన్‌వైకే ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా

**చోడవరం, ఆగస్టు 10, ప్రభాతవార్త**



భారత ప్రభుత్వం మినిస్ట్రీ ఆఫ్ యూత్ అఫైర్స్ స్పోర్ట్స్ ఆధ్వర్యంలో నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా యూత్ క్లబ్ డెవలప్మెంట్ క్యాంపెయిన్ చోడవరం ప్రేమ సమాజంలో ఎన్‌వైకే జిల్లా కోఆర్డినేటర్ ఉమా మహేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించారు. విశిష్ట అతిథులుగా విశ్రాంత ఆర్‌జేడీ తిరుపతిరావు, అతిథులుగా వివేకానంద కాలేజీ ఎన్‌సీసీ అధికారి గణేష్, రాష్ట్రపతి అవార్డు గ్రహీత భవాని లీలా ప్రసాద్, వేగోవెర ఫౌండేషన్ గణేష్, డిఫెన్స్ అకాడమీ చీఫ్ గణేష్, ప్రేమ సమాజం రాజు, విద్యార్థులు పాల్గొన్నారు. గ్రామ అభివృద్ధిలో యువత పాత్ర విద్య, ఆరోగ్యం ఉపాధి సామర్థ్యాలు పెంపు వ్యవస్థలు నిర్మాణం దేశభక్తి లాంటి విషయాలు తెలిపారు. ప్రతి ఇంటిపై జెండా నిలపాలనేది లక్ష్యం కావాలి. అనంతరం ర్యాలీ నిర్వహించారు.

# డీసీసీబీ డైరెక్టర్ మూడెడ్ల మహాలక్ష్మికి సత్కారం



**చోడవరం, ఆగస్టు 10, ప్రభాతవార్త**

డీసీసీబీ డైరెక్టరుగా మరోసారి పదవీ బాధ్యతలు చేపట్టిన మూడెడ్ల మహాలక్ష్మి శంకర రావుకు ఘన సత్కారం లభించింది. ఇటీవలనే మరో ఆరు నెలల పాటు డీసీసీబీ డైరెక్టరుగా పొడిగిస్తూ అధికారులు ఉత్తర్వులు జారీచేశారు. ఈ నేపథ్యంలో తురకలపూడి పీఏసీఎస్ డైరెక్టర్ సత్యనారాయణ, ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మోనటరింగ్ సభ్యుడు ఆకుల నాగేశ్వరరావు, వైసీపీ నాయకులు నక్కరాజు ప్రభాకర్, మహాలక్ష్మి శంకరరావు దంపతులను సత్కరించి అభినందించారు.

# 47వ వార్డులో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో కె కె రాజు



**అల్లిపురం, ఆగస్టు 10, ప్రభాతవార్త**

గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా విశాఖ ఉత్తర నియోజకవర్గం 47వ వార్డు సంజీవయ్యకోలని సచివాలయం తిక్కవానిపాలెం కోలని ప్రాంతంలో విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు, 47వ వార్డు కార్పొరేటర్ కంటిపాము కామేశ్వరి తో కలిసి పర్యటించారు. ఈకార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్ళి ఇప్పటివరకు ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ ఫలాలను వివరిస్తూ ప్రజలు సమస్యలు తెలుసుకుంటూ పర్యటించారు. ఈసందర్భంగా కె కె రాజు మాట్లాడుతూ ఇంటింటికి వెళ్ళి ఇప్పటివరకు ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ ఫలాలను వివరిస్తూ ప్రజల సమస్యలు తెలుసుకుంటూ పర్యటించామని అన్నారు. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుంటూ వారి సమస్యల తక్షణ పరిష్కారానికి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం దోహదపడుతుందని అన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం పై ప్రజలు హర్షం వ్యాక్తం చేశారన్నారు. అభివృద్ధి సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి ఆశయ సాధనకు వైసీపీ శ్రేణులు కట్టుబడి ఉన్నారని విద్య వైద్యం, ఉపాధి కి పెద్దపీట వేస్తూ పాలన సాగిస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రికి ప్రజల మద్దతు మెండుగా వుందని తెలిపారు. ప్రతి పక్షాలు ఎన్ని విషపు ప్రచారం చేస్తున్న వాటిని పట్టించు కోకుండా ప్రజలలో మంచి భరోసా ఈ ప్రభుత్వం పై వుందన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్, కార్పొరేటర్లు కె అనిల్‌కుమార్‌రాజు, ఆళ్ళ లీలావతి, వార్డు అధ్యక్షులు కె పి రత్నాకర్, 47వ వార్డు నాయకులు వసంతల అప్పారావు, సుకుమార్, భరత్, గార కృపారావు స్వర్ణమని, రాఘవులు, రమేష్, చందురెడ్డి, గురువోజి, రాణి వాసు, సీనియర్ నాయకులు చిరంజీవి , షేఖ్ బాజ్జి, బి గోవింద్, బొడ్డేటి కిరణ్‌కుమార్, హరిపట్నాయక్, కె చిన్నా, నంబాల రాజేష్, కోడూరి సుశీల, సచివాలయ సిబ్బంది, వాలంటీరీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అచ్చుతాపురం ఎస్సీజెడ్‌లో మరణించిన మృతుడి కుటుంబానికి కంపెనీ చెక్కును అందజేసిన ఎమ్మెల్యే కన్నబాబు


**యలమంచిలి, ఆగస్టు 10, ప్రభాతవార్త**



గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం రాంబిల్లి మండలం కొత్తూరు గ్రామంలో నిర్వహించడం జరిగింది ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఎలమంచిలి శాసన సభ్యులు యు వి రమణమూర్తి రాజు (కన్నబాబు) పాల్గొన్నారు. ఈసమయంలో ఇటీవల అచ్చుతాపురం, ఎస్సీజెడ్ లో గల అబిజిత కంపెనీలో ప్రమాదవశాస్తూ మరణించిన రావిపాలానికి చెందిన రావి తాతబ్బాయి కుటుంబానికి ఎమ్మెల్యే కన్నబాబురాజు చేతుల మీదుగా కంపెనీ యాజమాన్యం ఇచ్చిన అయిదు లక్షలు రూపాయల చెక్కుని మృతుడి కుటుంబ సభ్యులకు అందించారు. ఈకార్యక్రమంలో వివిధ మండలాల ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, కంపెనీ యాజమాన్యం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే గొల్లబాబూరావు జన్మదిన శుభాకాంక్షలు

**పాయకరావుపేట, ఆగస్టు 10 ప్రభాతవార్త**



పాయకరావుపేట ఎమ్మెల్యే గొల్ల బాబూరావు జన్మదిన వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. వ్యవసాయమార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు గూటూరు శ్రీనివాసరావు ఎమ్మెల్యేకు జన్మదినశుభాకాంక్షలు తెలియచేసారు. ఆయురారోగ్యాలతో చిరకాలం వర్ధిల్లాలని ఆకాంక్షిస్తున్నట్లు గూటూరు శ్రీనివాసరావు ఈసం ధర్భంగా తెలియచేసారు. అలాగే మండలంలో శ్రీరామపురం వైఎస్సార్‌సిపికి చెందిన ముప్పిన శ్రీనువాసరావు ఎమ్మెల్యేగొల్లబాబూరావుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ముఖంమీద చెరగని చిరునవ్వుగొల్ల సొంతమని భవిష్యత్‌లో ఇంకా ఉన్నతస్థాయికి ఎదగాలని కోరుకుంటున్న ట్లుముప్పిన శ్రీనువాసరావు ఈసంధర్భంగా తెలియచేసారు.

# పేటలో యువ సంఘర్షణ యాత్ర బైకు ర్యాలీ

**పాయకరావుపేట, ఆగస్టు 10 ప్రభాతవార్త**



పాయకరావుపేటలో బీజేపీ జిల్లా అధ్యక్షులు డాక్టర్‌గండి వెంకటసత్యనారాయణ సమక్షంలో జరిగిన యువ సంఘర్షణయాత్రను బీజేపీ రాష్ట్రనేత తోటనగేష్ జెండా ఊపి ప్రారంభించారు. శ్రీకాకుళంనుండి ప్రారంభమైన యువసంఘర్షణయాత్ర బుధవారం పాయకరావుపేటకు చేరుకుంది. రాష్ట్రంలో జరుగుతున్న అన్యాయాలపై అలాగే మహిళలపె అరాచకాలు, నిరుద్యోగయువతకు ఉద్యోగాలు కల్పించక పోవడం ఈయాత్రముఖ్యోద్దేశంగాచెప్పారు. ఈకార్యక్రమంలో బీజేపీ ఉత్తరాంధ్రాకిషాన్మోర్చా జోనల్‌ఇం చార్జిపాకలపాటిరవిరాజు, న్యూహోఫ్ ఫౌండేషన్ అధ్యక్షురాలు డాక్టర్ మంచానాగమల్లేశ్వరి, ప్రధాన కార్యదర్శి చదరం నాగేశ్వరరావు, హరిమలకొండ బాబు, గాంధీ, శ్రీరంగంరమేష్, పెంకేశ్రీను, కొల్నాటి నానాజీ, కోసూరిశ్రీను, మంగాదేవి దొంగబాబు, తదితరులు పాల్గొన్నారు.

# జోడు గుర్రాల రథంపై వధూవరుల ఊరేగింపు

**పాయకరావుపేట, ఆగస్టు 10 ప్రభాతవార్త**



హిందూసంస్కృతి సాంప్రదాయాలకు అద్దంపట్టేలా పాయకరావుపేటలో గుర్రాలరథంపై వధూవరులతో ఊరేగింపు చేపట్టారు. ఈవేడుకలను చూసిన ప్రతిఒక్కరూ సంభ్రమాచ్చర్యాలకు లోనయ్యారు. ప్రాచీనకాలంనాటి రాజుల చరిత్రలో గుర్రాలతోసమకూర్చిన రథంమీద ఈవేడుకలు జరిగేవి. అయితే అలనాటి సంఘటనలు వృద్దపండుటాకులంతా నెమరువేసుకుంటున్నారు. 1వసెగ్మెంటు ఎంపీటీసి గుల్లాదివ్యనాగరాజు కుమార్తెఅనూష, రాజు వధూవరుల వివాహం సంధర్భంగా వినూత్నరీతిలో ప్రదర్శనకోసం గుర్రాలరథం ఏర్పాట్లుచేసారు. జోడుగుర్రాలరథంపై ఈతరహాలో అప్పట్లో శుభకార్యక్రమాలు నిర్వహించేవారనిప్రస్తుతం ఆధునికసమాజంలో ఈతరహా వేడుకలకు నూతన ఒరవడిని తీసుకువచ్చిన గుల్లాదివ్యనాగరాజును అంతా ప్రశంసిస్తున్నారు. పట్టణంలో నిర్వహించిన ఈప్రదర్శన చూసేందుకు అంతా తరలివచ్చారు. దీంతో ట్రాఫిక్ స్ధంభించిపోయింది. ఈతరహాలో ఊరేగింపు చేపట్టడం శుభప్రదంగా అంతా భావిస్తున్నారు.

# చెత్త నుండి సంపద తీసే కేంద్రం పరిశీలన

**పాయకరావుపేటరూరల్, ఆగస్టు 10 ప్రభాతవార్త**



పాయకరావుపేట మండలం నామవరంగ్రామంలో చెత్తనుండి సంపద వేరుచేసేకేంద్రాన్ని జిల్లాపంచాయితీ అధికారిణి శిరీషారాణి పరిశీలించారు. అలాగే జగనన్న స్వచ్చాసంకల్పం, హరిమర్ తిరంగి కార్యక్రమాల పనితీరుపై పర్యవేక్షించారు. ఈకార్యక్రమంలో ఈఓఆర్‌డి చంద్రశేఖర్, పంచాయితీ కార్యదర్శి మూర్తి, సచివాలయంసిబ్బంది క్లాప్ మిత్రాలు తదితరులు పాల్గొన్నారు.

# మెడికల్ కళాశాల నెలరోజుల్లో పనులు ప్రారంభం

**మాకవరపాలెం అగష్టు10 ప్రభాతవార్త**



మాకవరపాలెం మండలం బీమబోయినపాలెంలో మంజూరయిన మెడికల్ కళాశాల నెలరోజుల్లో పనులు ప్రారంభమయ్యే అవకాసం ఉందని నర్సీపట్నం అర్‌డిఓ భవానీ శంకర్ తెలిపారు. ఈమేరకు బుదవారం మండలంలోని బి.బి.పాలెంలో మెడికల్ కళశాలకు సేకరించిన భూములను అర్‌డిఓ పరిశీలించారు. దీనిలో భాగంగా సర్వే నుంబరు 131లో 0.50సెట్లు భూమిని వ్యవసాయ ఉత్పత్తుల నిల్వచేసేందుకు వీలుకలిగే సామాజిక-భవనం(గుడౌన్) నిర్మాణం చేపట్టే భూమి పరిశీలించారు. ఈసందర్భంగా అర్‌డిఓ భవానీ-శంకర్ విలేకరులతో మాట్లాడుతూ మెడికల్ కళాశాల నిమిత్తం సేకరించిన భూమికి సంబందించి రైతులకు నష్టపరిహారం చెల్లించడం జరిగిందన్నారు. సేకరించిన భూమి పూర్తిస్థాయిలో ఎపిఎండిసి అధికారులకు అప్పగించడం జరుగుతుందన్నారు. నర్సీపట్నం డివిజన్ పరిదిలో భూములు రీ-సర్వేప్రక్రియ వేగవంతంగా జరుతుందన్నారు. మాకవరపాలెం మండలంలో తహశీల్థార్ చొరవతో భూములు రీ-సర్వే వేగంగా జరుగుతుందని ప్రతీ సర్వేర్‌కు గ్రామరెవిన్యూ అధికారితో కలిసి సర్వే చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో తహశీల్థార్ ఎం.వి.వి.ప్రసాద్‌రావు డిప్యూటీ తహశీల్థార్ కె.శంకర్‌రావు రెవిన్యూ ఇన్‌స్పెక్టర్ కృష్ణమూర్తి సర్వే అధికారులు పాల్గొన్నారు.

# అవంతి కళాశాలలో ఘనంగా అజాద్ కా అమృత్ ఉత్సవాలు



**మాకవరపాలెం అగష్టు10 ప్రభాతవార్త :**

అవంతి ఇంనీరింగ్ కళాశాలలో అజాదీ కా అమృత్ మహోత్సవాలు ఘణంగా నిర్వహించారు. ఈమేరకు బుదవారం స్థానిక అవంతి ఇంజనీరంగ్ కళాశాల ప్రాగణంలో ఎన్.ఎస్.ఎస్ యూనిట్ సభ్యులు అధ్వర్యంలో కేంద్రం ప్రభుత్వం పిలుపు నిచ్చిన ప్రకారం భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన 75స 0వత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా అజాద్ కా అమృత్ ఉత్సవాలు జరుగుతున్న విషయం తెలిసిందే. దీనిలో భాగంగా అవంతి ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాల విద్యార్థులు ఈఉత్సవాలు మరింత ఘణంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా 600మంది విద్యార్థులు అధ్యాపకులు కళాశాల సిబ్బంది కలిసి స్వాతంత్రయ గీతాలు అలాపిస్తూ వంద మీటర్ల పొడవుగల త్రివర్ణ పతాకంతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా ఉత్సవాలను ప్రారంభించిన కళాశాల ప్రిన్సిపాల్ సి.మోహన్‌రావు మాట్లాడుతూ మనకు లభించిన స్వాతంత్ర్యం ఎందరో మహనీయులు త్యాగఫలితమన్న విషయం ప్రతీ విద్యార్థి గుర్తించాలన్నారు.యువత మంచి అభివృద్ధి సాధించి దేశాభివృద్ధిలో పాలుపంచుకున్నపుడే మనం త్యాగమూర్తిలకు ఇచ్చిన నిజమైన నివాళిగా భావించాలన్నారు.ప్రపంచంలోనే అత్యున్నత సంస్కృతి ,సాంప్రదాయలు కలిగిన దేశం మన భారతదేశమని దీన్ని ఔన్నత్యాన్ని కాపాడావలసిన భాధ్యత నేటి యువతరంపై ఉందన్నారు.ఈసందర్భంగా జాతీయ జెండా రూపకర్త పింగళి వెంకయ్య వందేమాతం గీత రచియత రవీంద్రనాద్ ఠాగూర్ స్మరించుకొంటూ వీరు దేశానికి చేసిన సేవలు ఈసందర్భంగా కొనియాడారు. విప్లవ వీరులు అల్లూరి సీతారామరాజు భగత్‌సింగ్ వంటి పోరాట హోదులను నేటియుత అదర్శంగా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో అవంతి ఇంజనీరింగ్ కళాశాల పరిపాల నాధికారి డానియేల్‌రాజు అధ్యాపకులు పాల్గోన్నారు.

# మాధవ్‌కు శుభాకాంక్షలు తెలిపిన గాజువాక బిజెపి నాయకులు

**గాజువాక, ఆగష్టు10, ప్రభాతవార్త.**



ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎంఎల్‌సీ బీజెపి రాష్ట్రప్రధాన కార్యదర్శి పీవీఎన్ మాదవ్ పుట్టినరోజు సందర్భంగా విశాఖలో ఆయన క్యాంపు కార్యాలయంలో గాజువాక బిజెపి కో-ఆర్డినేటర్ కరణం రెడ్డి నర్సింగరావు, ఎన్‌ఎఫ్‌డీబీ డైరక్టర్ సిరసపల్లి నూకరాజు తదితరులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కెఎన్ఆర్ మాట్లాడుతూ నిత్యం కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలపై అలుపెరుగని పోరాటాలు చేస్తూ ప్రజా నాయకులుగా పేరుగాంచిన పీవీఎన్ మాదవ్ భవిష్యత్తులో మరి న్ని ఉన్నతపదవులను అధిరోహించాలని కోరుతున్నామన్నారు. కార్యక్రమంలో గూటూరు శంకరరావు, బొండా యల్లాజీరావు, రోహిణి, భువనేశ్వరి, పుష్పలత, పద్మ, గీతాసింగ్, నాగేశ్వరరావు, శ్రీరామ్మూర్తి, రాజశేఖర్ పాల్గొన్నారు.

# శ్రీ ప్రకాష్ విద్యానికేతన్‌లో కాగితాలతో చిత్రకళలో శిక్షణ



**అల్లిపురం, ఆగస్టు 10, ప్రభాతవార్త**

శ్రీ ప్రకాష్ విద్యానికేతన్ విశాఖలో విద్యార్థినీ విద్యార్థులకు (పేపర్‌కార్వింగ్) కాగితాలతో చిత్రకళ రూపొందించడంలో శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా మరియు శిక్షణ ఇచ్చేందుకు ప్రముఖ పేపర్‌కార్వింగ్ శిక్షకురాలు,ఖంజన్ మారుసోని రావడం జరిగింది. ప్రింట్‌మేకింగ్‌లో మాస్టర్స్ చేసి ప్రస్తుతం షార్జాలో పనిచేస్తున్న ఈమె శ్రీప్రకాష్ విద్యార్థులకు పేపర్‌కార్వింగ్‌లో మెళుకువలు నేర్పించారు. 640 జీఎస్ఎం కలిగిన పేపర్ పై లైన్స్, షేప్స్, మరియు స్ట్రోక్స్ వంటి వాటిని తెలియజేస్తూ 40మంది విద్యార్థలకు శిక్షణను ఇచ్చి 80 వరకు కాగితపు చిత్రాలను తయారుచేయించారు. విద్యార్థులు తయారుచేసిన చార్మినార్, కుతుబ్‌మీనార్ వంటి కళాఖండాలు, వివిధ రకాల పువ్వులు అబ్బురపరిచాయి. వారంరోజుల పాటు జరిగిన ఈ శిక్షణా కార్యక్రమంలో శ్రీ ప్రకాష్ విద్యానికేతన్ విద్యార్థినీ విద్యార్థులు ఎంతో ఆసక్తితో పాల్గొన్నారు. ఈసందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ ఇటువంటి అద్భుతమైన కళ మాకు ఎంతో కొత్తగా , ఉపయోగవంతంగా ఉందని అన్నారు. ముగింపు కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చిట్టూరి వాసు ప్రకాష్, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కణితి జిల్లా పరిషత్ హైస్కూల్‌లో నాడు-నేడు

### 75 మీటర్ల జాతీయ జెండాను ఆవిష్కరించిన ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి



**గాజువాక, ఆగష్టు10, ప్రభాతవార్త.**

కణితి జిల్లా పరిషత్ హైస్కూల్‌లో నాడే-నేడు కార్యక్రమంలో భాగంగా 77లక్షల వ్యయంతో 6అదనపు గదులు, అజాదిక అమృత మహోత్సవము 75మీటర్ల జాతీయ జెండాను గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగినెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు. స్వాతంత్ర్య వేడుకల్లో భాగంగా 75మీటర్ల జాతీయ జెండాను ఆవిష్కరించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నాడు నేడు కార్యక్రమంలో భాగంగా అదనపు గదులు, హైస్కూల్‌లో సీబీఎస్‌సీ సిటబస్ ప్రవేశపెట్టారని చెప్పారు. తర్వాత 75మీటర్ల జెండాను ఆవిష్కరించారు. వార్డు వైసీపీ ఇంచార్జి కోమటి శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో నాయకులు ప్రగడ వేణుబాబు, బొడ్డ గోవింద్, దుగ్గపు దానప్పలు, బొండా గోవిందరాజులు, ప్రగడ శ్రీనివాసు, ఎన్నెటి రమణ, జెర్రిపోతుల ఈశ్వరరావు, ఏ.శ్రీను, దాకా సత్తిబాబు, కోమటి రమాదేవి, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భారత మాజీ రాష్ట్రపతి వివిగిరి జయంతి

**నక్కపల్లి, ఆగస్టు 10 ప్రభాతవార్త**



అజాద్‌కా అమృత్ మహోత్సవ్ సంధర్భంగా నక్కపల్లి మండలం చినదొడ్డిగల్లుశాఖాగ్రంధాలయంలో బుధవారం భారతమాజీరాష్ట్రపతి వివిగిరి జయంతి కార్యక్రమాన్నిగ్రంధాలయాధికారి కెజనార్ధన్ నిర్వహించారు. ముందుగా వివిగిరి చిత్రపటానికి పూలమాల వేసిజ్యోతి ప్రజ్వలన గావించారు. ఈసంధర్భంగా జనార్ధన్ మాట్లాడుతూ వివిగిరిగాప్రసిద్దుడైన వరహగిరి, వేంకటగిరి, గంజాం జిల్లా బెర్హంపూర్ పట్టణంలో ఒకతెలుగునిమోగిబ్రాహ్మణకుటుంభంలో జన్మించినట్లు తెలిపారు. 1913లో యూనివర్శిటీ కళాశాలలోడబ్లూన్‌లో న్యాయశాస్త్రం అభ్యశించడానికి వెళ్ళారన్నారు. గిరి అఖిలభారతరైల్వేఉద్యోగుల సమాఖ్యకు ప్రధానకార్యదర్శిగా పనిచేసారన్నారు. 1936 లో మద్రాసురాష్ట్రంలో జరిగిన సార్వత్రిక ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థిగా బొబ్బిలిరాజాపైపోటీచేసి గెలిచారన్నారు. 1942లో కాంగ్రెస్ ప్రభుత్వానికి రాజీనామా చేసినప్పుడుగిరి క్విట్ ఇండియా ఉద్యమంలో భాగంగా కార్మిక ఉద్యమాన్ని నడిపి జైలుకు వెళ్ళారనిజనార్ధన్ ఈసంధర్భంగా తెలియచేసారు. ఈకార్యక్రమంలో స్థానికగ్రంధాలయ అభివృద్ధికమిటీ చైర్మన్ ఎ అప్పలరాజు, యూత్ సభ్యులు, సిబ్బంది విరమణమ్మ తదితరులుపాల్గొన్నారు.

# రైతులంతా ఈపంట నమోదు కార్యక్రమం చేసుకోవాలి



**నక్కపల్లి, ఆగస్టు 10 ప్రభాతవార్త**

రైతులంతా ఈపంట నమోదు కార్యక్రమం చేసుకోవాలని వ్యవసాయ శాఖాధికారి ఉమాప్రసాద్ తెలియచేసారు. బుధవారం ఆర్‌బికె సిబ్బందికి క్షేత్రస్థాయిలో ఈపంటనమోదు గురించిశిక్షణ ఇస్తూ రైతులకు అవగాహన కలుగచేసారు. మండలంలో వివిధ రైతుభరోసాకేంద్రాల వద్ద ఈపంటనమోదు చేసుకోవాలన్నారు. రైతులు వారియొక్క పట్టాదార్‌పుస్తకాలు ఆధార్‌లతో పనిచేసే బ్యాంకు వద్దకు వెళ్ళి వాళ్ళఖాతాలో రైతులు పండించేపంటలను నమోదుచేసుకోవాలన్నారు. వ్యవసాయశాఖ పధకాలైన సున్నావడ్డీ,పంటరుణాలు వైఎస్సార్ ఉచితభీమా, రైతుభరోసా, పండించిన పంటలనుప్రభుత్వం కొనుగోలు చేయాలన్నా ఇన్పుపుట్ సబ్సిడీ అందాలంటే ఈపంటనమోదు తప్పనిసరిగా చేసుకోవాలన్నారు. రైతులంతా తప్పనిసరిగా ఈపంటనమోదుచేసుకోవాలని కోరారు. రైతులకు వరినాట్లు వేసేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు యాజమాన్య పద్దతులుగురించి వివరించారు. ఈకార్యక్రమంలో ఏఈఓ సత్యనారాయణ, వివిధగ్రామాలకు చెందిన ఆర్‌బికె సిబ్బంది పాల్గొన్నారు.

# అట్టహాసంగా ఎమ్మెల్యే గొల్లబాబూరావు జన్మదినోత్సవ వేడుకలు

### నియోజకవర్గంలో పలు సేవా కార్యక్రమాలు

### తరలివచ్చిన అభిమానులు




**ఎస్.రాయవరం / నక్కపల్లి, ఆగస్టు 10 ప్రభాతవార్త**

పాయకరావుపేట శాసనసభ్యులు, రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ అసెంబ్లీ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ గొల్ల బాబూరావు పుట్టిన రోజు కార్యక్రమాన్ని పార్టీ శ్రేణులు, అభిమానులు, అధికారులు అట్టహాసంగా నిర్వహించారు. బుధవారం ఉదయం నుంచే అడ్డురోడ్డులోని కొర్రుప్రోలు క్యాంపు కార్యాలయం వద్ద సందడి వాతావరణం నెలకొంది. పాయకరావుపేట నియోజకవర్గం నుంచి పార్టీ నాయకులు ఆయాయా మండలాల్లో పుట్టినరోజు సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఇదిలా ఉండగా నక్కపల్లి మండలంలోని పార్టీ శ్రేణులు పుట్టినరోజు సందర్భంగా పార్టీ నాయకులు శీరం నర్సింహమూర్తి, గొర్లబాబూరావు, లొడగల చంద్రరావు, యలమంచిలి తాతబాబు, బొల్లం బాబ్జీ, సూరకాసుల గోవిందు, నల్లల రామకృష్ణ బచ్చలరాజు, ఎరిపల్లి నగేష్, అల్లు రమణ, గొర్ల నాగఅప్పలరాజు, పల్లా చిన్నబ్బాయిలు సారధ్యంలో శ్రీ ఉపమాక వెంకటేశ్వర స్వామి ఆలయంలో గోత్రనామాలతో పూజలు నిర్వహించిన అనంతరం సింహాచలం ట్రస్టు బోర్డు ప్రత్యేక ఆహ్వానితురాలు జనపరెడ్డి శేషారత్నం ఇంటివద్ద కేక్ కట్ చేసి ర్యాలీగా వెళ్లి శుభాకాంక్షలు తెలిపారు. ముందుగా స్థానిక 30 పడకల ఆసుపత్రిలో రోగులకు పండ్లు, పాలు, రొట్టెలు పంచిపెట్టారు. ఎమ్మెల్యే బాబూరావుకు పుట్టినరోజు సందర్భంగా మండలంలోని ఎండివో దెందుకూరి సీతారామరాజు, ఇవో ఆర్డీ వెంకట నారాయణ, తహశీల్దార్ శాస్త్రితో పాటు సచివాలయ ఉద్యోగులు, పలువురు అధికారులు డివి ప్రసాదు, త్రివేణి, ఎస్ఐ డోల వెంకన్న, ఉపమాక దేవస్థానం ప్రధాన అర్చకులు గొట్టుముక్కల ప్రసాదాచార్యులు, ట్రాన్స్‌కో ఎఇ కృష్ణ, డిటి నీరజ, ఆర్ఐ శ్రీపాద ప్రసాదాచార్యులు, ఎస్ఆర్‌జిఎస్ ఎపివో ఈశ్వరరావు, పంచాయితీ వీఆర్వోలు, కార్యదర్శులు, సంఘ నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు ఎస్.రాయవరం మండలంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు, సర్పంచ్, ఎంపీటీసీలు, ఎమ్మెల్యేని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. చేకూరి శ్రీరామచంద్రరాజు, శ్రీపతిరాజు, సేనాపతి గణేష్, మామిడి చంటి, మంగతాయారు, రాజా రమేష్‌లతో పాటు మత్స్యకార సొసైటీ అధ్యక్షులు మాతా గురునాధరావు, సూరిబాబు, ఎమ్మెల్యేని మాజీ ఎమ్మెల్సీ డివి సూర్యనారాయణ రాజు, సాగి దత్తుడు బాబు, పైలా రమేష్‌లు శుభాకాంక్షలు తెలిపారు. ఈ పుట్టినరోజు వేడుకల్లో సర్పంచ్‌లు కిల్లాడ కృష్ణ, అల్లుపార్వతి, గొర్ల విజయలక్ష్మి, గొర్ల రాఘవకుమారి, గొర్ల నర్సింహమూర్తి, పల్లానాగరత్నంలు ఉన్నారు.

# ఎమ్మెల్యేకు జ్ఞాపికను అందజేసిన మహిళలు

**నక్కపల్లి, ఆగస్టు 10 ప్రభాతవార్త**



పాయకరావుపేట శాసనసభ్యులు గొల్ల బాబూరావు పుట్టినరోజు సందర్భంగా పలువురు వైకాపా మహిళలు జ్ఞాపికను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ముందుగా ఎమ్మెల్యేచే కేక్ కట్ చేసిన అనంతరం సింహాచలం దేవస్థానం ప్రత్యేక ఆహ్వానితురాలు జనపరెడ్డి శేషారత్నం ఆధ్వర్యంలో నామవరం పిఎసిఎస్ అధ్యక్షురాలు కె.సుందరీలత, సైతారుపేట లక్ష్మి మంగతాయారులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు శీరం నర్సింహమూర్తి, లొడగల చంద్రరావు, యలమంచిలి తాతబాబు, గొర్లబాబూరావు, గొర్ల నాగ అప్పలరాజు, ఎరిపల్లి నగేష్, నల్లల రామకృష్ణ, అల్లు రమణ, మాజీ ఎంపీపీ బొల్లం బాబ్జీ, బచ్చల రాజు, పల్లా నాగరత్నం, చిన్నబ్బాయి, అల్లు పార్వతి, కిల్లాడ కృష్ణ, గొర్ల విజయలక్ష్మి, తదితరులు ఉన్నారు.

# శ్రీ కనకమహాలక్ష్మీ అమ్మవారి దేవాలయంలో శ్రావణలక్ష్మీ పూజలు

అల్లిపురం, ఆగస్టు 10, ప్రభాతవార్త



ఉత్తరాంధ్ర జిల్లాల ఇలవేల్పు శ్రీకనకమహాలక్ష్మీ అమ్మవారి దేవస్థానంలో జరుగుతున్న శ్రావణ మాసం పూజలు ప్రతిష్టాత్మకంగా నిర్వహించారు. ఈ శ్రావణలక్ష్మీ పూజలలో నేడు 10మంది ఉభయదాతలు స్వయంగా పాల్గొన్నారు. పోస్టల్ ద్వారా పూజలు 2మంది భక్తుల పేరున పూజ నిర్వహించి ప్రసాదములు పంపుట జరిగినది. శ్రావణమాసం నెలరోజులు (అనగా జూలై 29 నుంచి 28ఆగస్టు 2022) జరిగే ఈ శ్రావణలక్ష్మీ పూజలకు అవసరమగు పూజా సామాగ్రి అంతయు దేవస్థానం వారే సమకూర్చెదరు ఈ ప్రత్యేక పూజా రుసుము రూ. 400/- అనంతరం ఉభయదాతలకు శేషవస్త్రంగా కండువా, జాకెట్టు ముక్క రాగి స్వాండు, యంత్రం ప్రసాదంగా పావుకేజీ పులిహోర పావుకేజీ చక్కెర పొంగలి, ఇవ్వబడును కావున భక్తుల పవిత్ర శ్రావణమాసంలో శ్రీ అమ్మవారిని పూజించి, దర్శించి తరించవలసినదిగా కోరారు.

# ఆజాద్ కా అమృత్ మహోత్సవ్

## -సమరయోధులను స్మరించుకుందాం



అల్లిపురం, ఆగస్టు 10, ప్రభాతవార్త

నరనరాల్లో దేశభక్తి ఆమెకు గాంధేయవాది విశాఖ విశాలాక్షి ఆమె రూపాకుల విశాలాక్షి స్వాతంత్ర్య సమరయోధురాలు తామ్రపత్ర గ్రహీత విశాలాక్షిభర్త లేట్ రూపాకుల సుబ్రమణ్యం స్వాతంత్ర్య సమర యోధుడు తామ్రపత్ర గ్రహీత ఆయన కూడా గొప్ప గాంధీయవాధి. వీరి జననం ఏప్రిల్ నెల 6వ తారిఖు 1926 లో విశాఖపట్నంలోని మహారాణిపేట లో జన్మించారు. తండ్రి సిస్ట్ల దక్షిణామూర్తి, సా్వతంత్ర సమరయోధుడు, తల్లి సీతామహాలక్ష్మీ. విశాలాక్షి వివాహం 1935లో జరిగింది. ఆమెకు సంతానం ముగ్గురు కుమారులు, ముగ్గురు కుమార్తెలు జని్మంచారు. వీరి ఒక కుమారుడు రూపాకుల రవికుమార్ ప్రముఖ సామాజిక సేవకులు, రాజీవ్ గాంధీ మానవ సేవ జాతీయ అవార్డు గ్రహీత విశాఖపట్నంలోని ప్రకృతి చికిత్సాలయం లో సోదరితో కలిసి వుంటున్నారు. దేశ స్వాతంత్ర్య సంగ్రామంలో పాల్గొనాలన్న ఆకాంఒతో కుటుంబ బాధ్యతలు నిర్వహిస్తూ ఉద్యమ పదములో ఉరకలెత్తిన ధీశాలి రూపాకుల విశాలాక్షి, మహాతు్మని పిలుపు మేరకు స్వాతంత్ర్య ఉద్యమంలో ప్రత్యక్ష పోరాటంలో సైతం ఆమె భాగస్వామిగా మారారు. జైలు శిక్షలను లెక్కచేయకుండా స్వేచ్ఛ స్వాతంత్రలే లక్ష్యంగా తెల్లదొరలను ఎదిరించారు. దేశం కోసం అహర్నిశలు శ్రమించి చివరి వరకు సేవా దృక్పథంతో జీవనం సాగించిన ధీశాలి. పాల్గొన్న ఉద్యమాలు ఆగస్టు 8, 1942లో క్విట్ ఇండియా ఉద్యమములో పాల్గొని జైలు శిక్ష అనుభవించారు. జైలు కు వెళ్లడం మొదటిసారి కావడంతో కాస్త భయం వేసినా దేశభక్తి ముందు ఆ భయం బలాదూర్ అయినది. 1941లో హరిజనోద్ధరణకై కంకణం కట్టుకొని సంఘ సభ్యుడైన తన భర్త రూపాకుల సుబ్రమణ్యం సహకారంతో పదివేల మందికి పైగా కార్యకర్తలతో హరిజనులకు తిరుపతి ఆలయ ప్రవేశం చేయించారు. ఈసందర్భంగా బళ్లారి జైలులో శిక్ష అనుభవించారు. విశాలాక్షి కుటుంబాన్ని అగ్రవర్ణాలు వెలివేసినా లెక్కచేయని ధిశాలి విశాలాక్షి, స్వాతంత్ర్య సముపార్జన కోసం జట్లు జట్లుగా చేరి ఏపీలోని విశాఖ, విజయవాడ, రాజమండ్రి, గుంటూరు, కర్నూలు, అనేక గ్రామాలలో కొన్ని రాష్ట్రాలలో ప్రజలను కలిసి తన సంగీత పాఠములతో ప్రజలలో చైతన్యం తెచ్చి దేశభక్తిని పెంపొందించారు. భారతమాత దాస్య శృంఖాలల విముక్తి ఆనాటి సమరయోధులైన క్రొవిడి లింగరాజు, బులుసు కామేశ్వరరావు, వావిలాల గోపాలకృష్ణయ్య , కందాల తిలక్, కె ఎస్ శాస్త్రి, తెన్నేటి విశ్వనాథం పెద్దల సూచనలతో స్వాతంత్ర్య ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం కుటుంబ సభ్యులకు కుటుంబానికి అనేక సంవత్సరాలు దూరమైయారు. వీరి సేవలు గుర్తించి కేంద్ర ప్రభుత్వం సమరయోధులకు ఇచ్చే పింఛను ఇచ్చి గౌరవించారు. ఆమె 2019 అక్టోబర్ 24వ తేదీన తన 93వ ఏటకాలధర్మం చెందారు. ఆజాది క అమృత్ మహోత్సవ్ లో భాగంగా 2022 ఏప్రిల్ 19న భారత ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు మరియు మిజోరం రాష్ట్ర గవర్నర్ కంభంపాటి హరిబాబు రూపాకుల సుబ్రహ్మణ్యం, విశాలాక్షి దంపతులకు క్యాంస విగ్రహాలను బర్లపేట గ్రామం, పద్మనాభ మండలం విశాఖ జిల్లాలో విగ్రహాలను ప్రతిష్టింప చేశారు. ఆజాదీ క అమృత్ మహోత్సవ్ కార్యక్రమం విశిష్టతను పురప్రజలకు తెలియజేశారు.

# ఇంటింటా జాతీయ పతాకాన్ని ఎగురవేయాలి

## ఇంటింటా హర్ ఘర్ తిరంగా మహోత్సవంలో ప్రధాని మోది .. రాజకీయాలకు అతీతంగా ఇంటింటి మువ్వన్నెలా జెండా ఎగురవేయాలి... హర్‌ఘర్ తిరంగాలో కార్పొరేటర్‌లు భాగస్వాములు కావాలంటున్న విశాఖవాసులు ..

జ్ఞానాపురం, ఆగస్టు 10, ప్రభాతవార్త



ప్రతి ఇంటా జాతీయ పతాకం ఎగురవేయాలి. దేశ సారభౌమదికారాన్ని పెంపొందించేందుకు విశాఖ మహానగరంలోని ఇంటింటా మువన్నెల పతాకం ఎగురవేయాల్సి ఉంది. దేశానికి బానిస సంకెళ్ళ నుంచి విముకి్త జరిగి 75 వసంతాలు పూర్తవడంతో ప్రతి భారతీయ గృహాలపై జాతీయ జెండా ఎగురవేయాలన్నదే ప్రదాని ఆశయం. హరఘర్ తిరంగ్ అంటూ దేశ ప్రధాని చేసిన సూచనతో ఉత్తర భారత్ అంతా అలెర్ట్ అయింది. 'అజాదికి అమ్రిత్' మహోత్సవంలో భాగంగా 'హర్‌ఘర్ తిరంగ్' కార్యక్రమాన్ని ప్రదాని మోది ప్రకటించారు. దక్షిణాది రాష్ట్రాల్లో ఇంకా పూర్తిగా దీనిపై స్పష్టత చేకూరలేదు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడా హర్‌ఘర్ తిరంగ్ కార్యక్రమాన్ని ఆడంబరంగా నిర్వహించేందుకు చర్యలు చేపట్టింది. విశాఖలో హర్‌ఘర్ తిరంగ్‌లో భాగంగా ప్రతి ఇంటిపై మువ్వన్నెల జెండా ఎగుర వేయాలనేది భారతీయునిగా ప్రతి ఒక్కరి ఆశయంగా మారాల్సి ఉంది. మతాలు, కులాలకు అతీతంగా ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిన బాధ్యత విశాఖవాసులందిరిపై ఉంది. జాతీయ జెండాను ఒకసారి ఎగువేస్తే అదే రోజు సాయంత్రం సూర్యాస్తమయం సమయానికి దించివేయాలన్న నిబంధనలను కేంద్రం తొలగించింది. దీంతో ప్రతి ఇంటా జాతీయ జెండా నిర్భయంగా ఎగురవేసే అవకాశాలు భారత ప్రభుత్వం కల్పించింది. హరఘర్ తరంగ్ ద్వారా ప్రతి భారతీయుని గుండెలో దేశ భక్తి నిండేలా జరుగుతుందన్న ప్రధాని మోది తన ఆశయాన్ని నిర్వహించేందుకు ముందు వరుసలో ఉండటంతో ప్రపంచమంతా ప్రస్తుతం భారత్‌వైపు చూస్తోంది. అలాగే హర్‌ఘర్ తిరంగ్ కార్యక్రమాన్ని ప్రపంచ వ్యాప్తంగా భారతీయులు కూడా నిర్వహించేలా పరిస్తితి మారుతోంది. ప్రతి భారతీయునిలో జాతీయ పతాకమంటే గౌరవం, భాద్యత ఏర్పడాలన్న అత్యున్నత ఆశయంతోనే మోది ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. భారతీయ ఉట్టిపడేలా జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమం ప్రతి ఇంటా చేయడంతో పాటు జెండా ఎగురవేయడం ద్వారా మన భాద్యత మరింత పెరిగినట్టు బావించాల్సి ఉంది. భారత్‌లో జాతీయ పతాకానికి ఫ్లాగ్ కోడ్‌ను 26 జనవరి 2002లో ప్రభుత్వం ఏర్పాటు చేయగా తిరిగి 20 జూలై 2022లో ఫ్లాగ్ కోడ్‌పై కొన్ని సవరణలను కేంద్రం రూపొందించింది. కల్పించింది. స్వాతంత్రదినోత్సవం సంధర్భంగా రెక్టాంగిల్ రూపంలో ఉన్న జాతీయ జెండాను ప్రతి ఇంటిపై ఏర్పాటు జరిగిలా ప్రతి ఒక్కరు తనకు తానుగా ప్రోత్సహించుకోవాల్సి ఉంది. జీవియంసి పరిదిలో గెలుపొందిన కార్పోరేటర్లు వారి వార్డు పరిదిలో ఉన్న గృహాల పరిదిని పరిగణలోకి తీసుకుని జాతీయ పతాకాలు పంపిణి చేయగలిగితే నగరవ్యాప్తంగా ఉన్న అన్ని గృహాలపై మువ్వన్నెల పతాకాలు రెపరెపలాడే అవకాశాలున్నాయి. ఈ బృహత్తర కార్యక్రమాన్ని పార్టీలకు అతీతంగా నిర్వహించి భారత దేశ సార్వభౌమత్యానకి ప్రతీకగా నిర్వహించాల్సి ఉంద. దేశ ప్రదాని చెబితే అదెదో పార్టీలపరంగా చూడకుండా మనదేశం 75 వసంతాల నేదప్యంలో నిర్వహించే అత్యున్నత కార్యక్రమంగా ప్రతి నాయకుడు చేపట్టవలసి ఉంది.

# పరవాడ ఏపిఐఐసి పార్కులో అనధికార పరిశ్రమలు

## -అనుమతులు లేకుండా ఉత్పత్తులు - అక్కడే నివాసాలు ఏర్పాటు

పరవాడ,ఆగష్టు9, ప్రభాతవార్త




పరిశ్రమలు స్థాపన ద్వారా సమీప ప్రాంతాలు అభివృద్ధి, స్థానిక యువతకు ఉద్యోగ ఉపాధి అవకాసాలు వస్తాయని ముందు చూపుతో ప్రభుత్వం భూ సేకరణ చేసి ఏపిఐఐసికి అప్పగిస్తె వాటిలో అన్ని అనుమతలు తీసుకుని పరిశ్రమలు ఏర్పాటు అయ్యె విధంగా చూడాల్సిన ఏపిఐఐసి అధికారులు పట్టనట్లు వ్యవహరించడంతో అనధికార పరిశ్రమల ఏర్పాటుతో పాటు పరిశ్రమల కోసం ఉపయెగించాల్సిన స్ధలంలో పరిశ్రమలతో పాటు నివాసాల ఏర్పాటు చేస్తున్న యాజమాన్యాలకు వత్తాసు పలుకుతున్నారు ఏపిఐఐసి అధికారులు.దింతో అనుకోని ప్రమాదాలు సంభవించడంపలువురు కార్మికులు, ఉద్యోగులు క్షతగాత్రులుఅవడం, మరణాలు సంభవించడంతో పాటు ఆ ప్రాంతం అంతటా కాలుష్యంతో నిండిపోవడం పరిపాటిగా మారింది.పరవాడ ఏపిఐఐసి పారిశ్రామిక వాడ కొందరికి సొంత ఆస్తిలా మారింది. అక్కడే పరిశ్రమలు, అక్కడే నివాలు ఏర్పాటు ద్వారా సొంత జాగీరుగా మార్చెసుకున్నారు. ఏపిఐఐసి స్ధాలాలు కేటాయింపులు ఒకరికి అక్కడ పరిశ్రమల స్ధాపన మరొకరు చేపట్టడం వాటికి అనుమతులు లేకుండా ఉత్పత్తి ప్రారంభించడం పరిపాటిగా మారింది.పరవాడ ఏపిఐఐసి పారిశ్రామిక వాడలో ఇటీవల పలు ప్రమాదాలు చోటు చేసుకుంటున్న సంఘటన విధితమే.ఇక్కడ అనధికారకంగా ఏర్పాటు చేసిన పరిశ్రమలో ఉత్పత్తి లక్ష్యమే కాని యాజమానా్యలకు తగిన రక్షణ చర్యలు తీసుకుందామనే అలోచనే లేకుండా పోయింది. పరిశ్రమల స్ధాపనకు అనుమతులు మంజూరు చేసే అధికారులు తరువాత వాటిలో రక్షణ చర్యలు నిపుణులైన పనివారు అక్కడ పనిచేస్తున్నా లేదా అనే విషయాలు చూడకపోవడంతో పరిశ్రమల యాజమాన్యాలు తమ ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తున్నాయి. పరిశ్రమల్లో సా్ధనికులకు ఉద్యోగ అవకాసాలు కల్పిస్తె విషయాలు బయటకు వస్తాయని బయటి రాష్ట్రాల నుండి కార్మికులను తీసుకువచ్చి ఇక్కడ పరిశ్రమ లోపలే ప్రత్యేక భవనాలు, షెడ్లు వేసి వారి నివాసాలు కూడా ఉండేటట్లు చూస్తున్నారు. దింతో అక్కడ పరిశ్రమ బోర్డు తప్ప బయటివారికి లోపల ఎమిజరుగుతోందో తెలియని పరిస్ధితి ఎర్పడింది. ఏపిఐఐసి పారిశ్రామిక వాడలో అనధికార పరిశ్రమల ఏర్పాటు, అనధికార నివాసాలుకు కొందరు అధికారులు అడ్డదారి అనుమతులు ఇవ్వడంతో అనుకోని ప్రమాదాలు చోటుచేసుకుంటే అక్కడ నివాసం ఉంటున్న వారికి ఇబ్బందులు తప్పవు.ఏపిఐఐసి పారిశ్రామికవాడలో సోమవారం జరిగిన టెక్ పరిశ్రమ ప్రమాదం ఏపిఐఐసి అధికారుల అడ్డగోలు అనుమతులుకు సాక్ష్యంగా మిగిలింది. పరిశ్రమలోపల ఉత్పత్తి చేస్తున్న విషయంకాని, పరిశ్రమలో ఉత్పత్తి ప్రారంభించే సమయంలో తీసుకోవల్సిన కనీస జాగ్రత్తలు కాని తీసుకోకపోవడంతో మంటలు వచ్చాక వాటిని ఆర్పడానికి3 ఆగ్నిమాపక వాహణాలు వస్తె కాని మంటలు అదుపులోనికి తీసుకురాలేకపోయారు.అదే పరిశ్రమలో సరైన ఆగ్నిమాపక వ్యవస్ధ ఉంటే వెంటనే మంటలు అదుపుచేసే అవకాసం ఉండేది. పరిశ్రమలో ఆగ్ని ప్రమాదం జరిగిన కారణంగా మంటల్లో కాలిన ప్లాస్టిక్ వలన వాయు కాలుష్యం భారీగా వచ్చింది. దింతో సమీప ప్రాంతాల్లో వారు పలు ఇబ్బందులు పడ్డారు. కాగా పరవాడ ప్రాంతంలో ఉన్న పరిశ్రమల్లో భద్రతపై పూర్తి స్ధాయిలో ఆడిట్ నిర్వహించి భద్రతా ప్రమాణాలు పాటించని పరిశ్రమలు మూసివేయాలని పలు మార్లు కార్మిక సంఘాలు, సమీప గ్రామాల ప్రజలు ఆందోళనలు చేసిన సంభందిత అధికారులు పట్టించుకోవడం లేదు. దింతో ఇక్కడ తరుచు ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. ఇకనైనా పరిశ్రమల ఏర్పాటుకు అనుమతులు,తనిఖీలు నిరంతరం కొనసాగిస్తె ప్రమాదాల నివారించవచ్చని పలువురు అంటున్నారు.

# తాగునీటి పైపులు మార్చండి ... కార్పోరేటర్ పూర్ణిమ

## జ్ఞానాపురంలో పాడైన పైపులతోనే నీటి సరఫరా ...

జ్ఞానాపురం, ఆగస్టు 10, ప్రభాతవార్త

జ్ఞానాపురంలో తాగునీటి పైపులు మార్పు చేయాలని అనేక ఏళ్ళుగా డిమాండ్ చేస్తున్నప్పటికీ జీవియంస అదికారులు పట్టించుకోవడం లేదు. ఈ సమస్యపై కార్పోరేటర్ కోడిగుడ్ల పూర్ణిమకు స్థానికులు పిర్యాదులు చేస్తున్నారు. గత మూడు నెలలుగా 41వ వార్డు జ్ఞానాపురం వ్యాప్తంగా మట్టినీరు, మురుగునీటి వాసనలతో కూడిన తాగునీరు విడుగల కావడంతో అనేక మంది స్థానికులు అదికారులకు పిర్యాదులు చేశారు. జీవియంసి వాటర్‌వర్క్సు విభాగం అదికారులు సమస్యకు పూర్తి పరిష్కారం చేసే అవకాశాలు లేవని చేతులెత్తేసారు. తాత్కాలికంగా మరమ్మత్తులు నిర్వహించి సంబందిత సమస్యను పరిష్కరిస్తున్నారు. గతంలో నుంచి ఉన్న ఈ సమస్యను స్దానిక కార్పోరేటర్ పూర్ణిమ ఇటీవల జీవియంసి కమీషనర్ లక్ష్మీషాను ఇటీవల కలిసి వార్డులో నీటి సమస్యపై వివరించినట్టు కార్పోరేటర్ పూర్ణిమ తెలిపారు. 1988 ఏడాదిలో అప్పటి మేయర్ డి.వి. సుబ్బారావు వేసిన పైపులైనులే నేటికి వార్డులో కొనసాగుతున్నట్టు ఆమె కమీషనర్‌కు వివరించారు. గత 35 సంవత్సరాలుగా సాగుతున్న పైపులైనులతో అనేక సమస్యలు ఉత్పన్నమవతున్నట్టు ఆమె లక్ష్మీషాకు నివేదించారు. వార్డులో అనేక జోట్ల పైపులు శిదిలావస్థకు చేరడం, కాలువల మురుగునీరు పైపులైన్లులోకి జొప్పించడం జరగడంతో తాగునీరు మురుగునీటి వాసన వస్తున్నట్టు ఆరోపణలు ఉన్నాయి. ఇలా కలుషితమవుతున్న నీటిని వార్డు ప్రజలు తాగడంతో అనారోగాలకు గురిఅవుతున్నట్టు పూర్ణిమ ఆయనకు వివరించారు. దీనిపై స్పందించిన కమీషనర్ ఈ సమస్యపై వెంటనే చర్యలు తీసూకమని జీవియంసి వాటర్ వర్క్సు సూపరంటెండెంట్‌ను ఆదేశించారు.


**SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**
మెయిన్ బ్రాంచ్, విశాఖపట్నం, ఫోన్: 9581533116

**బంగారు నగల వేలము ప్రకటన**

ఈ దిగువన ఉదహరించి వ్యక్తులు బంగారు నగల హామీపై బ్యాంకు నందు అప్పు తీసుకుని బ్యాంకు నిబంధనల ప్రకారం అప్పు తీర్చనందున వారి బకాయి చెల్లించి వారి యొక్క నగలు విడిపించుకోవలసిందిగా కోరుచూ రిజిష్టర్ నోటీసు ద్వారా తెలియజేసినప్పటికీనీ వారు ప్రతిస్పందించనందున వారు బ్యాంకునకు తాకట్టు పెట్టిన బంగారు నగలు **తేది.20-08-2022 అనగా శనివారం మధ్యాహ్నం గం.2-00 నుండి సాయంత్రం గం.4-00ల వరకు** బ్యాంకు నందు బహిరంగ వేలము ద్వారా విక్రయించుటకు నిర్ణయించడమైనది.

వేలములో పాల్గొనదలచిన వారు **రూ.5000/- (అక్షరాల ఐదు వేల రూపాయలు)** ధరావత్తు సొమ్మును **"స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా", మెయిన్ బ్రాంచి, విశాఖపట్నం** పేరున డిడి/బ్యాంకర్స్ చెక్ ద్వారా బ్యాంకు పనిచేయు వేళలలో జమచేసి వేలములో పాల్గొనవలెను. వేలములో వస్తువులు పాడుకొనిన వారు మిగతా సొమ్మును **అదే రోజు సాయంత్రం గం.4-00 లోపు** బ్యాంకు నందు చెల్లించి వస్తువులను పొందవచ్చును. అట్లు చెల్లించని ఎడల పాటదారులు తమ యొక్క ధరావత్తు సొమ్మును కోల్పోవుదురు. ఆసక్తి కలిగిన వ్యక్తులు సదరు బహిరంగ వేలములో బంగారు నగలు కొనుగోలు చేయవచ్చును. వేలమునకు సంబంధించిన వివరములు ఇతర విషయములు బ్యాంకు పనిచేయు వేళల యందు బ్యాంకు యొక్క కార్యనిర్వహణాధికారి వారిని సంప్రదించగలరు.

ఎట్టి కారణములు చూపకుండా వేలము తేదీలలో మార్పులు చేయుటగాని, రద్దు చేయుటకు గాని, వేలం ఆఫర్ తిరస్కరించుటకు గాని బ్యాంకునకు సర్వహక్కులు కలిగియున్నవి.

| క్ర. సం | ఖాతా నెం. | ఋణగ్రస్తుని పేరు | నెట్ బరువు గ్రా.లలో |
|---|---|---|---|
| 1 | 40046026993 | శ్రీమతి సరోజిని గిరడ, డి.నెం.31-33-46/19, ఫ్లాట్ నెం.టి.ఎఫ్.డి. ఎంజిఎం స్కూల్, దాబాగార్డెన్స్, విశాఖపట్నం, | 132 గ్రా |

తేది: 10-08-2022, ప్రదేశం: విశాఖపట్నం సం/- బ్రాంచ్ మేనేజర్,స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా






పాయకరావుపేట నియోజకవర్గపు ఎమ్మెల్యే గొల్ల బాబూరావు పుట్టిన రోజు సందర్భంగా మాజీ ఎమ్మెల్యే డివి సూర్యనారాయణ రాజు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన దృశ్యం. శ్రీపతిరాజు, గొర్ల బాబూరావు, మామిడి చంటి ఉన్నారు. (ప్రభాతవార్త - నక్కపల్లి)

# డిపివో ఆకస్మిక తనిఖీ ... సంతృప్తి

నక్కపల్లి, ఆగస్టు 10 ప్రభాతవార్త




నక్కపల్లి మేజర్ పంచాయితీని బు సాయంత్రం జిల్లా పంచాయితీ అధికారి శిరీ షారాణి ఆకస్మి కంగా తనిఖీ చేశారు. ముందుగా వీధుల్లో పర్యటించి ఆమె ఎక్కడా చెత్త ఉండ డానికి వీలు లేదని సూచించారు. ఇదిలా ఉండగా కార్యాలయంలో జగనన్న స్వచ్ఛ సంకల్ప కార్యక్రమం అమలుపైన గృహ నిర్మాణాలు, సచివాలయ సేవలపై పరిశీలించిన ఆమె సంతృప్తి వ్యక్తం చేశారు. సీజనల్ వ్యాధులపట్ల అప్రమత్తంగా ఉండడాలని ఎప్పటికప్పుడు దండోరా ద్వారా ప్రజలను చైతన్య వంతులను చేయాలని ఇవో ఆర్టీ వెంకటనారాయణ, పంచాయితీ కార్యదర్శి పివిపి రాజశేఖర్‌లకు సూచించారు. మండలంలో గ్రామాల్లో ఎక్కడ చెత్త కనిపించడానికి వీలులేదని చెబుతూ చెత్త సంపద కేంద్రాల నిర్వహణపై నిర్మాణ దశలో ఉన్న భవనాలపైన ఆరా తీశారు.

# విద్యార్థులకు నీట్ జేఈఈలలో ఉచిత శిక్షణ

## 2022 న ప్రారంభించిన ఆకాష్

అల్లిపురం, ఆగస్టు 10, ప్రభాతవార్త



సామాజిక చేయూత లో భాగంగా 2022 సంవత్సరంలో చాలిక సాధికారత సాధంచే దిశగా రెండు వేల మంది విద్యార్థులకు నీట, జేఈఈ లలో శిక్షణ ఇచ్చేందుకు ఆకాష్‌న బైజుస్ సంస్థలు మందుకు వచ్చినట్టు అసిస్టె ంట్ డైరెక్టర్ కె రాజేష్‌కుమార్ తెలిపారు. బుధవారం నగరంలోని ఓ హోటల్లో నిర్వహించిన ఆకాష్ ఆంతే ప్రారంభోత్సవానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరై దేశవ్యాప్తంగా వేల మంది నిరుపేద అయిన విద్యార్థులకు ఆకాష్ స్కాలర్షిప్ల ద్వారా ఉన్నత విద్య అభ్యసించడానికి తగిన తర్ఫీదును ఇస్తున్నట్లు పేర్కొన్నారు. స్కాలర్షిప్ లతో పాటు ఐదుగురు విద్యార్థులకు తల్లిదండ్రులతో సహా నాసా సందర్శనకు అవకాశం కల్పిస్తున్నామని చెప్పారు. ఇప్పటి వరకు 33లక్షల మంది విద్యార్థులకు ఆంత్ స్కాలర్షిప్లను దేశవ్యాప్తంగా అందించామని పేర్కొన్నారు. అంతే స్కాలర్ షిప్ పరీక్ష నవంబర్ 5వ తేదీ నుంచి 13వ తేదీ వరకు ఆఫ్లైన్లోనూ, నవంబర్ ఆరో తేదీ వరకు ఆఫ్లైన్లోనూ, నవంబర్ ఆరో తేది, 13వ తేదీ ఆన్లైన్లోనూ నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏరియా బిజినెస్ సెంటర్ హెడ్ వి వేణుకృష్ణ నాగేంద్ర భరద్వాజ్ తదితరులు పాల్గొన్నారు.

# మిస్‌సౌత్ ఇండియా కిరీటం గెలుపొందిన విజేతను సన్మానించిన ఎమ్మెల్సీ వంశీకృష్ణ యాదవ్




అల్లిపురం, ఆగస్టు 10, ప్రభాతవార్త

మిస్ సౌత్ ఇండియా -2022 కిరీటం గెలుపొందిన చరిష్మాకృష్ణని ఎమ్మెల్సీ వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్ ఆంధ్రా యూనివర్సిటీ జూబ్లీ హాల్‌లో అభినందనలు తెలియజేశారు. విశాఖ వాసిగా అందాల పోటీలలో విజేత గా నిలవడం గర్వించ దగిన విషయమని అన్నారు. త్వరలో జరగబోయే మిస్ ఇండియా టైటిల్ విజేత గా నిలవాలని ఈ టైటిల్ తో మరింత ఉత్సాహంతో మరిన్ని అవకాశాలు తో ఉన్నత స్థానానికి చేరుకోవాలని అన్నారు.


**అమ్మకం యొక్క ప్రొక్లమేషన్ - కమ్ - ఇ-వేలం అమ్మకపు ప్రకటన**
(ఆదాయపుపన్ను చట్టం 1961 యొక్క రెండవ షెడ్యూల్ రూల్ 52(2) చూడుము)

భారత ప్రభుత్వం - ఆర్థిక మంత్రిత్వ శాఖ - ఫైనాన్సియల్ సర్వీసెస్ శాఖ
**డెట్స్ రికవరీ ట్రిబ్యునల్**
31-31-21, నారాయణ భవనము, సాయిబాబా వీధి, దాబాగార్డెన్స్, విశాఖపట్నం-530 020
Tele No: 0891-2957044; Email: drtvpatnam-dfs@gmail.com

**ఓ.ఎ.నెం.2015 యొక్క 556 లోని ఆర్.పి.నెం.2017 యొక్క 263**

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, SARB, విశాఖపట్నం మరియు శ్రీ పెర్ల అప్పలరాజు మరియు ఇతరుల మధ్యనున్న ఓ.ఎ.నెం.2015 యొక్క 556నకు సంబంధించి బ్యాంక్‌లు మరియు ఫైనాన్షియల్ సంస్థల ఋణ బకాయిల వసూలు చట్టం 1993 యొక్క సెక్షన్ 19(22)కు విభాగం పరిధిలో మహారాజశ్రీ ప్రిసీడింగ్ అధికారి, డెట్స్ రికవరీ ట్రిబ్యునల్, విశాఖపట్నం వారిచే రికవరీ సర్టిఫికేట్ తేది.04.08.2017 జారీచేయబడినది మరియు దానిని అమలుపరచు నిమిత్తం పంపటమైనది.

తేది: 04-08-2017న రికవరీ సర్టిఫికేట్‌లో సూచించిన రూ.14,72,175/-తోపాటు తేది: 04-08-2017 నుండి 10.20% నెలవారీ వడ్డీలతో కలిపి, ఖర్చులు వగైరాలు ఈ క్రింది సర్టిఫికెట్ డెటార్స్ (బకాయిదారులు) నుండి వసూలు చేయుటకు ఆర్.పి.నెం.2017 యొక్క 263 నందలి తీర్మాణములు అమలుపరచుటకు క్రింది సంతకందారు చర్యలు చేపట్టినారు.

1) శ్రీ పెర్ల అప్పలరాజు, తండ్రి: దేముడు, డోర్ నెం.17-68-7, గంగవరం, దిబ్బపాలెం, విశాఖపట్నం-530044. ... సిడిఆర్-1
2) శ్రీమతి పెర్ల మంగవేణి, భర్త: పి.దేముడు, డోర్ నెం.17-68-7, గంగవరం, దిబ్బపాలెం, విశాఖపట్నం. ... సిడిఆర్-2

తేది.30-05-2022 నాటికి బకాయి మొత్తం రూ.19,66,051.79 పై. + తేది:31-05-2022 నుండి 10.20% నెలవారీ వడ్డీలతో కలిపి రూ.4,15,800/- తీసివేయగా + రికవరీ ప్రొసీడింగ్స్‌లోని అన్ని రకాల భవిష్య వడ్డీ, వర్తించు ఖర్చులు మరియు వ్యయాలు చెల్లించవలసియున్నది.

4. సర్టిఫికెట్ డెటార్స్ యొక్క షెడ్యూల్డ్ ఆస్తులను క్రింద తెలిపిన సర్వీస్ ప్రొవైడర్ ఏర్పరిచిన వెబ్‌సైట్: https://drt.acutiontiger.net ద్వారా ఆన్‌లైన్ ఇ-వేలం అమ్మకంచే రికవరీ సర్టిఫికెట్ సంతృప్తి మేరకు విక్రయించుటకు నిర్ణయించటమైనది. వేలం సమయం ఆటో ఎక్స్‌టెన్షన్ క్లాజు నందు 5 నిముషాలు పొడిగింపుతో సూచించబడినది అనగా వేలం ముగిసే లోగా బిడ్‌వేసినట్లయితే ఇ-వేలం ముగింపు సమయం 5 నిమిషాలు పొడిగించబడును. ఇ-వేలం తేదీ, రిజర్వు ధర, బయానా, బిడ్ పెంచు మొత్తం మరియు వేలం సమయం ప్రతి ఐటమ్/షెడ్యూలు దిగువ సూచించటమైనది.

| ఇ-వేలం తేది.20-09-2022 | | | బిడ్డు దాఖలుకు ఆఖరు తేది.16-09-2022 (సా॥4.00 గం॥వరకు) | |
|---|---|---|---|---|
| షెడ్యూల్ | రిజర్వు ధర రూ.లలో | బయానా రూ.లలో | బిడ్డుపెంచవలసిన మొత్తం రూ.లలో | వేలం సమయం |
| ఎ | 17,96,400/- | 1,79,640/- | 5,000/- | ఉ॥11.00 గం॥ల నుండి మ॥12.00 గం॥ల వరకు |

వేలం యొక్క సమయం: వేలం సమయం ఆటో ఎక్స్‌టెన్షన్ క్లాజు నందు 5 నిముషాలు పొడిగింపుతో సూచించబడినది అనగా వేలం ముగిసే లోగా బిడ్‌వేసినట్లయితే ఇ-వేలం ముగింపు సమయం 5 నిమిషాలు పొడిగించబడును.

5. సర్వీస్ ప్రొవైడర్ యొక్క వెబ్‌సైట్ www.bankeauctions.com ద్వారా ఆన్‌లైన్ ఇ-వేలం నందు పాల్గొనవలసిందిగా ప్రజలను ఆహ్వానించడమైనది. సర్వీస్ ప్రొవైడర్ వివరాలు: మెస్సర్స్ సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, ఉద్యోగ్ విహార్, ఫేజ్-2, గల్ఫ్ పెట్రోకెమ్ భవనం, బిల్డింగ్ నెం.301, గుర్గావ్, హర్యానా-122015, ల్యాండ్ లైన్ నెంబర్: +91-124-4302000/21/22/23/24, సంప్రదించవలసిన వ్యక్తి: పి.ధరణీకృష్ణ, మొబైల్:99481 82222, ఇ-మెయిల్: andhra@c1india.com.

6. [illegible] https://www.bankeauctions.com [illegible]

7. [illegible] నెం.31313605026, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, SARB బ్రాంచ్ IFSC Code SBIN0006846 [illegible] తేది.19-09-2022 సా॥4.00 గం॥ల [illegible]

8. [illegible] 9849975005, ల్యాండ్ లైన్ నెం.0891-2739126, [illegible] sbi.1007@sbi.co.in [illegible]

షెడ్యూల్-ఎ:

[illegible]

(నా స్వహస్తంతో మరియు ట్రిబ్యునల్ ముద్రతో విశాఖపట్నం వద్ద 6 ఆగస్టు 2022న జారీచేయబడినది.)

సం/- (ఇ.వాసుదేవరావు)
రికవరీ ఆఫీసర్-I



**అమ్మకం యొక్క ప్రొక్లమేషన్ - కమ్ - ఇ-వేలం అమ్మకపు ప్రకటన**
(ఆదాయపుపన్ను చట్టం 1961 యొక్క రెండవ షెడ్యూల్ రూల్ 52(2) చూడుము)

భారత ప్రభుత్వం - ఆర్థిక మంత్రిత్వ శాఖ - ఫైనాన్సియల్ సర్వీసెస్ శాఖ
**డెట్స్ రికవరీ ట్రిబ్యునల్**
31-31-21, నారాయణ భవనము, సాయిబాబా వీధి, దాబాగార్డెన్స్, విశాఖపట్నం-530 020
Tele No: 0891-2957044; Email: drtvpatnam-dfs@gmail.com

**ఓ.ఏ.నెం.2018 యొక్క 1171లోని ఆర్.పి.నెం.2019 యొక్క 263**

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, SARB, విశాఖపట్నం మరియు శ్రీ శ్రీరాములు శ్రీనివాస్ మరియు ఇతరుల మధ్యనున్న ఓ.ఏ.నెం.2018 యొక్క 1171నకు సంబంధించి [illegible] సర్టిఫికేట్ తేది.19.02.2020 [illegible]

2.తేది:19-02-2020 రికవరీ సర్టిఫికేట్‌లో సూచించిన రూ.20,15,634/- [illegible]

శ్రీ శ్రీరాములు శ్రీనివాస, [illegible] అక్కయ్యపాలెం, విశాఖపట్నం-530016. ...సిడిఆర్

3. తేది.30-06-2022 నాటికి బకాయి మొత్తం రూ.23,63,064/- (తేది.30-06-2022 నుండి 8.80% నెలవారీ వడ్డీలతో [illegible]

4. సర్టిఫికెట్ డెటార్స్ యొక్క షెడ్యూల్డ్ ఆస్తులను [illegible] https://drt.auctiontiger.net [illegible]

| ఇ-వేలం తేది.16-09-2022 | | | బిడ్డు దాఖలుకు ఆఖరు తేది.14-09-2022 (సా॥4.00 గం॥వరకు) | |
|---|---|---|---|---|
| షెడ్యూల్ | రిజర్వు ధర రూ.లలో | బయానా రూ.లలో | బిడ్డుపెంచవలసిన మొత్తం రూ.లలో | వేలం సమయం |
| A | రూ. 16,60,000/- | రూ. 1,66,000/- | రూ.5,000/- | ఉ॥11.00 గం॥ల నుండి మ॥12.00 గం॥ల వరకు |

వేలం యొక్క సమయం: [illegible]

5. సర్వీస్ ప్రొవైడర్ యొక్క వెబ్‌సైట్ www.bankeauctions.com ద్వారా [illegible] సంప్రదించవలసిన వ్యక్తి: శ్రీ ధరణి కృష్ణ, [illegible] 9948182222. E-mail id: andhra@c1india.com.

6. [illegible] https://www.bankeauctions.com [illegible]

7. [illegible] నెం.31313605026, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, SARB, విశాఖపట్నం, IFSC Code: SBIN0006846 [illegible] తేది.15-09-2022 సా॥4.00 గం॥ల [illegible]

8. [illegible] 9908611188, ల్యాండ్ లైన్ నెం.0891-2739126, [illegible] sbi.10077@sbi.co.in [illegible]

షెడ్యూల్-"ఎ"

[illegible]

(నా స్వహస్తంతో మరియు ట్రిబ్యునల్ ముద్రతో విశాఖపట్నం వద్ద 06 ఆగస్టు 2022న జారీచేయబడినది.)

సం/- (ఇ.వాసుదేవ రావు)
రికవరీ ఆఫీసర్-I

## రోడ్డు మరమ్మతులు చేపట్టండి

**యలమంచిలి, ఆగస్టు 10 ప్రభాతవార్త**



యలమంచిలి మండలంలో జాతీయ రహదారి ఆనుకుని పులపర్తి నుండి ఏటికొప్పాక వెళ్లే రోడ్డు మార్గము చాలా అధ్వానంగా ఉంది. ఈ రోడ్డు మీద ప్రయాణించాలంటే జీవన్మరణ సమస్యగా కనబడుతోంది. నాయకులు కానీ అధికారులు కానీ కనీసం ఈ రోడ్డును మరమ్మత్తులు చేయాలని ఆలోచన లేదు. ఈ రోడ్డు మార్గం ద్వారా ప్రయాణించే ప్రయాణికులు చాలా అవస్థలు పడుతున్నారు. ఏళ్ల తరబడి ఈ సమస్య ఉన్నా కనీసం నాయకులు పట్టించుకునే పాపాన పోలేదు. కనీసం రోడ్డు మార్గంలో పడిన గుంతలను పూడ్చే కార్యక్రమం కూడా చేయడం లేదు. కనీసం ఇప్పటికైనా అధికారులు కానీ నాయకులు గానీ స్పందించి ఈ రోడ్డును మార్గమును మరమ్మతులు చేయవలసిందిగా ప్రజలు కోరుకుంటున్నారు.

## ఉచిత కంటి వైద్య శిబిరం

**యలమంచిలి, ఆగస్టు 10 ప్రభాతవార్త**



ఏబిసి ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం యలమంచిలి మండలం ఏటికొప్పాక గ్రామంలో బుధవారం ఏబిసి ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత వైద్యం శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏబిసి ట్రస్ట్ అధినేత అన్నం వెంకట్రావు మాట్లాడుతూ యలమంచిలి నియోజకవర్గ పాయకరావుపేట నియోజకవర్గం నుంచి చాలామంది హాజరయ్యారని ఉచితంగా కంటి వైద్యం అందించమని ఇందులో డాక్టర్ల మేరకు కొంతమందికి ఆపరేషన్లు ఉచితంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. మాకు శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రి వైద్యులు ఎంతగానో సహకరించారని ఈ సందర్భంగా వారికి ధన్యవాదాలు తెలిపారు. జెడ్పిటిసి సంధ్యా రాము, ఏటికొప్పాక నాయకులు పాల్గొన్నారు.

## 16, 17న మండల స్థాయి పోటీలు

**యలమంచిలి, ఆగస్టు 10 ప్రభాతవార్త**



మండల స్థాయి కబడ్డీ పోటీల బ్రోచర్ను ఆర్డీవో భవాని శంకర్ బుధవారం ఆవిష్కరించారు. నింజాస్ అకాడమీ సౌజన్యంతో శ్రీ సిద్ధి వినాయక హనుమాన్ క్లబ్ వారు మండల స్థాయి పోటీలు నిర్వహిస్తున్నారు. ఈ పోటీలను 16 17 తేదీల్లో నర్సీపట్నం ఎన్టీఆర్ స్టేడియం నందు నిర్వహిస్తున్నారు. ఈ పోటీలకు సంబంధించిన బ్రోజన్ నిర్వాహకులతో కలిసి ఆర్డీఓ ఆవిష్కరించారు. ఈ పోటీలు విద్యార్థుల్లో దాగి ఉన్న క్రీడా నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు దోహదపడతాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో నింజా అకాడమీ చైర్మన్ రావు కోచ్ అబ్బు క్రీడాకారులు పాల్గొన్నారు.

## వేతనాలు చెల్లించాలి

**గొలుగొండ, ఆగస్టు 10 ప్రభాతవార్త**



గొలుగొండ పంచాయితీ పారిశుధ్యం కార్మికుల వేతనాలు చెల్లించాలని ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్కు బుధవారం వినతి పత్రం ఇవ్వడం జరిగిందని తెలిపారు. గతవారం రోజుల నుండి వేతనాలు బకాయిలు కోసం సమ్మె జరుగుతుందని నేడు ఎమ్మెల్యేకి వినతి ఇచ్చి, పద్దేమిది నెలలుగా వేతనాలు ఇవ్వక, కుటుంబాలతో పస్తులుంటున్నామని తెలిపామన్నారు. కరోనా కష్టకాలంలో కూడా ప్రాణాలు తెగించి పని చేసిన నేడు జీతాలు చెల్లించకుండా అధికారులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే స్పందించి వేతనాలు చెల్లించేందుకు తగు చర్యలు తీసుకోవాలని కొరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి అడిగర్ల రాజు, ఉపాధ్యక్షులు సాపిరెడ్డి నారాయణమూర్తి, ఏపి పంచాయితీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) మండల కార్యదర్శి దేవత, అధ్యక్షులు వై.రాజు, అర్జున్, రాము తదితరులు పాల్గొన్నారు.

## వేర్వేరు ప్రమాదాలో ఇద్దరికి గాయాలు

**భీమునిపట్నం, ఆగస్టు 10, ప్రభాతవార్త**

వేర్వేరు ప్రమాదాల్లో ఇద్దరు వ్యక్తులు గాయాలు పడ్డారు. భీమిలి బీచ్ రోడ్డు రామాద్రి సమీపంలోని అనన్య హేచరీ వద్ద స్కూటీ అదుపుతప్పి మంగమారి పేటకు చెందిన కేశం కొర్లయ్య తలకు బలమైన గాయమైంది. దీంతో అతన్ని కేజీహెచ్కి తరలించారు. తిమ్మాపురం నుంచి భీమిలి వైపు వస్తుండగా స్కూటీ స్కిడ్ అయ్యి ఈ ప్రమాదం జరిగిందని అతని సోదరుడు సీతయ్య ఫిర్యాదు చేయడంతో ఎస్సై తాతారావు కేసు నమోదు చేశారు. దొరతోట రోడ్డు జె.వి.అగ్రహారం జంక్షన్లో కారు ఢీకొన్న ప్రమాదంలో బూర అప్పలరాజు తీవ్రంగా గాయపడ్డారు. బూరపేట నుండి జె.వి.అగ్రహారం వస్తుండగా కారు ఢీకొంది. క్షతగాత్రుని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. ఏఎస్ఐ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



## సుత్తమ్మతల్లికి విశేష పూజలు

**భీమునిపట్నం, ఆగస్టు 10 ప్రభాతవార్త**

విశాఖపట్నం జిల్లా, భీమిలి మండలంలో చిప్పాడ గ్రామ దేవత శ్రీ సుత్తమ్మతల్లి నమఃస్తుభ్యం సాంబనంద ప్రదాయాక మహాదేవస్య సేవార్థం అనుజ్ఞానం దాతుమహర్షి ఓం సుత్తమ్మతల్లి నమోనమః మహావిష్ణువు ప్రీతికరమైన తులసి అలంకరణతో శ్రీ వరలక్ష్మి దేవి స్వరూపంలో సౌభాగ్య ధన ఆరోగ్య సంపద అష్ట ఐశ్వర్య కనక వర్షం ప్రజలు అందరిపై అనుగ్రహం ఉండాలని పూజలు నిర్వహించారు. సుత్తమ్మతల్లి అమ్మవారికి తులసి రూపంలో అలంకరణ చిప్పడా గుడి కమిటీ సభ్యులు అలాగే భవనిపీఠం భక్తులు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో చిప్పాడ పరిసర ప్రాంతాల ప్రజలు మహిళలు పాల్గొన్నారు.

## ఘనంగా ఆజాద్ కా అమృత్ మహోత్సవాలు

**భీమునిపట్నం, ఆగస్టు 10 ప్రభాతవార్త**



భీమిలి చిప్పాడ పంచాయితీ కేంద్రంలో ఆజాద్ కా అమృత్ మహోత్సవాలు వేడుకగా నిర్వహించారు. దీనిలో భాగంగా జాతీయ జెండాలను దివీస్ ప్రోత్సాహంతో చిప్పాడ జెడ్పీ హై స్కూల్, ఎంపీపీ స్కూల్ విద్యార్థులు, టీచర్లు, సచివాలయం స్టాఫ్, సర్పంచ్ వెంపాడ రమావతి సూరిబాబు, వార్డ్ మెంబెర్స్, వాలెంటీర్స్ ర్యాలీలో పాల్గొన్నారు.

## వివిధ శాఖల్లో పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానం

**పీఎంపాలెం, ఆగస్టు 10 ప్రభాతవార్త**

విశాఖ జిల్లాలో శ్రీ ప్రాజెక్టు డైరెక్టర్ ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ వారి ఆదేశాల ప్రకారం వివిధ ఆసుపత్రుల్లో వివిధ శాఖల్లో పోస్టులను కాంట్రాక్టు పద్ధతిపై మెరిట్, రిజర్వేషన్ ప్రకారం నియామకాలు జరుపుటకు అనుమతించిన కారణంగా సంబంధిత అర్హత గల అభ్యర్థుల నుంచి దరఖాస్తులను కోరడమైందని జిల్లా వైద్య ఆరోగ్య శాఖధికారి తెలియజేశారు. వైద్యాధికారి 1, ఐసిటిసి కౌన్సిలర్-5, ఐసిటిసి ల్యాబ్ టెక్-2, స్టాఫ్ నర్స్-4, ఫార్మా సిస్టు-3, బ్లడ్ ట్యాంకు ల్యాబ్ టెక్-06, ఎస్ఆర్ఎల్ ల్యాబ్ టెక్-01, పై పోస్టుల అర్హతలు మొదలగు వివరాలకు హెచ్టిటిపి// విశాఖపట్నం.ఏపీ.జీఓవి.ఇన్ వెబ్సైట్లో దరఖాస్తును డౌన్లోడ్ చేసుకుని 18 ఆగస్టు సాయంత్రం 5 గం.ల లోపు సదరు దరఖాస్తుతోపాటు విద్యార్హతలకు సంబంధించిన నకలు కాపీని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి కార్యాలయం విశాఖపట్నం నందు సమర్పించాలని కోరుతున్నామన్నారు.

## పాలిథిన్ వినియోగిస్తున్న దుకాణ యజమానులకు అపరాధ రుసుం

**చింతపల్లి (నర్సీపట్నము) ఆగస్టు 10 ప్రభాతవార్త**



పాలిథిన్ వినియోగిస్తున్న దుకాణ యజమానుల నుంచి అపరాధ రుసుం వసూలు చేశామని స్థానిక పంచాయతీ సర్పంచ్ దురియా పుష్పలత అన్నారు. బుధవారం వారపు సంతలో కార్యదర్శి శ్రీనివాస్తో కలిసి ఆమె దుకాణాలలో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాలిథిన్ కవర్ల వలన కాలుష్యం పెరిగి పోతుందన్నారు. పాలిథిన్ కవర్లు కాల్చినా, భూమిలో పాతినా ఎన్నేళ్లయినా కరగదన్నారు. కాలక్రమేణా వ్యవసాయ పంటలకు భూములు పనికిరాకుండా పోతాయన్నారు. భావి తరాలకు కాలుష్యంతో నిండిన వాతావరణం అందించిన వారమవుతామన్నారు. పశువులు కవర్లు తిని అనారోగ్య పాలవుతున్నాయన్నారు. దుకాణ యజమానులకు ఎన్నిమార్లు హెచ్చరించినా వినిపించుకోలేదని అటువంటి వారికి అపరాధ రుసుం విధించామన్నారు. మరలా పాలిథిన్ కవర్లతో పట్టుబడితే అపరాధ రుసుంతో పాటు కేసులు నమోదు చేస్తామని ఆమె హెచ్చరించారు. జూనియర్ అసిస్టెంట్ అంబేద్కర్, సచివాలయ సిబ్బంది, గ్రామ వాలంటీర్ పాల్గొన్నారు.

## నేల కూలిన భారీ వృక్షం

**చింతపల్లి (నర్సీపట్నము) ఆగస్టు 10 ప్రభాతవార్త**





పాడేరు, అన్నవరం నుంచి లోతుగెడ్డ జంక్షన్ వైపు వెళ్లే ప్రధాన రహదారిపై అన్ని రకాల వాహనాల రాకపోకలను నిషేధించామని అన్నవరం ఎస్ఐ ఎన్.ప్రశాంత్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన బుధవారం మాట్లాడుతూ గత మూడురోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు మండలంలోని చెరుకుపాకల గ్రామం నుండి లోతుగెడ్డ జంక్షన్ వైపు వెళ్లే ప్రధాన రహదారిపై భారీ వృక్షం నేల కూలిందన్నారు. వెంటనే ఆర్ అండ్ బి శాఖ, తమ సిబ్బంది సమన్వయంతో స్పందించి ఆ వృక్షాన్ని తొలగించడం జరిగిందన్నారు. చెరుకు పాకలు, పిసిడి మామిడి గ్రామాల మధ్యలో ఇటీవలే నూతనంగా నిర్మించిన బ్రిడ్జి భారీ వర్షాల కారణంగా బ్రిడ్జిని ఆనుకుని ఉన్న అప్రోచ్ రోడ్డు సుమారు 50 మీటర్ల మేర కొట్టుకు పోయిందన్నారు. అక్కడ ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. ఆ రహదారిపై ద్విచక్ర వాహనాలు, బస్సులు, లారీలు, జీపులు, ఆటోలు, కార్లు వంటి ఏ వాహనాలను అనుమతించడం లేదన్నారు. ద్విచక్ర వాహన దారులు ఈ విషయాన్ని గమనించి వాహనదారులు చెరుకుంపాకల గ్రామం నుంచి చౌడుపల్లి గ్రామం మీదుగా చింతపల్లి వెళ్లే ప్రధాన రహదారిని వినియోగించాలని ఆయన కోరారు.

## హైడ్రో పవర్ ప్రాజెక్ట్ నిర్మాణంపై గ్రామ సభ నిర్వహించాలి : జెడ్పీటీసీ

**చింతపల్లి (నర్సీపట్నము)ఆగస్టు 10ప్రభాతవార్త**



చింతపల్లి, కొయ్యూరు మండలాల సరిహద్దు ప్రాంతాల్లోని గ్రామాల్లో హైడ్రో పవర్ ప్రాజెక్ట్ నిర్మాణం చేపట్టనున్నారనే విషయాన్ని ఉప ముఖ్యమంత్రి, రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖా మాత్యులు పీడిక రాజన్న దొర దృష్టికి తీసుకెళ్లానని స్థానిక జెడ్పిటిసీ పోతురాజు బాలయ్య బుధవారం తెలిపారు. మంగళవారం పాడేరులో జరిగిన ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలకు విచ్చేసిన ఆయనను మర్యాద పూర్వకంగా కలిసి ఈ ప్రాంత సమస్యలను వివరించానన్నారు. హైడ్రో పవర్ ప్రోజెక్టు నిర్మాణం వలన సుమారు 32 గిరిజన గ్రామాల ప్రజలు నిర్వాసితులయ్యే ప్రమాదం పొంచి ఉందని వివరించానన్నారు. పీసా చట్టం ప్రకారం గ్రామ సభ నిర్వహించిన తరువాత హైడ్రో పవర్ ప్రోజెక్టు నిర్మాణమైన, మరి ఏ ఇతర నిర్మాణాలైనా సర్వే నిర్వహించాలని తెలిపానన్నారు. దానికి వెంటనే స్పందించిన ఆయన మాట్లాడుతూ పీసా చట్టం ప్రకారం గ్రామ సభ నిర్వహించనిదే ఎటువంటి నిర్మాణాలు జరగవని చెప్పారన్నారు. గిరిజనులకు నష్టం కలిగించే ఏ పనైనా ప్రభుత్వం చేయదని ఆయన స్పష్టం చేసారన్నారు. అవసరమైతే ఈవిషయాన్ని ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని ఆయన తెలిపారన్నారు. మాట తప్పని, మడమ తిప్పని నాయకుడు ముఖ్యమంత్రి అయితే, గిరిజన చట్టాలు, సమస్యలపై అవగాహన ఉన్న దమ్మున్న నాయకుడు మన్యం పులి మన రాజన్న అని ఆయన కొనియాడారు. ఇలాంటి నాయకులు దొరకడం మన గిరిజనుల అదృష్టంగా భావిస్తున్నామని జెడ్పీటీసీ అన్నారు.

## రానున్న వారం రోజుల్లో అధిక వర్షాలు

**చింతపల్లి (నర్సీపట్నము) ఆగస్టు 10ప్రభాతవార్త**



రానున్న వారం రోజులలో మోస్తరు నుండి అధిక వర్షాలు కురిసే అవకాశం కలదని స్థానిక ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం శాస్త్రవేత్తలు బుధవారం తెలిపారు. గరిష్ట ఉష్ణోగ్రతలు 23.9-31.8 డిగ్రీల సెంటిగ్రేడ్ల మధ్య, కనిష్ఠ ఉష్ణో గ్రతలు 23.2-24.7 డిగ్రీల సెంటిగ్రేడ్ల మధ్య ఉండవచ్చన్నారు. గాలిలో తేమ శాతం ఉదయం సమయాల్లో 95.99 శాతం మధ్యాహ్నం సమయాల్లో 72.96 శాతం ఉండవచ్చన్నారు. గాలిలో వేగం గం.8.0-12.0 కి.మీ వేగంతో వీచే సూచనలు ఉన్నాయన్నారు. ఆకాశం చాలావరకూ మేఘావృతమై ఉండవచ్చన్నారు. భారత వాతావరణ విభాగం వారు అందించిన సమాచారం మేరకు రాగల వాతావరణ పరిస్థితులు అధిక తేమ, మబ్బుల తో కూడి ఉండవచ్చన్నారు. వర్షాల వలన పురుగులు, తెగుళ్ల ఉధృతి ఎక్కువగా ఉండవచ్చన్నారు. రైతులు వర్షాలు ఆగిన తరువాత సస్యరక్షణ చర్యలు చేపట్టాలన్నారు. వ్యవసాయ పనులు చేసేటప్పుడు జాగ్రత్త వహించాలన్నారు. రైతులు వాతావరణ సూచన ఆధారంగా సస్యరక్షణ చర్యలు చేపట్టాలని స్థానిక శాస్త్రవేత్తలు తెలిపారు.

## వర్ష బీభత్సంతో గిరిజనుల పరిస్థితి వర్ణనాతీతం

### నిత్యావసర సరుకులు కావాలంటే సాహసం చేయాల్సిందే



**గూడెంకొత్తవీధి ఆగస్టు 10 ప్రభాతవార్త**

గూడెంకొత్తవీధి మండలంలో అమ్మవారి దారకొండ పరిధిలో కురుస్తున్న భారీ వర్షాలకు వాగులు వంకలు పొంగిపొర్లుతున్నాయి. సామాన్య గిరిజనుడు సాహసం చేసి వాగులు దాటితేనే తప్ప కనీసం నిత్యావసర సరుకులు కూడా దొరకని పరిస్థితి. ఈ పరిస్థితిని అమ్మవారి దారకొండ పంచాయితీ పరిధిలో గ్రామాలైన తడకపల్లి, పెబ్బంపల్లి గ్రామ ప్రజలు తాము పడుతున్న కష్టాలను తెలియజేశారు. కనీసం మార్కెట్కు వెళ్లి కూరగాయలు నిత్యావసర సరుకులు తెచ్చు కోలేని పరిస్థితులు నెలకొన్నాయని గ్రామ సమీపంలో ఉన్న వాగులను దాటాలంటే సాహసం చేయాల్సిందేనని, గత జూలై 16న వాగు దాటుతూ ఉండగా లక్ష్మయ్య అనే గిరిజనుడు వాగులో కొట్టుకుపోయాడని ఆవేదన చెందుతున్నారు. మండలంలో స్థానిక ప్రజా ప్రతినిధులు గమనించి గ్రామాలలో ఉన్న ప్రజలకు కనీస సహాయం చేయాలని కోరుతున్నారు.

## అవంతి అధ్యాపకునికి డాక్టరేట్

**నర్సీపట్నం, ఆగస్టు 10 ప్రభాతవార్త**



నర్సీపట్నం వాస్తవ్యుడు, అవంతి కాలేజీలు మెకానికల్ ఇంజనీరింగ్ విభాగ అధిపతిగా పనిచేస్తున్న వుద్దగిరి హరి కిరణ్కు గీతం కాలేజీ లో మెకానికల్ ఇంజనీరింగ్ డాక్టరేట్ అవార్డు గీతం రిజిస్టర్ ప్రొఫెసర్ డి.గుణశేఖరన్ ఇచ్చారు. డాక్టరేట్కు గాను నాలుగు అంతర్జాతీయ ప్రచురణలు వెలువడ్డాయి. రీసెర్చ్ భాగంగా హరి కిరణ్ కొత్త సెల్ఫ్ లుబ్రికేషన్ మెటీరియల్స్ తయారు చేశారు. ఈ సందర్భంగా గీతం అధ్యాపకులు ప్రొఫెసర్ వి.శ్రీనివాస్ మెకానికల్ ఇంజనీరింగ్ అధ్యాపకులు (రీసెర్చ్ గైడ్), అవంతి కాలేజీ ప్రిన్సిపల్ మోహన్ రావు, కాలేజీ అధ్యాపకులు, విద్యార్థులు అభినందించారు.

## విద్యార్థులకు భోజనాలు వడ్డించిన పిఓ డిప్యూటీ వార్డెన్

**పెదబయలు ఆగస్టు 10 ప్రభాతవార్త**



మండలంలోని గిరిజన తురకలవలస ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాల ను ఐటిడిఎ పి.ఓ.ఆర్. గోపాలకృష్ణ బుధవారం ఆకస్మిక తనిఖీ చేసారు. వంటగదిని సందర్శించి విద్యార్థులకు వండిన మధ్యాహ్నం భోజనం పరిశీలించారు. విద్యార్థులకు స్వయంగా భోజనాలు వడ్డించారు. విద్యార్థుల హాజరు పట్టి పరిశీలించారు. స్టాక్ రూమ్ తనిఖీ చేసి నిత్యావసర వస్తువుల నాణ్యతలు పరిశీలించారు. మెనూ సక్రమంగా అమలు చేయడం లేదని హెచ్ డిప్యూటీ వార్డెన్పై ఆగ్రహం వ్యక్తం చేశారు. డిప్యూటీ వార్డెన్కు షోకాజ్ నోటీస్ జారీ చేశారు. డిప్యూటీ వార్డెన్ డి.అచియ్యమ్మను వెంటనే మార్చాలని ఆదేశించారు. 10వ తరగతి విద్యార్థులకు ఆంగ్ల పాఠాలు బోధించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను, ప్రభుత్వం నిర్దేశించిన మెనూ అమలు చేయాలని ఆదేశించారు. తరగతి గదులను సందర్శించి విద్యార్థులతో పాఠ్యాంశాలు చదివించారు. భోజనాలు సక్రమంగా లేవని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## వీరుల త్యాగ స్ఫూర్తి భారత జాతీయ పతాకం : ఆడారి కిషోర్

**మాధవధార, ఆగస్టు 10 ప్రభాతవార్త**



భారత జాతీయ పతాకం లక్షలాది మంది స్వాతంత్ర్య పోరాట వీరుల త్యాగాల ఫలితంగా బుధవారం వారి త్యాగాలను నేటి తరాలకు తెలియచేస్తోందని స్వచ్ఛ్ భారత్ రికార్డ్ గ్రహీత, సమైక్య ఆంధ్ర ఉద్యమ కారులు, ఆడారి కిషోర్ కుమార్ అన్నారు. భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఇచ్చిన పిలుపు మేరకు హర్ ఘర్ తిరంగా ఉద్యమంలో భాగంగా బుధవారం ఆడారి కిషోర్ కుమార్ తన కార్యాలయంలో జాతీయ జెండాను ఎగుర వేశారు. ఈ వేడుకల్లో కార్యాలయ సిబ్బంది, క్రీడాకారులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఈ నెల ఆగష్టు 15 నాటకి భారత దేశానికి స్వాతంత్ర్యం లభించి 75 సంవత్సరాలు పూర్తి అవుతున్నందున నాటి పోరాట యోధులందరికి ఘన నివాళి అర్పించవలసిన బాధ్యత అందరిపై ఉందన్నారు. త్రివర్ణ జాతీయ పతాకం చేత పట్టుకుంటేనే ఎంతో ఉత్తేజం కలుగుతుందన్నారు. స్వతంత్ర పోరాట సంగ్రామంలో అశువులు బారిన వ్యక్తులకు నివాళులు అర్పించవల్సిన అవసరం ఎంతైనా ఉందని జాతీయ జెండా రూపకర్త అయినా పింగళి వెంకయ్య తెలుగు వ్యక్తిని కూడా స్మరణం చేసుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని తెలుగు దేశం పార్టీ నాయకులు యువరాజ సంఘాల జేఏసీ నేత ఆడారి కిషోర్ కుమార్ తన కార్యాలయంలో జాతీయ జెండాను ఎగరవేసి పోరాటయోధులను కొనియాడారు. స్వతంత్రం కోసం పోరాడిన వ్యక్తులు అల్లూరి సీతారామ రాజు, సుభాష్ చంద్ర బోస్, భగత్ సింగ్, సర్దార్ వల్లభాయ్ పటేల్, బాల గంగాధర్ తిలక్, లాల లజ్పతి రామ్, రాణి లక్ష్మి బాయ్, మహాత్మా గాంధీ, జవహర్ లాల్ నెహూరు లాంటి వ్యక్తులతో పాటు చరిత్రలో పేర్లు కూడా నమోదు కానీ చాల మంది వ్యక్తులు యొక్క త్యాగాలు వాళ్ళ మాత్రమే స్వరాజ్యం సిద్దించింది అని ఆద్రి కిషోర్ కుమార్ అన్నారు. స్వతంత్రం వచ్చి 75 సంవత్సరాలు జాతీయ జెండా పండుగే నిర్వహించడం కాకుండా కేంద్ర ప్రభుత్వం దేశంలో అసమానులు లేని స్వరాజ్యంపై దృష్టి పెట్టాలని కులమత వర్గ వర్ణ విబేధాలు లేని సమాజం కోసం నడుం బిగించాలని ప్రస్తుత యువతకు, విద్యార్థులకు, మహిళలకు ఆర్ధిక స్వావలంబన వచ్చే విధముగా పరిశ్రమలు వచ్చే విధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్ణయం తీసుకోవాలని ఉచితాలు ఇవ్వడం ద్వారా దేశ ప్రగతి కుంటుపడి మానవ వనరులు వినియోగం వారి యొక్క ప్రతిభ సన్నగిల్లే అవకాశం ఉంది కనుక 100 సంవత్సరాలు వేడుకలు జరుపుకునే సమయానికి సమయానికి భారత దేశం ఆర్ధిక ప్రగతితో పాటు వ్యవసాయానికి పెద్ద పీట వేయాలని ఆడారి కిషోర్ కుమార్ అన్నారు.

## వాసవి మాతా ఆలయంలో ధ్వజస్తంభం ఏర్పాటు

**మాడుగుల ఆగస్టు 10 ప్రభాతవార్త**



మాడుగుల గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో ధ్వజ స్తంభం ఏర్పాటు చేశారు. అయితే ఆలయ ప్రారంభోత్సవం ధ్వజస్తంభం ఏర్పాటు చేసినప్పటికీ తాజాగా విశాఖకు చెందిన కూర్మ అప్పలరాజు కుటుంబ సభ్యుల ఆర్థిక సహకారంతో 225 కేజీల ఇత్తడి తొడుగు ఏర్పాటు చేశారు. ఇందుకు సుమారు 6 లక్షల రూపాయలు వ్యయం జరిగినట్టు ఆలయ కమిటీ తెలిపింది. ఇందుకు సంబంధించి గురువారం ధ్వజస్తంభానికి సంప్రోక్షణ చేసి ప్రత్యేక పూజలు నిర్వహిస్తామని కాబట్టి భక్తులందరూ విచ్చేసి అమ్మవారి దర్శించుకోవాలని కోరారు.

## సమరయోధులకు స్ఫూర్తినివ్వని స్థూపం

### వజ్రోత్సవాలు సందర్భంగానైన మార్పు వచ్చేనా

**మాడుగుల ఆగస్టు 10, ప్రభాతవార్త**



స్వతంత్ర సమరయోధులకు స్ఫూర్తినిచ్చేందుకు ఏర్పాటుచేసిన స్థూపాలు స్థానిక సమరయోధులకు స్ఫూర్తినిచ్చినట్టు కనిపించడం లేదు. ఆనాడు భారత స్వతంత్రం కోసం యేళ్ల తరబడి ఎందరో మహానుభావులు వీరపోరాటం చేశారు. వారిలో ఎందరో అసువులు బాయగా మరెందరో జైలు పాలయ్యారు. అయితే స్వతంత్రం సిద్ధించిన తర్వాత వచ్చిన ప్రభుత్వం అమరవీరులకు సమరవీరులకు స్ఫూర్తినిచ్చేందుకు ఎక్కడికి అక్కడ స్థూపాలు ఏర్పాటు చేశారు. వీటిని స్థానిక సమితి కాంద్రాల వద్ద 1972లో ఏర్పాటు చేశారు. అయితే మాడుగుల సమితి కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన స్థూపంలో స్థానిక స్వతంత్ర సమరయోధులు పేర్లు కాకుండా ఇతర ప్రాంతాలకు చెందిన వారి పేర్లు కించడం గమనార్హం. ఈ విషయంపై అప్పటి నుంచి కూడా సమరయోధుల వారసులు అధికారులకు ప్రజాప్రతినిధులకు విన్నవిస్తున్నప్పటికీ ఏ ఒక్కరు పట్టించుకోకపోవడం విచారకరం ప్రజాప్రతినిధులు అధికారులు ఆదేశించినప్పటికీ వారు కూడా పట్టించుకోవడంతో నేటి కూడా మాడుగుల మండల పరిషత్ కార్యాలయంలో ఉన్న స్థూపంపై ఇతర ప్రాంతానికి చెందిన వారి పేర్లు ఉండడం విచారకరం. ఈ నేపథ్యంలో దేశానికి స్వాతంత్రం వచ్చి 75 ఏళ్లు పూర్తయ్యి వజ్రోత్సవాలు జరుపుకుంటున్న తరుణంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వార సులకు సత్కారాలు చేయాలని ఆదేశించిన సందర్భంగా ఈ స్థూపంపై ఉన్న ఇతర ప్రాంతాలకు చెందిన పేర్లను తొలగించి స్థానికంగా ఉన్న సమరయోధుల పేర్లు లిఖించి తగు గౌరవం కల్పించాలని వారి వారసులు కోరుతున్నారు. ఈ విషయంలో ప్రజా ప్రతినిధులు, ఎంపీపీ బి.రామధర్మజా, అధికారులు తగు చొరవ చూపాలని కోరుతున్నారు.

## పలుచోట్ల పశు వ్యాధి నిర్ధారణ పరీక్షలు



**మాడుగుల ఆగస్టు 10 ప్రభాతవార్త**

మాడుగుల మండలంలో బుధవారం మాడుగుల ప్రాంతీయ పశువైద్యాల సహాయ సంచాలకులు డా.బి.చిట్టి నాయుడు ఆధ్వర్యంలో పలు గ్రామాల్లో పశు వ్యాధి నిర్ధారణ కార్యక్రమాలు నిర్వహించారు. నియోజవర్గ పశు వ్యాధి నిర్ధారణ ప్రయోగశాల సిబ్బంది కింతలి కె.వళ్ళాపురం ఔరువాడ గ్రామాలలో పశువులకు వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించి వాటి నమూనాలను విశాఖ విజయవాడ ప్రయోగశాలకు తరలించారు. అలాగే అనారోగ్యంతో ఉన్న పశువులను పరీక్షించి వాటికి మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కెంతలి పశువైద్యాధికారి డా.కె.జయకిరణ్, ల్యాబ్ టెక్నీషియన్ ఆర్వివి కుమారి, పశు సంవర్ధక శాఖ సహాయకులు జి.శ్రీను, గోపాలమిత్ర తదితరులు పాల్గొన్నారు.

## క్రీస్తు మందిరంలో పైలకు సత్కారం

**మాడుగుల ఆగస్టు 10 ప్రభాతవార్త**



మాడుగుల నియోజకవర్గ పరిధిలోగల చీడికాడ మండలం పెదగోగాడ గ్రామంలో బుధవారం జరిగిన క్రీస్తు మందిరం 12వ వార్షికోత్సవ వేడుకల్లో మాడుగుల నియోజకవర్గ తెలుగుదేశం నాయకులు పైలా ప్రసాదరావును ఘనంగా సత్కరించారు. నిర్వాహకుల ఆహ్వానం మేరకు వెళ్లిన పైలాకు క్రీస్తు మందిరం ప్రతినిధులు ఘనంగా ఆహ్వానించి ఆశీర్వచనాలు అందజేసి ప్రత్యేక ప్రార్థన నిర్వహించి సాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో క్రీస్తు మందిరం ప్రతినిధులు కే జాన్ డేవిడ్, జీవన్, సాల్మన్ రాజు, డేవిడ్ పిన్ని, మహిళా యువసేన అధ్యక్షుడు దోగ్గా బలరాం తదితరులు పాల్గొన్నారు.

# ఒక్కటవుతారా..తప్పుకోమంటారా..?

## మాజీ ఎమ్మెల్యే, జిసిసి మాజీ చైర్మన్‌లకు టిడిపి యూత్ అల్టిమేటం?

కొయ్యూరు, ఆగస్టు10, ప్రభాతవార్త





పార్టీలో ఒక్కటైపనిచేసి పార్టీబలోపేతానికి కృషిచేస్తారా?లేక తమనే పార్టీనుండి తప్పుకోమంటారా? అంటూ పాడేరునియోజకవర్గ టిడిపినేతలైన మాజీఎమ్మెల్యే గిడ్డిఈశ్వరి, జిసిసిమాజీచైర్మన్ ఎంవివిప్రసాద్‌లకు ఆ పార్టీలో చురుగ్గా పనిచేస్తున్న యూత్ అల్టిమేటం జారీచేయడానికి సన్నద్ధమవు తున్నట్టు తెలుస్తోంది. కొంతమంది టిడిపిక్రియాశీల యూత్ కార్యకర్తలు ఈ విధంగా అసహనం వ్యక్తంచేస్తున్నారు. పాడేరు అసెంబ్లీనియోజకవర్గానికి సంభధించి రానున్న సార్వత్రిక ఎన్నికలకు సంభధించి టిడిపి టికెట్‌కై మాజీఎమ్మెల్యే, ప్రస్తుత టిడిపినియోజకవర్గ ఇన్‌ఛార్జి గిడ్డిఈశ్వరి, జిసిసిమాజీచైర్మన్ ఎంవివిప్రసాద్‌ల నడుమ పార్టీలో అంతర్గతపోరు సాగుతున్న విషయం విధితమే. ఇటీవల కాలంలో ఈ ఇరువురు నేతలు ఏఒక్క పార్టీకార్యక్రమం కలిసి నిర్వహించలేదు సరికదా, ఏఒక్క వేదికపై కూడా ఇరువురు కలిసి కూర్చోలేదు. మాజీఎమ్మెల్యే గిడ్డిఈశ్వరి నేతృత్వంలో నిర్వహించిన పార్టీకార్యక్రమాలకు ఎంవివిప్రసాద్ వర్గీయులు డుమ్మాకొట్టడం, ఎంవివిప్రసాద్ నేతృత్వంలో జరిగిన కార్యకలాపాలకు గిడ్డిఈశ్వరి వర్గీయులు గైర్హాజరవుతుండటం స్థానికంగా పనిపాటైపోయింది. ఇటీవల మండలకేంద్రంలో నిర్వహించి టిడిపి నియోజకవర్గపార్టీ ప్రతినిధుల సమావేశానికి సైతం ఎంవివిప్రసాద్‌గాని, అతని వర్గీయులుగాని హాజరవలేదు. ఈ సమావేశంలో గైర్హాజర్‌నేతలను ఉద్దేశించి టిడిపిబిసిసెల్ రాష్ట్రఉపాధ్యక్షుడు గోవిందుమాస్టారు కూడా కొన్ని చురకలు అంటించిన విషయం, అటుపై ఎంవివిప్రసాద్ వర్గీయులు కొంతమంది కౌంటర్ ఇవ్వడం జరిగిపోయింది. ఇలా ఈ రెండువర్గాలమధ్య రోజురోజుకూ మనస్పర్థలు పెరుగుతున్నాయి తప్పా, తగ్గే వాతావరణం కనిపించక పోవడంతో పార్టీబలోపేతమే పరమావధిగా పనిచేసే కొంతమంది యూత్‌కార్యకర్తలకు ఇది మింగుడు పడటంలేదు. అధికార వైసిపిని, ప్రభుత్వవైఫల్యాలను ఎండగట్టాల్సిన టిడిపినేతలు వర్గాలుగా విడిపోయి తమలోతామే విమర్శలు, ప్రతివిమర్శలకు దిగడాన్ని టిడిపియూత్ జీర్ణించుకోలేకపోతోంది. ఈ నేపథ్యంలో ఈ ఇద్దరు ప్రధాననేతలు ఒక్కటై ఒకే వేదిక పంచుకునేలా, తద్వారా పార్టీని బలోపేతంచేసేలా, ఆ నేతలపై ప్రతిపాదన తేవాలని, తమ ప్రతిపాదనను ఇరువురునేతలు స్వీకరించకపోయే పక్షంలో తామే పార్టీకార్యకపాలకు దూరంగా ఉండాలని టిడిపియూత్ భావిస్తున్నట్టు విశ్వసనీయంగా తెలుస్తోంది. ఈమేరకు మండలంలోని కొంతమంది టిడిపియూత్ ఇప్పటికే ఈ విషయమై చర్చించుకున్నారు. మరి ఈ యూత్ ప్రతిపాదనను ఈ ఇరువురునేతలు స్వీకరిస్తారో?లేక తిరస్కరిస్తారో? వేచిచూడాల్సిందే

# ఎడతెరిపిలేని వర్షాలు..నిలిచిపోయిన పనిపాట్లు

కొయ్యూరు, ఆగస్టు10, ప్రభాతవార్త



తుఫాన్‌ప్రభావంతో గతనాలుగైదురోజులుగా మండలంలో ఎడతెరిపిలేకుండా వర్షాలు కురుస్తుండటంతో వ్యవసాయపనులు నిలిచిపోయి రైతులు, కూలీలు ఇబ్బందులు పడుతున్నారు. ఈ ఏడాది తుఫాన్‌ప్రభావంతో గతనెల రోజుల క్రితం కురిసిన వర్షాలకారణంగా ఖరీఫ్‌వరిసాగు పనులు ఆలస్యమయ్యాయి. అయితే తుఫాన్‌వర్షాలు ఆగడంతో ఇటీవలే మరలా రైతులు వ్యవసాయపనులు ప్రారంభించారు. అయితే మరలా గతనాలుగైదురోజులుగా తుపాన్‌వర్షాలు కురవడంతో వ్యవసాయపనులు నిలిచిపోయాయి. మండలంలోని పలుగ్రామాల్లోని కాలువలు పొంగిప్రవహించడంతో ప్రజలు రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారు. మండలంలోని వెలగలపాలెంపంచాయితీ, కిత్తాబుకాలువ ఉధృతంగా ప్రవహించడంతో గ్రామస్థులు బాహ్యప్రపంచానికి చేరుకోవడానికి ఇక్కట్లు ఎదుర్కొన్నారు. అలాగే వర్షాలకారణంగా మండలకేంద్రం నిర్మానుష్యంగా మారిపోయింది. ఉద్యోగులు విధులకు హాజరవడానికి ఇబ్బందులు పడుతున్నారు. పలుప్రభుత్వ కార్యాలయాల్లో పనులు చేయించుకోవాల్సిన ప్రజలు వర్షాలకారణంగా అంతరాయం ఏర్పడటంతో విచారం వ్యక్తంచేస్తున్నారు. పాఠశాలలు, కళాశాలలకు చెందిన విద్యార్థులు వర్షాలతో అవస్థలు ఎదుర్కొంటున్నారు. వ్యాపారులు వ్యాపారలావాదేవీలు నిలిచిపోవడంతో నిరాశకు గురవుతున్నారు. ఏదిఏమైనా మొత్తంమీద తుపాన్‌వర్షాల కారణంగా మండలంలో జనజీవనం స్థంభించిపోయింది.

# నెట్ సిగ్నల్ లేక..ఇకెవైసికై ఇక్కట్లు..!

## 'జగనన్న విద్యాకానుక' ఆథెంటికేషన్‌లో జాప్యం

కొయ్యూరు, ఆగస్టు10, ప్రభాతవార్త



ఏజన్సీలోని మారుమూలగ్రామాల్లో నెట్‌సిగ్నల్‌లేక పోవడంతో పలుసంక్షేమపథకాలకు సంభధించి ఇకెవైసి నమోదుకై ఆయాశాఖల సిబ్బంది, ఉపాధ్యాయులు ఇబ్బంది పడుతున్నారు. మండలంలోని బూదరాళ్ల, మఠంభీమవరం, యు.చీడిపాలెం, అంతాడ, డౌనూరు, మూలపేట తదితర పంచాయితీలలోని మారుమూల గ్రామాల్లో ఇప్పటికీ సెల్‌టవర్లులేవు, అలాగే తద్వారా నెట్‌సిగ్నల్ లేదు. అయితే ఇటీవల సచివాలయాలద్వారా రాష్ట్రప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమపథకాలకు సంభంధించి వాలంటీర్లంతా లబ్ధిదారులనుండి ఇకెవైసి నమోదుచేసుకోవాల్సి ఉంది. అలాగే జగనన్న విద్యాకానుకకు సంభంధించి తమపాఠశాలల్లోని విద్యార్థుల తల్లిదండ్రులనుండి ఉపాధ్యాయులు ఆథెంటికేషన్ చేయాల్సి ఉంది. అయితే వీటికి అవసరమైన నెట్‌సిగ్నల్ లేక వీరంతా పడుతున్న ఇబ్బందులు అన్నీ,ఇన్నీకావు. దగ్గరలోని నెట్‌సిగ్నల్‌పాయింట్‌ను వెతుక్కోవడం అక్కడకు లబ్ధిదారులందరినీ తీసుకెళ్లి ఇకెవైసి చేయించడం జరుగుతోంది. ఇక జగనన్న విద్యాకానుకకు సంభంధించి తల్లిదండ్రుల ఆథెంటికేషన్ చేయించడానికి బూదరాళ్ల, ఎం.భీమవరం, యు.చీడిపాలెం పంచాయితీలలోని మారుమూల గ్రామాల్లోని ప్రాథమికపాఠశాలల ఉపాధ్యాయులంతా తల్లిదండ్రులను దగ్గరలోని నెట్‌సిగ్నల్‌పాయింట్‌కు తీసుకెళ్లి ఆథెంటికేషన్ చేయకతప్పడంలేదు. బూదరాళ్ల పంచాయితీ, కునుకూరు ప్రాథమికపాఠశాల ఉపాధ్యాయుడు పి.సత్తిబాబు విద్యాకానుక ఆథెంటికేషన్ కోసం తల్లిదండ్రులను మండలకేంద్రానికి తీసుకువచ్చి ఇకెవైసి చేయాల్సిన పరిస్తితి ఏర్పడింది. మారుమూల గ్రామాల్లో సెల్‌టవర్లు ఏర్పాటుచేస్తామని చెబుతోన్న ఉన్నతాధికారులు ఈ నెట్‌సిగ్నల్‌లేక పడుతున్నపాట్లు గుర్తించాలని పలువురు కోరుతున్నారు.

# కౌలురైతు సంక్షేమంలో భాగమే గుర్తింపు పత్రాలు

గొలుగొండ అగస్టు 10, ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం కౌలురైతును అన్నివిదాల అదుకోనే ఉద్ధేశంతోనే నేడు గుర్తింపు పత్రాలు అందిస్తుదన్నారు. మండల పరిషత్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో కౌలురైతుకు గుర్తింపు పత్రాలను ఎమ్మెల్యే అందజేసారు. గత ప్రభుత్వంలా కాకుండా నేడురైతులతో పాటు సమానంగా కౌలు రైతులకు రైతు భరోసా అందిస్తుదన్నారు. అలాగే ప్రభుత్వం ఏక్కడా రైతులకు అందించే వ్యవసాయ సాగు సాయాన్ని కౌలురైతులకు అందేవిందగా పత్రాలతో గుర్తింపునిచ్చిదన్నారు. అన్ని విదాల సాగు చేయూతగా నిలుస్తు నేడు వ్యవసాయం చేయాలనే ఉద్ధేశాన్ని మరింతగా ప్రేరేపితం చేస్తుదన్నారు. రైతులకు ఇస్తున్న రాయితీలను కౌలుకు సాగుచేస్తున్న రైతులకు అందించిన ఘనత మఖ్యమంత్రి వైఎస్ జగన్‌మెహనరెడ్డిదే అన్నారు. అనతనం కౌలు గుర్తింపు కార్డులు అందించారు. ఈకార్యక్రమంలో జెడ్పిటీసి సుర్ల వెంకటగిరిబాబు,ఎంపిపి గజ్జలపు మణికుమారి,మండల పార్టీ అధ్యక్షుడు లెక్కల సత్యనారాయణ,వైస్ ఎంపిపిలు సుర్ల అదినారాయణ,జక్కు నాగమణి,మండల మహిళా అధ్యక్షురాలు లోచుల సుజాత,యూత్ అధ్యక్షుడు రామకృష్ణనాయుడు,స్ధానిక సర్పంచ్ కసిపల్లి అప్పారావు,ఎంపిటీసి చేపల చినపాప,పిఎసిఎస్ అధ్యక్షుడు కిలపర్తి పెద్దిరాజు,సర్పంచ్‌లు.ఎంపిటీసిలు,డిప్యూటీ తాహాశీల్ధార్ అనందరావు,అర్‌ఐలు హరి,నాగరాజు,సిబ్బంది పాల్గోన్నారు.

# మేజర్ పంచాయితీలో పారిశుధ్యం పనులు

గొలుగొండ అగస్టు 10, ప్రభాతవార్త



పారిశుధ్య కార్మికులు నిరసనతో అగిన పారిశుధ్యం పనులను సర్పంచ్ లోచుల సుజాత అధ్వర్యంలో అర్ధరాత్రి తోగింపు చేపట్టారు. రోడ్లువెంట నిండి ఉన్న వ్యర్ధాలను మంగళవారం రాత్రి ప్రవేటు పనివారిని పురమాయించి అపారశుధ్యాన్ని తొలగించారు. మేజర్ పంచాయితీ కావడంతో నిత్యం కుప్పలు కుప్పలుగా చెత్త పోగవుతుంది. దీంతో దర్గందం భరించయినా కార్మికుల కష్టాలకు ప్రజలు మద్దత్తు తెలుపుతూ నిరసలో బాగసామ్యం అయ్యారు. అయితే ప్రజా అరోగ్యం దృశ్య పంచాయితీ సర్పంచుగా తమ వంతు బాధ్యతను నెరవేర్చుతున్నానని తెలిపారు. అలాగే కార్మికుల నిరసనకు తమ మద్దత్తు ఉందని అయినా ప్రజా అరోగ్యం,స్వచ్ఛభారత్‌కు తమ గ్రామ పంచాయితీ అదర్సంగా నిలవాలని ఉద్ధేశంలో పనులు చేపట్టామని అన్నారు.

# బీజేవైఎం సంఘర్షణ యాత్రకు స్పందన

నక్కపల్లి, ఆగస్టు 10 ప్రభాతవార్త



ఆజాద్ కా అమృత్ మహోత్సవంలో భాగంగా బీజేవైఎం సంఘర్షణ పిలుపు మేరకు నిర్వహించిన యువ సంఘర్షణ ర్యాలీకి నక్కపల్లిలో విశేష స్పందన లభించింది. జాతీయ ఎగ్జిక్యూటివ్ సభ్యులు వంశీయాదవ్ నాయకత్వంలో ప్రారంభమైన ఈ ర్యాలీ శ్రీకాకుళం నుంచి మొదలై నరసన్నపేట, టెక్కలి, విజయనగరం, బొబ్బిలి, పార్వతీపురం, ఎస్.కోట, అరకు, పాడేరు, మాడుగుల, చోడవరం మీదుగా నర్సీపట్నం కలుపుకొని పాయకరావుపేట జాతీయ రహదారి మీదుగా నక్కపల్లికి బుధవారం చేరుకుంది. ఈ ర్యాలీని జిల్లా అధ్యక్షులు ఈగల వెంకటేశ్వరరావు, జిల్లా ఉపాధ్యక్షులు పోలినాటి నానాజీ, ఉత్తరాంధ్ర కిసాన్ కన్వీనర్ పాకలపాటి రవివర్మ, మండల శాఖ అధ్యక్షులు కోసూరి శ్రీను, శ్రీరంగ రమేష్, జ్యోతిబసు, పకుర్తి అప్పలరాజులు స్వాగతం పలికారు. బీజేపీ జిల్లా అధ్యక్షులు గండి సత్యనారాయణ, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు మురళీ వెంకటరమణ, సరూప్, డా.నాగమల్లేశ్వరిలు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ముందుగా డా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి పువ్వుల మాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఇదిలా ఉండగా మాదిగ దండోరా నాయకులు కుమార్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఎస్సీ వర్గీకరణ విషయమై పార్లమెంటులో చట్ట బద్ధత కలిగే విధంగా చర్యలు తీసుకోవాలని, మాదిగ, ఉపకులాల అభివృద్ధికి సహకరించాలని, ఉషమెహ్రా కమిషన్‌లో పొందుపర్చిన విధంగా ముందడుగు వేయాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు.

# 36గంటల సత్యాగ్రహ దీక్షలో అందరూ పాల్గొనాలని పిలుపు

పెదగంట్యాడ,ఆగస్టు10,ప్రభాతవార్త



విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రభుత్వ ర ంగంలో కొనసాగించాలని చేస్తున్న ఉద్యమ కార్యాచరణలో భాగంగా చేపట్టిన 36గంటల సత్యాగ్రహ దీక్షలో పెదగంట్యాడ, గంగవరం, వడ్లపూడి,ఆగనంపూడి నిర్వాశిత గ్రామల ప్రజలు పెద్దఎత్తున పాల్గొనాలని ఉక్కు నిర్వాసితుల కమిటి సభ్యులు పిలుపు నిచ్చారు.బుధవారం పెదగంట్యాడ ఉక్కు కమ్యూనిటి సెంటర్‌లో జరిగిన నిర్వాసితుల సంఘం సమావేశంలో నాయకులు మాట్లాడుతూ ఇప్పటికు 7600 మంది నిర్వాసిత నిరుద్యోగులు ఉపాదికై ఎదురు చూస్తున్నారని తక్షణమే ఉక్కు యాజమాన్యం స్పందించి ఉద్యోగాలు కల్పించాలని డిమాండ్ చేశారు.అదే విధంగా ఆర్‌కార్డు కలిగి ఉన్న నిర్వాసితులకు 50లక్షల నష్టపరిహారం లేదా 500గజాల స్థలం ప్రభుత్వ కేటాయించాలని తీర్మాణం చేశారు.కార్యక్రమంలో నిర్వాసిత నాయకులు పులి వెంకటరమణారెడ్డి,సత్యరావు,మహేశ్వరరెడ్డి,మసేను,యెల్లేటి శ్రీనివాసరావు,మంత్రి శంకర్‌నారాయణ,మార్టుపూడి పరదేశి,తాతారావు, అప్పలరాజు,రమణ, రాము, ముసలయ్య,గోపి, గోవిందరాజులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిపక్షాల ఆందోళన నడుమ16 అంశాలు చిటికెలో ఆమోదం

7వపేజీతరువాయి

పట్టు బట్టా యి. జీవీఎంసీ కమి షనర్ లక్ష్మీశ ఆదేశంతో అదనపు కమిషనర్ డాక్టర యాదగిరి శ్రీనివా సరావు సమాధా నమి చ్చారు. 3,212 గృ హాలు అప్పట్లో నిర్మాణ దశలో వున్నాయని, 14,422 మందికి హామీ పత్రాలిచ్చారని వివరించారు. 33 లేఅవుట్లలో పనులు ప్రారంభించగా.. ఆ తరువాత ఎన్నికలు సాధారణ ఎన్నికలొచ్చాయన్నారు. నవశకం సర్వేలో భాగంగా 43 వేల మేర లబ్దిదారుల్లో 6 స్టెప్స్ చేయడంతో అర్హులైన లబ్దిదారుల సంఖ్య 23 వేల మేరకు వచ్చిందన్నారు. మిగిలిన లబ్దిదారులు అనర్హులుగా అయ్యారని వివరించారు. ఎమ్మెల్యే వెలగపూడి చెబుతున్నట్టు ఒక్క డీడీ కూడా జీవీఎంసీలో లేవన్నారు. ఒకవేళ వున్నట్లు నిరూపిస్తే... అందుకు తాను బాధ్యత వహిస్తానని వివరించారు. డీడీలను వెనక్కి ఇచ్చే నిమిత్తం కమిషనర్ రెండు సార్లు ప్రభుత్వానికి లేఖలు కూడా రాసినట్టు ఈ సందర్భంగా వివరించారు.

### పోడియం ఎదుట ప్రతిపక్షాల ఆందోళన

ప్రోటోకాల్ అంశంతో పాటు డీడీలు సొమ్ము ఎప్పుడిస్తారో సమాధానం చెప్పాలంటూ ప్రతిపక్ష టీడీపీ, జనసేన, బీజేపీ, సీపీఎం, సీపీఐ సభ్యులు మేయర్ పోడియంను చుట్టుముట్టారు. ప్రోటోకాల్ విషయంలో మేయర్, కమిషనర్ చెప్పిన సమాధానం కూడా బాగోలేదంటూ ప్రతిపక్షాలు ఆందోళనకు దిగాయి. మేయర్ డౌన్ డౌన్... వియ్ వాంట్ జస్టిస్ అంటూ ఫ్ల కార్డులు ప్రదర్శించారు. మరోపక్క అజెండాలో అంశాలను చదవాలంటూ మేయర్ గొలగాని అధికారులను ఆదేశించారు. దీంతో కార్యదర్శి విభాగం ఉద్యోగి ఆ అంశాలను చదువుతుండగా... ప్రతిపక్ష సభ్యులు వారితో వాదనకు దిగారు. కార్యదర్శి నల్లనయ్యపై దూసుకొచ్చారు. ఈ సంఘటనను చూస్తున్న కమిషనర్ లక్ష్మీశ తన సీటులో నుంచి లేచి... సంఘటన జరుగుతున్న స్థలానికి చేరుకొని.. అధికారులు మీదుకు దూసుకొనివెళ్లొద్దని, ఎదైనా వుంటే మేయర్ వద్ద చూసుకోవాలని చెప్పడంతో.. ఆ సభ్యులు పోడియం వద్దకు వెళ్లారు. ఇదే సమయంలో అంశాలన్నీ ఆమోదించడం జరిగిపోవడంతో, మేయర్ తన సీట్లో నుంచి లేచి వెళ్లిపోయారు. మేయర్ వెళ్లిపోయే సయమంలో ఆమెను అడ్డుకొనే ప్రయత్నం చేయబోయారు. అయినప్పటికీ... మేయర్ కాస్త ముందుకు వెళ్లడంతో, పోడియం వద్దే ప్రతిపక్షాలు కొంతసేపు ఆందోళనకు దిగారు. మేయర్‌కు వ్యతిరేకంగా కొంతసేపు నినాదాలు సైతం చేశారు. అనంతరం అక్కడ నుంచి నిష్క్రమించి, కమిషనర్ ఛోర్టుకో వద్దకు చేరుకుని, అక్కడ బైఠాయించి ఆందోళనకు దిగి, తరువాత ఎవరిళ్లకు వారి వెళ్లిపోయారు. కాగా, గత ప్రభుత్వం టిడ్కో మోసంపై డిప్యూటీ మేయర్ సతీష్‌తో పాటు పీవీ సురేష్, సాధిక్ తదితరులు సభలో ప్రస్తావించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీలు రవీంద్రబాబు, వరుదు కళ్యాణి, టీడీపీ కార్పొరేటర్లు గంధం శ్రీనివాసరావు, పల్లా శ్రీనివాసరావు, కాకి గోవిందరెడ్డి, లేళ్ళ కోటేశ్వరరావు, చినతల్లి, వైఎస్సార్‌సీపీ నాయకులు వంశీరెడ్డి, తోట పద్మావతి, చెన్నా జానకిరామ్, అల్లు శంకర్, రోహిణి, స్వాతీదాస్, జనసేన కార్పొరేటర్లు మూర్తియాదవ్, వసంతలక్ష్మీ, గోవింద్, బీజేపీ కార్పొరేటర్ కవిత, సీపీఎం, సీపీఐ కార్పొరేటర్లు గంగారావు, స్టాలిన్ తదితరులు పాల్గొన్నారు.

# కైలాష్ సత్యార్థికి గీతం ఫౌండేషన్ అవార్డు

7వపేజీతరువాయి

ప్రపంచంలో బాల కార్మికుల విముక్తి కోసం జరిగిన అతి పెద్ద ఉద్యమాలకు కైలాస్ సత్యార్థి నేతృత్వం వహించారు. కైలాష్ సత్యార్థి చిల్డ్రన్ ్స ఫౌండేషన్ ద్వారా బాలల హక్కులపై నిరంతరం పోరాడుతున్నందకు గాను ప్రతిష్టాత్మక నోబుల్ శాంతి బహుమతి ని 2014లో అందుకున్నారు.

# పాఠశాలల ఫీజుల వివరాలు తెలుసుకోవడం విద్యార్థుల హక్కు

## బాలల హక్కుల కమిషన్ సభ్యులు సీతారాం



విశాఖపట్నం, ఆగస్టు 10, ప్రభాతవార్త

రాష్ట్రంలో అన్ని యాజమాన్యాల పరిధిలో నడుస్తున్న పాఠశాలల ఫీజుల వివరాలను తెలుసుకోవడం విద్యార్థుల హక్కు అని, ఆ వివరాలను నోటీసు బోర్డుల్లో పెట్టే విధంగా జిల్లా విద్యా శాఖాధికారులకు రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ ఛైర్మన్ కేసలి అప్పారావు ఆదేశాలు జారీచేసినట్లు ఆ కమిషన్ సభ్యులు గొండు సీతారాం అన్నారు. బుధవారం నగర పర్యటనలో ఉన్న ఆయన జిల్లా బాలల సంరక్షణ అధికారి సత్యనారాయణ, విద్యాశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ లక్ష్మణరావుల నేతృత్వంలో వివిధ విభాగాల అధికారులతో సీతమ్మధారలో ఎస్‌ఎఫ్‌ఎస్ హై స్కూల్‌ను సందర్శించారు. అక్కడి ప్రిన్సిపాల్ విజయ్, మనోజ్‌లతోనూ, విద్యార్థులతో, వారి తల్లిదండ్రులతో మాట్లాడారు. బాలల హక్కుల పరిరక్షణకు పాఠశాల యాజమాన్యం చేపడుతున్న చర్యలపై అడిగి తెలుసుకున్నారు. అనంతరం సీతారాం మాట్లాడుతూ, రాష్ట్రంలోని గ్రామ స్థాయి నుంచి మెట్రోపాలిటన్ నగరాల్లో ఉన్న అన్ని ప్రయివేటు, కార్పొరేట్ పాఠశాలల నోటీసు బోర్డుల్లో ఫీజుల వివరాల అతికించేలా రాష్ట్ర ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా కమిషనర్ చేపడుతున్న చర్యలకు ఇటు బాలల సమాజం, అటు ప్రజా సంఘాలు పూరి _ స్థాయిలో మద్దతును అందిస్తున్నారన్నారు. ఇదే స్ఫూర్తితో మరింత మంది ముందుకొచ్చి సంబంధిత పాఠశాలల యాజమాన్యాలపై ఒత్తిడి పెంచాలని పిలుపునిచ్చారు. ఈ పర్యటనలో వార్డు సచివాయాల అడ్మిన్ మంజిత్‌రెడ్డి, ఎంఎస్‌కె రజని, తల్లిదండ్రుల సంఘాల ప్రతినిధులు శంకుంతల, ఎల్లయ్య, శేఖర్, డాక్టర్ జగ్గారావు, త్రిమూర్తులు, హరీష్, చినతల్లి, ప్రవీణ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ ఏబిసిడి వర్గీకరణ చేపట్టాలి

చోడవరం ఆగస్టు 10 ప్రభాతవార్త



బిజెపి ఎన్నికల ప్రణాళికలో వాగ్దానం చేసినట్టుగా ఎస్సీ ఏబిసిడి వర్గీకరణకు వెంటనే ఆమోదం తెలపాలని ఎమ్మార్పీఎస్ విజ్ఞప్తి చేస్తుంది. బుధవారం ఎమ్మార్పీఎస్ నాయకులు జిల్లా కలెక్టర్‌ను, జాయింట్ కలెక్టర్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. అధికారులు ఈ విషయాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు పెందుర్తి నియోజకవర్గం ఇన్‌చార్జి ఈ సామ్రాట్ కుమార్, కోడూరు నియోజవర్గం ఇన్‌చార్జి ఎలక మల్లిబాబు తదితరులు పాల్గొన్నారు.

# 28 మంది నిరుద్యోగ యువతకు ఉపాధి

## జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి డా.పి.రోహిణి

పాడేరు, ఆగస్టు 10, ప్రభాతవార్త

నిరుద్యోగ యువత 28 మందికి జిల్లా నైపుణ్య అభివృద్ధి సంస్థ ద్వారా ఉపాధి అవకాశాలు కల్పించామని ఆ సంస్థ జిల్లా అధికారి డా.పి రోహిణి తెలిపారు. మంగళవారం రంపచోడవరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆంధ్రప్రదేశ్ నైపుణ్య అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో స్కిల్ కనెక్ట్ ప్లేస్‌మెంట్ నిర్వహించామన్నారు. ఈ జాబ్ డ్రైవ్ నందు అపోలో ఫార్మసీ, ఎంఎంసి హెల్త్ కేర్ అనే రెండు కంపెనీలు పాల్గొన్నాయని, జాబ్ డ్రైవ్‌లో 44 మంది నిరుద్యోగ యువత పాల్గొన్నారని అందులో 28 మంది ఉద్యోగాలకు ఎంపిక అయ్యారని రోహిణి వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల రంపచోడవరం కంప్యూటర్స్ విభాగాధిపతి ఎం.శివ కుమారి, సీనియర్ అసిస్టెంట్ భరత్, స్కిల్ హబ్ కోఆర్డినేటర్లు, ప్లేస్ మెంట్ ఎగ్జిక్యూటివ్‌లు పాల్గొన్నారు.

# వరద ప్రాంతాల్లో పర్యటించిన కేంద్ర అంతర్గత మంత్రుల బృందం

పాడేరు, ఆగస్టు 10, ప్రభాతవార్త



నేషనల్ డిజాస్టర్ మేనేజ్మెంట్ అథారిటీ ఫైనాన్సియల్ అడ్వైజర్ రవినేష్ కుమార్ టీం లీడర్‌గా గల ఆరుగురు సభ్యుల బృందం మంగళవారం ఏలూరు, అల్లూరి సీతారామరాజు జిల్లాలలో జూలై నెలలో జరిగిన వరద ప్రాంతాల్లో పర్యటించారు. చింతూరు మండలం నిమ్మలగూడెం, కూనవరం మండలం సబరి కొత్తగూడెం, చినరకూరు, కొండరాజుపేట గ్రామాల్లో కూడా బృందం పర్యటించింది. అక్కడ ప్రజలు వరదల ఇబ్బందులు భరించలేమని, ఆర్ అండ్ ఆర్ ప్యాకేజి ఇస్తే వెళ్లిపోతాం అని బృందంకు చెప్పారు. కూనవరం మండలం కొయుగురు వద్ద వరద నీరు ఉన్నందున వెళ్లటానికి వీలు లేక వెను తిరిగారు. కలెక్టర్ సుమిత్ కుమార్ వరద ప్రభావం గురించి బృంద సభ్యులకు వివరించారు. జెసి సూరజ్ గనొరె, చింతూరు పిఒ రామ శేషు పాల్గొన్నారు.

# నిర్మాణపు పనులు వేగవంతం చేయండి

## ఐటిడిఎం పిఓ అర్. గోపాల కృష్ణ ఆదేశం

పాడేరు, ఆగస్టు 10, ప్రభాతవార్త



అధికారులు సమన్వయంతో పని చేసి భవన నిర్మాణపు పనులు వేగవంతం చేయాలని ఐటిడిఎ పిఓ ఆర్.గోపాల కృష్ణ ఆదేశించారు. బుధవారం ఐటిడిఎ వీడియో కాన్ఫరెన్స్ హల్ నుండి 11 మండలాల గిరిజన సంక్షేమ శాఖ, పంచాయితీ రాజ్ ఇంజినీరింగ్ అధికారులు, ఎం.ఈ.వోలు, సహాయ గిరిజన సంక్షేమ అధికారులు, ఎం.పి.డి.ఓలు, సిడి పివోలు, ఉపాధి హామీ అధికారులతో జూమ్ సమావేశం నిర్వహించారు. మనబడి నాడు నేడు, అంగన్వాడీ భవన నిర్మాణాలు, రైతు భరోసా కేంద్రాలు, గ్రామ సచివాలయం భవన నిర్మాణలు, ఉపాధి హామీ పనులు, అమృత్ సరోవర్ పనులు పురోగతిపై సమీక్షించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మనబడి నాడు నేడు అంగన్వాడీ భవన నిర్మాణానికి అవసరమైన బ్యాంక్ ఖాతాలు వెంటనే ప్రారంభించాలని ఆదేశించారు. ప్రభుత్వ ప్రాధాన్యత భవన నిర్మాణ పనులు వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. మనబడి నాడు నేడు, అంగన్వాడీ భవన నిర్మాణం పనులకు ఎం.ఓ.యు పూర్తి చేసి పనులు చేపట్టాలన్నారు. అమృత్ సరోవర్లో 31పనులు మంజూరు చేశామన్నారు. చెరువులను ఆధునీకరణ చేయాలన్నారు. ఏకలవ్య పాఠశాలల పనులు పురోగతిపై ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ ఈఈలు డివిఆర్ ఎం.రాజు, కే.వేణుగోపాల్, డిడి, ఐ.కొండలరావు, పంచాయతీ రాజ్ ఈఈ కే.వేణుగోపాల్, ఉపాధి హామీ ఎపిడి జె.గిరిబాబు తదితరులు పాల్గొన్నారు.

# అగ్నివీర్ ఆర్మీ రిక్రూట్‌మెంట్ ర్యాలీని విజయవంతం చేయాలి: కలెక్టర్

విశాఖపట్నం, ఆగస్టు 10 ప్రభాతవార్త

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అగ్నివీర్ ఆర్మీ రిక్రూట్‌మెంట్ ర్యాలీని విజయవంతం చేసేలా అధికారులందరూ సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.మల్లికార్జున అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ డా.ఏ.మల్లికార్జున, అదనపు పోలీస్ కమీషనర్ సుమిత్ గరుడ్, ఆర్మీ అధికారులతో కలిసి ఇందిరా ప్రియదర్శిని మున్సిపల్ స్టేడియంలో నిర్వహించనున్న అగ్ని వీర్ ఆర్మీ రిక్రూట్‌మెంట్ ర్యాలీ ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 14 నుంచి 31వతేదీ వరకు రిక్రూట్‌మెంట్ జరుగునని తెలిపారు. రిక్రూట్‌మెంట్ ర్యాలీకి అన్ని సదుపాయాలు కల్పించాలని, 24 గంటల పాటు విద్యుత్, నీటి సరఫరా కల్పించాలని అధికారులకు సూచించారు. నగరంలో 18 రోజులపాటు జరిగే అగ్నివీర్ నియామకాలకు సంబంధించి వివిధ జిల్లాల నుంచి హాజరవుతున్న అభ్యర్థులకు, ఆర్మీ అధికారులకు ఎటువంటి లోటుపాట్లు లేకుండా అన్ని ఏర్పాట్లు ప్రణాళిక బద్దంగా చేపట్టాలని ఆదేశించారు. జిల్లాలో ర్యాలీకి వచ్చే అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. స్టేడియం మొత్తం అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. రన్నింగ్ ట్రాక్‌పై నీరు, బురద లేకుండా పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు. అదేవిధంగా స్టేడియం ప్రాగణంలో నిర్వహిస్తున్న మూడు సచివాలయాలను ప్రజలకు ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చేసి పని చేసేటట్లు చూడాలన్నారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి ర్యాలీని విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో హుస్సేన్ సాహెబ్, అర్ అండ్ బి ఎస్.ఇ, సెట్విస్ సీ.ఈ.ఓ నాగేశ్వరరావు, జీవీఎంసీ, పోలీస్ వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# 14న సింగింగ్ సూపర్ స్టార్ గ్రాండ్ ఫినాలే

విశాఖపట్నం, ఆగస్టు 10 ప్రభాతవార్త

ఎంటర్టైన్మెంట్ ఛానల్ జీ తెలుగులో ప్రసారమవుతున్న సరిగమప ది సింగింగ్ సూపర్ స్టార్ ఫిబ్రవరిలో మొదలై ప్రతి ఆదివారం ఎన్నో ప్రదర్శనలను ముందుకు తెచ్చిన ఈ రియాలిటీ షో ఇప్పుడు తుది దశకు చేరుకుంది. ఆగస్టు 14 ఆదివారం ఉదయం 11 గంటలకు ప్రసారమయ్యే ఫినాలే ఎపిసోడ్ లో సరిగమప - ది సింగింగ్ సూపర్ స్టార్ టైటిల్ కో ఫైనల్‌కి చేరుకున్న ఎనిమిది సింగర్స్ యొక్క ప్రదర్శనలతో పాటు ఈ ఫినాలే ఎపిసోడ్ మరెన్నో సర్‌ప్రైజెస్‌తో వీక్షకులకు కనువిందు చేయనుంది. ప్రముఖ గాయని పి.సుశీల, సూపర్ స్టార్స్ నితిన్, క్రితి శెట్టి, శృతి హాసన్ ఈ ఫినాలే సమరానికి ప్రత్యేక అతిథులుగా విచ్చేయనున్నారు.

# నేడు ఆరోగ్యశ్రీ సిబ్బంది విధులు బహిష్కరణ

పెదగంట్యాడ, ఆగస్టు 10, ప్రభాతవార్త

డాక్టర్ వైయస్సార్ ఆరోగ్యశ్రీ పథకంలో పనిచేస్తున్న రాష్ట్రంలో ఉన్న ఆరోగ్యశ్రీ సిబ్బంది అన్ని జిల్లాలలో గురువారం ఆరోగ్యశ్రీ సేవలు బంద్ ప్రకటించారు. ఆరోగ్య శ్రీ ట్రస్ట్ అధికారులతో ఆరోగ్యశ్రీ ఉద్యోగులు,రాష్ట్ర యూనియన్ నాయకులు మధ్య జరిగిన చర్చలు విఫలం అవ్వడంతో గురువారం ఆరోగ్య శ్రీ సేవలు నిలుపుదల చేస్తున్నట్లు స్టేట్ గౌరవ అధ్యక్షుడు సి.హెచ్ గోవింద్, జిల్లా అధ్యక్షుడు అప్పలరాజు తెలిపారు. ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ సిబ్బంది ప్రధాన సమస్యలు అయిన క్యాడర్, కనీస వేతనం, జీవో నెంబర్28 సవరణ,పిహెచ్‌సీలో పనిచేసే ఆరోగ్యమిత్రలను పిహెచ్‌సిలో యధావిధిగా కొనసా గించాలని తదితర అంశాలతో కూడిన చర్చలు విఫలం అవ్వడంతో గురువారం విధులు బహిస్కరిస్తున్నా మన్నారు. రా ష్ట ఆరోగ్యమిత్ర కాంటాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర యంలో గురువారం ఒక్కరోజు జిల్లా పనిచేస్తున్న 130మంది ఆరోగ్యశ్రీ సిబ్బంది ఆరోగ్యశ్రీ సేవలను బహిస్కరిస్తూ డిసి కార్యా లయం వద్ద కూర్చుని గాంధీయవాది పద్దతి నిరసన తెలియజేస్తామన్నారు. జిల్లా అధికారి ఆధ్వర్యంలో కొన్ని ఎమర్జెన్సీ సర్వీసులు మాత్రమే పనిచేస్తాయని వారు తెలిపారు.ప్రభుత్వం సానుకూలంగా ఆరోగ్యశ్రీ సిబ్బంది సమస్యలు పరిష్కరించాలని వారు కోరారు.కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ నాగరాజు, సీనియర్ నాయ కులు దుర్గాప్రసాద్, స్వర్ణ తదితరులు పాల్గొన్నారు.

# వాకింగ్ ట్రాక్ నిర్మాణానికి శంకుస్థాపన

పెదగంట్యాడ, ఆగస్టు10, ప్రభాతవార్త



జీవిఎంసీ 74వవార్డు పరిధి వెంపల్ నగర్‌లో విఎంఆర్‌డిఎ స్థలంలో పార్కు, వాకింగ్ ట్రాక్ నిర్మాణానికి జీవిఎంసీ కార్పొరేటర్ తిప్పల వంశీరెడ్డి ఆధ్వర్యంలో గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి శంకు స్థాపన చేశారు. బుధవారం వెంపల్ నగర్ నందు జరిగిన కార్యక్రమంలో నాగిరెడ్డి పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆహ్లాదకరంగా ఉండేందుకు ఖాళీ ప్రదేశంలో పార్కు,వాకింగ్ ట్రాక్ నిర్మాణానికి ముందుకు వచ్చిన వెంపల్‌నగర్ గ్రామస్తులను ఆయన అభినందించారు. ఈప్రదేశం అంతా చెత్తచెదారాలతో నిండిపోయి ప్రజలకు ఇబ్బంది కలగడంతో కార్పొరేటర్ తిప్పల వంశీరెడ్డి దృష్టికి వెంపల్‌నగర్ గ్రామస్తులు తీసుకొని వెళ్ళి ఆప్రదేశంలో గ్రామస్తులందరూ కలిసి వాకింగ్ కోసం పార్కును ఏర్పాటు చేసుకుంటామని తెలియజేయగా తక్షణమే ఆవిషయాన్ని తన దృష్టికి తీసుకొని రావడం జరిగిందన్నారు. కార్పొరేటర్ తిప్పల వంశీరెడ్డి సహాకారంతో పార్కు ఏర్పాటుకు గ్రామస్తులందరూ ఏర్పాటు చేసుకోవడం ఎంతో ఆనందంగా ఉందని తనవంతు సహాయ సహాకారం అందిస్తానని ఎమ్మెల్యే నాగిరెడ్డి తెలిపారు. జీవిఎంసీ జోనల్ కమీషనర్ పార్కు సుందరీకరణ నిమిత్తం వాకింగ్ ట్రాక్ చుట్టూ జీవిఎంసీ తరుపున మొక్కలను అందిస్తామని తెలియజేశారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే చింతలపూడి వెంకటరామయ్య, 73వవార్డు కార్పొరేటర్ భూపతి సుజాత, న్యూపోర్టు సిఐ రాము, జోనల్ కమీషనర్ పోందూరు సింహాచలం, గ్రామసభ్యులు బాబురావు, కొండబాబు, గల్లా శంకర్‌సాయిరామ్, గణేష్, రామారావు, పైడిరాజు, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర అధ్యక్షులు సోమువీర్రాజును కలిసిన గాజువాక బిజెపి నేతలు



గాజువాక, ఆగష్టు10, ప్రభాతవార్త

బిజెపి రాష్ట్ర అధ్యక్షులు సోము వీర్రాజుని విశాఖలో మర్యాదపూర్వకంగా గాజువాక బిజెపి కో-ఆర్డినేటర్ కరణంరెడ్డి నర్సింగరావు, ఎన్ఎఫ్‌డీబీ డైరక్టర్ సిరసపల్లి నూకరాజు, నాయకులు గూ టూరు శంకరరావు, రోహిని, భువనేశ్వరి, కట్టా పద్మ, పుష్పలత, గీతాసింగ్, నాగేశ్వరరావు, శ్రీరామ్మూర్తి, రాంబాబు తదితరులు కలిశారు. ఇటీవల ఢిల్లీ వెళ్లి తూర్పుకాపుల సమస్యలపై కేంద్ర మంత్రికి రాజ్య సభ ఎంపీ జీవీఎల్ నరసింహరావుకి వినతిపత్రం ఇచ్చామని కెఎన్ఆర్ చెప్పగా సోమువీర్రాజు కెఎన్ఆర్‌ను అభినందించారు.

# ప్రసన్నగిరిపై మరోమారు హుండీని కొల్లగొట్టిన దుండగులు

గాజువాక, ఆగష్టు10, ప్రభాతవార్త.



భెల్ కూడలి వద్ద గల ప్రసన్నగిరి శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయంలో మంగళవారం మద్యాహ్నం రెండు గంటల సమయంలో హుండీని దుండగులు కొల్లగొట్టారు. హుండీలో సుమారు 70వేల రుపాయల వరుకు ఉంటుందని అంచనా. పదే పదే ఈ ఆలయంలోనే చోరీలు ఎందుకు జరుగుతున్నాయి అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. తరుచుగా ఈ ఆలయంలో చోరీలు జరుగుతుండడంతో భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సీసీ కెమారాలు ఉన్నా దొంగలు ఎలా తప్పించుకుంటున్నారు అంటూ ప్రశ్నిస్తున్నారు. గాజువాక క్రైం సీఐ సూర్యనారాయణ, ఎస్ఐ భాస్కర్‌రావు ఆధ్వర్యంలో కేసు దర్యాప్తు చేస్తున్నారు.

# కరాళ చందన సమర్పణకు సన్నాహాలు



సింహచలంప్రభాతవార్త –

శ్రీవరహాలక్ష్మినృసింహస్వామివారి దేవాలయంలో కరాళ చందన సమర్పణకు సన్నాహలు జరుగుతున్నాయి. వైశాఖ శుద్ధ తదియ ,వైశాఖ ,జ్యేష్ట ,ఆషాడ పున్నమిలో సింహచలేశునికి నాలుగు విడతలుగా మూడేసి మణుగులు గంధాన్ని సమర్పించిన విషయం తెలిసిందే .శ్రావణ పున్నమినాడు మూలవిరాట్ కి అలంకరణగా కరాళ చందనాన్ని సమర్పించడం సంప్రదాయంగా వస్తోంది. ఈ నేపద్యంలోనే గందాన్ని అరగదీశారు. పున్నమినాడు తెల్లవారు జామున సుప్రాతసేవతో అర్చకులు స్వామివారిని మెల్కొలిపి చందనాన్ని అలంకరిచనున్నారు. కాగా పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యుడు పిజివిఆర్. నాయుడు (గణబాబు) స్వామివారిని దర్శించుకుని పూజలు చేయించుకున్నారు. తన కుమారుడి నిశ్చితార్థం వేడుక నేపథ్యంలో తమ ఇలవేల్పు దైవమైన అప్పన్నస్వామి ఆశీస్సులు కోరినట్టు ఎమ్మెల్యే చెప్పారు. దేవస్థానం అధికారలు ఎమ్మెల్యే కి ఆలయ మర్యాదలు చేశారు.

# కొత్తూరులో గడపగడపకు మన ప్రభుత్వం

**యలమంచిలి శాసన సభ్యులు కన్నబాబు**




ఎలమంచిలి, ఆగస్టు 10, ప్రభాతవార్త

రాంబిల్లి మండలం మావిడాడ సచివాలయం కొత్తూరు గ్రామంలో శాసన సభ్యులు యు వి రమణమూర్తిరాజు (కన్నబాబు) మరియు మాజీ డిసిసిబి చైర్మన్ యు.సుకుమార్ వర్మ (తేజ) గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో బుధవారం పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో ప్రతి ఇంటికి తిరుగుతూ జగనన్న మూడేళ్ల పాలనలో వారి కుటుంబాలకి అందిన లబ్ధి గురించి వివరించారు. గ్రామ ప్రజలు ప్రభుత్వం ఇస్తున్న సంక్షేమ పథకాల ద్వారా సంతృప్తిగా ఉన్నామని తెలియజేశారు. గ్రామంలో కొంతమంది ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి పలు సమస్యలను తీసుకువచ్చిన వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈకార్యరకమంలో ఎలమంచిలి నియోజకవర్గం ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అతిత్వరలో పాస్టర్స్‌కు గౌరవ వేతనం లభ్యం

**క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ జాన్‌వెస్లీ వెల్లడి**

అల్లిపురం, ఆగస్టు 10, ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి ప్రజాసంకల్పయాత్రలో క్రైస్తవులకు ఇచ్చిన హామీ మేరకు బుధవారం అర్హులైన పాస్టర్స్‌కు అందరికీ గౌరవవేతనం ఇచ్చే విధంగా జీవో ఇవ్వడం జరిగింది. ఒక్కక్క పాస్టర్ కు నెలకు 5వేల రూపాయులు గౌరవవేతనం చొప్పున మొత్తం 5,196మంది పాస్టర్స్‌కి ఈ వేతనం ఇవ్వనున్నారని ఆంధ్రప్రదేశ్ క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ జాన్‌వెస్లీ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆగస్టు 2022 నుంచి మార్చి 2023 ఆర్ధిక సంవత్సరం కొరకు 20,78,40,000 గ్రాంట్ చేయడం జరిగిందన్నారు. త్వరలోనే ఈ గౌరవ వేతనాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి, రాష్ట్ర మంత్రి అహ్మద్ భాషా ఆద్వర్యంలో అర్హులైన పాస్టర్స్‌కి అందజేయడం జరుగుతుందన్నారు. ఈ విషయమై ఆంధ్రప్రదేశ్ లోని క్రైస్తవులందరూ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి కృతజ్ఞతలు తెలియజేస్తూ తమ సంతోషాన్ని, హర్షాన్ని వ్యక్తం చేస్తున్నారన్నారు. తనకి కూడా ఇటువంటి బహుత్తర కార్యక్రమం చేసే అవకాశం రావటం చాలా ఆనందంగా వుందని, రాష్ట్ర ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.

# ఇంధనం అప్పుగా ఇచ్చి రెపోస్ పే ప్రారంభం

అల్లిపురం, ఆగస్టు 10, ప్రభాతవార్త

కేంద్రాన్ని అప్పుగా ఇచ్చే కాన్సెప్ట్ రెపోస్ పేను అందుబాటులోకి తీసుకొచ్చినట్టు రెపోస్ ప్రాంతీయ ప్రతినిధి వెల్లడించారు. ఫిన్టెక్ ప్లాట్ఫామ్ అయినటువంటి రెపోస్ తన టెక్నాలజీ టూల్ అయిన డేటమ్ ద్వారా ఈ ఇంధన సరఫరా కార్యక్రమాన్ని సరికొత్తగా మొదలుపెట్టిందన్నారు. సాంకేతికతతో ఇంధన సరఫరా కార్యక్రమంగా రెపోస్ పే నిలుస్తుందన్నారు. రెపోస్ పే నిలుస్తుందన్నారు. రెపోస్ ప్రధాన లక్ష్యం ఒక్కటే నని డేటమ్ ద్వారా ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఇంధనాన్ని ఇబ్బందులు లేకుండా ఇంధనాన్ని ప్రస్తుతానికి డీజిల్ డోర్ డెలివరీ చేయడం భారతదేశం పర్యావరణ వ్యవస్థను మరింత మెరుగుపర్చడంలో కీలకపాత్ర పోషించాల్సి ఉందన్నారు. రెపో యొక్క నిబద్ధత దీనిద్వారా మరోసారి రుజువైందని టెక్నాలజీ సాయంతో ఇప్పుడు వినియోగదారుల ఇంటి వద్దకే అన్ని రకాల ఇంధనాన్ని పంపే వ్యవహారాన్ని మరింత సులభతరం చేసిందని దీనిద్వారా దేశ ఆర్థిక ప్రగతికి కూడా రరెపోస్ కట్టుబడి ఉందనే విషయం కూడా మరోసారి చెప్పకునే చెప్పిందని తెలిపారు.

# స్కిల్ హబ్స్ ద్వారా ఉచిత శిక్షణ, ఉపాధి

నర్సీపట్నం, ఆగస్టు 10, ప్రభాతవార్త

ఏపీ రాష్ట్ర నైనుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఉద్యోగ కల్పనలో భాగంగా విశాఖలో కంచరపాలెం, గవర్నమెంట్ పాలిటెక్నిక్ కాలేజీలో వున్న నైపుణ్యాభివృద్ధి జిల్లా కార్యాలయంలో వున్న స్కిల్‌హబ్‌లో ఆగస్టు 15వ తేదీ నుంచి స్కిల్ హబ్స్ ద్వారా నిరుద్యోగ యువతీ యువకులకు శిక్షణ ఇచ్చి అనంతరం ప్రముఖ ప్రైవేటు సంస్థలలో ఉద్యోగం కల్పించడం జరుగుతుందని జిల్లా అధికారి సాయికృష్ణ చైతన్య తెలిపారు. జిల్లాలో ఐటీఐ (ఎలక్ట్రికల్, మెకానికల్) మరియు డిప్లమాలో ఎలక్రికల్, మెకానికల్ ఉత్తీర్ణత కలిగి మరియు ఆసక్తిగల 18-27సంవత్సరాల యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి యు.సాయికృష్ణ చైతన్య తెలిపారు. యువతకు ఎలక్ట్రికల్ వెహికల్ మెంటెనెన్స్ మరియు సర్వీస్ టెక్నీషియన్ కోర్సులలో ఉచిత శిక్షణ ఇచ్చి ఉపాధి కల్పిస్తారని తెలిపారు. ఆసక్తిగల అభ్యర్థులు లక్ష్మీని 7287069457 నెంబరులో సంప్రదించి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలియజేశారు. అభ్యర్థులు ఈనెల 13వ తేదీన రెస్యూమ్, ఎడ్యుకేషనల్ డాకుమెంట్స్, ఆధార్‌కార్డు, రెండు పాస్‌పోర్ట్ ఫొటోస్‌తో ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీలో వున్న స్కిల్ డెవలప్మెంట్ కార్యాలయానికి హాజరు కావలసిందిగా కోరారు. యువకులకు బస్ పాస్ సదుపాయం కూడా కల్పించడం జరుగుతుందన్నారు.

# బాలయ్య చిత్రకథకు అప్పన్న పూజలు

**దర్శకుడు అనిల్ రావిపూడి**

సింహచలంప్రభాతవార్త –



నందమూరి అగ్రహీరో బాలకృష్ణతో దర్శకుడు అనిల్‌రావి పూడి తెరకెక్కించనున్న నూతన చిత్రకథ కు బుధవారం సింహచలేశుని సన్నిధిలో సంప్రదాయ పూజలు జరిగాయి .దర్శకుడు రావి పూడి స్వయంగా వచ్చి అప్పన్న సన్నిధిలో కథా ప్రతులను ఉంచి అర్చన చేయించారు. కప్పస్థంభం ఆలింగనం చేసుకుని స్వామివారిని ప్రార్థించుకున్నారు. స్థానిక కార్పోరేటర్ పిసిని .వరహనరసింహం ,బాలకృష్ణ అభిమానుల దర్శకుడు రావిపూడి వెంట ఉన్నారు.

# సెబీ వద్ద డీఆర్‌హెచ్‌పీ సమర్పించిన ఫిన్‌కేర్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్

అల్లిపురం, ఆగస్టు 10, ప్రభాతవార్త

డిజిటల్ ఫస్ట్ ఎస్ఎఫ్‌బీ ఫిన్‌కేర్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ తమ ఐపీఓ కోసం డీఆర్‌హెచ్‌పీని సెబీ వద్ద సమర్పించింది. తమ తోలి పబ్లిక్ ఆఫరింగ్ ద్వారా 10రూపాయల ముఖ విలువ కలిగిన ఈక్విటీ షేర్లను జారీ చేసి 625కోట్ల రూపాయలను సమీకరించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ ఆఫర్‌లో భాగంగా 17,000,000 ఈక్విటీ షేర్లను ప్రమోటర్లు ఇన్వెస్టర్ సెల్లింగ్ షేర్ హోల్డర్లు విక్రయాలకు అందుబాటులో ఉంచనున్నారు. ఈఐపీఓ ద్వారా సమీకరించిన మొత్తాలను బ్యాంక్ టియర్ 1 క్యాపిటల్ బేస్ విస్తరించడంతో పాటుగా బ్యాంక్ భవిష్యత్ మూలధన అవసరాలను తీర్చుకోవడం, బ్యాంక్ ఆస్తుల వృద్ధిని చేసుకోవడం అంటే ఋణాలు/అడ్వాన్స్‌లు పెట్టుబడుల కోసం వినియోగించనుంది. దీనితో పాటుగా ఆర్‌బీఐ నిర్ధేశించిన క్యాపిటల్ ఎడెక్యుసీ అవసరాల కోసం కూడా వినియోగించనున్నారు.

# గ్రావెల్ క్వారీ, రఫ్ స్టోన్ తవ్వకాలపై ప్రజాభిప్రాయ సేకరణ

**నియమ నిబంధనల మేర మాత్రమే తవ్వకాలు చేపడతాం**

**పంట పొలాలు, పక్షాదులకు హాని జరగనివ్వం : దరఖాస్తుదారుడైన మైనింగ్ ఓనర్ ముదునూరు రామరాజు**

విశాఖపట్నం, ఆగస్టు 10, ప్రభాతవార్త

పర్యావరణ నిబంధనలు, ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారమే గ్రావెల్ క్వారీ, రఫ్ స్టోన్ తవ్వకాల కోసం దరఖాస్తు చేసుకున్నట్టు మైనింగ్ ఓనర్ ముదునూరు రామరాజు పేర్కొన్నారు. గ్రావెల్, రఫ్ స్టోన్ తవ్వకాల కోసం బుధవారం నిర్వహించిన ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమంలో మైనింగ్ ఓనర్ రామరాజు పాల్గొని పలు అంశాలపై తన అభిప్రాయాలను తెలియజేశారు. ఆనందపురం మండలం తుర్లవాడ గ్రామంలో సర్వే నెంబర్ 211లో 23.76 హెక్టార్లు, సర్వే నెంబర్ 212లో 23.76 హెక్టార్ల భూమిలో గ్రావెల్ క్వారీ తవ్వకాల కోసం తుర్లవాడ గ్రామంలోని జడ్పీ హైస్కూల్‌లో నిర్వహించిన ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమానికి జిల్లా రెవెన్యూ అధికారి(డీఆర్ఓ) శ్రీనివాసమూర్తి, జిల్లా పర్యావరణ ఇంజనీరు సుదర్శన్ నాయకత్వం వహించారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, పర్యావరణంపై పలువురు, పెద్ద ఎత్తున గ్రామ ప్రజలు పాల్గొన్నారు. గ్రామంలో గ్రావెల్ తవ్వకాలపై పలు అనుమానాలు, సందేహాలను వెలబుచ్చుతూ, పలువురు పేర్కొన్న అంశాలపై మైనింగ్ ఓనర్ రామరాజు, ఆయన తరుపున కన్సల్టెన్సీ సుదీర్ఘంగా అభిప్రాయాలను తెలియజేశారు. గ్రామ ప్రజలు భిన్నాభిప్రాయాలను వెల్లబుచ్చారు. పలు అనుమానాలు వ్యక్తం చేయడం జరిగింది. ఈ అనుమానాలను నివృత్తి చేసేందుకు రామరాజు ప్రయత్నించారు. సుమారు రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వ స్థాయిలో 20 కమిటీలచే అనుమతులు పొందడమే కాకుండా, మైనింగ్ ప్లాను పొందినట్లు రామరాజు తెలియజేశారు. గ్రావెల్ తవ్వకాలు కేవలం గ్రౌండ్ లెవెల్ వరకే జరుపుతామని, 200 అడుగుల లోతు వరకు మైనింగ్ జరపమన్నారు. కొందరు చేస్తున్న ఆరోపణలు పూర్తి అబద్ధమని రామరాజు పేర్కొన్నారు. పంట పొలాలు, పక్షాదులకు ఎక్కడా హాని జరగనివ్వమని, మైనింగ్ మొత్తం స్వీయ నిర్వహణలో చేపడతామన్నారు. ఎక్కడా పర్యావరణానికి ఆటంకం జరగదని రామరాజు స్పష్టంచేశారు. గ్రావెల్ తవ్వకాల్లో తమ సంస్థకు అపార అనుభవం ఉందని, ఎక్కడ వ్యాపారం చేసినా ప్రజలతో ఇబ్బంది లేకుండా, అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నామని చెప్పారు. ప్రభుత్వ కార్యక్రమాలతో పాటు వినియోగదారులకు గ్రావెల్ సరఫరా చేయాలనే ఉద్దేశ్యంతోనే ప్రభుత్వం తవ్వకాల కోసం అనుమతి ఇచ్చినట్లు వివరించారు. గ్రామంలో ప్రజలందరి సహకారంతో గ్రావెల్ తవ్వకాల జరిపి, గ్రామ అభివృద్ధిలో మావంతు సహకారం అందిస్తానమి రామరాజు తెలిపారు.

# స్కాలర్‌షిప్‌లు అందజేసిన కార్పొరేటర్ గుడివాడ అనూష

గాజువాక, ఆగష్టు10, ప్రభాతవార్త.



జీవీఎంసీ 68వ వార్డు అక్కిరెడ్డిపాలెంలో కెనరా బ్యాంక్ విద్యా జ్యోతి స్కీం సౌజ న్యంతో 5వ తరగతి నుండి 10వ తరగతి వరుకు చదువుతున్న ఎస్సీ, ఎస్టీ విద్యార్థు లకు స్కాలర్‌షిప్ చెక్‌లను బుధవారం స్టాం డింగ్ కమిటీ సభ్యులు, వార్డు కార్పొరేటర్ గుడివాడ అనూష చేతుల మీదుగా అంద జేశారు. కార్యక్రమంలో కెనరాబ్యాంక్ మేనేజర్ రాజేశ్వరి, పాఠశాల సిబ్బంది, సీఓ సుధారాణి, ఆర్పీలు, విద్యార్థులు పాల్గొన్నారు.

# 59వ వార్డులో హర్ ఘర్ తిరంగా




గాజువాక, ఆగష్టు10, ప్రభాతవార్త.

జీవీఎంసీ 59వ వార్డులో ములగాడ హౌసింగ్ కాలనీలో సచివాలయం సిబ్బంది, వాలంటీర్లతో కలిసి ఇంటింటికి జాతీయ జెండాలును ఆ వార్డు వైసీపీ అధ్యక్షులు పుర్రె సురేష్ యాదవ్ పంపిణీ చేశారు. హర్ ఘర్ తిరంఘా కార్యక్రమంలో భాగంగా జెండాలను పంపిణీ చేసామని సురేష్ తెలిపారు. కార్యక్రమంలో 331అడ్మిన్ సుధీర్, వెల్ఫేర్ సెక్రటరీ ప్రసాద్, వాలంటీర్లు, నాయకులు రాజు, రాము తదితరులు పాల్గొన్నారు.

# త్రివర్ణ పతాకాల ఉచిత పంపిణీ

**యువకుల నుంచి విశేష స్పందన**

పాడేరు, ఆగస్టు10, ప్రభాతవార్త



భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు కావస్తున్న సందర్భంగా భారత ప్రధాని నరేంద్రమోదీ ఆగస్టు 15వతేదీన ప్రతీ ఇంటిపై భారతీయ జాతీయ జెండా త్రివర్ణ పతకం ఎగురవేయాలని అలాగే సెల్‌ఫోన్‌లలో ప్రొఫైల్‌లో జాతీయజెండాను ఉంచాలని పిలుపు నివ్వడంతో భారతీయుల నుంచి మంచి స్పందనే లభిస్తుంది. ప్రతీ ఒక్క సెల్ ఫోన్‌లలో త్రివర్ణపతాకం ప్రొఫైల్‌గా పెడుతున్నారు. అలాగే స్వాతంత్ర్య సమర యోధుల త్యాగాలను స్మరిస్తూ ప్రతీఇంటిపైత్రివర్ణ పతాకాన్ని ఎగురవేయాలని ప్రధాని పిలుపుతో ప్రజలు తమ తమ ఇళ్లపై త్రివర్ణ పతకాన్ని ఎగురవేయడానికి సిద్ధం అవుతున్నారు. ఇదిలా ఉండగా సిఆర్‌పిఎఫ్ చెందిన పోలీసులు బుధవారం పాడేరు పట్టణంలో భారతజాతీయజెండా త్రివర్ణపతాకాలను ఉచితంగా పంపిణీ చేసారు. ద్విచక్రవాహనదారులకు, జీపులు, కార్లకు, అలాగే పట్టణంలో ఉన్న పలుదుకాణాలకు, షాపులకు సిఆర్‌పిఎఫ్ బలగాలు జాతీయ జెండాను పంపిణీ చేసారు. సిఆర్‌పిఎఫ్ పోలీసులు ఉచితంగా పంపిణీ చేస్తున్న జాతీయ జెండాలను తీసుకోవడానికి పట్టణంలో ఉన్న యువత ఎగబడ్డారు. సిఆర్‌పిఎఫ్ బలగాలు జెండాలు పంపిణీకి అనూహ్య స్పందన వచ్చింది.

# పాడేరులో జిల్లా స్థాయి ఉపాధ్యాయుల శిక్షణ

పాడేరు, ఆగస్టు10, ప్రభాతవార్త:



జిల్లా స్థాయిలో పాడేరు పిఎంఆర్‌సి భవనంలో తొమ్మిది రోజులపాటు పరిశీలన ఉపాధ్యాయని పాఠ్యాంశాల బోధన విద్యార్థుల అవగాహన కోసం శిక్షణా తరగతులు బుధవారం నుంచి ప్రారంభం అయ్యాయి. ఈ శిక్షణ కార్యక్రమాన్ని అల్లూరి జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ రమేష్ ముఖ్యఅతిధిగా హాజరైప్రారంభించారు. అజాద్‌కా అమృత్ మహోత్సవాల్లో భాగంగా స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరిస్తూ ప్రతీ ఇంటిపై జాతీయ జెండాను అ ఎగురవేసి దేశభక్తిని పెంపొందాలని జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ రమేష్ పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో మాస్టర్ ట్రైనీలు ఎస్.త్రినాధరావు, ఆర్.బాబ్జీ హెచ్‌ఎంలు, సిఆర్‌పిలు పాల్గొన్నారు.

# పాడేరు సబ్‌ట్రెజరీ కార్యాలయం వద్ద రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం ధర్నా



పాడేరు, ఆగస్టు 10, ప్రభాతవార్త:

ఉపాధ్యాయుల పిఎఫ్, జిఐఎస్, ఎపిజిఎల్ఐ తుది చెల్లింపులు పాక్షిక ఉపసంహరణ బిల్లులు మంజూరులో తీవ్ర జాప్యం విచారణ కోరుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఖజానా కార్యాలయాలు వద్ద ధర్నాకు రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం పిలుపు నివ్వడంతో బుధవారం అల్లూరి జిల్లా పాడేరు సబ్‌ట్రెజరీ కార్యాలయం వద్ద అల్లూరిజిల్లా ఉపాధ్యాయ సంఘం నాయకులు ధర్నా నిర్వహించారు. ధర్నా అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని ట్రెజరీఅధికారులకు అందజేసారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రఉపాధ్యాయ సంఘం అల్లూరిజిల్లా ప్రతినిధులు గిడ్డి వరలక్ష్మి, డి.కొండలరావు, ఎస్.కోటేశ్వరరావు, ఎం.వీర్రాజు, ఆర్.గణేశ్వరరావు, ఎల్.అనీల్‌కుమార్, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# వైకాపా శ్రేణుల సంబరాలు

ఎస్.రాయవరం, ఆగస్టు 10 ప్రభాతవార్త



పాయకరావుపేట ఎమ్మెల్యే గొల్ల బాబూరావు పుట్టిన రోజు సందర్భంగా మండలంలో వైకాపా శ్రేణులు సంబరాలు చేసుకున్నారు. అడ్డరోడులోని క్యాంపు కార్యాల యానికి వెళి శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు నక్కప్లి మండలం నుంచి మాజీ ఎంపీపీ బొల్లం బాబ్జీ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, ఎంపీటీసీ బచ్చల రాజు, కోమర్తి బాబురావు, బొల్లం రమణలతో పాటు పలువురు ఎమ్మెల్యే బాబూరావును ఘనంగా సత్కరించారు. ఇదిలా ఉండగా మండలంలోని పలువురు ఉద్యోగులు కూడా ఎమ్మెల్యేను పుట్టినరోజు సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో వైకాపా నాయకులు శీరం నర్సింహమూర్తి లొడగల చంద్రరావు, గొర్ల బాబూరావు, జనపరెడ్డి శేషారత్నం, యలమంచిలి తాతబాబు, గొర్ల నాగఅప్పలరాజు, సూరకాసుల గోవిందు, అల్లు పార్వతి, రమణి, నల్లల రామకృష్ణ, పల్లా చిన్నబ్బాయి, కిల్లాడ కృష్ణలు ఉన్నారు.

# పాఠశాలల్లో సందడి


నక్కపల్లి, ఆగస్టు 10 ప్రభాతవార్త



అజాద్‌కా అమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా హర్ ఘర్ తిరంగాలో భాగంగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండలంలోని ఎలిమెంటరీ హైస్కూళ్లలో ఎంఇవో డివిడి ప్రసాదు ఆధ్వర్యంలో విద్యార్థులకు ఏర్పాటు వివిధ పోటీలతో సందడి వాతావరణం నెలకొంది. ఈ మేరకు ఉద్ధండపురం, వేంపాడు హైస్కూళ్లలో విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు, వివిధ రకాలుగా స్వాతంత్ర్య దినోత్సవానికి సంబంధించి వేషధారణతో పలు ప్రదర్శనలు ఇచ్చారు. ఈన ప్రదర్శనలు విశేషంగా ఆకట్టుకున్నాయి. హెచ్‌ఎంలు కోడి శ్రీనివాస్‌రావు, భవాని, బి.పుష్పరాగం, వి.నూకరాజులు ఉన్నారు.

# గీతంలో స్మార్ట్ ఐడియా థాన్-2022 ప్రారంభం

రుషికొండ, ఆగస్టు 10, ప్రభాతవార్త



జాతీయ స్థాయిలో నూతన ఆలోచనలను ప్రోత్సహించడానికి గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం వెంచర్ డెవలప్‌మెంట్ సెంటర్ (విడిసి) స్టార్టప్ ఇండియా, ఇన్‌వెస్ట్ ఇండియా సంయుక్తంగా నిర్వహిస్తున్న స్మార్ట్ ఐడియాథాన్- 2022 పోటీలు బుధవారం వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన ఔత్సాహికుల సమక్షంలో ఘనంగా ప్రారంభం అయ్యాయి. ముఖ్యఅతిధిగా హజరైన గీతం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ దయానంద సిద్ధవట్టం మాట్లాడుతూ ప్రపంచంలో అత్యధికంగా యువజనుల సంఖ్య భారతదేశంలో అధికంగా ఉందని సరైన విధంగా యువశక్తిని ఉపయోగించుకుని భవిష్యత్తులో విజ్ఞాన భారతాన్ని ఆవిష్కరించాలన్నారు. శాస్త్ర విజ్ఞానంలో దేశం సాధిస్తున్న విజయాలకు నూతన ఆవిష్కరణల ద్వారా యువత ఊపిరి ఊదాలన్నారు. పరిశోధన ఫలితాలను సాంకేతిక పరిజ్ఞానంతో అనుసందానం చేసే విధంగా గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో బయోనెస్ట్‌ను నెలకొల్పే ప్రతిపాధన ఉందన్నారు. వివిధ శాస్త్ర విభాగాల మద్య సమన్వయంతో నూతన ఆవిష్కరణలు సాధ్యం అన్నారు. ఈసందర్భంగా పాల నుంచి వివిధ ఉత్పత్తులు అభివృద్ధి చేయడంలో నూతన ఆలోచనలు ఏ విధంగా సామాజానికి ఉపయోగపడింది వివరించారు. గీతం విడిసి ద్వారా రానున్న రోజులలో స్టార్టప్ పెద్ద సంఖ్యలో ఏర్పాటు కాగలవన్న ఆకాంక్షను వ్యక్తం చేశారు. గీతం అధ్యక్షుడు ఎమ్.శ్రీభరత్ మాట్లాడుతూ స్టార్టప్‌లను విజయవంతంగా నడిపించడంలో ఎదురయ్యే సవాళ్ళను యువత సమర్థంగా ఎదుర్కొవాలని స్వల్ప కాలిక ఇబ్బందులను అదిగమించే విధంగా తమను తాము సిద్ధం చేసుకోవాని పిలుపునిచ్చారు. నిజాయితీ తో జీవితంలో ఎదిగిన వారిని మాత్రమే ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. స్మార్ట్ ఐడియాథాన్ 22 కన్వీనర్ మహేష్ వారియర్ పోటీలలో 1200పైగా వివిధ రాష్ట్రాలకు చెందిన జట్లు తమ ప్రాజెక్టులను సమర్పించగా 32జట్లును సెమీఫైనల్స్‌ను ఎంపిక చేసినట్లు తెలిపారు. ఆగస్టు 11వ తేదీన జరిగే ఫైనల్స్ లో విజేతను ఎంపిక చేస్తామని తెలిపారు. స్మార్ట్ ఐడియాథాన్-2022 పోటీలలో విజేతలకు నగదు బహుమతితో పాటు అమెరికాలోని నార్త్ ఈస్ట్రర్న్ యూనివర్సిటీలో జరిగే ప్రత్యేక శిక్షణకు పంపడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో గీతం కేంపస్ లైఫ్ ప్రో వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వై.గౌతమ్‌రావు, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డి గుణశేఖరన్, ఛీఫ్ ఇన్నోవేషన్ ఆఫీసర్ క్రిష్, విడిసి డైరెక్టర్ ప్రొఫెసర్ రాజా పి పప్పు తదితరులు పాల్గొన్నారు. స్మార్ట్ ఐడియాథాన్ ప్రారంభ సందర్భంగా స్టార్టప్‌లను ఏర్పాటు చేసి విజయవంతంగా నిర్వహిస్తున్న ప్రముఖుల ప్రసంగాలను ఏర్పాటు చేశారు. స్కాపిక్ సహ వ్యవస్థాపకుడు అజయ్ పొన్నా వెంకటేష్, క్యాబ్ దోస్త్ సహ వ్యవస్థాపకురాలు యమునశాస్త్రి, స్టోన్ సోప్ సహ వ్యవస్థాపకురాలు మాలినీ పర్‌మార్ తమ ఎదుగుదలను గూర్చి వివరించారు.

# ఘనంగా పాంటాలూన్స్ 25వ వార్షికోత్సవం

అల్లిపురం, ఆగస్టు 10, ప్రభాతవార్త

పాంటాలూన్స్ తమ 25వ వార్షికోత్సవ వేడుకలను జరుపుకుంది. ఆదిత్య బిర్లా ఫ్యాషన్ అండ్ రిటైల్ లిమిటెడ్‌కు చెందిన ఈ బ్రాండ్ వార్షికోత్సవ వేడుకలలో నటులు పరంబ్రత ఛటర్జీ, ప్రియాంక సర్కార్ లు పాల్గొన్నారు. ఈ వేడుకలను పురస్కరించుకొని బ్రాండ్ గీతంను పాంటాలూన్స్ కంటెంపరరీ డ్యాన్స్ కంపెనీ ఈ గీతానికి నృత్యరీతులను సమకూర్చింది. 1997 లో మొట్టమొదటి స్టోర్నుఉ కోల్‌కతా లో ప్రారంభించిన పాంటాల్యాన్స్ ఇప్పుడు ఫ్యాషన్ పవర్‌హౌస్‌గా కొనసాగుతుంది పాంటాలూన్స్ , జెపోర్ అండ్ స్టైల్ ఆప్, ఆదిత్య బిర్లా ఫ్యాషన్ అండ్ రీటైల్ లిమిటెడ్ సీఈఓ సంగీతా పెందుర్కర్ మాట్లాడుతూ భారతదేశంలో అత్యంత విశ్వసనీయమైన రిటైల్ బ్రాండ్స్‌లో పాంటాలూన్స్ ఒకటి, మేము 25వ వార్షికోత్సవం జరుపుకుంటున్న వేళ వినియోగదారులు, మాకు మద్దతునందించిన భాగస్వాములందరికీ కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు.

# ఈసెట్‌లో రాష్ట్రంలో 2వ ర్యాంకు సాధించిన నమ్మి యోషిత

గాజువాక, ఆగస్టు10, ప్రభాతవార్త



పారిశ్రామిక ప్రాంతానికి చెందిన నమ్మి యోషిత ఈసెట్-2022లో రాష్ట్రంలోనే రెండవ ర్యాంకును సాధించింది. ఆమెకు పారిశ్రామిక వాసులంతా శుబాకాంక్షలు తెలిపారు. యోషిత సాధించిన ర్యాంకు వలన మన ప్రాంతానికే మంచి పేరు లభించిందని అన్నారు. ఆమె తల్లిదండ్రులు నమ్మి గౌరీశ్వరరావు, నమ్మి లతలు మిఠాయి తినిపించి అభినందించారు. తమ కుమార్తెకు రెండవ ర్యాంకు రావడం గర్వంగా ఉందని వారన్నారు.

# భయంకర రహదారి

## నిర్లక్ష్యానికి రోజుకో వాహనం ధ్వంసం – చోద్యం చూస్తున్న అధికారులు



**పాలకొండ, ఆగస్టు 10 ప్రభాతవార్త :**

ఎన్నాళ్లకో పాలకొండ రహదారులు బాగుపడుతున్నాయన్న సంబరం చేసుకుంటున్న జనావాసాలకు అధికారులు నిర్లక్ష్యం తీరని శాపంగా మారుతోంది. రోజుకో వాహనం ధ్వంసమవుతోంది. వాహనాల చక్రాలు విరిగిపోవడం, గోతుల్లో వాహనాలు ఇరుక్కుపోవడం వంటి సంఘటనలు ప్రతి నిత్యం జరుగుతున్నాయి. అధికారుల నిర్లక్ష్యానికి తాము బలౌతున్నామని వాహనదారులు, స్థానికులు గగ్గోలు పెడుతున్నారు. పాలకొండ మెయిన్‌రోడ్డులో కాంప్లెక్స్ వద్ద నుండి నాగావంశపు వీధి వరకు సిసి రోడ్డు నిర్మాణం చేపడుతున్నారు. అయితే ఒకవైపు సిసి రోడ్డు నిర్మాణం పూర్తికావడంతో అనునిత్యం ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడడం సహజంగా మారింది. అయితే దాదాపు 20 రోజులు కావస్తున్నా మిగిలిన సగం రోడ్డు పూర్తి కాకపోవడంతో నిత్యం భారీ వాహనాలన్నీ ఈ రహదారి మీదగా ప్రయాణిస్తున్నాయి. వర్షాభావం కారణంగా రోడ్డు మొత్తం గోతులమయమై భీకర రహదారిగా మారింది. మోకాళ్లలోతులో రహదారి మధ్యలో గోతులు ఏర్పడడంతో ఆ గోతుల్లో పడి పలువురు గాయాలపాలవుతున్నారు. అంతే కాకుండా తమ వాహనాల చక్రాలు కూడా విరిగిపోతున్నాయని విమర్శలు గుప్పిస్తున్నారు. ఇప్పటికైనా ప్రజల బాధలను అర్థచేసుకొని రహదారి నిర్మాణం పూర్తి చేయాలని పలువురు కోరుతున్నారు.

# ప్రమాదాలను నివారిస్తున్న ఎన్‌సిసి విద్యార్థులు



**పాతపట్నం, ఆగస్టు 10 ప్రభాతవార్త**

అధికారులు చేయాలి, లేకుంటే ప్రజా ప్రతినిధులు పూనుకోవాలి. కానీ ఎక్కడ ప్రమాదాలు సంభవిస్తాయోనన్న ముందు జాగ్రత్తతో శ్రమదానంతో రోడ్లపై ఉన్న గుంతలు కప్పి ప్రమాదాల నివారించి తమ సేవా స్ఫూర్తిని నిరూపిస్తున్నారు ఈ ఎన్‌సిసి విద్యార్థులు. పాతపట్నం మెళియాపుట్టి ఆల్ ఆంధ్రా రోడ్డు స్థానిక బాబాగుడి పల్లపు ప్రాంతంలో రోడ్డుకిరువైపులా పెద్దపెద్ద గుంతలు ఏర్పడ్డాయి. కొండ నుండి వచ్చిన వర్షపు నీరు పెద్దపెద్ద కాలువ ఏర్పడడంతో అనునిత్యం వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. బుధవారం మహేంద్ర ఎన్‌సిసి విద్యార్థులు శ్రమదానం చేసి మృత్యు ద్వారాలుగా ఉన్న ఈరోడ్డు పూడ్చి సరిచేశారు. కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ శాసనపురి మధుబాబు, ప్రిన్సిపాల్ ఎఆర్‌జి ఆచార్యులు, ఎన్‌సిసి విభాగాధిపతి సోమేశ్వరరావు, వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు, దాదాపు 40 మంది ఎన్‌సిసి విద్యార్థులు ఈ శ్రమదానంలో పాల్గొన్నారు. ఎన్‌సిసి విద్యార్థుల సేవాస్ఫూర్తిని పలువురు ప్రముఖులు కొనియాడుతున్నారు.

# 'తిప్పనపుట్టుగలో రేషన్ డీలర్ చేతివాటం'



**ఇచ్ఛాపురం, ఆగస్టు 10 ప్రభాతవార్త :**

మండలం తిప్పనపుట్టుగ గ్రామంలో రేషన్‌డీలర్ చేతివాటం ప్రదర్శిస్తున్నారని జనసేన నాయకులు దాసరి రాజు చెప్పారు. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న ఉచిత బియ్యం పంపిణీలో అక్రమాలు జరుగుతున్నట్లు తన దృష్టికి రావడంతో గ్రామాన్ని సందర్శించినట్లు చెప్పారు. ప్రతి వ్యక్తికి కిలోనుంచి రెండుకిలోల వరకు తక్కువగా పంపిణీ చేస్తున్నారని, ఈ విషయమై నిలదీస్తే తనకు పైనుంచి తక్కువగా వస్తున్నాయని డీలర్ సమాధానం ఇచ్చినట్లు చెప్పారు. ఈ విషయమై చర్యలు తీసుకోకపోతే పోరాటం చేస్తామని తెలిపారు.

# నౌపడ విద్యుత్ సబ్‌స్టేషన్‌లో తొలగిన కష్టాలు



**సంతబొమ్మాళి, ఆగస్టు 10 ప్రభాతవార్త**

సంతబొమ్మాళి మండలం నౌపడ విద్యుత్ సబ్‌స్టేషన్‌లో విద్యుత్ అధికారులు స్పందించి మరమ్మతు పనులు చేయడం వలన ఎట్టకేలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా కష్టాలు తొలగాయి. ఈ మేరకు నౌపడాలోని 33 కెవి సబ్‌స్టేషన్‌లో బుధవారం ఏడీ సంపత శ్రీనివాస్, డీఈ వై.రాజశేఖర్, ఎఇ ఎం.శివల ఆధ్వర్యంలో విద్యుత్ మరమ్మతు పనులు ముమ్మరంగా చేపట్టారు. గతంలో ఎప్పటికప్పుడు సబ్‌స్టేషన్ పరిధిలోని గ్రామాల్లో విద్యుత్ సరఫరా లోపాల వలన గృహోపకరణాలు కాలిపోతూ వినియోగదారులు నష్టపోయారు. అలాగే విద్యుత్ సరఫరా ఎప్పుడు ఉంటుందో ఎప్పుడు పోతుందో తెలియని పరిస్థితి. దీనిపై నౌపడ గ్రామ సర్పంచ్ ప్రతినిధి పిలక రవి కుమార్‌రెడ్డితో పాటు చాలా మంది వినియోగదారులు, విద్యుత్‌శాఖ అధికారులకు పలుమార్లు ఫిర్యాదులు చేస్తున్నా ఫలితం లేకుండా పోయింది. విద్యుత్ వినియోగదారుల ఇబ్బందులు దృష్టిలో పెట్టుకుని కొత్తగా వచ్చిన విద్యుత్ అధికారులు స్పందించి చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎఇ శివ మాట్లాడుతూ నౌపడ సబ్‌స్టేషన్‌లో ఐదు బ్రేకర్లు ఉండగా, మూడేళ్లుగా మూడే పని చేస్తున్నాయని దీంతో ప్రజలు ఇబ్బందులు పడ్డారని అన్నారు. ప్రస్తుతం ఐదు బ్రేకర్లు పనిచేస్తున్నాయని ఇకపై వినియోగదారులకు ఇబ్బందులు ఉండవన్నారు. అలాగే నౌపడ టౌన్ ఫీడర్ పరిధిలో ఎలాంటి అంతరాయం లేకుండా 24 గంటలు విద్యుత్ అంతరాయం లేకుండా 24 గంటలు విద్యుత్ సరఫరా ఉంటుందని తెలిపారు.

# జీ సరిగమప ది సింగింగ్ సూపర్‌స్టార్ 'గ్రాండ్ ఫినాలే'

**శ్రీకాకుళం, ఆగస్టు 10 ప్రభాతవార్త :**

ప్రముఖ ఎంటర్‌టైన్‌మెంట్ ఛానల్ జీ తెలుగు లో ప్రసారమవుతున్న సరిగమప ది సింగింగ్ సూపర్‌స్టార్ ఎన్నో మధురానుభావాలను పంచుతూ ప్రేక్షకుల మనస్సులో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుంది. ఫిబ్రవరిలో మొదలై ప్రతి ఆదివారం ఎన్నో అద్భుతమైన ప్రదర్శనలను మీ ముందుకు తెచ్చిన ఈ రియాలిటీషో ఇప్పుడు తుది దశకు చేరకుంది. 24 మంది పోటీదారులలో ఒకరిగా వచ్చి తమ అద్భుతమైన గాత్రశక్తితో టాప్-8 దశకు చేరుకున్న అభినవ్, డానియెల్, సాయిశ్రీచరణ్, సుధాను, శివాని, శృతిక, పార్వతి, ప్రణవ్‌కౌశిక్ ఆగస్టు 14న ఆదివారం ఉదయం 11 గంటలకు ప్రసారమయ్యే గ్రాండ్ ఫినాలే ఎపిసోడ్‌లో సరిగమప ది సింగింగ్ సూపర్‌స్టార్ టైటిల్‌కోసం పలు రౌండ్లలో పోటీపడనున్నారు. ఫైనల్‌కి చేరుకున్న ఎనిమిది సింగర్స్ యొక్క మైమరిపించే ప్రదర్శనలతో పాటు ఈ ఫినాలే ఎపిసోడ్ మరెన్నో అద్భుతమైన సర్ప్రైజెస్‌తో వీక్షకులకు కనువిందు చేయనుంది. ప్రముఖ గాయని పి.సుశీల, సూపర్‌స్టార్స్ నితిన్, క్రితిశెట్టి, శృతిహాసన్ ఈ ఫినాలే సమరానికి అతిథులుగా విచ్చేయనున్నారు. ఈ సందర్భంగా సంగీత ప్రపంచానికి సుశీల చేసిన సేవలను పురస్కరించుకుంటూ 'జీ తెలుగు' వారికి సన్మానం చేయనుంది. సుశీల ఎస్‌పి బాలసుబ్రహ్మణ్యంతో తనకున్న అనుబంధాన్ని వేదికపై గుర్తుచేసుకుంటూ వారు లేని లోటు ఎవరు పూడ్చలేనిదంటూ వ్యాఖ్యానిచిన విధానం అందరిని భావోద్వేగానికి గురిచేస్తుంది. ఆల్‌రౌండర్ పదానికి నిర్వచనంగా పేరుతెచ్చుకున్న శృతిహాసన్ తన అద్భుతమైన డాన్సింగ్ మరియు సింగింగ్ ప్రదర్శనలతో ఆకట్టుకోగా, మాచెర్ల నియోజకవర్గం హీరోహీరోయిన్లు నితిన్, క్రితిశెట్టి సినిమాలోని హిట్‌ట్రాక్‌కి చిందులు వేస్తూ అందరిని అలరించారు. అంతేకాకుండా హలోవరల్డ్ చిత్ర యూనిట్ నుండి నిర్మాత కొణిదల నిహారిక యూట్యూబర్స్ , నటులు అనిల్‌జీల నిఖిల్ విజయేంద్ర సింహ తదితరులు ఈ ఫినాలేకు విచ్చేయున్నారు. ఈ టైటిల్ పోరులో తమ ఆఖరి ప్రదర్శన జడ్జిల మనస్సు ఎవరు గెలుచుకుంటారో తెలియాలంటే తప్పక ఆదివారం జరిగే ఫినాలే చూడాల్సిందే. ఈ సందర్భంగా విన్నర్ గెస్ చేయండి అంటూ జీ తెలుగు ప్రేక్షకులకు విన్‌విత్‌ది విన్నర్ అనే కాంటెస్ట్‌ను కూడా ముందుకు తీసుకువచ్చింది. ఈ కాంటెస్ట్‌లో పాల్గొనాలంటే ఛానల్‌లో, జీ తెలుగు సోషల్‌మీడియా హ్యాండిల్స్‌లో చూపించబడుతున్న క్యూఆర్‌కోడ్‌ని స్కాన్ చేసి విన్నర్ ఎవరో గెస్ చేయాల్సి వుంటుంది. కరెక్ట్‌గా ఊహించిన వారికి ఒక లక్కీడ్రా ద్వారా విజేతను ఆగస్టు 14న ప్రకటించి బహుమతిని

# శ్రీవరి యాంత్రీకరణపై పరిశీలన క్షేత్రం



**ఆమదాలవలస, ఆగస్టు 10 ప్రభాతవార్త :**

ఆమదాలవలస మండలం పంతులు పేటలో శ్రీవరి యాంత్రీకరణపై పరిశీలన క్షేత్రం కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించారు. యాంత్రీకరణ ద్వారా 17 రోజుల వయసు గల నారునువరి నాటు యంత్రం సాయం ద్వారా రోజుకు మూడు ఎకరాల విస్తీర్ణంలో వరినాట్లును వేయవచ్చును. ఈ కార్యక్రమంలో భాగంగా కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ కె.భాగ్యలక్ష్మి మాట్లాడుతూ వరి యాంత్రీకరణ ద్వారా ఖర్చు తగ్గించడమే కాకుండా సమయం ఆదా చేయవచ్చునని మరియు వ్యవసాయ కూలీల కొరతను అధిగమించవచ్చుని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం విస్తరణ శాస్త్రవేత్త డాక్టర్ ఎస్.నీలవేణి మాట్లాడుతూ మిగిలిన యువ రైతులు కూడా యాంత్రీకరణ పద్ధతిపై అవగాహన పెంచుకుని వరినాట్లు యంత్రం ద్వారా వేసే విధానం నేర్చుకోవాలని తెలిపారు. వ్యవసాయ సహాయ సంచాలకులు బి.రజిని మాట్లాడుతూ యాంత్రీకరణలో పథకాలను వివరిస్తూ రైతులు గ్రామంలో సమూహాలుగా ఏర్పడి బాడుగ పద్ధతి ద్వారా ఆర్‌బికె ఆధ్వర్యంలో ఉండే వ్యవసాయ యంత్రాలను వినియోగించుకుని లబ్ధి పొందాలని వివరించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి ఎం.మోహనరావు, అభ్యుదయ రైతులు బి.వి.రమణమూర్తి, ఇతర రైతులు, విఎఎలు పాల్గొన్నారు.

# కొత్తూరు జిహెచ్‌ఎస్ విద్యార్థుల ర్యాలీ



**కొత్తూరు, ఆగస్టు 10 ప్రభాతవార్త**

ఆజాదికా అమృత్ మహోత్సవ్ – హర్‌ఘర్ కా జెండా కార్యక్రమంలో భాగంగా కొత్తూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థినీ విద్యార్థులచే బుధవారం పాఠశాల ప్రధానోపాధ్యాయుల ఆధ్వర్యంలో ప్రధాన రహదారి మార్గంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా దేశ చరిత్ర మరియు మువ్వన్నెల జెండా గొప్పతనాన్ని విద్యార్థులకు తెలియజేశారు. అలాగే ప్రతి విద్యార్థి దేశంపట్ల అంకితభావం కలిగి ఉండాలని పిలుపునిచ్చారు. అనంతరం జరిగిన ర్యాలీలో నినాదాలు చేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బోయిన శ్రీధర్, కొత్తూరు 2 ఎంపిటిసి ప్రతినిధి గండివలస ఆనందరావు విద్యాకమిటీ ఛైర్మన్ వడమ శ్రీనివాసరావు, కొమనాపల్లి వలిసినాయుడు మరియు పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

# శ్రీదుర్గాభవానీ సన్నిధానానికి విరాళం



**సంతబొమ్మాళి, ఆగస్టు 10 ప్రభాతవార్త :**

మండలంలో బోరుభద్రలో శ్రీ దుర్గాభవానీ సన్నిదానం నిర్మాణం కోసం మరువాడ సర్పంచ్ ప్రతినిధి సూరాడ దాసు రాజు రూ.5వేలు రూపాయలు విరాళంగా అందించారు. ఈ సన్నిధానం నిర్మాణంలో గురుభవాని కొప్పల రవికి బుధవారం విరాళం అందించారు. ఈ కార్యక్రమంలో దుప్పట్ల మల్లేస్, బుసకల సూర్య, అప్పారావు, భీమారావు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

# సచివాలయ సిబ్బంది సేవలను మెరుగుపర్చుకోవాలి



**కోటబొమ్మాళి, ఆగస్టు 10 ప్రభాతవార్త**

గ్రామ సచివాలయాల సిబ్బంది తమ సేవలను మెరుగుపర్చుకోవాలని మండల ప్రత్యేకాధికారి డాక్టర్ మంద లోకనాథం అన్నారు. బుధవారం ఆయన మండలంలోని దంత, కురుడు, పట్టుపురం గ్రామాల సచివాలయాలను ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పౌర సేవలకు సంబంధించిన పలురికార్డులను పరిశీలించారు. సిబ్బంది హాజరుపట్టీ పరిశీలించి కురుడు సచివాలయంలో కార్యదర్శి, డిజిటల్ అసిస్టెంట్, సర్వేయర్లు రాకపోవడంపై అక్కడ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఆర్‌బికె నిర్మాణం పనులు ఎంత వరకు వచ్చాయని వ్యవసాయ సహాయకురాలును అడిగి తెలుసుకున్నారు. అనంతరం సిబ్బందికి పలు సూచనలు, సలహాలిచ్చారు.

# రైతుల కోసం శ్రమిస్తాను : నూతన పిఎసిఎస్ అధ్యక్షులు

**కంచిలి, ఆగస్టు 10 ప్రభాతవార్త :**

రైతుల కోసం వారికి కావల్సిందల్లా వెంటనే మంజూరయ్యేందుకు శ్రమిస్తానని పిఎసిఎస్ నూతన అధ్యక్షులు గుమ్మిడి రాందాసు అన్నారు. బుధవారం స్థానిక మార్కెట్ యార్డులో నూతనంగా చేపట్టిన పదవి సమావేశంలో మాట్లాడారు. వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అలాగే పేదల కోసం అన్ని వేళలా శ్రమిస్తానని, రైతులకు రుణాలు, ఎరువులు అందరికీ అందేలా కృషి చేస్తానని అన్నారు. ఈ సందర్భంగా రాందాసుకు ఎంపిపి దేవదాసురెడ్డి, ఆర్‌బికె అధ్యక్షులు లడ్డుకేశ్వరపాత్రో,మాజీ పిఎసిఎస్ అద్యక్షులు వజ్జ మృత్యుంజయులు దుశ్శాలువ, పూలమాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం నియోజకవర్గం నుంచి వచ్చిన నాయకులకు, కార్యకర్తలకు రాందాసు భోజనాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఇచ్ఛాపురం వైస్ ఛైర్‌పర్సన్ ఉలాల దివ్యభారతి, శ్యాంప్రసాద్‌రెడ్డి, వైస్‌ఎంపిపి పాలిన కామాక్షి, దుర్గాశి ధర్మారావు, తదితరులు పాల్గొన్నారు.


# భావనపాడులో టీడీపీ సభ్యత్వ నమోదు



**సంతబొమ్మాళి, ఆగస్టు 10 ప్రభాతవార్త :**

సంతబొమ్మాళి మండలం, భావనపాడులో బుధవారం టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి రెడ్డి అప్పన్న ఆధ్వర్యంలో ప్రతిష్ఠాత్మకంగా తెలుగుదేశం పార్టీ సభ్యత్వం నమోదు నిర్వహించారు. సభ్యత్వం తీసుకున్న కార్యకర్తలకు బీమా సౌకర్యం కల్పిస్తున్నట్లు ఈ సందర్భంగా తెలిపారు. ఈ నమోదు కార్యక్రమంలో స్థానికులు టీడీపీ కార్యకర్తలు నాయకులు పాల్గొని సభ్యత్వం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలోమండల తెలుగు యువత అధ్యక్షులు కూచెట్టి భానుప్రకాష్, సవ్వాన ప్రసాదరావు, ఎన్ని గౌరినాయుడు, సూరాడ దాసురాజు, సూరాడ రాయుడు తదితరులు పాల్గొన్నారు.

# తపాలాశాఖ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా నిరసన



**పలాస, ఆగస్టు 10 ప్రభాతవార్త**

తపాలాశాఖ ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ పలాస కాశీబుగ్గల్లో ఉద్యోగులు నిరసన వ్యక్తం చేశారు. ఒక్కరోజు దేశవ్యాప్త సమ్మెలో భాగంగా 5 లక్షల మంది పైచిలుకు తపాలా ఉద్యోగులు సమ్మె చేస్తున్నారని ఎఐపిఇయు జి.డి.ఎస్ శ్రీకాకుళం జిల్లా కార్యదర్శి నందికేశ్వరరావు అన్నారు. సరిగ్గా ఏడు నెల కాల వ్యవధిలో తపాలా శాఖను వివిధ విభాగాలుగా విడగొట్టి ప్రైవేటీకరణ చేయాలని నిర్ణయించిందన్నారు. తపాలాశాఖలో లాభాలను తెచ్చిపెట్టే చిన్నమొత్తాల పొదుపు పథకాలను 2018లో కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన ఇండియన్ పోస్ట్ పేమెంట్ బ్యాంక్ లిమిటెడ్‌లో విలీనం చేయాలనే కీలక నిర్ణయం తీసుకుందని, ఈ ప్రక్రియ వీలైనంత తొందరగా పూర్తి చేసేందుకు కసరత్తు చేస్తుందన్నారు.పోస్టల్ శాఖలో పని చేస్తున్న ఉద్యోగులతో పాటుగా తపాలా శాఖలో ఏజెంట్లుగా పని చేస్తున్న అనేక మంది పరిస్థితి ఆగమ్య గోచరంగా మారనుందని ఆందోళన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కె.రాజేశ్వరరావు, కె.విజయ్‌కృష్ణ, వేమన, నరసింహమూర్తి,



# 108 అంబులెన్స్ ఆకస్మిక తనిఖీ



**రేగిడి, ఆగస్టు 10 ప్రభాతవార్త :**

రాజాం నియోజకవర్గం రేగిడి ఆమ దాలవలస మండల పరిధిలో ఉన్న 108 అంబులెన్స్‌ను జిల్లా ఎఇఎంఎస్ మేనేజర్ నజీర్ హుస్సేన్ బుధవారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. సిబ్బంది పనితీరు అలాగే రికార్డులు పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా మేనేజర్ నజీర్ హుస్సేన్ మాట్లాడుతూ ప్రస్తుతం సీజనల్ వ్యాధులు ప్రబలుతున్నాయి కనుక ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సిబ్బందికి ఆదేశించారు. సిబ్బందికి పలు సూచనలు, సలహాలు తెలియజేశారు. ఇఎంటి మీసాల ఈశ్వరరావు, పైలెట్ కొన్న పవన్‌కుమార్‌లు ఉన్నారు.

# దేశ సేవలో భాగస్వామ్యం కావాలి



**ఇచ్ఛాపురం, ఆగస్టు 10 ప్రభాతవార్త :**

ప్రతి ఒక్కరు దేశసేవలోభాగస్వామ్యం కావాలని మున్సిపల్ ఛైర్‌పర్సన్ పిలక రాజ్యలక్ష్మి అన్నారు. ఆజాదికా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా మున్సిపల్ కార్యాలయం నుంచి మెయిన్‌రోడ్డు, దాసన్నపేట, గాంధీపార్కు వరకు ర్యాలీ నిర్వహించారు. గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ కమిషనర్ హరిమోహన్, సీడాప్ ఛైర్మన్ సాడి శ్యాంప్రసాద్‌రెడ్డి, కౌన్సిలర్లు పల్లంటి మధుమూర్తి, బచ్చు జగన్, నీలాపు లక్ష్మి, తాడి ఆదిరెడ్డి, నీలాపు ఢిల్లీ, టెంక లోకేష్, తదితరులు పాల్గొన్నారు.

# గ్రానైట్ క్వారీ తవ్వకాలకు సానుకూల పరిస్థితులు



**సారవకోట, ఆగస్టు 10 ప్రభాతవార్త :**

సారవకోట మండలం పెద్దలంబ రెవెన్యూ గ్రూపు పరిధిలో గ్రానైట్ క్వారీ తవ్వకాలకు సానుకూల దిశగా పలువురు తమ అభిప్రాయాలను తెలియజేశారు. ఈ రెవెన్యూ గ్రూపు పరిధిలో లింగంపల్లి శ్రీనివాసరావు గ్రానైట్ క్వారీ కోసం ధరఖాస్తు చేసుకున్నారు. దీనికి జిల్లా కలెక్టర్ స్పందించి గ్రామంలో పర్యావరణ గూర్చి ప్రజాభిప్రాయసేకరణ కార్యక్రమాన్ని పెద్దలంబ గ్రామంలో బుధవారం ఏర్పాటు చేశారు. ఈయన చేసిన ధరఖాస్తు మేరకు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు డిఆర్‌ఓ ఎం.రాజేశ్వరి అధ్యక్షతన వాతావరణ కాలుష్య అభ్యంతరాలు వాటిని అధిగమించడానికి తగిన చర్యలు గూర్చి ఈ సమావేశంలో పలువురు మాట్లాడారు. పెద్దలంబ సర్పంచ్ ఇసై షన్ముఖరావు అలాగే పెద్దమల్లిపురం సర్పంచ్ ప్రతినిధి సూర్యం, పలువురు గ్రామస్తులు అలాగే పర్యావరణ పరిరక్షణ ప్రతినిధులు పాల్గొని క్వారీ ఏర్పాటుకు సానుకూలతగా మాట్లాడి తమ అభిప్రాయాలను తెలియజేశారు. ప్రతి ఒక్కరూ క్వారీ ఏర్పాటు చేయుటకు తమ అభిప్రాయాలను సానుకూలంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పర్యావరణ శాఖ ఈఈ శంకర్‌నాయక్, ఎజి ఎవిరత్నం, తహశీల్దార్ ప్రవల్లిక ప్రియ, పెద్దలంబ సర్పంచ్ షన్ముఖరావు, పెద్దమల్లిపురం సర్పంచ్ ప్రతినిధి సూర్యం ఈ రెండు పంచాయతీలకు చెందిన పలువురు గ్రామస్తులు, గ్రామపెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్‌బిసి నిర్మాణాలను పరిశీలించిన ఎంపిడిఒ



**పాలకొండ, ఆగస్టు 10 ప్రభాతవార్త :**

మండలంలోని పలు గ్రామీణ ప్రాంతాల్లో నిర్మాణమవుతున్న రైతు భరోసా కేంద్రాలను ఎంపిడిఒ డొంక త్రినాధులు, డిఇఇ వెంకటరావులతో కలసి బుధవారం పరిశీలించారు. మండలంలోని నవగాం, పణుకువలస, బెజ్జి, బుక్కూరు గ్రామాల్లో నిర్మాణమవుతున్న సచివాలయం, ఆర్‌బిసి కేంద్రాలను సందర్శించి అక్కడి స్థితి గతులను తెలుసుకున్నారు. ఈ కేంద్రాలు సత్వర పూర్తికి ఎన్ని రోజులు పడుతుందో అక్కడి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆర్‌డిఒ కె.హేమలతకు సచివాలయ భవనాలు, రౌతుభరోసా కేంద్రాలు, వెల్తుసెంటర్లు బేస్‌మెంట్ లెవెల్ పూర్తి చేసేందుకు అనుమతులు కావాలని కోరారు. ఆమె తక్షణమే స్పందించి ఆర్‌బిసి కేంద్రాలు తక్షణ పూర్తికి చర్యలు చేపట్టాలని ఆదేశించినట్టు ఆయన వెల్లడించారు.

# పిఎసిఎస్ అధ్యక్షుడుగా రాజప్పలనాయుడు



**జలుమూరు, ఆగస్టు 10 ప్రభాతవార్త :**

మండలంలోని చల్లవానిపేట పిఎసిఎస్ అధ్యక్షుడుగా పాగోటి రాజప్పలనాయుడు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఆయనతో పాటు త్రిసభ్య కమిటీ సభ్యులు బసవ రమణ, ముకళ్ల సత్యం బాధ్యతలు స్వీకరించారు. అధ్యక్షుడు మాట్లాడుతూ ఈ గొప్ప అవకాశాన్ని కల్పించిన మాజీ ఉప ముఖ్యమంత్రి, నరసన్నపేట శాసనసభ్యులు ధర్మాన కృష్ణదాసుకు, పద్మప్రియమ్మకు యువ నాయకులు పోలాకి జెడ్పీటిసి ధర్మాన కృష్ణచైతన్యకు కృతజ్ఞతలు తెలుపుతూ వారికి మేము రుణపడి ఉన్నామని తెలిపారు. మండలంలోని ముఖ్య నాయకులు అంతా మాకు సహకరించాలని,ఈ కమిటీ ఎన్నుకునేందుకు మండల నాయకత్వానికంతటికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ సొసైటీ పరిధిలో రైతులు అందరికీ పూర్తిగా మా సహాయ సహకారాలు సంపూర్ణంగా అందిస్తామని, మేము మనసారా సేవలు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు,పిఎసిఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

# అమృతమూర్తుల ఆశయసాధనకు కృషి

**ఆమదాలవలస, ఆగస్టు 10 ప్రభాతవార్త**

ఉన్నతమైన ఆశయాలతో ఎంతోమంది విద్యార్థులను తీర్చిదిద్దే ఉపాధ్యాయ వృత్తిలో కొనసాగి, ప్రభుత్వంచే అవార్డులు, రివార్డులు పొందిన పేడాడ ధర్మారావు, కళావతి దంపతులు ఆశయసాధనకు కృషి చేయాలని వైఎస్సార్ సిపి నియోజకవర్గ నాయకులు, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి సువ్వారి గాంధీ పిలుపునిచ్చారు. బుధవారం స్వగ్రామం కొర్లకోటలో కీర్తిశేషులు పేడాడ ధర్మారావు, కళావతిల కాంస్య విగ్రహాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆదర్శ ఉపాధ్యాయునిగా పని చేసిన ప్రతిచోటా ఖ్యాతి ఆర్జించిన అటువంటి ఉపాధ్యాయిని ఆశయ సాధనకు కృషి చేయాలని తెలిపారు. మహోన్నత వ్యక్తిత్వం గల వీరి విగ్రహావిష్కరణలో కుటుంబ సభ్యులతో పాటు ఆత్మీయులు,

యంగ్ హీరో నితిన్ మాస్ కమర్షియల్ ఎంటర్‌టైనర్ మాచర్ల నియోజక వర్గం,. ఈచిత్రం కోసం ప్రేక్షకులు ఎంతగానో ఎదురుచూస్తున్నారు.. శ్రేష్ట్ మూవీస్ బ్యానర్పై సుదాకర్‌రెడ్డి, నికితారెడ్డి ఈచిత్రానిన భారీగా నిర్మించారు.. ఈచిత్రానికి ఎంఎస్ రాజశేఖర్‌రెడ్డి దర్శకత్వం వహించారు. కృతిశెట్టి, కేథరిన్ థ్రెస్సా హీరోయిన్లుగా నటిస్తున్న ఈచిత్రంలో అంజలి స్పెషల్ నెంబర్ రారా రెడ్డిలోసందడి చేస్తోంది.. ఇప్పటికే విడుదలైన చార్ట్‌బస్టర్ పాటలు,ట్రైలర్ ప్రేకకుల్లో భారీ అంచనాలు పెంచాయి.. ఆగస్టు 12న ఈచిత్రం ప్రపంచ వ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల అవుతున్న నేపథ్యంలో హీరోనితిన్ విలేకరుల సమావేశంలో మాట్లాడారు.. ఆయన పంచుకున్న మాచర్ల నియోజకవర్గం చిత్రం విశేషాలు మీకోసం..



**చాలా రోజుల తర్వాత ఫుల్ లెంగ్త్ మాస్ సినిమా చేస్తున్నారు. కదా స్ట్రాటజీ ఉందా?**
ప్రత్యేకమైన స్ట్రాటజీ ఏమీ లేదు.. ఇరవై ఏళ్లుగా ఇండ్రస్టీలో ఉన్నా.. ప్రేమకథలు చేసి కొంత బోర్‌ఫీలింగ్ వచ్చింది. డిఫరెంట్‌గా చేసి నెక్ట్స్‌లెవల్‌కి వెళ్లాలనే ఆలోచన తో ఈచిత్రం చేశా... ఇది ఫుల్‌లెంగ్త్ కమర్షియల్ మూవీ . పవర్‌ఫుల్ రోల్, మాస్ ఎలిమెంట్స్ అన్నీ ఉన్నాయి..

**మాచర్లలో ఉండే కొత్తదనం ఏమిటి?**
కమర్షియల్ సినిమా అయినప్పటికీ ఇందులో ఉండే కథ చాలా యూనిక్ ఉంటుంది... పొలిటికల్ నేపథ్యంలో ఇది వరకు చాలా చిత్రాలు వచ్చాయి... కానీ మాచర్లలో ఉండే పాయింట్ చాలా కొత్తగా ఉంటుంది.. కమర్షియల్ ఫార్మెట్‌లో ఉంటూనే కొత్తగాఉంటుంది..

**ఈచిత్రలో మీకు ఆకట్టుకున్న పాయింట్ ఏంటి?**
కథ కొత్తగా యూనిక్‌గా ఉంటుంది... అలాగే హీరో క్యారెక్టరైజేషన్

# ఇంకా హార్డ్‌వర్క్ చేసి నెక్ట్స్‌లెవల్‌కు వెళ్లాలనేదే నా ప్లాన్: నితిన్

చాలా బాగా నచ్చింది.. నేను ఐఎఎస్ పాత్ర ఇప్పటి వరకు చేయలేదు.. మాస్ సినిమా అయినప్పటికీ కథలో క్యారెక్టర్‌లో చాల ఫ్రెష్ నెస్ ఉంటుంది.. నేను సినిమాచూశాను.. అద్భుతంగా వచ్చింది.. ఫుల్ ఎంటర్‌టైనర్.. మంచి పాటలు, డ్యాన్స్, ఫైట్స్ అన్నీఉనానయి. ఫ్యాన్స్‌కు పండగలా ఉంటుంది. అలాగే అన్ని వర్గాల ప్రేక్షకులకు నచ్చుతుంది... మొదటిరోజు మొదటి ఆటకు నేను థియేటర్‌కు వెళ్తా.

**ఎడిటర్‌గా ఉన్న రాజశేఖర్ దర్శకత్వం చేయగలరనే నమ్మకం మీకు ఎలా వచ్చింది?**
2017 లై షూటింగ్ సమయంలో తన ఎడిటింగ్ స్టయిల్ నాకు నచ్చింది.. అలాగే సినిమా గురించి మాట్లాడుత్నుపుడు తను ఇన్‌ఫుట్స్ కూడ బావుండేవి... నువ్వు డైరెక్టరైతే బావుంటుంది. అని అపుడే చెప్పాను.. నేను చెప్పిన తర్వాత తనలో ఆలోచన మొదలైంది.. కోవిడ్ సమయంలో ఇంట్లో ఉంటూ కథ రాసుకున్నాడు.. నాకు చెప్పినపుడు ఫస్ట్‌సిట్టింగ్‌లోనే ఓకే చెప్పేశాను.

**ఐఎఎస్ పాత్ర కోసం హోం వర్క్‌చేయటం, మేకోవర్ కావటం జరిగిందా?**
ఈ విషయంలో దర్శకుడు శేఖర్ చాలా హోం వర్క్‌చేశారు.. చాలామంది ఐఎఎస్ అధికారులను కలవటం, వాళ్ల బాడీ లాంగ్వేజ్ స్టడీ చేసి, షూటింగ్ సమయంలో ఎక్కడ హుందాగా ఉండాలి.. ఎక్కడ మాస్‌గా ఉండాలనేది తనే చెప్పాడు.

**మాచర్ల నియోజకవర్గంకు యదార్థ సంఘటనల స్ఫూర్తి ఉందా? ప్రీరిలీజ్ ఈవెంట్‌లో సముద్రఖనిగారు రియల్ ఇన్సిడెంట్స్ అని మాట్లాడారు.. కదా?**
లేదండీ, మాచర్ల నియోజకవర్గం కంప్లీట్ ఫిక్షనల్ స్టోరీ, దర్శకుడు. శేఖర్ ది గుంటూరు మాచర్ల అనే టైటిల్‌లో ఒక ఫోర్స్ ఉంది.. అందుకే మాచర్ల నియోజకవర్గం అని టైటిల్ పెట్టాం... సముద్రఖనిగారికి శేఖర్ కథ చెప్పినపుడు .తమిళనాడులో ఇలాంటి ఇన్సిడెంటన ఉందని సముద్రఖని అన్నారు.

**కలెక్టర్ అంటే కొంచెం సాఫ్ట్‌గా ఉంటారు కదా?**
ఐఎస్ఎస్ అంటే క్లాస్ అనుకుంటాం.. కానీ ఆపాత్ర మాస్‌గా ఉంటే ఎలా ఉంటుందనే కొత్త ఆలోచనలతోనే ఫ్రెష్‌గా వెళ్తాం.

**ట్రైలర్‌లో మొత్తం కమర్షియల్ ఎలిమెంట్స్ కన్పిస్తున్నాయి కదా?**
ఫస్ట్‌హాఫ్ అంతా హిలేరియస్ కామెడీ ఉంటుంది.. నేను, వెన్నెల కిషోర్,రాజేంద్రప్రసాద్ ట్రాక్ అవుట్ అండ్ అవుట్ కామెడీగా ఉంటుంది.. ఇంటర్వెల్ తర్వాత కూడ ఫన్ ఉంటుంది... ఊర మాస్‌లా కాకుండా మాస్ కూడ క్లాస్‌టచ్‌తో ఉంటుంది..

**మాచర్ల నియోజకవర్గం ఫ్యామిలీ ఆడియెన్స్‌కి ఎంత వరకు రిలేట్ అవుతుంది?**
మాచర్ల నియోజకవర్గం ఫ్యామిలీ ఎంటర్‌టైనర్, సినిమా అంతా ఫ్యామిలీ ఎమోషన్స్ , హ్యూమర్ , ఫన్, మాస్, క్లాస్ అన్నీ ఉంటాయి.

**కేథరిన్ పాత్రను సర్‌ప్రైజ్‌గా ఉంచారా?**
కేథరిన్ థ్రెస్సా పాత్ర చిన్నదే అయినప్పటికీ కథలోచాలా కీలకం. ఒక కీపాయింట్ ఆ పాత్రలో ఉంటుంది.

**మాచర్లలో మీపాత్ర సవాల్‌గా అన్పించిన అంశాలు?**
చాలారోజుల తర్వాత చేసిన మాస్ యాక్షన్ ఫిల్మ్ ఇది.. ఫైట్స్, లుక్ విషయంలో కొంచెం ఎక్కువ శ్రద్ధ తీసుకున్నా..

**కృతిశెట్టిని స్మార్ట్ అన్నారు కదా?**
అవును, తన షూటింగ్‌లో ప్రతిది చాలా లాజికల్‌గా అడుగుతుంది.. కృతి అడితే ప్రశ్నలు చాలా స్మార్ట్‌గా ఉంటాయి. హీరోయిన్లలో అరుదైన క్వాలిటీ ఇది..

**ఒక హీరోగా ప్రేక్షకుల అభిరుచి ఎలా ఉందని భావిస్తున్నారు?**
కోవిడ్ తర్వాత ప్రేక్షకుల మూడ్ స్వింగ్ ఏమిటో అర్థం కావటం లేదు.. ఏసినిమా చూస్తున్నారు. ఏ సినిమాకు వస్తున్నారో సరిగ్గా అర్ధంకావటం లేదు. టీజర్, ట్రైలర్‌లో ఏదో నచ్చి వస్తున్నారు. సినిమా నచ్చితే అది నడుస్తుంది..అయితే ఏ సినిమా నడుస్తుందనేది ఊహించలేం.

**20 ఏళ్ల ప్రయాణం తృప్తిగా ఉందా?**
ఇరవైఏళ్ల ప్రయాణంలో చాలా హిట్స్ చూశాను.. కొన్ని అపజయాలు కూడ చూశాను.. ప్రస్తుతం మంచి స్థితిలో ఉండటం తృప్తిగా ఉంది.. ఇంకా హార్డ్‌వర్క్ చేసి నెక్ట్స్‌లెవల్‌కు వెళ్లాలనేదే నా ప్లాన్..

---

మెగాస్టార్ చిరంజీవి సమర్పణ (తెలుగు) వయాకామ్ స్టూడియోస్, పారామౌంట్ పిక్చర్స్,అమీర్‌ఖాన్ ప్రొడక్షన్స్ పతాకంపై మిస్టర్ పర్ఫెక్షనిస్ట్ అమీర్‌ఖాన్ , కరీనాకపూర్, అక్కినేని నాగచైతన్య నటులుగా, అద్వైత్ చందన్ దర్శకత్వంలో రాబోతున్నచిత్రం లాల్‌సింగ్ చెడ్డా.. తెలుగులో ఈసినిమాను గీతా ఆర్ట్స్ సంస్థ డిస్ట్రిబ్యూషన్ చేస్తుంది... అన్నికార్యక్రమాలు పూర్తిచేసుకుని ఈచిత్రం ఆగస్టు 11న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది. ఈసందర్భంగా అక్కినేని నాగచైతన్య మీడియాతో మాట్లాడారు.

అమీర్‌ఖాన్‌తో కలిసి నటించటం చాలా గ్రేట్‌గా ఫీల్ అవుతున్నా... ఆయనతో నటించటం ద్వారానేను ఎంతోనేర్చుకున్నాను. కొన్ని సినిమాలు చేసిన తర్వాత అందులో చేసిన ఎక్స్‌పీరియన్స్, మూమెంట్స్ లైఫ్ లాంగ్ మనకు నేర్పిస్తుంటాయి. అలాంటిదే ఈ సినిమా.. ఈచిత్రంలో నాది కేవలం 20 నుంచి 30 నిముషాల పాత్ర. మాత్రమే.. లాల్ (అమీర్) తో కలిసి ఉంటుంది.. తొలిసారి నాకు కాల్ వచ్చినపుడు నేను నమ్మలేదు. సాయంత్రం అమీర్‌ఖాన్ డైరెక్టర్ అద్వైత్ చందన్ వీడియో కాల్ చేసి మాట్లాడినపుడు నాకు చాలా ఎగ్జయిటింగ్‌గా అన్పించింది. ఇలాంటి క్యారెక్టర్లు చేయటం చాలా కష్టం.. ఇది నాకు కొత్తగా అన్పిస్తోంది. అమీర్‌గారు ప్రీప్రొడక్షన్ కు చాలా టైమ్ తీసుకోవటం వలన ఆ తర్వాత

# నేనెప్పుడూ కంపేర్ చేసుకోను: నాగచైతన్య

తనకు షూట్ చాలా ఈజీ అవుతుంది ..అది నాకు చాలా బాగా నచ్చింది. సినిమాలో లాల్ పాత్రలో నటించిన అమీర్‌కు ఎన్ని కష్టాలు వచ్చినా బయటికి చూయించకుండా అద్భుతంగా నటించారు.. ఆయన డిసిప్లిన్ ఉన్న వ్యక్తి తనతో నటించటం వలన తన నుంచి నేర్చుకున్నాను.. ఈచిత్రంలో నా పాత్ర పేరు బాలరాజు,, క్యారెక్టర్ నాకు స్పెషల్‌గా అన్పించింది.. 1948లో తాతాగారు ఈ టైటిల్ పేరుతో నటించిన చిత్రం సూపర్‌హిట్ అయ్యిందని నాకు చాలా హ్యాపీ అన్పించటంమే కాక బ్లెస్సింగ్స్ కూడ ఉన్నట్టు అన్పించింది.. గుంటూరుజిల్లా బోయపాలెం వద్ద పుట్టిన బాలరాజు ఆర్మీలో జాయిన్ అయిన విధానం ఇందులో చక్కగా చూపించటం జరిగింది.. ఇందులో తెలుగు నేటివిటీ చాలా వరకు కన్పిస్తుంది.. ఈసినిమాను తెలుగు జిల్లాల్లో కూడ షూటింగ్ చేయటం జరిగింది.. చిరంజీవిగారు పర్సనల్‌గా తీసుకుని విడుదల చేయటం చాలా ఆనందంగా ఫీల్ అవుతున్నాను.. ఇండస్ట్రీ అనేది చాలా క్రియేటివిటీ ఫీల్డ్.. టెక్నికల్‌గా ఇక్కడికి అక్కడికి తేడా అనేది ఏమీలేదు. ఒకదానికి ఒకదానికి నేనెప్పుడూ కంపేర్ చేసుకోను.. ఒక్కో డైరెక్టర్‌కు ఒక్కొకన విజనరీ క్రియేటివిటీ ఉంటుంది.. అంతేకానీ వారిని వీరినని కంపేర్ చేసుకోలేను. డైరెక్టర్ అద్వైత్ చందన్ చాలా మంచి డైరెక్టర్ తను నాకు చాలా బాగా గైడ్ చేశారు.. స్పెషల్ క్యారెక్టర్లు చేయటం అంటే చాలా ఇష్టం.. ఇక ముందు కూడ ఇలాంటి మంచి క్యారెక్టర్ వస్తే చేస్తాను. అమీర్‌గారి పక్కన చేయటం చాలా హ్యాపీగా ఉంది..






# పదేళ్ల సినీ ప్రయాణం పూర్తి

అతికొద్ది కాలంలోనే ప్రేక్షకుల హృదయాల్లో సుస్థిరస్థానం సంపాదించుకున్న చిత్ర నిర్మాణ సంస్థలు హారిక, అండ్ హాసిని క్రియేషన్స్... సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ నేటితో పదేళ్ల ప్రయాణాన్ని పూర్తిచేసుకున్నాయి. ఆగస్టు 9న 2012 న విడుదలైన జులాయి తో ప్రయాణాన్ని ఘనంగా



ప్రారంభించి మొదటిచిత్రంతోనే విజయాన్ని అందుకుని, మంచి అభిరుచి గల నిర్మాతలుగా పేరు తెచ్చుకున్నారు.. అల్లు అర్జున్, ఇలియానా జంటగాత్రివిక్రమ్ దర్శకత్వంలో రూపొందిన ఈ యాక్షన్ మూవీ తర్వాత ఇక వెనక్కి చూసుకోలేదు.. పదేళ్ల సినీ ప్రస్థానంలో ఈసంస్థల నుంచి 16 సినిమాలు వచ్చాయి. అందులో మెజారిటీ సినిమాలు ప్రేక్షకులను మెప్పించటం విశేషం. త్రివిక్రమ్ శ్రీనివాస్‌తో ఈ సంస్థలకు ప్రత్యేక అనుబంధం ఉంది. జులాయి నుంచి త్రివిక్రమ్ శ్రీనివాస్ దర్శకత్వంలో వస్తున్న అన్నిచిత్రాలను హారిక అండ్ హాసిని క్రియేషన్స్, పతాకంపై సూర్యదేవర రాధాకృష్ణ నిర్మిస్తుండటం విశేషం. ఇక సితార బ్యానర్‌పై సూర్యదేవర నాగవంశీ నిర్మాతగా యువ ప్రతిభకు పద్దెపీట వేస్తుంటారు. ఈ పదేళ్లలో ఈ రెండు బ్యానర్లలో జులాయి. సన్నాఫ్ సత్యమూర్తి , అఆ, ప్రేమమ్, అరవింద సమేత , జెర్సీ, భీష్మ, భీమ్లానాయక్, డిజె టిల్లు, అల వైకుంఠ పురములో ఇది పదికి పైగా బ్లాక్‌బస్టర్స్ వచ్చాయి.. ఇక ముందు కూడ తమకు అందరి అభి మానం, ఆశీస్సులు, ప్రేక్షకుల మద్దతు ఇలాగే ఉండాలని కోరుకుంటూ ప్రత్యేక వీడియోను విడుదల చేశారు..

---

# ‘స్వాతిముత్యం’ రిలీజ్ డేట్

గణేష్ హీరోగా ప్రముఖ చిత్ర నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై యువ నిర్మాత సూర్యదేవర నాగవంశీ నిర్మిస్తున్న చిత్రం స్వాతిముత్యం.. వర్ష బొల్లమ్మ హీరోయిన్.. లక్ష్మణ్ కె. కృష్ణ ఈచిత్రం ద్వారా దర్శకుడిగా పరిచయం అవుతున్నారు.. కంటెంట్ బలంతో దసరా శుభాకాంక్షలతో ప్రేక్షకుల ముందుకు ఈచిత్రం రాబోతోంది.. ఈచిత్రం విడుదల తేదీని ఖరారుచేశారు.



అక్టోబర్ 5న ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది..ఓ యువకుడు కథే ఈచిత్రం.. జీవితం, ప్రేమ, పెళ్లిపట్ల ఆలోచనలు, అభిప్రాయాలు అతని జీవిత ప్రయాణం ఎలా సాగిందన్నది ఈచిత్రం కథాంశంగా మలిచారు.. కుటుంబ సంబంధాలు, భావోద్వేగాలు తప్పనిసరి ప్రధానంగా. ఇవన్నీవి నోదాన్ని పుష్కలంగా పంచుతాయి.. సగటు సినిమా ప్రేక్షకుడిని అలరిస్తాయి. ప్రేమతో కూడిన వినోద భరిత కుటుంబ కథా చిత్రం స్వాతిముత్యం అని మేకర్స్ తెలిపారు.. ఇతరపాత్రల్లో నరేష్, రావురమేష్, సుబ్బరాజు, వెన్నెల కిశోర్,సప్తగిరి తదితరులు నటిస్తున్నారు.

---

ప్రేమమ్, సవ్యసాచి, కార్తికేయ చిత్రాలకు దర్శకత్వం వహించి తనకంటూ గుర్తింపు తెచ్చుకున్నారు చందూ మొండేటి.. తను దర్శకత్వం వహించిన చిత్రం కార్తీకేయ2.. క్రేజీ నిర్మాణ సంస్థ పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ, అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్ పతాకంపై ఎనర్జిటిక్ హీరో నిఖిల్, అనుపమ పరమేశ్వరన్ జంటగా నటించిన కార్తికేయ కు సీక్వెల్‌గా కార్తకేయ2 రాబోతోంది.. ఆగస్టు 13న గ్రాండ్‌గా చిత్రం రాబోతోంది.. ఈసందర్భంగా దర్శకుడు చందూ మొండేటి మాట్లాడారు.

# ఆయన సీన్ సీనిమాకే హైలెట్



కార్తికేయ1 హిట్ అవ్వటంతో ఇపుడు వస్తున్న సీక్వెల్‌కు ఆడియెన్స్ నుంచి మంచి స్పందన వస్తోంది.. కార్తికేయ1 లో నిఖిల్ హీరోగా చేయటంతో కార్తికేయ2లో నటించటం చాలా ఈజీ అయ్యింది.. అందులో మెడికల్ స్టూడెంట్‌గా నటిస్తే ఇందులో డాక్టర్‌గా నటించాడు.. శ్రీనివాస్‌రెడ్డి, ప్రవీణ్, వైవా హర్ష, వీరందరూ బిజీగా ఉన్నా ఈకథను నమ్మి మాతో ట్రావెల్ చేశారు. కార్తికేయ2లో స్వాతి పాత్రకు ఎక్కువ స్కోప్ లేదు. అందుకే స్వాతిని తీసుకోలేదు.. అయితే ఈసినిమా తొలిభాగం చూడకపోయినా సెకండ్ పార్ట్‌లో అర్థమైపోతుంది.. కథ హిమాచల్ ప్రదేశ్‌లో నడుస్తుంన్నందున అక్కడి వారు అయితే బాగుంటుందని అనుపమ్‌ఖేర్‌ను తీసుకోవటం జరిగింది.. ఆయన సీన్ సీనిమాకే హైలెట్‌గా ఉంటుంది.. దేవీపుత్రుడు సినిమాకు ఈ కథకు ఎటువంటి సంబంధాలు లేవు.. ఏకథకైనా నిర్మాతలు కొన్ని బౌండరీస్ ఇస్తారు.. దాన్ని బట్టే ఈ కథను చేయటం జరిగింది. కార్తికేయ2కు బడ్జెట్‌లో తీయటానికి చాలా ప్రీ ప్రొడక్షన్ వర్క్ చేయటం జరిగింది. అభిషేక్ అగర్వాల్, వివేక్ కూచిభొట్ల, మయాంక్ మమ్మల్ని నమ్మారు. రెండు పాండమిక్ పరిస్థితులు వచ్చినా వెనకడుగు వేయలేదు.. కాలభైవర మ్యూజిక్ బాగుంటుంది.. అందరూ చాలా బాగా సపోర్ట్‌చేశారు.. థియేటర్ ద్వారా ప్రేక్షకులకు బిగ్‌స్క్రీన్‌పై మంచి ఎక్స్‌పీరియన్స్ ఇవ్వాలని తీసిన సినిమా ఇది. ఈచిత్రాన్ని ఐదు సంవత్సరాల నుంచి15 సంవత్సరాల పిల్లలు చూస్తే నాకు చాలా హ్యాపీ ఎందుకంటే వారికి ఇతిహాసాలపై ఒక అవగాహన వస్తుంది..

---

# ‘విక్కీ ది రాక్‌స్టార్’ పాట

నూతన నటులు విక్రమ్, అమృత చౌదరి కలిసి నటించిన చిత్రం విక్కీ దా రాక్ స్టార్.. ప్రేక్షకులను అలరించేలా తెరకెక్కుతోంది, ఈచిత్రాన్ని హైప్రొడక్షన్ వాల్యూస్ జోడించి శ్రీమతి వర్ధిని నూతలపాటి సమర్పణలో స్టూడియో 97 ప్రొడక్షన్స్ బ్యానర్‌పై రూపొందుతోంది.. ఫ్లైట్ లిఫ్టినెంట్ శ్రీనివాస్ నూతలపాటి నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఇటీవల రిలీజ్ అయిన ఈ మూవీ ఫస్ట్ షేడ్‌ను విడుదల చేశారు. ప్రేమలోని మాధుర్యాన్ని తెలిపేలా రూపొందిన ఈ ఫస్ట్‌షేడ్‌కు మంచి స్పందన వచ్చింది.. ఈచిత్రంపై అంచనాలను పెంచేసింది.. సునీల్ కశ్యప్ సంగీతం అందిస్తు న్నారు.. ఈ చిత్రం నుంచి పిల్లా నువ్వు నాకు ప్రాణమే.. అనే లవ్ బ్రేకప్ సాంగ్‌ను యూనిట్ విడుదల చేసింది.. ప్రస్తుతం ఈ పాటకు మంచి ఆదరణ లభిస్తోంది.. నిర్మాతలు ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ప్రస్తుతం పోస్ట్‌ప్రొడక్షన్ పనులు జరుపుకుంటోంది..




ఇప్పటిదాకా ఎవరూ టచ్‌చేయిన సబ్జెక్టుతో ఈ మూవీ రాబోతోంది.. త్వరలో రిలీజ్ డేట్‌ను ప్రకటిస్తామని మేకర్స్ తెలిపారు.

---

# మహేష్ మచిడి తాజా చిత్రం ‘బాలకృష్ణ’



బహుముఖ ప్రతిభాశాలి, మిస్టర్ ఇండియా (కర్ణాటక) టైటిల్ విన్నర్ మహేష్ మచిడి నటిస్తున్న చిత్రం ‘బాలకృష్ణ’ మొదలైంది.. శ్రేష్ట్ ప్రొడక్షన్స్ పతాకంపై తెరకెక్కుతున్న ఈవిభిన్న కథాచిత్రానికి అమెరికాలో అమ్మకూచి ఫేమ్ రాధిక దర్శకత్వం వహిస్తున్నారు.. తరుణ్ కన్నా సినిమాటోగ్రఫీ చేస్తున్నారు.. ఈచిత్రం రెగ్యులర్ షూటింగ్ హైదరాబాద్‌లో జరుగుతోంది.. ఎటువంటి బ్యాగ్రౌండ్ లేకుండా స్వయం కృషితో అంచెలంచెలుగా ఎదుగుతున్న సెల్ఫ్‌మేడ్ హీరో మహేష్ మచిడి మాట్లాడుతూ, రాధికా కొండా చెప్పి కథ నాకు బాగా నచ్చిందని, కథ,స్క్రీన్‌ప్లే, మాలు కూడ ఆమే రాసుకున్నారని తెలిపారు. ఒకహైలీ టాలెంటెడ్ లేడీ డైరెక్టర్ టాలీవుడ్‌కు ఇంట్రడ్యూస్ అవుతున్నారని కచ్చితంగా చెప్పగలను అన్నారు.

విజయనగరం వార్త 25
గురువారం, 11 ఆగస్టు 2022 పార్వతీపురం మన్యం

## ప్లాస్టిక్ కవర్లు వాడితే చర్యలు : శానిటరీ ఇన్‌స్పెక్టర్



**సాలూరు, ఆగస్టు 10 ప్రభాతవార్త :**
కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదేశాల మేరకు నిషేధిత ప్లాస్టిక్ వాడకం నేరం అని ప్లాస్టిక్‌ని వాడకండిరా బాబు పోతారని అదికారులు చెబుతున్నా కొంత మంది బేఖాతరు చేస్తుండటంతో పట్టణ శానటరీ ఇన్‌స్పెక్టర్ మురళీధర్ ప్రత్యేక దృష్టి సారించి కఠిన చర్యలు తీసుకుంటున్నారు. అందులో భాగంగా బుధవారం ఉదయం స్థానిక కోటవీధి జంక్షన్‌లో లక్ష్మిగణపతి పచ్చళ్ళు కారం పొడులు, వాహనంలో ప్రజలకు ప్లాస్టిక్ కవర్లతో అమ్ముతుండగా శానిటరీ ఇన్‌స్పెక్టర్ సిబ్బంది వాటిని గుర్తించడం జరిగింది. ఆ వాహనాన్ని మున్సిపల్ కార్యాలయంకు తీసుకొచ్చి ఆ వ్యాపారస్తునికి మూడు వేలు అపరాధ రుస్టు విదించడం జరిగిందని, ఇకమీదట మళ్ళీ ప్లాస్టిక్ కవర్లులో విక్రయాలు జరిపితే కఠిన మైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించడం జరిగిందని స్థానిక విలేకర్లకు శానటరీ ఇన్‌స్పెక్టర్ తెలిపారు. మున్సిపల్ ఎన్విరాల్‌మెంటు సెక్రటరీ, శానటరీ సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

## కలవరాయి హైస్కూల్‌ను పరిశీలించిన విద్యాశాఖాధికారి

**బొబ్బిలి ఆగస్టు10 ప్రభాతవార్త :**
నాడు-నేడు పనులు జిల్లా విద్యాశాఖాధికారి కె.వెంకటేశ్వరరావు కలవరాయి పాఠశాలను పరిశీంచారు. మండలంలో కలవరాయి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను డిఇఒ మండల విద్యాశాఖాధికారి చెల్లా లక్ష్మణరావు కలవరాయి పాఠశాలలో జరుగుతున్న నాడు-నేడు పనులు, అనంతరం మధ్యాహ్న బోజనం పనితీరును పరిశీలించారు. ముందు నుంచే కష్టపడి చదవాలని 10వ తరగతి విద్యార్థులకు సూచించారు. నాడు-నేడు పనులు చూసి సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు జేఎస్‌ఎం రాజు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా



**గరుగుబిల్లి, ఆగస్టు 10 ప్రభాతవార్త :**
పంచాయతీరాజ్ శాఖ పరిధిలో సిబ్బంది సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానని పార్వతీపురం సమితి నాలుగో తరగతి ఉద్యోగల సంఘం అద్యక్షుడు గుంట్రెడ్డి కృష్ణప్రసాద్ అన్నారు. పార్వతీపురం ఎంపిడిఒ కార్యాలయ ఆవరణలో గరుగుబిల్లి, కొమరాడ, పార్వతీపురం మండలాలకు సంబంధించిన తాత్కాలిక ఉద్యోగుల సంఘం ఎన్నికలు నిర్వహించారు. అద్యక్షునిగా జి.కృష్ణప్రసాద్, కార్యదర్శిగా పి.వి మాధవరావు, ట్రెజరర్‌గా అలజంగి శ్రీకాంత్‌నాయుడు, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా వి.శ్రీనివాసరావు, అసోసియేట్ అద్యక్షుడిగా ఆర.సింహచలం, కార్యదర్శిగా వి.రమణమ్మ, కో ఆప్షన్ మెంర్‌గా వి.ప్రవీణ్‌తో పాటు పలువురు సభ్యులను ఏకగ్రీంగా ఎన్నుకున్నారు. జిల్లా రిటర్నింగ్ అధికారులు కె.రమేష్‌బాబు, బి.ప్రకాష్, గౌరవ అద్యక్షులు కె.మోహనరావు, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో మిమ్స్ ఎంబిబిఎస్ విద్యార్థి మృతి

### – మరో విద్యార్థికి గాయాలు

**నెల్లిమర్ల, ఆగస్టు 10 ప్రభాతవార్త :**
విజయనగరం రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని విజయనగరం - నెల్లిమర్ల రోడ్డులో ఊటగెడ్డ మలుపు వద్ద బుధవారం వేకువజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో మిమ్స్ మెడికల్ కళాశాలలో ఎంబిబిఎస్ నాలుగో సంవత్సరం విద్యార్థి చల్లగాలి హృషికేష్ జశ్వంత్ (21) మృతి చెందాడు. ఇదే మోటార్ సైకిల్‌పై ప్రయాణిస్తున్న ఎంబిబిఎస్ ద్వితీయ సంవత్సరం విదార్థి రాము తీవ్రగాయాల పాలయ్యాడు. విజయనగరంలో ఉన్న స్నేహితుల రూమ్‌కు మంగళవారం రాత్రి హృషికేష్ జశ్వంత్, రాము వెళ్లి తెల్లవారుజ్జామున 3 గంటల సమయంలో ద్విచక్రవాహనంపై నెల్లిమర్లలోని తాము ఉంటున్న రూమ్‌కు తిరిగి వస్తుండగా ఈ ప్రమాదం జరిగిందని తెలుస్తోంది. ఊటగెడ్డ మలుపు వద్ద ప్రైవేటు వ్యక్తులు వేసిన సరిహద్దు రాళ్లను బలంగా ఢీకొట్టడంతో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. అటుగా వెళ్తున్న వాహనదారులు 108కి సమాచారం అందించడంతో ఆ వాహనం వచ్చి వీరిద్దరిని సమీపంలో ఉన్న మిమ్స్ జనరల ఆసుపత్రికి తరలించారు. చికిత్స చేస్తుండగా జశ్వంత్ మృతి చెందాడు. రాము గాయాలతో బయటపడ్డాడు. మిమ్స్ కళాశాల యాజమాన్యం విద్యార్థి తల్లిదండ్రులకు సమాచారం అందించారు. అలాగే సంఘటన జరిగిన ప్రాంతం విజయనగరం రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోనికి కావడంతో రూరల పోలీసులు మిమ్స్‌కు చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. జశ్వంత్ మృతదేహాన్ని విజయనగరం జిల్లా కేంద్ర ఆసుపత్రిలో పోస్టుమార్టం చేసి తల్లిదండ్రులకు అప్పగించారు. మృతుడు జశ్వంత్ విజయవాడ అంబాపురం ప్రాంతానికి చెందిన వాడిగా చెబుతున్నారు. ఎంబిబిఎస్ విద్యార్థి మృతి చెందడం, మరో విద్యార్థి గాయపడడంతో మిమ్స్ కళాశాలలో తీవ్ర విషాదం నెలకొంది. జశ్వంత్ మృతదేహాన్ని చూసి సహవిద్యార్థులు భోరున విలపించారు. అలాగే కళాశాల యాజమాన్య ప్రతినిధులు కూడా సంతాపం ప్రకటించారు.

## సచివాలయ ఆరోగ్య మిత్రలుగా ఎఎన్‌ఎంలు



**శృంగవరపుకోట, ఆగస్టు 10 ప్రభాతవార్త :**
వైసిపి ప్రభుత్వం రోజురోజుకు సరికొత్త కార్యక్రమాలకు శ్రీకారం చుడుతుంది. ఆరోగ్యశ్రీ సేవలను మరింత సమర్థవంతంగా అందించేందుకు చర్యలు చేపట్టనుంది. ఇక ఆరోగ్యశ్రీ పరిధిలోకి ఎఎన్‌ఎంలు, ఎంఎల్‌హెచ్‌పిలకు తీసుకొచ్చే చర్యలు చేపట్టింది. ఆరోగ్యశ్రీ అమలు చేసే బాధ్యత ఎఎన్‌ఎంలు, ఎంల్‌హెచ్‌పిలకు అప్పగిస్తోంది. గ్రామీణ ప్రాంతాలలో పనిచేసే ఎఎన్‌ఎంలు, ఎంఎల్‌హెచ్‌పిలు ఇకపై సచివాలయ ఆరోగ్య మిత్రులుగా బాద్యతలు నిర్వమించనున్నారు. ఆరోగ్యశ్రీఓ పథకంకు సంబంధించి ఏఏ సేవలు అందుబాటులో ఉన్నాయో, ఎన్ని రకాల వ్యాధులకు చికిత్సలు అందిస్తారో, ఆరోగ్యశ్రీ ఏఏ ఆసుపత్రులలో అమల్లో ఉందో తదితర వాటిపై ఇప్పటికే వారికి శిక్షణ ఇచ్చినట్లు సమాచారం. ఇక జిల్లాలో 648 సచివాయాలు ఉన్నాయి. అలాగే జిల్లాలో ఆరోగ్యశ్రీ పథకంకు సంబందించి 30 నెట్‌వర్క్ ఆసుపత్రులు ఉన్నాయి. ఇందులో 16 ప్రైవేటు ఆసుపత్రులు, 14 ప్రభుత్వ ఆసుపత్రులు ఉన్నాయి. ఇక సచివాలయ పరిధిలో ఆరోగ్యశ్రీ సేవలు అందించే బాద్యత ఎ.ఎన్.ఎంలు, ఎంఎల్‌హెచ్‌పిలు నిర్వహించనున్నారు. గ్రామీణ ప్రాంతాలలో ప్రజలకు మరింత వైద్య సౌకర్యాలు అందించేందుకు వైసిపి ప్రభుత్వం మరో ముందుడుగు వేసింది.

## డిసిసిబి చైర్మన్ ఇంట్లో వివాహానికి హాజరైన ఎమ్మెల్యే



**వేపాడ, ఆగస్టు 10 ప్రభాతవార్త :**
జిల్లా కేంద్ర సహకార బ్యాంకు చైర్మన్ వేచలపు వెంకట చిన రాము నాయుడు ఇంట్లో బుధవారం జరగనున్న వివాహానికి సంబందించిన వేడుకలో స్థానిక ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాస రావు, మాజీ ఎమ్మెల్యే శోభాహైమావతి, ఎల్.కోట ఎంపిపి గేదెల శ్రీనివాసరావు, కొత్తవలస మాజీ ఎంపిపి గొరపల్లి శివ తదితరులు హాజరై పెళ్లి కుమారుడు వేచలపు మహేంద్రనాయుడును ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విందు భోజనాన్ని ఆరగించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అద్యక్షులు ముమ్మ్మాలూరి జగ్గిబాబు ఇంకా వైసిపి నాయకులు రెహమాన్, జగదీష్, టి.వి రమణ, దొగ్గ శ్రీను, గొర్రుపోటు వెంకటరమణ, బూసరి నారాయణమూర్తి, గోగాడ పెదనాయుడు, గండి శ్రీరామ్మూర్తి, జగదాంబనాయుడు, భోజంకి రామునాయుడు, కండిపల్లి పెదనాయుడు, పిటిసి నాయుడు, పలువురు కార్యకర్తలు, అదికసంఖ్యలో బందువులు, చుట్టాలు పాల్గొని పెండ్లి కుమారుడికి ఆశీస్సులు అందజేశారు. అలాగే పెండ్లి కుమారుడి తల్లిదండ్రులు చిట్టిబాబు, చిట్టి అమ్మాజీ, పెదనాన్న నానిబాబు, తదితరులు పాల్గొన్నారు.

## సాఖిగెడ్డ వంతెనను సందర్శించిన ఎమ్మెల్యే



**పార్వతీపురం రూరల్, ఆగస్టు 10 ప్రభాతవార్త:**
ఇటీవల కాలంలో ఎగువన గల కొండ ప్రాంతంలో కురిసిన భారీ వర్షాలకు ఆకస్మాత్తుగా ఉప్పొంగిన సాకిగెడ్డ ప్రవహానికి తాళ్ళబురిడి గ్రామం, ములగ గ్రామాలకు మద్య గెడ్డపైన గల వంతెన కొట్టుకు పోయిన విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే అలజంగి జోగారావు బుధవారం మధ్యాహ్నం తాళ్లబురిడీ గ్రామానికి విచ్చేసిన స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులతో కలిసి గెడ్డ ప్రాంతాన్ని సందర్శించడం జరిగింది. ఈ వంతెన తెగిపోవడం మూలంగా తాళ్లబురిడి గ్రామం మీదుగా ములగ గ్రామాలకు పూర్తిగా రాకపోకలు స్తంభించాయని ఎమ్మెల్యే ఆయా గ్రామాల ప్రజల తెలుపగా తప్పకుండా ఈ వంతెన పున:నిర్మాణం కోసం అదికారులతో మాట్లాడి చర్యలు తీసుకోవడం జరుగుతుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు మండల పార్టీ అద్యక్షులు బోమ్మి రమేష్, వైసిపి సీనియర్ నాయకులు బలగ నాగేశ్వరరావు, బి.కృష్ణమూర్తి, వివిధ గ్రామాల సర్పంచ్, ఎంపిటిసి సభ్యులు వైసిపి సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు వెంట ఉన్నారు.

## గిరిజన హక్కుల కోసం ఐక్యతగా పోరాడుదాం



**గుమ్మలక్ష్మీపురం, ఆగస్టు 10 ప్రభాతవార్త :**
కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజన హక్కులను కాలరాస్తున్న ప్రస్తుత తరుణంలో పార్టీలకు, సంఘాలకు అతీతంగా గిరిజనులంతా ఒక్కటిగా పోరాడి గిరిజన హక్కులను కాపాడాల్సిన బాద్యత అందరిపై ఉందని పలువురు గిరిజన నేతలు పిలుపునిచ్చారు. స్థానిక వైటిసి భవన ప్రాంగణంలో పలు గిరిజన సంఘాల నేతలు ప్రపంచ ఆదివాసీ దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో గిరిజన ఆచార సంప్రదాయాలు భవిష్యత్ తరాల వారికి తెలియజేయాలని పలువురు గిరిజన ప్రతినిదులు పిలుపునిచ్చారు. ఆదివాసీ దినోత్సవం సందర్భంగా స్థానిక విద్యాసంస్థలకు చెందిన విద్యార్థినీలు దింసా నృత్యాలను ప్రదర్శించిన తీరు అందరినీ ఆకట్టుకున్నాయి ఈ సందర్భంగా కొమరాడ చెందిన ఆంద్ర కోయి నృత్య కళాకారులు పూర్వ ఆదివాసీల వేష ధారణలతో గిరిజన ఆచార సంప్రదాయబద్దంగా వస్తున్న డప్పువాయిద్యాల ప్రదర్శన అందరినీ ఆకర్షించాయి. ఈ కారక్రమం చల్లని వాతావరణంలో గిరిజనుల ఆనందోత్సవాల మధ్య ఈ వేడుకలో ప్రశాంతంగా ముగిశాయి. ఈ కార్యక్రమంలో ఎల్విన్‌పేట, చెముడుగుడ, ఎంపిటిసిలు టి.జగదీశ్వరి, ఎం.రమణ లక్కగూడ, ఇరిడి మాజీ సర్పంచ్‌లు కె.కళావతి, బి.పద్మావతి పాల్గొనగా ఆదివాసీ వికాస్ పరిషత్ జిల్లా అద్యక్షులు ఆరిక దర్మారావు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు పాడి సుధాకరరావు, మండంగి బూషణ గిరిజన ఉద్యోగుల సంఘం నేత ఎస్.కృష్ణబాు, ఎల్విన్‌పేట ఎస్.ఐ షణ్ముక్, గిరిజన సంఘం నాయకులు కె.ఆవినాష్, మల్లేష్, ఉపాధ్యాయ సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## హర్ ఘర్ తిరంగా పై శిక్షణ కార్యక్రమం



**దత్తిరాజేరు, ఆగస్టు 10 ప్రభాతవార్త :**
మండల కార్యాలయ భవనంలో ఆజాద్ కా అమృత్ మహోత్సవంలో భాగంగా నిర్వహిస్తున్న హార్ ఘర్ తిరంగాపై శిక్షణా కార్యక్రమాన్ని ఎంపిడిఒ సుబ్రహ్మణ్యం నిర్వహించారు. ఈ నెల 13,14,15 తేదీల్లో ప్రతి ఇల్లు కార్యాలయాల్లో అంతట త్రివర్ణ పతాకం ఎగురవేయాలని అన్నారు. ముఖ్యంగా వలంటీర్లు వెలుగు సిబ్బంది సచివాలయ సిబ్బంది టీచర్లు ప్రత్యేక శ్రద్ద తీసుకుని ప్రజలలో అవగాహన కల్పించాలని ఈ శిక్షణ కార్యక్రమంలో ఉద్దేశించి మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎంపిపి గేదెల సింహాద్రప్పల నాయుడు మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లు పూర్తవుతున్న తరుణంలో దేశవ్యాప్తంగా ఆజాద్‌కా అమృత్ మహోత్సవాలు కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తుందని దానిలో భాగంగా మనవంతు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఇఒ వెంకటరావు, ఎపిఒ సత్యవతి, వలంటీర్లు పాల్గొన్నారు.

## మూలిగూడ పాఠశాల విద్యార్థులకు ఆటల పోటీలు



**కురుపాం, ఆగస్టు 10 ప్రభాతవార్త :**
మండలంలోని మూలిగూడ ప్రాథమిక పాఠశాల విద్యార్థినీ విద్యార్థులకు బుధవారం ఆటల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్.సి, ఎస్.టి ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అద్యక్షులు, పాఠశాల ప్రదానోపాద్యాయుడు సామల సింహాచలం మాట్లాడుతూ 76 స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని పాఠశాలలో చదువుతున్న బాలబాలికలకు రన్నింగ్, ఖోఖో, క్యారమ్స్ తదితర ఆటల పోటీలను నిర్వహించినట్లు ప్రదానోపాధ్యాయులు తెలిపారు. ఆటల పోటీల వలన పిల్లల్లో అంతర్గత ప్రతిభ తెలుస్తుందని, పోటీతత్వం అలవరుచుకోవడానికి మనోవికాసానికి, ఆరోగ్యానికి దోహద పడతాయన్నారు. ఈ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు ఆగస్టు 15న బహుమతులు ప్రదానం చేయడం జరుగుతుందని తెలిపారు.

## జాతీయతా భావంపై జిందాల్ విద్యార్థులు ర్యాలీ



**కొత్తవలస, ఆగస్టు 10 ప్రభాతవార్త :**
జాతీయతా భావం కలగాలని ప్రజలలో దేశభక్తి పెంపొందించాలని కోరుతూ బుధవారం మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలలు ప్రైవేటు పాఠశాలలో ర్యాలీలు అవగాహన సదస్సులు నిర్వహించారు. ఒ.పి జిందాల్ భారతి విద్యామందిర్‌లో పాఠశాలలో జరిగిన ర్యాలీలలో పాఠశాల ప్రదానోపాధ్యాయుడు ప్రిన్సిపాల్ పి.విశ్వనాథం ఆధ్వర్యంలో జరిగిన ర్యాలీలో పాఠశాల సిబ్బది, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి విద్యామందిర్ సెక్రటరీ దినేష్‌శర్మ, జాయింట్ సెక్రటరీ గోపాలకృష్ణలు మాట్లాడుతూ దేశభక్తిని పెంపొందించేందుకు విద్యార్థి దశ నుంచే అలవరుచుకోవాలని కోరారు.

## ఘనంగా యుటిఎఫ్ ఆవిర్భావ వేడుకలు



**గరివిడి, ఆగస్టు 10 ప్రభాతవార్త :**
పాఠశాలల విలీన ప్రక్రియను తక్షణమే నిలుపుదల చేయాలని యుటిఎఫ్ నేతలు ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. సిపిఎస్ రద్దు చేయాలని, బదిలీల షెడ్యూల్ ప్రకటించాలని వారు కోరారు. యుటిఎఫ్ 49వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ గరివిడి కార్యాలయ ప్రాంగణంలో జెండాను ఆవిష్కరించారు. కార్యాలయంలో యుటిఎఫ్ గత 49 ఏళ్ళల్లో సాదించిన విజయాలు ఈ సందర్భంగా మననం చేసుకున్నారు. ఉద్యమమే హక్కుల సాధనకు మార్గమని ఉపాద్యాయ లోకం నినదించింది. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా గౌరవాద్యక్షులు ఎ.సత్యశ్రీనివాస్, మండలాద్యక్ష ప్రదాన కార్యదర్శులు మీసాల రవికుమార్, సూరి శ్రీనివాస్, ప్రతినిధులు ఎం.రఘునాథరాజు, అల్లం కనకేశ్వరరావు, జి.లక్ష్మి, బి.రాజశేఖర్, సత్యనారాయణ, సతీష్, బంగార్రాజు సత్యం, వరప్రసాద్ తదితరులు యుటిఎప్ సాదించిన ప్రగతిని వివరించారు. ప్రభుత్వ వైఖరిపై వీరంతా మండిపడ్డారు. పాఠశాలల విలీనంపై ప్రజల్లో తిరుగుబాటు వచ్చిందన్నారు. సిపిఎస్ రద్దు చేయక ప్రభుత్వం మొండివైఖరి అవలంబించడం దుర్మార్గమైన చర్యగా వారు ఆవేదన వ్యక్తం చేశారు.

## పైడితల్లమ్మ జాతర మహోత్సవ తేదీలు ఖరారు



**విజయనగరం (ప్రభాత వార్త) :**
ఉత్తరాంధ్రల ఇలవెల్పు శ్రీశ్రీ పైడితల్లమ్మ జాతర మహోత్సవ తేదీలు ఖరారయ్యాయి. సెప్టెంబర్ 21 నుంచి నవంబర్ 2వ తేదీ వరకు జరగనున్నాయి. సెప్టెంబర్ 17న పందిరరాట, 21న మండల దీక్ష ప్రారంభం, అక్టోబర్ 10న తొలేళ్ల ఉత్సవం, 11న సిరిమానోత్సవం జరిపిస్తారు. 13న అర్ధ మండల దీక్షలు ప్రారంభమవు తాయి. 18న తెప్పోత్సవం, 30న కలశ జ్యోతి ఊరేగింపు నిర్వహిస్తారు. నవంబర్ 1న ఉయ్యాల కంబాల ఉత్సవం, 2న ఛండీహోమం, దీక్షా విరమణ చేపడతారు.

## ఆరోగ్యమే మహాభాగ్యం : డాక్టర్ జాడ శ్రీకాంత్



**విజయనగరం (ప్రభాత వార్త) :**
ఆరోగ్యమే మహాభాగ్యమని డాక్టర్ జాడ శ్రీకాంత్ అన్నారు. ఆలయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 105 ఆధ్వర్యంలో వాజీ ఛానల్ మేనేజింగ్ డైరెక్టర్ గణపతి నీడి శ్రీనివాసరావు జన్మదినం సందర్భంగా దాసన్నపేట రైతుబజారులో ఏర్పాటు చేసిన వైద్యశిబిరంలో పాల్గొని మాట్లాడారు. ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలని, కోవిడ్ అనంతర పరిణామాలలో ప్రతీ ఒక్కరిలో ఏదో ఒక అనారోగ్య సమస్యలు తలెత్తుతున్న నేపథ్యంలో రోడ్డుపై తయారయ్యే ఆహార పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు. జంక్ ఫుడ్ తినకూడదని సూచించారు. ఈ సందర్భంగా ప్రముఖ కీళ్లు, ఎముకల వైద్య నిపుణులు డాక్టర్ భూపతి, ఇఎన్‌టి వైద్యులు డాక్టర్ నాగమనోహర్‌లు రైతులకు, సీనియర్ సిటిజన్స్‌కు ఉచితంగా తనిఖీలు చేశారు. వైద్య శిబిరంలో పాల్గొన్న డాక్టర్లకు వాజీ ఛానల్ మేనేజింగ్ డైరెక్టర్ గణపతినీడి శ్రీనివాసరావు, లయన్స్‌క్లబ్ పూర్వ గవర్నర్ సముద్రాల గురుప్రసాద్‌లు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎం.సుభద్రాదేవి, రైతు బజారు ఎస్టేట్ అధికారి నాయుడు, అలయన్స్ క్లబ్ సభ్యులు, వాజీ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రతీ ఒక్కరూ క్రీడల్లో రాణించాలి



**విజయనగరం (ప్రభాత వార్త) :**
ఈనెల 5వ తేదీ నుండి 7వ తేదీ వరకు విశాఖపట్నం జిల్లాలోని గాజువాక ఇండోర్ స్టేడియంలో నేషనల్ టైక్వాండో రిఫరీ సమినార్ జరిగింది. ఇందులో విజయనగరం జిల్లాకు చెందిన 19 మంది పాల్గొన్న సక్సెస్‌ఫుల్‌గా కంప్లీట్ చేశారు. వీరిని రాష్ట్ర కార్యదర్శి అచ్యుత రెడ్డి టైక్వాండో ఫెడరేషన్ ఆఫ్ ఇండియా రిఫ్రిస్ కమిటీ చైర్మన్ అతుల్ పొంగవుతురా తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కె.శ్రీహరి, జిల్లా తైక్వాండో అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు గురనా అయ్యలు, సి.హెచ్.వేణుగోపాలరావు వీరికి అభినందనలు తెలిపారు. ప్రతీ ఒక్కరూ క్రీడల్లో రాణించాలన్నారు.

## నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపిన మంత్రులు



**భోగాపురం, ఆగస్టు 10 ప్రభాతవార్త :**
నెల్లిమర్ల నియోజకవర్గం ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు ఇంట పెళ్లి సందడి నెలకొంది. ఆయన పెద్దకుమారుడు బడ్డుకొండ మణిదీప్‌నాయుడు వివాహ నిశ్చితార్థ వేడుక బుధవారం స్థానిక సన్‌రే రిసార్ట్స్‌లో అంగరంగ వైభవంగా జరిగింది. కార్యక్రమంలో మంత్రులు బొత్స సత్యనారాయణ, దర్మానప్రసాదరావు, పీడిక రాజన్నదొర, గుడివాడ అమర్‌నాద్, బూడి ముత్యాలనాయుడు, ఎంపిలు బెల్లాన చంద్రశేఖర్, ఎం.వి.ఎస్ సత్యనారాయణ, ఎమ్మెల్యేలు కోలగట్ల వీరభద్రస్వామి, కంబాల జోగులు, గొర్లె కిరణ్‌కుమార్, నంబూరి శంకరరావు, బొత్స అప్పలనర్సయ్య, కడుబండి శ్రీనివాసరావు, శంబంగి వెంకటచినఅప్పలనాయుడు, జడ్పీచైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, ఎమ్మెల్సీలు సురేష్‌బాబు, పాకలపాటి రఘువర్మ, ఇందుకూరి రఘురాజు, పాలవలస విక్రమ్, వైఎస్సార్ సిపి నాయకులు కందుల రఘుబాబు, కాకర్లపూడి శ్రీనివాసరాజు, ఉప్పాడ సూర్యనారాయణ రెడ్డి పాల్గొని నూతన వదూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.

## కులంపేరుతో దూషించిన వ్యక్తిపై దర్యాప్తు



**పాచిపెంట, ఆగస్టు 10 ప్రబాతవార్త :**
మండలంలో మోదుగ పంచాయతీలో గల లోవగిరిజన గ్రామానికి చెందిన అప్పలరాజుని కులంపేరుతో దూషించి చేయి చేసుకున్న వ్యక్తిని పార్వతీపురం డిఎస్పీ సుబాష్ బుధవారం విచారణ చేశారు. పోలీసుల వివరాలు ప్రకారం మండల కేంద్రానికి చెందిన యడ్ల సన్యాసి, లోవ గ్రామానికి చెందిన అప్పలరాజు తనకు ఇవ్వాల్సిన పాత బాకీ అడిగినందుకు తనను కొట్టి, తిట్టి నట్లు పోలీసులకు పిర్యాదు చేశారు. ఆ మేరకు పార్వతీపురం డిఎస్పీ మండల కేంద్రమైన పాచిపెంట గ్రామానికి చెందిన యడ్ల సన్యాసి పిలిచి విచారణ చేశారు. అనంతరం మండల కేంద్రంలో గల మినీ గుకులం విద్యార్థులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల మానసికంగా అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలంటే విద్యనభ్యసించాలని ఆయన విద్యార్థులకు హితవు పలికారు. ఈయన వెంట ఎస్.ఐ ఎం.వి.రమణ సిబ్బంది పాల్గొన్నారు.

## అమృత్ ఉత్సవాలను నిర్వహించే అర్హత బిజెపి ప్రభుత్వానికి లేదు



**గజపతినగరం, ఆగస్టు 10 ప్రభాతవార్త :**
ఆజాదికా అమృత్ మహోత్సవాలు నిర్వహించే హక్కు కేంద్ర ప్రభుత్వానికి లేదని సిఐటియు జిల్లా ఉపాధ్యాక్షురాలు వి.లక్ష్మి అన్నారు. పురిటిపెంట పంచాయితీ కార్యాలయం వద్ద ఆమె బుధవారం ఈ మేరకు కరపత్రం విడుదల చేశారు. ఎందరో మహానుభావులు బ్రిటిష్ వారితో పోరాడి తమ ప్రాణాలను సైతం ఫణంగా పెట్టి దేశానికి స్వాతంత్ర్యంను సంపాదించి పెట్టారని అన్నారు. స్వాతంత్ర్య పోరాటంలో ఎటువంటి పాత్ర లేని బిజెపి ఆర్ఎస్ఎస్ సంఘనాయకులు 75ఏళ్ల స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఆజాదికా అమృత్ మహోత్సవాలను జరుపుకోవాలని ప్రధానమంత్రి మోడీ పిలుపునివ్వడం విడ్డూరంగా ఉందని అన్నారు. నేడు దేశంలో కార్మికులు ప్రజలు అనేక సమస్యలతో సతమతమవుతున్నారని అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలన్నింటినీ ప్రైవేటు పరంచేస్తున్నారని ఆమె ఆరోపించారు. 13న గజపతినగరంలో నిర్వహించనున్న సదస్సును జయప్రదం చేసేందుకు అన్ని వర్గాలు ముందుకు రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు కృష్ణ, లక్ష్మణ, నాగరాజు, శంకరరావు తదితరులు పాల్గొన్నారు.

11-8Pg10:Layout 1 8/11/22 12:26 AM Page 1



# ఐసిసి ర్యాంకింగ్స్‌లో నంబర్ 2 సూర్యకుమార్




**దుబాయ్:** ఐసిసి టి20 ర్యాంకింగ్స్‌లో టీమిండియా స్టార్ బ్యాటర్ మిస్టర్ 360 సూర్యకుమార్‌యాదవ్ అగ్రస్థానం అందుకోలేకపోయాడు. బుధవారం ఐసిసి విడుదలచేసిన టి20 ర్యాంకింగ్స్‌లో సూర్య 805 పాయింట్లతో తన రెండోస్థానం నిలబెట్టుకోగలిగాడు. ఇక పాక్ కెప్టెన్ బాబర్ ఆజామ్ 818 తన అగ్రస్థానాన్ని కాపాడుకున్నాడు. వెస్టిండీస్‌తో టీ20 సిరీస్‌లో ఓపెనర్‌గా సత్తాచాటిన సూర్యకుమార్ యాదవ్ పాకిస్థాన్ కెప్టెన్ బాబర్ అజమ్‌ను వెనక్కినెట్టి అగ్రస్థానంలోకి వెళతాడని అందరూ అంచనావేసారు. కాని వెస్టిండీస్‌తో చివరి టి20లో ఆతనికి టీమిండియా మేనేజ్‌మెంట్ రెస్ట్ ఇచ్చింది. దాంతో 805 పాయింట్లతో సూర్యకుమార్ యాదవ్ రెండోస్తానంలోనే నిలవాల్సి వచ్చింది. మహ్మద్ రిజ్వాన్, ఎయిడెన్ మార్క్‌రమ్, డేవిమలన్ వరుసగా 3,4,5 ర్యాంకుల్లో కొనసాగారు. వెస్టిండీస్‌తో ముగిసిన ఐదు టి20ల సిరీస్‌లో నిలకడగా రాణించిన శ్రేయస్ అయ్యర్ ఆరుస్థానాలుపైకి ఎగబాకి 19వ స్థానంలోనిలిచాడు. చివరి టి20లో అయ్యర్ 40 బంతుల్లోనే 64 పరుగులుచేసాడు. ఈ సిరీస్‌లో మొత్తంగా 115 పరుగులు సాధించిన టీమిండియా యువ వికెట్‌కీపం బ్యాటర్ రిషబ్‌పంత్ 66వ స్థానంనుంచి 59వ ర్యాంకుకు చేరాడు. భారతమాజీ కెప్టెన్ విరాట్‌కోహ్లి 528 పాయింట్లతో 32వ స్థానానికి పడిపోగా కెఎల్‌రాహుల్ 555 పాయింట్లతో 25వ స్థానంలోనిలిచాడు. ఇక భారత కెప్టెన్ రోహిత్‌శర్మ 599 పాయింట్లతో 16వ స్థానంలో కొనసాగుతున్నాడు. బౌలింగ్ ర్యాంకింగ్స్‌లో టీమిండియా లెగ్‌స్పిన్నర్ రవిబిష్ణోయ్ దుమ్మురేపాడు. వెస్టిండీస్‌తో టి420 సిరీస్‌లో ఎనిమిది వికెట్లు తీసిన ఆతడు ఏకంగా టాప్50లోకి చేరాడు. 481 పాయింట్లతో కెరీర్‌బెస్ట్ 44వ ర్యాంకు సాధించాడు. సిరీస్‌లో రెండోమ్యాచ్‌లో ఆరువికెట్లుతో రాణించినా విండీస్‌బౌలర్ ఒబెడ్‌మెకాయ్ 28వ స్థానంనుంచి 35వ స్థానానికి పడిపోయాడు. ఇక టీమిండియా పేసర్ హార్షల్‌పటేల్ విషయానికొస్తే ఒకస్థానం దిగజారి 28వ ర్యాంకుకు పడిపోయాడు. మరోఫాస్ట్‌బౌలర్ భువనేశ్వర్‌కుమార్ తొమ్మిదో ర్యాంకుకు దిగజారాడు. ఇలా ఉంటే ఆస్ట్రేలియా స్టార్‌జోష్ హేజిల్‌వుడ్ 792 పాయింట్లతో అగ్రస్థానంలో ఉన్నాడు.



## మాస్టర్ బ్లాస్టర్ కొత్త అవతారం

**ముంబయి:** టీమిండియా దిగ్గజం మాస్టర్ బ్లాస్టర్ సచిన్ టెండూల్కర్ కొత్త అవతారమెత్తాడు. తన సోదరుడు నితిన్ టెండూల్కర్ కుమార్తెపెళ్లి సందర్భంగా సచిన్ సాంప్రదాయ దుస్తుల్లో మెరిశాడు. గోధుమ కలర్‌షేర్వాణీధరించిన సచిన్ ఎర్రతల పాగాతో రాజవంశీయుడిగా కనిపించాడు. ఇదే న్యూస్ సచిన్ స్వయంగా ట్వీట్‌చేసాడు. వెడ్డింగ్.. షాదీ సెలబ్రేషన్ అంటూ హ్యాష్‌ట్యాగ్ జతచేసాడు. నా అన్న నితిన్‌కూతురు పెళ్లి అందుకే ఈ డ్రెస్‌తో పాటు ఫేటాను ధరించానంటూ ట్వీట్‌చేసాడు. టీమిండియా మాజీ ఆల్‌రౌండర్‌యువరాజ్‌సింగ్ సరదాగా స్పందించాడు. సచిన్‌ను టీజ్‌చేస్తూ ఓయ్ సచిన్‌కుమార్ హే అంటూ పేర్కొన్నాడు.



## నా కౌంట్‌డౌన్ మొదలైంది

### టెన్నిస్ తార సెరీనా విలియమ్స్

**న్యూయార్క్:** గెలిచితీరాలన్న లక్ష్యంతో టెన్నిస్‌కోర్టులో ప్రవేశించిన అమెరికా టెన్నిస్‌తార సెరెనా విలియమ్స్ 23 గ్రాండ్‌స్లామ్‌లను తన ఖాతాలో వేసుకుంది. అలా గెలుస్తూనే స్టెఫీగ్రాఫ్, క్రిస్ ఎవర్ట్, మార్టినా నవ్రాతిలోవా వంటి దిగ్గజాలను దాటేసింది. 2017లో రెండునెలల గర్భిణిగా ఆసీస్ ఓపెన్ సాధించింది. ఆమెకు 23వ టైటిల్‌గా ఆసీస్ ఓపెన్ నిలిచింది. మార్గరెట్‌కోర్టు దాటేందుకు యత్నించి అడుగుదూరంలోనే నిలిచింది. ఆసమయంలో ఆమె కుటుంబానికే ప్రాధాన్యం ఇచ్చింది. ఇపుడు ఈ 41 ఏళ్ల టెన్నిస్ దిగ్గజం ఆటకు వీడ్కోలు చెపుతోంది. వ్యక్తిగత జీవితం పిల్లలు ఈ రెండింటిలో ఏదో ఒకదాన్ని ఎంచుకోవాలని ఎప్పుడూ అనుకోలేదని, అది న్యాయం కాదని, కానీ నాకు ఇపుడు 41 ఏళ్లు. నేను ఏదో ఒకటి ఇవ్వాలి. నేనుగనుక ఒక అబ్బాయి అయితే ఇప్పుడే రిటైర్‌మెంట్‌గురించి ఆలోచించాల్సిన అవసరం ఉండేదికాదు. నాభార్య పిల్లల్ని కనేందుకు శారీరక శ్రమకు గురవుతుంటే నేను ఆటపై దృష్టిపెట్టి విజయాలు సొంతంచేసుకునేదాన్ని. టామ్‌బ్రాడీకంటే ఎక్కువ ఆడేదాన్ని. రిటైర్మెంట్ అన్న పదమే నాకు నచ్చదు. అది ఆధునిక పదంలా ఉండదు. వీడ్కోలుగురించి చాలారోజులుగా ఆలోచిస్తున్నా. జీవితంలో భిన్నదిశలో ప్రయాణించడానికి నిర్ణయం తీసుకోవాల్సిన సమయం వస్తుంది. ఆ సమయంలోనే చాలా కష్టంగా ఉంటుంది. నా కౌంట్‌డౌన్ మొదలైంది అంటూ తన వీడ్కోలుగురించి ఉద్వేగంగా స్పందించింది. రిటైర్మెంట్‌కు ఖచ్చితమైన గడువు చెప్పలేదు. యుఎస్ ఓపెన్‌లో పాల్గొంటానని చెప్పింది. ఇక కుటుంబపరంగాచూస్తే సెరెనా భర్త అలెక్సిస్ ఒహానియన్. ఆయన రెడిట్ సహ వ్యవస్థాపకుడు. 2017లో వారికి ఒక పాప ఒలింపియా జన్మించింది. టెన్నిస్ తర్వాత సెరెనా తన వెంచర్‌క్యాపిటల్ సంస్థపై ఫోకస్ పెట్టాలనుకుంటున్నది. దీనికి కింద మహిళలు, ఇతర వర్ణాలవారి వ్యాపారాల్లో పెట్టుబడులు పెట్టాలని నిర్ణయించింది.

## ముంబయి ఇండియన్స్ రెండు విదేశీ జట్లకు పేర్లుఖరారు



**న్యూఢిల్లీ:** ఐపిఎల్‌లో అత్యంత విజయవంతమైన టీమ్‌గా నిలిచినముంబయి ఇండియన్స్ ఇతర టి20 లీగ్‌ల్లో కొనుగోలు చేసిన రెండు జట్లకు పేరుపెట్టింది. రిలయన్స్ అధినేత ముఖేష్ అంబాని నేతృత్వంలోని ముంబై ఇండియన్స్ యుఎఇ క్రికెట్‌లీగ్‌తోపాటు దక్షిణాఫ్రికా లీగ్‌లోను ఫ్రాంచైజీలు కొనుగోలుచేసింది. ఈ రెండు జట్లకు ముంబై ఇండియన్స్ బ్రాండ్‌ప్రతిబింబించే పేర్లుపెట్టింది. యుఎఇలీగ్‌లో జట్టుకు ఎంఐఎమిరేట్స్, దక్షిణాఫ్రికాలో కొనుగోలుచేసిన ఫ్రాంచైజీకి ఎంఐకేప్‌టౌన్‌గా పేర్లుపెట్టింది. ఈసమాచారం ముంబై ఇండియన్స్ తన అధికారి ట్విట్టర్ హ్యాండిల్‌పై ప్రకటించింది. ఈరెండుజట్లకు స్వాగతం పలుకుతున్నామనే క్యాప్షన్‌తో ఒక ప్రకటన విడుదలచేసింది. ఫ్రాంచైజీల పేర్లతోపాటు అదే జెర్సీలను ఆటగాళ్లు ధరిస్తారని ప్రకటించింది. ముంబై ఇండియన్స్ జెర్సీ బ్లూ,గోల్డ్‌లతోకలిసిన దుస్తులే యుఎఇ, దక్షిణాఫ్రికా క్రికెట్ లీగ్‌లలో కొనసాగిస్తారు. నీతా అంబాని మాట్లాడిన వ్యాఖ్యలు కూడా ట్విట్టర్‌లో పోస్టుచేసారు. మా వన్‌ఫ్యామిలిలోకి సరికొత్త ఫ్రాంచైజీలు ఎంఐ ఎమిరేట్స్ ఎంఐ కేప్‌టౌన్‌ను స్వాగతించడం చాలా సంతోషాన్నిస్తున్నది. ఎంఐతో మాకు క్రికెట్‌కు మించిన అనుబంధం ఉంది. ఇక మా తాజా ఫ్రాంచైజీలు ఒకేనైతికతను అనుసరిస్తాయి. ముంబయి ఇండియన్స్ స్థాయిని మరింత ఉన్నతస్థాయికి తీసుకెళతాయని ఖచ్చితంగా నమ్ముతున్నానని ఆమె పేర్కొన్నారు. దక్షిణాఫ్రికా క్రికెట్‌లీగ్‌లో చెన్నై సూపర్‌కింగ్స్ కొనుగోలుచేసిన జోహాన్నెస్‌బర్గ్ ఫ్రాంచైజీకి జోహాన్స్‌బర్గ్ సూపర్‌కింగ్స్‌గా పేరుపెట్టింది. ఇదే అంశాన్ని ట్విట్టర్ వేదికగా ప్రకటించింది.

## మీ ప్రేమతో నన్ను.. చంపేసేటట్టున్నారు!

### శిఖర్‌ధావన్ ఫన్నీ విడియో



**న్యూఢిల్లీ:** ఫన్నీ వీడియోలు తయారుచేయడంలో సీనియర్ క్రికెటర్ శిఖర్‌ధావన్‌కు మించినోళ్లు ఉండరు. ఎవరైనా తెలిసిన వాళ్ల ఇంటికి వెళితే వాళ్లుచేసే అతిథి మర్యాదలు మామూలుగా ఉండవు. తిండిసమయంలో ఈ ప్రేమ మరింత ఎక్కువవుతుంది. మనం వద్దన్నా కూడా తినండి తినండి అంటూ వడ్డిస్తారు. తాజాగా ధవన్ ఇదే అంశాన్ని తీసుకుని ఒక ఫన్నీ విడియో తయారుచేసాడు. ధావన్ డైనింగ్ టేబుల్‌పై కూర్చుని ఉంటాడు. ఆతని ప్లేట్‌లో ఇప్పటికే రోటీలు, కర్రీలు, అన్నం కప్పు సలాడ్‌తో నింపేసారు. ధావన్ ఇంకా తినడం ప్రారంభించకముందే పక్కన ఇద్దరు సర్వర్లు వడ్డిస్తూనే ఉంటారు. ఈనేపథ్యంలో ధావన్ అరెభయ్యా ప్లేట్‌ఖాళీలేదు. కాసేపు ఆగండి అన్నాడు. కానీ ధావన్ మాటను లెక్కచేయని సర్వర్లు అరె మీ ప్లేట్‌లో చాలాఖాళీ ఉంది. ముందు మీరుతినండి అంటారు. దీంతో ధావన్ మీప్రేమ తగలయ్యా. తిండిపెట్టిపెట్టి నన్ను చంపేసేటట్లున్నారు అని కామెంట్‌చేసాడు. ప్రస్తుతం ఈ విడియో సోషల్‌మీడియాను షేక్‌చేస్తోంది.

## ఆసీస్ మహిళా కెప్టెన్ లాంగ్‌బ్రేక్

**కాన్‌బెర్రా:** ఆస్ట్రేలియా మహిళా క్రికెట్‌టీమ్ కెప్టెన్‌మెగ్‌లానింగ్ సంచలన నిర్ణయం తీసుకుంది. నిరవధికంగా క్రికెట్‌కు బ్రేక్‌తీసుకోవాలని నిర్ణయించుకుంది. 30 ఏళ్ల మెగ్‌లానింగ్ తన నిర్ణయం వ్యక్తిగత కారణాలతో కూడుకున్నదేనని తన ప్రైవసీని మన్నించాలని అభ్యర్థించింది. ఆస్ట్రేలియా వుమన్స్ టీమ్‌కు అత్యధిక మ్యాచ్‌లు కెప్టెన్సీ వహించిన ప్లేయర్‌గా మెగ్‌లానింగ్ కొనసాగింది. ఆమెకు క్రికెట్ ఆస్ట్రేలియా మద్దతు ఇచ్చింది. తగినంతకాలం బ్రేక్‌తీసుకోడానికి కూడా అనుమతిచ్చింది. మెగ్‌లానింగ్ విరామం కావాలనికోరింది. ఆమెకు మేం మద్దతుగానిలుస్తాం. ఆమెకు కావాల్సినంత బ్రేక్ ఇస్తున్నాం. ఆమె గత దశాబ్దంలో ఆస్ట్రేలియన్ క్రికెట్‌కుఎనలేని సేవచేసింది. వ్యక్తిగతంగా జట్టుకెప్టెన్సీ పరంగా అనేక విజయాలుసాధించింది యంగ్‌క్రికెటర్లకు రోల్‌మోడల్‌గా నిలిచింది. మెగ్‌కు అవసరమైన మద్దతు స్పేస్‌దొరికేలా మేం ఆమెకు చేయూతనిస్తామని క్రికెట్ ఆస్ట్రేలియా వుమన్‌క్రికెట్‌హెడ్‌షాన్ ఫ్లెగ్లర్ అన్నారు. అయితే మెగ్‌లానింగ్ ఎందుకుబ్రేక్ తీసుకుంటున్నదో మాత్రం చెప్పలేదు. యాషెస్ సిరీస్‌తోపాటు టి20 ప్రపంచకప్, వన్డేప్రపంచకప్‌ట్రోఫీలుమెగ్లానింగ్ కెప్టెన్సీలోనే సాధించింది. మెగ్లానింగ్ టి20 ర్యాంకింగ్స్‌లో రెండోస్థానంలో ఉంది. వన్డేల్లో ఐదోస్థానంలో ఉంది. 2010లో అరంగేట్రంచేసిన లానింగ్ 2014లో కెప్టెన్‌గా వచ్చింది. కెప్టెన్సీ సమయానికి ఆమెకు కేవలం 21 ఏళ్లే. అప్పటినుంచి లానింగ్ 171 మ్యాచ్‌లకు సారథ్యంవహించింది.

# వాణిజ్యం

## టెస్లాలో 6.9 బిలియన్ డాలర్ల షేర్ల అమ్మకం


**వాషింగ్టన్, ఆగస్టు 10:** అపర కుబేరుడు ఎలాన్ మస్క్ ప్రైవేట్ అంతరిక్ష పరిశోధన సంస్థ స్పేస్ఎక్స్, ప్రఖ్యాత ఎలక్ట్రానిక్ కార్ల తయారీ కంపెనీ టెస్లా అధిపతిగా అత్యంత ధనవంతుల జాబితాలో అగ్రస్థానంలో ఉన్న ఎలాన్ మస్క్ ఇప్పుడు ఆర్థికపరమైన ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ఈ కష్టాల నుంచి గట్టెక్కడానికి టెస్లాలో తనకు ఉన్న వాటాల్లో కొంత మొత్తాన్ని అమ్ముకోవాల్సి వచ్చింది. దీనికి కారణాలు లేకపోలేదు. టాప్ మైక్రోబ్లాగింగ్ ప్లాట్‌ఫామ్ ట్విట్టర్‌తో న్యాయపోరాటం చేయాల్సి వచ్చినందున దానికి అయ్యే ఖర్చుల కోసమే ఈ షేర్లను విక్రయించినట్లు ఎలాన్ మస్క్ చెప్పారు. ఈ మేరకు తన అధికారిక ట్విట్టర్ అకౌంట్‌లో దీనికి సంబంధించిన సమాచారాన్ని పోస్ట్ చేశారు. 6.9 బిలియన్ డాలర్ల విలువ చేసే టెస్లా షేర్లను విక్రయించినట్లు తెలిపారు. ట్విట్టర్‌తో ఏర్పడిన న్యాయపరమైన ఇబ్బందులను అధిగమించడానికి దీన్ని వినియోగించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. టెస్లాలో మొత్తంగా




ఎలాన్ మస్క్‌కు 155.04 మిలియన్ల షేర్లు ఉన్నాయి. అందులో ఈ మొత్తాన్ని విక్రయించాడు. టెస్లా షేర్లను అమ్ముకోవడం ఇది రెండోసారి. ఇదివరకూ ఆయన తన స్టేక్స్‌ను అమ్మాడు. దీనితో ఇప్పటివరకు టెస్లాలో తనకు ఉన్న వాటా విలువ 32 బిలియన్ డాలర్ల మేర తగ్గించుకున్నట్లయింది. 44 బిలియన్ డాలర్ల విలువ చేసే ట్విట్టర్ కొనుగోలు ఒప్పందాలను ఎలాన్ మస్క్ రద్దు చేసుకున్న విషయం విదితమే. ట్విట్టర్‌ను కొనుగోలు చేయనున్నట్లు ప్రకటించినప్పటి నుంచీ ఎలాన్ మస్క్ దాని మీద అనేక రకాల కొర్రీలు పెడుతూ వచ్చారు. స్పామ్, ఫేక్ అకౌంట్ల వివరాలను అందచేయాలనీ ఆదేశించాడు. దీనిపై ట్విట్టర్ యాజమాన్యం నుంచి సరైన సమాధానం లభించినప్పటికీ, ఎలాన్ మస్క్ దాన్ని అంగీకరించలేదు. అవి తేలేంత వరకూ డీల్ ముందుకు వెళ్లదనీ ప్రకటించారు. కొద్ది రోజుల తర్వాత ఈ టేకోవర్ ఒప్పందాలను పూర్తిగా రద్దు చేసుకుంటున్నట్లు ప్రకటించారు.

## అన్నింటికీ ఇక ఒకే చార్జర్: కేంద్రం యోచన

**న్యూఢిల్లీ, ఆగస్టు 10:** దేశంలో అనేక ఎలక్ట్రానిక్ కంపెనీల ఫోన్లు, ట్యాబ్‌లు, ఇతర గాడ్జెట్లు వినియోగంలో ఉన్నాయి. వటికి విద్యుత్ చార్జింగ్ తప్పనిసరి. అయితే ఒక్కో కంపెనీ ఒక్కో విధంగా చార్జర్‌లను రూపొందించడం తెలిసిందే. పైగా స్మార్ట్‌ఫోన్లకు, ట్యాబ్‌లకు, పవర్ బ్యాంకులకు, ఇతర ఎలక్ట్రానిక్ డివైస్‌లకు చార్జర్లు భిన్నంగా ఉంటాయి. ఈ నేపథ్యంలో కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై స్మార్ట్‌ఫోన్లు, ట్యాబ్‌లు, ఇతర పరికరాలన్నింటికీ ఒకే చార్జర్ తీసుకురానుంది. దీనిపై చర్చించేందుకు కేంద్రం ఈ నెల 17న సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు కేంద్ర వినియోగదారుల వ్యవహారాల మంత్రిత్వ శాఖ అధికారి ఒకరు వెల్లడించారు.



ఒక్కో డివైస్‌కు ఒక్కోచార్జర్ ఉండడం, తద్వారా దేశంలో ఇ-వేస్ట్ పెరిగిపోవడం వంటి సమస్యలకు స్వస్తి పలికేందుకు కేంద్రం ఏక చార్జర్ విధానాన్ని తీసుకురానుంది. ఇటీవలే యూరోపియన్ యూనియన్ ఇలాంటి నిర్ణయమే తీసుకుంది. 2024 నుంచి చిన్న ఎలాక్ట్రానిక్ పరికరాలకు కామన్ చార్జింగ్ ప్రమాణాలు అమలు చేయాలని సంకల్పించింది. అమెరికాలోనూ ఇలాంటి ప్రతిపాదనలే వినిపిస్తున్నాయి.

## స్వల్ప నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, ఆగస్టు 10:** దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం మిశ్రమంగా ముగిసాయి. ఉదయం ఫ్లాట్‌గా ట్రేడింగ్ ప్రారంభించిన సూచీలు రోజులో అధిక భాగం అదే ధోరణి కనబరచాయి. అంతర్జాతీయ మార్కెట్లలోని మిశ్రమ సంకేతాలు మార్కెట్లపై ప్రభావం చూపాయి. సెన్సెక్స్ చివరికి 35.78 పాయింట్లు నష్టపోయి 58,817.29 పాయింట్ల వద్ద ముగిసింది. నిఫ్టీ కూడా 9.65 పాయింట్ల వద్ద స్థిరపడింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.79.15 వద్ద ట్రేడయింది. టాటా స్టీల్, భారతీఎయిర్‌టెల్, ఐసిఐసిఐ బ్యాంకు, ఎల్‌అండ్‌టి, ఇండస్ ఇండ్ బ్యాంకు, సన్‌ఫార్మా, పవర్ గ్రిడ్ కార్పొరేషన్, బజాజ్ ఫిన్ సర్వ్, రిలయన్స్ ఇండస్ట్రీస్, డాక్టర్ రెడ్డీస్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, నెస్లే ఇండియా వంటి షేర్లు లాభాల్లో ముగి సాయి. బజాజ్ ఫైనాన్స్, ఎన్‌టిపిసి, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, విప్రో, ఏసియన్‌పెయింట్స్, అల్ట్రాటెక్ సిమెంట్స్, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. జూన్‌తో ముగిసిన త్రైమాసికంలో షుగర్ కంపెనీ లు బలహీన ఫలితాలను ప్రకటించాయి. దీంతో ఈ రంగంలోని షేర్లు ఇంట్రాడేలో బలరాంపూర్ చినీ మిల్స్ ఆరు శాతం, శ్రీ రేణుకా షుగర్స్ షేర్లు 7శాతం చొప్పున క్షీణించాయి.




## గోల్డ్ ఇటిఎఫ్‌ల్లో రూ.457 కోట్లు

**న్యూఢిల్లీ, ఆగస్టు 10:** బంగారం ఎక్స్ఛేంజ్ ట్రేడెడ్ ఫండ్స్ (గోల్డ్ ఇటిఎఫ్)ల్లోకి పెట్టుబడులు క్రమంగా పెరుగుతున్నాయి. ఈ జులైలో నికరంగా రూ.457 కోట్లను గోల్డ్ ఇటిఎఫ్‌లు ఆకర్షించాయి. పోర్టుఫోలియో రీబ్యాలెన్సింగ్ ప్రణాళికలో భాగంగా ఇన్వెస్టర్లు తమ పెట్టుబడులను బంగారం వంటి రక్షణాత్మక విభాగాల్లోకి మళ్లించడం కలిసొచ్చినట్లు పరిశ్రమ వర్గాలు తెలిపాయి. ఈ యేడాది జూన్‌లో రూ.135 కోట్లు మాత్రమే వచ్చినట్లు మ్యూచువల్ ఫండ్స్ అసోసియేషన్ గణాంకాలు చెబుతున్నాయి. ఈ యేడాది జులై నాటికి గోల్డ్ ఇటిఎఫ్‌ల్లోకి రూ.982 కోట్ల పెట్టుబడులు వచ్చాయి. 'యాంఫీ గణాంకాలను విభాగాల వారీగా పరిశీలిస్తే, బంగారాన్ని పెట్టుబడుల వైవిధ్య సాధనంగా చూసే ధోరణి పెరిగింది. ఇన్వెస్టర్లు మార్కెట్ అస్థిరతలకు హెడ్జ్ సాధనంగా పరిగణిస్తున్నారు. వడ్డీరేట్ల పెంపు, రూపాయి పతనం వంటి అంశాలు గోల్డ్ ఇటిఎఫ్‌ల్లో పెట్టుబడులపై ప్రభావాన్ని చూపుతున్నాయి అని ఎల్ఎక్స్‌ఎంఇ వ్యవస్థాపకురాలు తెలిపారు.



## బ్యాంకు లాభాల్లో వృద్ధి

**న్యూఢిల్లీ, ఆగస్టు 10:** ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికంలో దేశంలోని మొత్తం 12 ప్రభుత్వ రంగ బ్యాంకులు రూ.15,306 కోట్ల లాభాలతో మెరుగైన వృద్ధిని నమోదు చేశాయి. ఇది గతేడాది ఏప్రిల్-జూన్‌తో పోలిస్తే 9.2శాతం పెరిగింది. మొత్తం పన్నెండు బ్యాంకుల్లో ఎస్‌బిఐ, పిఎన్‌బిల లాభాలు తగ్గినప్పటికీ, మొత్తం బ్యాంకుల లాభాలు మెరుగ్గా నమోదయ్యాయి. ప్రభుత్వ బ్యాంకులు ప్రకటించిన త్రైమాసిక గణాంకాల ప్రకారం, గత యేడాది ఇదేసమయంలో 12 ప్రభుత్వరంగ బ్యాంకులు రూ.14,013 కోట్ల లాభాలను నమోదు చేశాయి. వీటిలో స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, పంజాబ్ నేషనల్ బ్యాంకు, బ్యాంకు ఆఫ్ ఇండియాలు తమ లాభాల్లో 7నుంచి 70 శాతం మధ్య తగ్గాయి. మిగిలిన తొమిది బ్యాంకులు 3నుంచి 117 శాతం వరకు లాభాలను నమోదు చేశాయి. ఇందులో అత్యధికంగా బ్యాంకు ఆఫ్ మహారాష్ట్ర 117 శాతం వృద్ధి సాధించగా, ఆ తర్వాత బ్యాంకు ఆఫ్ బరోడా 79 శాతం లాభాలను సాధించాయి. గతేడాది కంటే లాభాలు తగ్గినప్పటికీ, ఎస్‌బిఐ అత్యధికంగా రూ.6,068 కోట్ల లాభాలను చవిచూసింది. అన్ని ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో ఎస్‌బిఐ వాటాయే 40శాతం కలిగి ఉంది. దీని తర్వాత బ్యాంకు ఆఫ్ బరోడా రూ.2,168 కోట్ల లాభాలను నమోదు చేసింది. మొత్తంగా 2021-22లో పన్నెండు ప్రభుత్వ రంగ బ్యాంకుల లాభాలు అంతకుముందు ఆర్థిక సంవత్సరం రూ.31,861 కోట్ల నుంచి రూ.66,539 కోట్లకు పెరిగాయి. ఇందులో సెంట్రల్ బ్యాంకు, పంజాబ్ అండ్ సింధ్ బ్యాంకులు మాత్రమే నష్టాలను ప్రకటించాయి.




## ఐపిఒకు అవెలాన్ టెక్

**ముంబై, ఆగస్టు 10:** అవెలాన్ టెక్నాలజీస్ లిమిటెడ్ పబ్లిక్ ఇష్యూ కోసం దరఖాస్తు చేసుకుంది. ఈ మేరకు సెబీకి ప్రాథమిక పత్రాలు సమర్పించింది. దాదాపు రూ.1,025 కోట్లు సమీకరించాలని లక్ష్యంగా పెట్టుకుంది. దీంట్లో రూ.400 కోట్లు తాజాగా ఇష్యూ కాగా, రూ.625 కోట్ల విలువైన షేర్లు ఆఫర్ ఫర్ సేల్ కింద అందుబాటులో ఉండనున్నాయి. సమీకరించిన నిధుల నుంచి రూ.150 కోట్లను రుణాలు తిరిగి చెల్లించేందుకు ఉపయోగించనున్నట్లు కంపెనీ తెలిపింది. జూన్ 2022 నాటికి కంపెనీకి రూ.312.27 కోట్ల రుణాలున్నాయి. మరో రూ.150 కోట్లను నిర్వహణ మూలధన అవసరాలకు వినియోగించనున్నారు.




ఐపిఒకి ముందు రూ.80 కోట్ల విలువైన ప్రైవేట్ ప్లేస్‌మెంట్ కూడా జరిగే అవకాశం ఉందని సంస్థ పేర్కొంది. జెఎం ఫైనాన్షియల్, డిఎఎం కేపిటల్ అడ్వైజర్స్, ఐఐఎఫ్ఎల్ సెక్యూరిటీస్, నొమురా ఫైనాన్షియల్ అడ్వైజరీ అండ్ సెక్యూరిటీస్ ఇండియా ఈ ఐపిఒకి లీడ్ మేనేజర్లుగా వ్యవహరించనున్నాయి. భారత్‌లోని సమగ్ర ఎలక్ట్రానిక్ తయారీ, సేవల కంపెనీల్లో అవెలాన్ టెక్ కూడా ఒకటి. అధిక విలువ కలిగిన ప్రెసిషన్ ఇంజినీరింగ్ ఉత్పత్తులకు కావాల్సిన సేవలను ఈ కంపెనీ అందిస్తోంది. 2021-22 ఆర్థిక సంవత్సరంలో కంపెనీ మొత్తం ఆదాయం రూ.851.65 కోట్లు. క్రితం యేడాది నమోదైన రూ.695.90 కోట్లతో పోలిస్తే ఆదాయం గణనీయంగా పెరిగింది. నికర లాభాలు రూ.23.08 కోట్ల నుంచి రూ.68.16 కోట్లకు చేరాయి. ఎబిటా మార్జిన్ 9.58 శాతం నుంచి 11.6 శాతానికి చేరింది. ఆర్డర్ బుక్ విలువ రూ.857.87 కోట్ల నుంచి రూ.1,039.15 కోట్లకు పెరిగింది.

## ఇండోనేసియా కంపెనీలతో మస్క్ ఒప్పందం!

**వాషింగ్టన్, ఆగస్టు 10:** మైక్రో బ్లాగింగ్ దిగ్గజం ట్విట్టర్ నుంచి టెస్లా సిఇఒ ఎలాన్ మస్క్ న్యాయపరమైన ఇబ్బందుల్ని ఎదుర్కొంటున్న విషయం విదితమే. అయితే సరే మస్క్ తన వ్యాపార కార్యకలాపాల్ని ముమ్మరం చేస్తున్నట్లు తెలుస్తోంది. ఈ తరుణంలో టెస్లా ఎలక్ట్రిక్ కార్ల లిథియం అయాన్ బ్యాటరీల్లో ఉపయోగించే నికెల్ కోసం ఇండోనేషియా ప్రాసెసింగ్ యూనిట్లతో 5 బిలియన్ డాలర్ల విలువైన ఒప్పందాన్ని కుదుర్చుకున్నారు. ఇండోనేషియాలోని సులవేసి ద్వీపంలోని మొరోవాలీ కేంద్రంగా నికెల్ ప్రాసెసింగ్ కంపెనీలతో టెస్లా ఐదేళ్ల ఒప్పందం కుదుర్చుకున్నట్లు ఇండోనేషియా సీనియర్ కేబినెట్ మంత్రి తెలిపారు. టెస్లా లిథియం బ్యాటరీల్లో ఈ నికెల్ మెటీరియల్‌ను ఉపయోగించనున్నట్లు తెలుస్తోంది. ఈ సందర్భంగా ఎలాన్ మస్క్ ఇండోనేషియాలో టెస్లా ఉత్పత్తి కేంద్రాన్ని ఏర్పాటు చేసే అవకాశం ఉందా? అన్న ప్రశ్నలకు మంత్రి లుహుత్ పాండ్జైటన్ స్పందించారు. కార్ల ఉత్పత్తి కేంద్రం ఏర్పాటుపై ఆగస్టులో ఎలాన్ మస్క్‌తో భేటీ కానున్నట్లు వెల్లడించారు.



## వెన్‌కాబ్ ధరలు

Mobile No. 9849219870

| (రూ. కిలోకు) | (Rs. Per Kg) | |
|---|---|---|
| ఫామ్‌గేట్ | (Farmgate) | 103 |
| డ్రెస్సుడ్ | (Dressed) | 125 |
| విత్ స్కిన్ | (with skin) | 181 |
| స్కిన్‌లెస్ | (Skinless) | 206 |

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942–271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.